14-4Pg1exHMNWJQE.qxdO/P:14-4Pg1exHMNWJQE.qxd 1/1/02 8:42 AM Page 1


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం
: fb.com/vaartha Digital
Published from Srikakulam ,Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem
14-4-2025 సోమవారం సంపుటి: 31 సంచిక: 72 పేజీలు: 16 వెల: 6.50




యుఎస్ సందర్శన ఓ వాక్కుకాదు
విదేశాంగ మంత్రి మార్కో రుబియో
ఆఫ్ఘన్ శరణార్థులను తిప్పి పంపిస్తున్న పాకిస్థాన్
5లో


# విశ్వనగరంగా 'అమరావతి'

## రూ. 31 వేల కోట్ల పనులకు టెండర్లు

### రాజధానికి అదనంగా 30 వేల ఎకరాలు: సిఎం చంద్రబాబు



**విజయవాడ,ఏప్రిల్13,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ రాజధాని అత్యంత ఆధునీకంగా ప్రపంచంలో అత్యుత్తమ నగరం నిర్మిస్తామని సిఎం చంద్రబాబు తెలిపారు.ఇందుకు కోసం దాదాపు అన్ని దశలలో విస్తృత కార్యచరణ చేపట్టినట్లు సిఎం చంద్రబాబు తెలిపారు. భవనాల నిర్మాణం వేగవంతంగా అవు తుందన్నారు. ప్రధాని నరేంద్రమోడీతో రాజధాని పనులు పునర్‌ప్రారంభిస్తామన్నారు.ఆ మేరకు సిఎం చంద్రబాబు ఒక సమాచార పత్రాన్ని విడుదల చేసారు.రాజధాని నిర్మాణానికి సంబంధించి తీసుకుంటున్న చర్యల కార్యచరణ వివరించారు.ఈ పత్రంలోని అంశాలను అనుసరించి అభివృద్ధి చేస్తూనే మరోవైపు విస్తరణకు ప్రణాళికలు సిద్ధం చేసేలా ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది.మరో 30వేలఎకరాల మేర సమీకరించేందుకు ప్రభుత్వం సిద్ధం అవుతున్నట్టు తెలుస్తోంది. అంతర్జాతీయ విమానాశ్రయంతో పాటు అవుటర్, ఇన్నర్ రింగ్ రోడ్లకు అనుసంధా నంగా ఏర్పాటు అయ్యే ప్రాజెక్టుల కోసం ఈ స్థాయిలో భూ సమీకరణ చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. కోర్ క్యాపిటల్‌కు చుట్టు పక్కల ఉన్న గ్రామాల్లో ఈ సమీకరణ ప్రక్రియ చేపట్టేందుకు సీఆర్డీఏ ప్రణాళికలు చేస్తోంది. రాజధాని భవిష్యత్ అవసరాల దృష్ట్యా నిర్మాణ పనులతో పాటే విస్తరణ కోసం అమరావతి ప్రణాళికలు సిద్ధం చేసుకుంటోంది. కొత్తగా మరో 30 వేల ఎకరాలకు పైగా సమీకరణ చేసుకునేందుకు వీలుగా ప్రభుత్వం కార్యాచరణ మొదలుపెట్టింది. అంతర్జాతీయ విమానాశ్రయ ప్రాజెక్టుతో పాటు అవుటర్, ఇన్నర్ రింగ్ రోడ్లతో పాటు ఇతర ప్రాజెక్టుల కోసం ఈ స్థాయిలో భూ సమీకరణ అవసరంఅని సీఆర్డీఏ భావిస్తోంది. కోర్ క్యాపిటల్‌కు చుట్టు పక్కల ఉన్న గ్రామాల్లో ఈ సమీకరణ ప్రక్రియ చేప్టటేందుకు ప్రణాళికలు సిద్ధం అవు తున్నాయి. ఇప్పటికే 33 వేల ఎకరాల్లో నిర్మాణం పనులు ప్రారంభించిన సీఆర్డీఏ, రాజధాని భవిష్యత్ అవసరాల దృష్ట్యా అదనంగా భూమిని సమీకరించనున్నట్టు తెలుస్తోంది.

రాజధాని విస్తరణపై దృష్టిపైనే ప్రభుత్వంపై పూర్తి దృష్టి పెట్టింది,.రాజధాని అభివృద్ధి చేస్తూనే రెండో వైపు విస్తరణకు ప్రణాళికలు సిద్దం చేసుకునే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇటీవలే రూ.31 వేల కోట్ల విలువైన పనులకు సంబంధించి టెండర్ల ప్రక్రియను పూర్తి చేసి పనులను వివిధ ఏజెన్సీలకు సిఆర్‌డిఏ అప్పగించింది. ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకులు కూడా పనుల ఆధారంగా విడతలవారీగా నిధుల్ని మంజూరు చేస్తున్నాయి. రాజధాని పనులు వేగం అందుకోగానే ఈ విస్తరణపై కూడా దృష్టి పెట్టాలని చంద్రబాబు ప్రభుత్వం భావిస్తోంది. అందులో భాగంగానే రాజ ధానిలో భవిష్యత్ ప్రాజెక్టుల కోసం మరో 30 వేల ఎకరాలకుపైగా భూసమీకరణ చేసేందుకు ఆలోచన చేస్తోంది.

అమరావతి ఇన్నర్ రింగు రోడ్డు, అవుటర్ రింగ్ రోడ్డుకు అనుసంధానంగా ఈ భూముల సమీకరణకు ఆలోచన చేస్తున్నట్టు తెలుస్తోంది. రాజధాని నగరం విస్తరణతో పాటు, భవిష్యత్ అవసరాల నిమిత్తం భూ సమీకరణ చేపట్టాల్సిన అవసరం ఉందని ప్రభుత్వం భావిస్తోంది. కోర్ క్యాపిటల్‌కు వెలుపల ఉన్న 20కిపైగా గ్రామాల్లో ఈ భూసమీకరణ ప్రక్రియ చేపట్టాలని భావిస్తున్నారు. ప్రస్తుతం ఈ సమీకరణకు సంబంధించి సాధ్యాసాధ్యాలను ప్రభుత్వం ప్రాథమికంగా అంచనా వేస్తోంది.

అమరావతి రాజధానిలో అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పాటుకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేసేందుకు ఎపి ఏవియేషన్ కార్పొరేషన్ టెక్నో ఫీజిబిలిటీ నివేదికను సిద్ధం చేసేందుకు టెండర్లను ఆహ్వానించింది. ఈ నివేదికను త్వరిత గతిన రూపొందించి కేంద్రానికి పంపనుంది. కేంద్ర పౌర విమానయాన శాఖ నుంచి దీనిపై గ్రీన్ సిగ్నల్ వచ్చాక ప్రభుత్వం తదుపరి కార్యాచరణ చేపట్టనుంది. అమరావతిలోని ఇ13 రోడ్డుని చెన్నై కోల్‌కతా జాతీయ రహదారి (ఎన్‌హెచ్16)తో అనుసంధా నించేందుకు, ఇ15 రోడ్డుని మంగళగిరి లోని పాతబస్టాండ్ వరకు విస్తరించేందుకు అమరావతి అభివృద్ధి సంస్థ (ఎడిసి) టెండర్లు పిలిచింది. ఇ15కి రూ.70 కోట్లు, ఇ13కి రూ.384.78 కోట్లు అంచనా వ్యయంగా పేర్కొంది. రాజధాని మాస్టర్ ప్లాన్ ప్రకారం ఈ రహదారుల్ని జాతీయ రహదారి వరకు పొడిగించే ప్రతిపాదన >>2




## గడువు దాటితే 30 రోజుల్లో వెళ్లిపోవాలి

### హోంల్యాండ్ సెక్యూరిటీ హెచ్చరిక

**వాషింగ్టన్, ఏప్రిల్ 13:** అమెరికాలో ఎక్కువ కాలం నివసిస్తున్న విదేశీ జాతీయులు తప్పనిసరిగా ప్రభుత్వం వద్ద రిజిస్టర్ చేసుకోవాలని డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ హెచ్చరికలు జారీ చేసింది. 'అమెరికాలో 30 రోజులకు మించి నివసిస్తున్న వారు కచ్చితంగా ఫెడరల్ గవర్నమెంట్ వద్ద రిజిస్టర్ చేయించుకోవాలి. ఈ నిబంధనను ఉల్లంఘిస్తే.. నేరం కింద పరిగణించి అపరాధ రుసుం, జైలు శిక్షలు విధిస్తారు. అందుకే ఇప్పుడే సొంతంగా వెళ్లిపోండి' అని ఎక్స్‌లో సందేశం ఉంచింది. 'సొంతంగా అమెరికాను వీడటమే ఉత్తమమైన మార్గం. మీ సామాను సర్దుకొని విమానం ఎక్కండి. మీకు ఎటువంటి నేర నేపథ్యం లేకపోతే అమెరికాలో సంపాదించుకున్న సొమ్మును దాచుకొని బయల్దేరండి' అని హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ వెల్లడించింది. ఇలాంటి వారు విమాన టికెట్ సొమ్మును భరించలేకపోతే.. రాయితీ ఇచ్చేందుకు అమెరికా ఏర్పాట్లు చేసింది. ఈ నిబంధనలు పాటించకపోతే తక్షణమే దేశం నుంచి పంపిచేస్తామని పేర్కొంది. అంతేకాదు.. ఫైనల్ ఆర్డర్ అందుకున్న >>2

## ఐఎఎస్‌ల బదలీలు

### ఆర్పీ సిసోడియా స్థానంలో జయలక్ష్మి

**విజయవాడ,ఏప్రిల్13,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో తొమ్మిది మంది సీనియర్ ఐఎఎస్ అధికారులను ప్రభుత్వం బదలీ చేసింది. రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా బదలీ అయ్యారు. చేనేతశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా సిసోడియాను నియమించారు.రెవెన్యూశాఖలో విభాగపరంగా అనేక అభియోగాలు ఆర్పీ సిసోడియా పైవచ్చాయి. రెవెన్యూశాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ సైతం సీసోడియా పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం,.ఈ క్రమంలో ఆయనను చేనేతశాఖకు బదలీ చేసారంటున్నారు. పలువురు సీనియర్ ఐఎస్ సిసిఎల్ఏ ప్రత్యేక >>2



పేలుడు ధాటికి పూర్తిగా ధ్వంసమైన బాణాసంచా కేంద్రం

## బాణాసంచా పరిశ్రమలో భారీ పేలుడు

### 8 మంది మృతి, 8 మందికి గాయాలు

### అనకాపల్లి జిల్లాలో ఘోర ప్రమాదం

**అనకాపల్లి, ఏప్రిల్ 13, ప్రభాత వార్త :** అనకాపల్లి జిల్లాలో ఘోర ప్రమాదం సంభవించింది. కోటివురట్ల మండలం కైలాసపట్నం గ్రామంలో బాణాసంచా తయారీ కేంద్రంలో జరిగిన ప్రమాద సంఘటనలో 8 మంది మృతి చెందారు. ఆదివారం మధ్యాహ్నం ఒక్కసారిగా పెద్ద శబ్దం రావడంతో గ్రామస్తులు ఉలిక్కిపడ్డారు. స్థానికులు పరుగున వెళ్లి చూసేసరికి బాణా సంచా తయారీ కేంద్రం తునా తునకలై క్షతగాత్రుల రోదనలతో భయానకంగా ఉంది. విషయం తెలుసుకున్న పోలీసు, అగ్నిమాపక సిబ్బంది సహాయ చర్యలు చేపట్టారు. వారికి స్థానికులు సహకారం అందించారు. క్షతగాత్రులను హుటాహుటిన కోరవురట్ల పీహెచ్ సీకీ, నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించారు. అసలు ప్రమాదం ఏ విధంగా జరిగిందని ఎవరూ చెప్పలేకపోతున్నారు. విషయం తెలుసుకున్న హోం మంత్రి వంగలపూడి అనిత సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. అలాగే ఆసుపత్రికి వెళ్లి క్షతగాత్రులను పరామర్శించి ధైర్యం చెప్పారు. మరణించిన మృతుల కుటుంబాలకు ముఖ్యమంత్రి ఆదేశాల ప్రకారం 15 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా ప్రకటించడం జరిగిందని, క్షతగాత్రులను మెరుగైన వైద్య నిమిత్తం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి మరియు విశాఖపట్నం కె.జి.హెచ్. తరలించడం జరిగిందని వారి పూర్తి వైద్య ఖర్చులను ప్రభుత్వం భరిస్తుందని ఆమె తెలిపారు. ప్రమాద సంఘటన ప్రదేశాన్ని ఎంపీ సీఎం రమేష్, జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, జాయింట్ కలెక్టర్ ఎమ్. జాహ్నవి, సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ తుహిన్ సిన్హా సందర్శించారు. దురదృష్టకర సంఘటన పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారని, సహాయక చర్యలపై ఆరా తీశారని, మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.



గాయపడినవారిని ఆసుపత్రికి తరలిస్తున్న దృశ్యం

**బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుంది : మంత్రి అచ్చెన్నాయుడు**

అనకాపల్లిజిల్లాలో బాణాసంచా తయారీ కేంద్రంలో జరిగిన ప్రమాద ఘటనపై రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి అచ్చెన్నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాద ఘటనపై అనకాపల్లిజిల్లా అధికారులతో మాట్లాడారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. >>2



## భూమన ఆరోపణలపై క్రిమినల్ కేసు!

### టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు

**తిరుమల,ఏప్రిల్ 13ప్రభాతవార్తప్రతినిధి:** గత వైఎస్సార్సీ ప్రభుత్వంలోని టిటిడి పాలకమండలి పూర్వ ఛైర్మన్‌గా వ్యవహరించిన భూమన కరుణాకర్‌రెడ్డి కమీషన్‌లు తీసుకుని పనులు చేశాడని టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు సంచలన ప్రకటన చేశాడు. భూమన పెద్ద అవినీతిపరుడని, గతంలో టిటిడిలో అన్నీ స్కాంలకే పాల్పడ్డాడన్నారు. అసలు భూమన కరుణాకర్‌రెడ్డి హిందువే కాదని చెప్పడం హాట్‌టాఫిక్‌గా మారింది. ఆయన హయాంలో గోవులకు పురుగుల దాణా పెట్టారని, అనారోగ్యం, వృద్ధాప్యంతో గోవులు మృతి చెందాయే తప్ప టిటిడి సిబ్బంది నిర్లక్ష్యం లేదని తెలిపారు. సస్పెన్షన్‌కు గురైన మాజీ గోశాల డైరెక్టర్ హరనాథరెడ్డితో కలసి మాజీ ఛైర్మన్ మార్ఫింగ్ ఫోటోలు విడుదల చేయడం భక్తుల మనోభావాలు దెబ్బతీశారన్నారు. >>2



## రాజకీయాల్లోకి వస్తున్నా!

### ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ ఎబివి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 13( ప్రభాతవార్త):** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్మోహన్ రెడ్డి ప్రజావ్యతిరేక విధానాలు వల్ల అనేక వ్యవస్థలు, ఎంతో మంది తీవ్రంగా నష్టపోయారని అందుకే ఇకపై జగన్ నెవర్ ఎగైన్ అన్నదే తన నినాదంతో ప్రజల్లోకి వెళ్లనున్నట్లు మాజీ ఇంటిలిజెన్స్ ఛీఫ్ ఏబీ వెంకటేశ్వరరావు అన్నారు. అమలాపురం ప్రెస్ క్లబ్‌లో ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈసందర్భంగా ఆయన పలు ఆసక్తికరమైన అంశాలు ప్రస్తావించారు. జగన్ మళ్లీవస్తే రాష్ట్రం అధోగతి పాలవుతోందన్నారు. త్వరలోనే తాను రాజకీయాల్లోకి వస్తున్నట్లు వెంకటేశ్వరరావు ప్రకటించారు. తన జీవితంలో కాళ్లు, చేతులు >>2

## అందరికీ అందుబాటులో ఆధునిక వైద్యం

### యేడాదిలోగా 100 పడకల ఆసుపత్రి

### మానవ వనరుల శాఖ మంత్రి లోకేష్

**విజయవాడ,ఏప్రిల్13,ప్రభాతవార్తప్రతినిధి:** ఆధునీక వైద్యం ప్రజలకు పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకుని రావాలన్నదే రాష్ట్ర ప్రభుత్వం కీలక లక్ష్యమని మానవ వనరుల శాఖా మంత్రి నారా లోకేష్ అన్నారు. ప్రజలకు వైద్యంతో పాటు, ఆయా వ్యాధులు నిర్ధారించే పరీక్షాశాలలు(ల్యాబ్స్)ను అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు.ఈ క్రమంలోనే మంగళగిరి ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని అనుసరించి 100 పడకల ఆస్పత్రికి శంకుస్థాపన చేస్తున్నారు.ఏడాదిలో పూర్తిచేసి అందుబాటులోకి తీసుకుని రావడాన్ని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. భారతదేశానికే ఆదర్శంగా మంగళగిరి వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిని తీర్చిదిద్దుతామని విద్య, ఐటీ శాఖలమంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా మంగళగిరి సమీపం చినకాకాని వద్ద వంద పడకల ఆసుపత్రి నిర్మాణానికి మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన చేశారు. ముందుగా శంకుస్థాపన ప్రాంగణానికి చేరుకున్న మంత్రి నారా లోకేష్‌కు కూటమి నేతలు, అధికారులు ఘనస్వాగతం పలికారు. అనంతరం మంగళ వాయిద్యాలు, వేద మంత్రోఛ్ఛారణల మధ్య కూటమి నేతలతోకలిసి మంత్రి నారా లోకేష్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన భవన నమూనా చిత్రాలను పరిశీలించి నేతలకు వివరించారు. కూటమి నేతలతో కలిసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.



ఆదివారం టిడ్కో కాలనీలో మినరల్ వాటర్ ప్లాంట్ శిలాఫలకం ఆవిష్కరించిన మంత్రి లోకేష్

1984లో స్వర్గీయ నందమూరి తారకరామారావు గారు వైవీసీ(యార్లగడ్డ వెంకన్న చౌదరి) క్యాన్సర్ ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన సందర్భంగా ఏర్పాటుచేసిన శిలాఫలకం వద్ద మంత్రి నారా లోకేష్ సెల్ఫీ దిగారు. మంగళగిరి ప్రజల మూడు దశాబ్దాల కల నేరవేరుతుందని వ్యాఖ్యానించారు.మంగళగిరి ప్రజల మూడు దశాబ్దాల కల. ఆ కలను నెరవేర్చే అవకాశం మనకు వచ్చింది. అందరి సహకారంతో నిర్మిస్తాం. మంగళగిరి 30 పడకల ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా చేయాలని ఇక్కడి ప్రజలను నన్ను కోరడం జరిగింది. ఇప్పుడున్న స్థలంలో కాకుండా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు సువిశాలప్రాంగణం ఉండాలనేఆలోచనతో ఈ ప్రాంతాన్ని >>2

## అనకాపల్లి ఘటన మృతులకు రూ. 15 లక్షల ఎక్స్‌గ్రేషియా

### పేలుడు ఘటనపై సమగ్ర విచారణ: హోంమంత్రి అనిత

**విశాఖపట్నం,ఏప్రిల్, 13 ప్రభాతవార్త:** అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలం కైలాసపట్నంలోని బాణాసంచా పరిశ్రమలో పేలుడు ఘటనపై సమగ్ర విచారణ జరుపుతామని హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. ప్రమాద ఘటనలో ఎనిమిది మంది మృతి చెందడం తీవ్ర విషాదకరమని ఆమె పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం పరిహారం ప్రకటించినట్లు సంఘటన స్థలాన్ని పరిశీలించిన అనంతరం హోంమంత్రి అనిత మీడియాతో స్పష్టం చేశారు. అగ్నిప్రమాదంలో మరణించిన ఒక్కొక్కరికీ రూ.15 లక్షలు చొప్పున ఆయా కుటుంబాలకు పరిహారంగా అందించనున్నట్లు హోంమంత్రి అనిత ప్రకటించారు. ఈ ఘటనపై ప్రధాన మంత్రి నరేంద్ర



మోడీ కూడా స్పందించినట్లు హోంమంత్రి స్పష్టం చేశారు. ప్రమాద బాధితులకు కేంద్రం మరణించిన ఒక్కొక్కరికీ రూ.2 లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించినట్లు స్పష్టంచేశారు. ఇది రాష్ట్ర ప్రభుత్వ సాయానికి అదనమన్నారు. కోటవురట్ల మండల కేంద్రానికి మూడు కిలోమీటర్ల దూరంలో >>2

## మండుతున్న ఎండలు



### ఒక మోస్తరు వర్షాలున్నాయంటున్న వాతావరణ శాఖ

**విజయవాడ,ఏప్రిల్13,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఎండలు మండుతున్నాయి. జనం బయటకు రావాలంటే భయపడుతున్నారు.ఎండ తీవ్రత రోజురోజుకు మరింత పెరుగుతోందని విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరిస్తోంది. ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా ఉష్ణోగ్రతలు తీవ్రస్థాయికి చేరినట్టు వెల్లడించింది. గడచిన 24 గంటల్లో పల్నాడు జిల్లా రావిపాడులో 43.7 డిగ్రీలు, ప్రకాశం జిల్లా దరిమడుగులో 43.4 డిగ్రీలు, బాపట్ల జిల్లా ఇంకొల్లులో 43 డిగ్రీలు, తిరుపతి జిల్లా రేణిగుంటలో 42.8డిగ్రీలు,, తూర్పు గోదావరి జిల్లా చిన్నాయిగూడెంలో 42.6 డిగ్రీలు అధిక ఉష్ణోగ్రతలు నమోదైంది. ప్రకాశంలో 22 చోట్ల, బాపట్లలో 18, పల్నాడు 17, నెల్లూరు 13, ఎన్టీఆర్ 8, ఏలూరు 7, గుంటూరు 7, తిరుపతి 7, కృష్ణా జిల్లాల్లో 6 ప్రాంతాల్లో, తదితర జిల్లాల్లో కలిపి రాష్ట్రవ్యాప్తంగా 119 ప్రాంతాల్లో 41 ది కు పైగా ఉష్ణోగ్రతలు రికార్డ్ అయినట్లు ఎపిఎస్ డిఎంఎవెల్లడించింది. ఆదివారం మొత్తం 30 మండలాల్లో తీవ్ర వడగాలులు, 67 మండలాల్లో వడగాలుల నమోదయ్యాయినట్లు >>2

## కుమారుడితో హైదరాబాద్ చేరుకున్న డి.సిఎం పవన్

**విజయవాడ ఏప్రిల్ 13 ప్రభాతవార్త ప్రతినిధి:** డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ తన కుటుంబ సభ్యులతో కలిసి హైదరాబాద్ చేరుకున్నారు. సింగపూర్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో పవన్ చిన్నకుమారుడు మార్క్ శంకర్ గాయపడి అక్కడి ఆస్పత్రిలో చికిత్స పొంది కోలుకుంటున్న సంగతి తెలిసిందే. పవన్ తన సతీమణి అన్నాలెజినోవా, కుమారుడు మార్క్‌శంకర్, కుమార్తె పొలెనా అంజనా పవనోవాతో కలిసి శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు వచ్చారు. తన కుమారుడిని పవన్ ఎత్తుకుని ఎయిర్‌పోర్టు నుంచి బయటకు వస్తున్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. మార్క్ శంకర్ ఆరోగ్య పరిస్థితిని తెలియజేస్తూ తాజాగా పవన్ కల్యాణ్ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. బాబు ఆరోగ్యం నిలకడగా ఉందని కోలుకుంటున్నాడని పేర్కొన్నారు. ప్రమాదం గురించి తెలిసి మార్క్ శంకర్ క్షేమాన్ని ఆకాంక్షించిన రాజకీయ నాయకులు, జనసేన నేతలు, అభిమానులు, కుటుంబసభ్యులు, స్నేహితులకు ఆయన ధన్యవాదాలు చెప్పారు. క్లిష్ట సమయంలో వారి సందేశాలు, ప్రార్థనలు తమ కుటుంబానికి ఎంతో ధైర్యాన్ని ఇచ్చాయన్నారు. ముఖ్యంగా ప్రధాని మోడీకి పవన్ కృతజ్ఞతలు చెప్పారు. సింగపూర్ అధికారులు సింగపూర్‌లోని భారత హైకమిషన్ అధికారులు సమన్వయంతో అందించిన సాయం క్లిష్ట సమయంలో ఎంతో భరోసా ఇచ్చిందన్నారు. ఇవాళ అన్నా లెజినోవా శ్రీనివాసుడికి మొక్కులు చెల్లించుకునేందుకు తిరుపతి >>2

14-4pg2exHMNWJQE.qxd:14-4pg2exHMNWJQE.qxd 1/1/02 8:36 AM Page 1





రాజస్థాన్‌లోని కోటలో నిర్మించ తలపెట్టిన రాజ్యాంగపార్క్ స్థల పరిశీలన చేస్తున్న లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా

# పరిశ్రమలో భారీ పేలుడు

>> క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది. సహాయక చర్యలు మరింత వేగవంతం చేసేందుకు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

**పేలుడుపై పూర్తి స్థాయి దర్యాప్తు జరపండి: మంత్రి కొల్లు రవీంద్ర**

కోటవురట్ల బాణసంచా తయారీ కేంద్రంలో అగ్ని ప్రమాదంపై ఇంఛార్జి మంత్రి కొల్లు రవీంద్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో కార్మికుల మరణం పట్ల విచారం వ్యక్తం చేశారు. ప్రమాదం గురించి తెలిసి అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. క్షత గాత్రులకు మెరుగైన వైద్య సదుపాయం కల్పించాలని, ప్రమాద స్థలంలో సహాయక చర్యలు వేగవంతం చేయాలని సూచించారు. మృతులు మరింతగా పెరిగే అవకాశం ఉందనడంపై ఆందోళన వ్యక్తం చేశారు. పేలుడుపై సమగ్ర దర్యాప్తు జరుపుతామని అన్నారు.

**అనకాపల్లి విషాదం పై ప్రధాని దిగ్భ్రాంతి**

అనకాపల్లి జిల్లాలో జరిగిన బాణాసంచా పేలుడు ఘటనలో 8 మంది మృతి చెందడం పట్ల ప్రధాని మోడీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. జరిగిన ఘటన దురదృష్టమని, బాధితులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అండగా ఉంటాయని తెలిపారు. కేంద్రం తరఫున మృతి చెందిన కుటుంబాలకు 2 లక్షలు, గాయపడిన కుటుంబాలకు 50 వేల రూపాయలు చొప్పున అందచేస్తామని హామీ ఇచ్చారు. కాగా మృతుల కుటుంబాలకు 15 లక్షల రూపాయలు సాయం అందిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

# రాజకీయాల్లోకి వస్తున్నా!

>> ఆడినంత వరకు సమాజంకోసం పనిచేస్తానని తన రిటైర్మెంట్ ఫంక్షన్‌లో చెప్పానని, అదే కొనసాగిస్తానన్నారు. రాజకీయాల్లోకి రావడం వెనుక ప్రజల మెరుగైన భవిష్యత్తు కోసం ప్రయత్నిస్తానన్నారు. గత అయిదేళ్లపాలనలో జగన్ పార్టీ విధ్వంసం సృష్టించిందన్నారు.జగన్ పాలనలో రాష్ట్రం కోలుకోలేని దెబ్బ తిందని, ఆర్థిక సామాజిక విధ్వంసం కొనసాగిందన్నారు. వైసీపీ వాళ్లకు సంఘంలో ఏమాత్రం గౌరవం లేదన్నారు. జగన్ ఎట్టి పరిస్థితుల్లోనూ మళ్లీ రాకూడదని, ప్రజల అయిదేళ్ల ఎంతో పోగొట్టుకున్నారన్నారు. రాజకీయాలు అంటే కేవలం సంపాదన అనుకునే వ్యక్తిత్వం ఉన్న వ్యక్తి జగన్ అంటూ విమర్శించారు. జగన్ ఒక మోనాస్టార్ అంటూ అక్రమాలు చేసే వారికి ఆయన పెద్దపీట వేశారని తెలిపారు. కులాలు, వర్గాలుగా ప్రజలను విడదీశాడని, కేవలం తన స్వార్థం కోసం బలిపెడతాడని ఇంతటి విపరీత మనస్తత్వం కలిగిన జగన్‌ను ఆయన వెంట ఉన్న నేతలు వీడాలని సూచించారు. తను ప్రస్తుతం ఏపార్టీలోనూ లేనని, అలా అని పార్టీ పెట్టే ఆలోచన కూడా లేదన్నారు. కోడికత్తి శ్రీనుకు తన వంతు సహకారాన్ని అందిస్తానన్నారు. తన అనుభవంతో నిలబెడతానని, జగన్ బాధితులకు అండగా ఉండడంతోపాటు జగన్ అక్రమాలు, అన్యాయాలు బట్టబయలు చేస్తానన్నారు. జగన్‌పై పోరాడే విషయంలో వ్యక్తిగతమైనది ఏమీ లేదని, జగన్ సమాజానికి చేసిన కీడుపై మాత్రమే పోరాటం చేస్తానన్నారు.

# ఐఎఎస్‌ల బదలీలు

>> ప్రధాన కార్యదర్శి జయలక్ష్మికి రెవెన్యూ శాఖ అదనపు బాధ్యతలు అప్పగించారు. అదే విధంగా ఐటీశాఖ కార్యదర్శి కె.భాస్కర్‌కు ఎపిహెచ్‌ఆర్డీఐ డైరెక్టర్‌గా పూర్తి బాధ్యతలు ఇచ్చారు. ఐటి కార్యదర్శి కాటంనేని భాస్కర్‌కు ఎపి హెచ్‌ఆర్‌డి డైరెక్టర్ జనరల్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు.పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్‌గా ముత్యాలరాజును నియమించారు. రైతు బజార్ల సిఇఒగా మాధవీలతకు,ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ సంస్థ సంఘ కార్యదర్శిగా గౌతమి,ఆయుష్ డైరెక్టర్‌గా దినేష్‌కుమార్, వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ డైరెక్టర్ నీలకంఠారెడ్డిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

# విశ్వనగరంగా ‘అమరావతి’

>> లేదు. అమరావతిలోకి బయటి ప్రాంతాల నుంచి సులువుగా రాకపోకలు సాగించేందుకు వీలుగా ఇ5, ఇ11, ఇ13, ఇ15 రహదారుల్ని విస్తరించాలని ప్రభుత్వం తాజాగా నిర్ణయించింది. డీపీఆర్‌లు రూపొందించే బాధ్యత లీ కన్సల్టెన్సీకి అప్పగించింది.

రాజధానిలో పశ్చిమ బైపాస్ రహదారి నుంచి మొదలయ్యే ఇ15 రోడ్డుని మంగళగిరిలోని పాతబస్టాండ్ వద్ద పాత మద్రాసు రహదారితో అనుసంధానిస్తారు. రాజధాని సరిహద్దు నుంచి మంగళగిరిలోని పాత బస్టాండ్ వరకు రోడ్డు పొడవు 2.3 కి.మీ.లు వస్తుంది. దీన్ని మంగళగిరిలో పాత మద్రాసు రహదారితో అనుసంధానించేందుకు అక్కడో ఫ్లైఓవర్ నిర్మిస్తారు. దానితో కలిపి మొత్తం పొడవు 3.52 కి.మీ.లు వస్తుంది.

ఇ13 రహదారి రాజధాని మాస్టర్ ప్లాన్ ప్రకారం యర్రబాలెం దగ్గర ఆగిపోతుంది. ఆ రోడ్డును ఇప్పుడు ఎయిమ్స్‌కు ఉత్తరం దిక్కు సరిహద్దుని ఆనుకుని జాతీయ రహదారి వరకు పొడిగిస్తారు. డిజిపి ఆఫీసుకు దగ్గర్లో ఎన్‌హెచ్16తో దీన్ని అనుసంధానిస్తారు. అక్కడ ట్రంపెట్ ఆకారంలో ర్యాంప్‌లు, లూప్‌లు నిర్మిస్తారు. వాటితో కలిపి మొత్తం 7.2 కి.మీ. పొడవున రోడ్డు వస్తుంది. ఇ13, ఇ15 రహదారుల్ని రాజధాని వెలుపల భాగంలో కూడా వరద నీటి డ్రెయిన్‌లు, యుటిలిటీ డక్ట్‌లు వంటి అన్ని సదుపాయాలతో నిర్మిస్తారు.

**ఇ5, ఇ11 రహదారుల విస్తరణ :**

ఇ5, ఇ11 రహదారుల విస్తరణకు మలి దశలో టెండర్లు పిలవనున్నారు. ఈ రెండు రోడ్లను ఎన్‌హెచ్16తో అనుసంధానిస్తారు. భూసేకరణ అవసరం లేకుండా ఈ రహదారుల్ని తాడేపల్లిలోని కొండల్ని ఆనుకుని తీసుకెళ్లి ఎన్‌హెచ్16లో కలపాలన్నది ఆలోచన. ఇ5 రహదారి ప్రతిపాదిత మార్గంలో కొంత అటవీ భూమి ఉంది. అక్కడ రోడ్డు వేయాలంటే కేంద్ర అటవీ, పర్యావరణశాఖ అనుమతి కావాలి. ప్రస్తుతం సంప్రదింపుల ప్రక్రియ జరుగుతోంది. అటవీశాఖ అనుమతివ్వడాన్ని బట్టి ఆ రహదారి అలైన్‌మెంట్‌ను సిద్ధం చేయనున్నారు. ఇ11 రహదారికి సంబంధించి డిపిఆర్ సిద్ధమవుతోంది. ఆ వెంటనే దానికీ టెండర్లు పిలుస్తారు. ఇక రాజధానిలో ప్రధాని మోడీ పర్యటనకు సంబంధించి సిఆర్‌డిఎ (క్రడా) అధికారులు ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నెలలో అమరావతి పనుల పునఃప్రారంభానికి ప్రధాని మోడీ రానున్నారు. ఈ నేపథ్యంలో సిఆర్‌డిఎ తరఫున పర్యవేక్షణ కోసం నోడల్ అధికారిగా అదనపు కమిషనర్ సూర్యసాయి ప్రవీణ్‌చంద్‌ను నియమించారు. పర్యటనకు సంబంధించి అవసరమైన ఏర్పాట్లను వేగంగా చేయడంతో పాటు ప్రధాని, ముఖ్యమంత్రి కార్యాలయాలు, జిఎడి, గుంటూరు జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకునేందుకు నియమించారు.ఈ నెల మూడో వారంలో ప్రధాని పర్యటనకు రాజధానిలోని సచివాలయం వెనక వైపు ఉన్న 120 ఎకరాల ప్రాంతాన్ని ఎంపిక చేశారు. వేదికపై నుంచి రూ.లక్ష కోట్ల విలువైన పనుల ప్రారంభంతో పాటు పెట్టుబడులకు శ్రీకారం చుట్టనున్నారు. ఎటువంటి లోపం తలెత్తకుండా సిఆర్‌డిఎలో పలువురు అధికారులకు బాధ్యతలు అప్పగించారు. వేదిక ప్రదేశాన్ని చదును చేసే బాధ్యతలను సీఈ ధనుంజయకు, పార్కింగ్ ప్రదేశాలను సిద్ధం చేసే పనిని హౌసింగ్ సిఇ శ్రీనివాసులు, శిలాఫలకాలు, పైలాన్ ఏర్పాటు బాధ్యతలను మరో సిఇ జీవీ పల్లంరాజుకు, ఎడిసిఎల్ సిఇ ప్రభాకర్‌రావుకు అప్రోచ్ రోడ్ల మరమ్మతుల పనులు అప్పగించారు. ఐదు లక్షల ఇళ్లకు అనుమతులు ఇచ్చినట్లు గృహ సముదాయాల్లో అన్నిరకాల మౌలిక సదుపాయాలు కల్పించి, గృహ ప్రవేశాలకు ఏర్పాట్లు చేయాలని సీఎం గతంలోనే ఆదేశించారు. పేదలకు మంచి ఇళ్లు కట్టించి ఇవ్వాలని సదుద్దేశంతో గత టిడిపి ప్రభుత్వ హయాంలో ఇళ్ల నిర్మాణం చేపట్టింది. ఇతర దేశాల్లోనూ పలు నమూనాలు పరిశీలించి 201419 మధ్య టిడ్కో ఇళ్లను ప్రారంభించింది. అప్పట్లో కేంద్ర ప్రభుత్వం ఏపీకి 7,01,481 గృహాలు మంజూరు చేయగా రాష్ట్ర ప్రభుత్వం 5 లక్షల ఇళ్లకు పరిపాలన అనుమతులు మంజూరు చేసిందన్నారు.

# ప్రధాని మోడీ పర్యటనకు ముమ్మర ఏర్పాట్లు

**విజయవాడ,ఏప్రిల్13,ప్రభాతవార్తప్రతినిధి:** భారత ప్రధాని నరేంద్ర మోడీ రాష్ట్రంలో వచ్చే వారంతం లోపు పర్యటించే అవకాశాలున్నాయి,ఆయన పర్యటన తేది ఖరారు కావాల్సి ఉంది.అయినప్పటికి ఎరాజధానిలో ప్రధాని మోడీ పర్యటనకు సంబంధించి సిఆర్‌డిఎ అధికారులు ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు.ఈ నెల మూడో వారంలో ప్రధాని పర్యటనకు రాజధానిలోని సచివాలయం వెనక వైపు ఉన్న 120 ఎకరాల ప్రాంతాన్ని ఎంపిక చేశారు. వేదికపై నుంచి రూ.లక్ష కోట్ల విలువైన పనుల ప్రారంభంతో పాటు పెట్టుబడులకు శ్రీకారం చుట్టనున్నారు. ఎటువంటి లోపం తలెత్తకుండా సిఆర్‌డిఎలో పలువురు అధికారులకు బాధ్యతలు అప్పగించారు. వేదిక ప్రదేశాన్ని చదును చేసే బాధ్యతలను సిఇ ధనుంజయకు, పార్కింగ్ ప్రదేశాలను సిద్ధం చేసే పనిని హౌసింగ్ సిఇ శ్రీనివాసులు, శిలాఫలకాలు, పైలాన్ ఏర్పాటుబాధ్యతలను మరో సిఇ జీవీ పల్లంరాజుకు, ఎడిసిఎల్ సిఇ ప్రభాకర్ రావుకు అప్రోచ్ రోడ్ల మరమ్మతుల పనులు అప్పగించారు. ఈ నెలలో అమరావతి పనుల పునఃప్రారంభానికి ప్రధాని మోడీ రానున్నారు. ఈ నేపథ్యంలో సిఆర్‌డిఎ తరఫున పర్యవేక్షణ కోసం నోడల్ అధికారిగా అదనపు కమిషనర్ సూర్యసాయి ప్రవీణ్‌చంద్‌ను నియమించారు. పర్యటనకు సంబంధించి అవసరమైన ఏర్పాట్లను వేగంగా చేయడంతో పాటు ప్రధాని, ముఖ్యమంత్రి కార్యాలయాలు, జిఎడి, గుంటూరు జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకునేందుకు నియమించారు.

# గడువు దాటితే 30 రోజుల్లో వెళ్లిపోవాలి

>> వారు ఒక్కరోజు అధికంగా ఉంటే రోజుకు 998 డాలర్లు ఫైన్, సొంతంగా వెళ్లిపోకపోతే 1,000 నుంచి 5,000 డాలర్ల ఫైన్ విధించనున్నారు. జైలు శిక్షను కూడా విధించే అవకాశం ఉందని, వారికి భవిష్యత్తులో చట్టపరమైన మార్గంలో కూడా అమెరికాలోకి ప్రవేశం లభించదని చెప్పింది. ఈ నిర్ణయం నేరుగా హెచ్1బి, విద్యార్థి పర్మిట్లపై ఉండేవారికి వర్తించదు. కానీ, సరైన అనుమతులు లేకుండా అమెరికాలో ఉండిపోయే వారిపై మాత్రం దీనిని కచ్చితంగా అమలు చేయనున్నారు.



లక్నోలో ఆదివారం జరిగిన బైశాఖి మరియు ఖల్సా సజ్నా దివస్‌లో పాల్గొన్న యుపి సిఎం ఆదిత్య నాథ్

# రూ. 15 లక్షల ఎక్స్‌గ్రేషియా

>> ఈ ప్రమాదం జరిగిందన్నారు. ప్రమాదానికి గల కారణం బాణాసంచా తయారు చేస్తున్నప్పుడు మంటలు చెలరేగడంతో పెద్దయెత్తున పేలుడు జరిగినట్లు ప్రాథమికంగా అంచనాకు వచ్చినట్లు తెలిపారు. అగ్నిప్రమాదం ఘటన గురించి తెలుసుకున్న హోంమంత్రి అనిత హుటాహుటిన అక్కడికి వెళ్లి ఘటనా స్థలాన్ని అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ సహా అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, ఎస్పీ తుహిన్ సిన్హాతో కలిసి హోంమంత్రి పరిశీలించారు. అగ్నిప్రమాదంపై స్థానికులు, అధికారులతో హోంమంత్రి స్వయంగా మాట్లాడారు. ప్రమాదం జరిగిన వెంటనే అధికారులు సహాయక చర్యలు చేపట్టారన్నారు. చోడవరం,రావికమతం,నక్కపల్లి అగ్నిమాపక సిబ్బంది తక్షణం వచ్చి ఎగసిపడే మంటలను అదుపులోకి తెచ్చారన్నారు.

అగ్నిప్రమాదంపై సిఎం, డిప్యూటీ సిఎం, మంత్రి లోకేశ్ ఫోన్ చేసి ఆరా తీశారని హోంమంత్రి అనిత వెల్లడించారు. ఈ ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ జరుగుతుందని చెప్పారు. బాధ్యులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. గతంలో ఇలాంటి ఘటనలు జరిగితే రాష్ట్ర ప్రభుత్వం రూ.5లక్షలు చొప్పున పరిహారం ఇచ్చేదని.. సీఎం చంద్రబాబు మానవతా దృక్పథంతో ఇచ్చిన ఆదేశాలతో రూ.15 లక్షల పరిహారం ప్రకటిస్తున్నట్లు హోంమంత్రి అనిత తెలిపారు. బాధితుల వైద్య ఖర్చులను పూర్తిగా ప్రభుత్వమే భరిస్తుందని హోంమంత్రి హామీ ఇచ్చారు. ఏడుగురు తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని హోంమంత్రి తెలిపారు. వీరిలో మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిపారు. స్థానికులు, అధికారులు క్షతగాత్రులను ఘటన జరిగిన వెనువెంటనే సహాయక చర్యల్లో పాల్గొని ఆసుపత్రులకు తరలించినట్లు తెలిపారు. నర్సీపట్నం, విశాఖలోని కేజీహెచ్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వారిని హోంమంత్రి అనిత అనకాపల్లి ఎంపీ సీఎం రమేశ్ తో కలిసి పరామర్శించారు.

విశాఖ పరవాడ జవహర్‌లాల్‌నెహ్రూ ఫార్మాసిటీతో పాటు అచ్యుతాపురం సెజ్‌లోని ఫార్మా సంస్థల్లో చోటుచేసుకుంటున్న వరుస భారీ ప్రమాదాల నేపథ్యంలో అనకాపల్లి జిల్లాలో బర్న్ ఆస్పత్రిని ఏర్పాటు చేస్తామని హోంమంత్రి అనిత వెల్లడించారు. మండే గుణం కలిగిన ఫార్మా, రసాయన కంపెనీల్లో భద్రత ఎంత ముఖ్యమో కార్మికుల క్షేమం కూడా అంతే ముఖ్యమన్నారు. కేజీహెచ్ సిఎస్ ఆర్ బ్లాక్, ప్లాస్టిక్ సర్జరీ విభాగాల్లో చికిత్స పొందుతున్న బాధితులను హోంమంత్రి అనిత పరామర్శించారు. దుఖంలో ఉన్న బాధిత కుటుంబ సభ్యులకు ఆమె ధైర్యం చెప్పారు. ఐదుగురు క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించే విషయంలో వైద్యులు ప్రాధాన్యత తీసుకోవాలన్నారు. ప్రమాదంలో గాయపడిన ఒక్కొక్కరినీ పలకరించి వారి ఆరోగ్య పరిస్థితిపై హోంమంత్రి అడిగి తెలుసుకున్నారు.అనకాపల్లి, అచ్యుతాపురం సెజ్ వంటి పారిశ్రామిక ప్రాంతాలున్న నేపథ్యంలో జిల్లాలో త్వరలో బర్నల్ ఆసుపత్రి ఏర్పాటుకు కృషి చేస్తామని హోంమంత్రి వెల్లడించారు. ప్రభుత్వం అండగా ఉంది..త్వరలోనే క్షేమంగా బయటకి వస్తారని వారికి ధైర్యం చెప్పారు. ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని బాధిత కుటుంబ సభ్యులను హోంమంత్రి ఓదార్చారు. తన సొంత నియోజకవర్గమైన పాయకరావుపేటలో భాగమైన కోటవురట్లలో జరిగిన ప్రమాదంపై పిఎం, సిఎం, డిప్యూటీ సిఎం, ఐటీ మంత్రి లోకేశ్ వెంటనే స్పందించి ఎక్స్‌గ్రేషియా ప్రకటించడం పట్ల హోంమంత్రి అనిత ఎక్స్ వేదికగా స్పందించి కృతజ్ఞతలు తెలియజేశారు.

# సంస్కరణలతోనే మంచి ఫలితాలు

**విజయవాడ ఏప్రిల్ 13 ప్రభాతవార్త ప్రతినిధి:** విద్యారంగంలోను తమ ప్రభుత్వం అత్యుత్తమ సంస్కరణలను తీసుకుని వచ్చిందని సిఎం చంద్రబాబు స్పష్టం చేసారు.ఇంటర్‌లోనే ఈ ఏడాది మనం సాధించిన ఫలితాలు ప్రభుత్వ నిర్ణయాలను బలపరుస్తున్నాయన్నారు. ఇంటర్ ప్రథమ ద్వితీయ సంవత్సర ఫలితాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు గత దశాబ్ద కాలంలోనే ఎన్నడులేనంతగా ఈ ఏడాది అత్యధిక ఉత్తీర్ణత శాతం నమోదు చేశాయని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ఇంటర్ రెండో సంవత్సరం 69 శాతం ఉత్తీర్ణతతో గతేడాది కంటే 11 శాతం, మొదటి సంవత్సరంలో 47 శాతం ఉత్తీర్ణతతో 9శాతం పెరుగుదల నమోదైందని ఎక్స్‌లో శనివారం పేర్కొన్నారు. ఉత్తీర్ణత సాధించిన ఇంటర్ విద్యార్థులకు అభినందనలు తెలిపారు. విద్య వ్యవస్థలో సమూల మార్పులు తెచ్చేలా కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంస్కరణలు మెరుగైన ఫలితాన్ని ఇస్తున్నాయి. ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు పంపిణీ, మధ్యాహ్న భోజన పథకం , తరగతుల వారీ వాట్సప్ గ్రూపులు, కేంద్రీకృత మదింపు, పర్యవేక్షణ, కేర్‌టేకర్ విధానం తదితరాలు విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించడానికి దోహదం చేశాయి అని పేర్కొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఈ ఏడాది ఉత్తీర్ణత పెరిగిందని సీఎం చంద్రబాబు అన్నారు.. గత పదేళ్లతో పోల్చి చూస్తే ద్వితీయ సంవత్సరంలో ఈసారే అత్యధికంగా 69% మంది పాస్ అయ్యారు. ప్రథమ సంవత్సరం పరంగా 2016లో గరిష్ఠంగా 54% ఉత్తీర్ణులు కాగా 2015లో 47%, ఈసారి కూడా 47% ఉత్తీర్ణులయ్యారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల నుంచి ప్రథమ సంవత్సరంలో 50314 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 23799 మంది పాస్ అయ్యారు. సెకండియర్‌లో 39783 మందికిగానూ 27276 మంది ఉత్తీర్ణులయ్యారు. బాలుర కంటే బాలికల ఉత్తీర్ణత శాతం మెరుగ్గా ఉంది. జిల్లాల వారీగా చూస్తే ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో పార్వతీపురం మన్యం జిల్లా 70%,81% ఉత్తీర్ణతతో మొదటి స్థానంలో నిలిచింది. హైస్కూల్ ప్లస్ విద్యాసంస్థల్లో ఇంటర్ ఫస్టియర్‌లో కేవలం 34% ఉత్తీర్ణత నమోదైంది.

# హైదరాబాద్ చేరుకున్న డి.సిఎం పవన్

>> వెళ్లనున్నారు. సోమవారం ఉదయం తిరుమలలో శ్రీవారిని దర్శించుకుని తన కుమారుడు మార్క్ శంకర్ అగ్నిప్రమాదం నుంచి బయటపడినందుకు స్వామి వారికి మొక్కులు తీర్చుకోనున్నారు.

**ప్రధాని మోదీకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు**

మార్క్ శంకర్ క్షేమాన్ని ఆకాంక్షించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. కష్ట సమయంలో తనకు అండగా నిలిచారని, సింగపూర్‌లోని అధికారుల ద్వారా అందించిన సహాయం మరువలేనిదన్నారు. క్లిష్ట సమయంలో వారి సందేశాలు, ప్రార్థనలు ఎంతో ధైర్యాన్ని ఇచ్చాయన్న పవన్, ప్రధాని మోడీకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. తాను విశాఖ మన్యంలోని అడవితల్లి బాట కార్యక్రమంలో ఉండగా తనకు ప్రమాద సమాచారం అందిందని, సకాలంలో జోక్యం చేసుకుని తన కుటుంబానికి అపారమైన శక్తిని, ఉపశమనాన్ని కలిగించారంటూ ప్రధాని మోడీకి ధన్యవాదాలు తెలిపారు.

**హిందూ సాంప్రదాయాలు పాటిస్తా:డిక్లరేషన్ ఇచ్చిన డిప్యూటీ సిఎం భార్య**

ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ భార్య అన్నాలెజినోవా ఆదివారం రాత్రి కుమారుడు మార్క్‌శంకర్‌తో కలసి తిరుమలకు వచ్చారు.గాయత్రి సదన్ విశ్రాంతి భవనం వద్ద డిప్యూటీ ఇఒ హరీంద్రనాథ్ స్వాగతం పలికారు. కాగా ఆమె హిందూ సాంప్రదాయం పాటిస్తు డిక్లరేషన్‌పై సంతకం చేశారు. ఆమె తలనీలాలు సమర్పించారు. సింగపూర్‌లో జరిగిన అగ్నిప్రమాదం బారినుండి సురక్షితంగా బయటపడి కోలుకోవడంతో ఆమె ఆపదమొక్కులవాడికి మొక్కులు తీర్చుకునేందుకు చేరుకున్నారు.

# ఆరోపణలపై క్రిమినల్ కేసు!

>> టిటిడిని టార్గెట్ చేయడంతోదేవుడు ఆయనను శిక్షిస్తాడని వ్యాఖ్యానించారు. గత పాలకమండలి ఇంజనీరింగ్ విభాగంలో అన్నీ అక్రమాలేనని, ఇప్పటికీ కాంట్రాక్టర్లు మేము కమీషన్లు ఇచ్చాము బిల్లులు రాలేదని చెబుతున్నారని నాయుడు తెలిపారు. తిరుపతిలోని టిటిడి గోశాలలో వందల ఆవులు మృతిచెందాయని, ఈ ఘటన గోప్యంగా ఉంచారని ఇటీవల భూమన కరుణాకర్‌రెడ్డి మీడియాతో వ్యాఖ్యలు చేయడం పెద్ద సంచలనం కలిగించింది. దీనిపై ఆదివారం మధ్యాహ్నం టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, బోర్డు సభ్యుడు జి.భానుప్రకాశ్‌రెడ్డి, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, రాష్ట్ర యాదవకార్పొరేషన్ ఛైర్మన్ నరసింహయాదవ్, శాప్స్ ఛైర్మన్ ఎ.రవినాయుడు, టిడిపి మీడియావిభాగం రాష్ట్ర కోఆర్డినేటర్ బి.శ్రీధర్‌వర్మ, నగరపాలకసంస్థ ఉపమేయర్ ఆర్‌సి మునికృష్ణతో కలసి నిజనిర్ధారణ కమిటీగా ఎస్వీగోశాలను తనిఖీ చేశారు. టిటిడిపై,ఎస్వీగోశాలలో ఆవులు మృతిచెందాయనే అసత్య ఆరోపణలను ఖండించారు. గత ఐదేళ్లలో టిటిడి ధార్మికసంస్థను ధనార్జనసంస్థగా మార్చుకున్నారని ఆరోపించారు.టిటిడిని అప్రతిష్ట చేయడానికి వైఎస్సార్సీ నేతలు పాల్పడటం సిగ్గుచేటన్నారు.కమీషన్ల కోసం భక్తులకు వసతిసౌకర్యంగా ఉన్న భవనాలను కూలదోసిన ఘనత కరుణాకర్‌రెడ్డిదేనన్నారు. గోవుతో రాజకీయం చేయడం మంచిదికాదని హెచ్చరించారు. కల్తీనెయ్యి కేసును మరుగునపెట్టడానికి టిటిడిపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఎద్దేవాచేశారు. సామాజిక మాధ్యమాలను వేదికగా చేసుకుని టిటిడిపై, ఎస్వీ గోశాలపై, ఛైర్మన్ బిఆర్‌నాయుడుపై అసత్య ఆరోపణలు చేస్తున్న భూమనపై చట్టరీత్యా క్రిమినల్ కేసులు నమోదుకు త్వరలోనే చర్యలు తీసుకుంటామని తనదైన శైలిలో ప్రకటించారు.

# అందరికీ అందుబాటులో ఆధునిక వైద్యం

>> ఎంపిక చేయడం జరిగింది. కార్పోరేట్ ఆసుపత్రులకు ధీటుగా మంగళగిరి వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిని తీర్చిదిద్దుతాం, వంద పడకల ఆసుపత్రి నిర్మాణంపై అనేకసార్లు సమీక్షించి ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేసిన తర్వాతే భవన నమూనాలు ఖరారు చేయడం జరిగింది. జోనింగ్, స్టాఫింగ్, మెరుగైన సౌకర్యాలు అందిస్తాం. అమరావతి పనులు కూడా ప్రారంభం అయ్యాయి. ఆర్థో, డయాలసిస్ సెంటర్ వంటి వాటిని అందుబాటులోకి తీసుకువస్తాం. తలసేమియా, డీ అడిక్షన్ సెంటర్ ను కూడా ఏర్పాటుచేస్తాం. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు గారు ప్రతి నియోజకవర్గంలో వంద పడకల ఆసుపత్రిని నిర్మించాలని నిర్ణయించారు. అందులో భాగంగా రెండో కేబినెట్ మీటింగ్ లోనే మంగళగిరికి వంద పడకల ఆసుపత్రిని కేటాయించడం జరిగింది.అన్ని ప్రాంతాలు సమగ్రంగా అభివృద్ధి చెందాలనేదే కూటమి ప్రభుత్వ లక్ష్యం. ఎన్నికల ముందు మంగళగిరి ప్రజలకు ఇచ్చిన హామీలను పద్ధతి ప్రకారం నెరవేరుస్తున్నాం. మంగళగిరి ప్రజల కోసం అహర్నిశలు పనిచేస్తాం. అన్ని ప్రాంతాలు సమగ్రంగా అభివృద్ధి చెందాలనేదే కూటమి ప్రభుత్వ లక్ష్యం. అందులో భాగంగానే మంగళగిరిని అభివృద్ధి చేస్తాం.

**మంగళగిరి అన్ని రంగాల్లో నెం.1గా ఉండాలి**

మంగళగిరి అన్ని రంగాల్లో నెం.1గా ఉండాలి. ప్రజలపై కూడా బాధ్యత ఉంది. ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు సహకరించాలి. మంగళగిరిని చెత్తరహిత నగరంగా నిలపాలి. మంగళగిరిలో వెయ్యి టన్నుల చెత్త బయటపడింది. స్వచ్ఛతలో కూడా మంగళగిరి నెం.1గా ఉండాలంటే ప్రజల సహకారం కావాలి. పారిశుద్ధ్య కార్మికులు కూడా బాగా పనిచేస్తున్నారు. ఏడాది సమయం ఇస్తున్నా. తర్వాత నేనే కర్ర పట్టుకుని తిరుగుతా. ఎవరి ఇంటి ముందైనా చెత్త ఉంటే వారితో పాటు నేను కూడా చెత్త ఎత్తుతా. స్వచ్ఛత, ఆరోగ్యంలో నెం.1గా ఉండాలంటే ప్రజల సహకారం చాలా అవసరం. మంగళగిరి ప్రజలకు డయాబెటిస్, హైపర్ టెన్షన్, కొలెస్ట్రాల్ చాలా ఎక్కువగా ఉంది. ఎన్టీఆర్ సంజీవని క్లినిక్‌ల ద్వారా ఈ విషయం తెలిసింది. ప్రతిరోజూ వాకింగ్ చేయాలని చెప్పా. పార్క్‌లు కావాలని అడిగారు. ఇటీవల ఎస్ఎల్ఎన్ పార్క్‌ను ప్రారంభించాం. మంగళగిరిలో 30 పార్క్‌లు, చెరువులు అభివృద్ధి చేస్తాం. కల్యాణ మండపాలు నిర్మిస్తాం. వంద పడకల ఆసుపత్రిని ఏడాదిలోగా పూర్తిచేస్తాం. నాణ్యతలో ఎక్కడా రాజీపడకుండా నిర్మిస్తాం. భారతదేశానికే ఆదర్శంగా వంద పడకల ఆసుపత్రిని తీర్చిదిద్దుతాం. మంగళగిరి ప్రజల మూడు దశాబ్దాల కల. ఆ కలను నెరవేర్చే అవకాశం మనకు వచ్చింది. అందరి సహకారంతో నిర్మిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, పద్మశాలీ వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, టీటీడీ బోర్డు మెంబర్ తమ్మిశెట్టి జానకీ దేవి, తెనాలి సబ్ కలెక్టర్ వి.సంజనా సింహా, ఎంటీఎంసీ కమిషనర్ అలీం బాషా, హాస్పిటల్ డెవలప్ మెంట్ కమిటీ సభ్యులు డాక్టర్ మాజేటి వంశీకృష్ణ, డాక్టర్ కేవీఎస్ సాయిప్రసాద్, డాక్టర్ మాగంటి ప్రసాద్, డాక్టర్ రాజు నాయుడు, డాక్టర్ శ్రావణ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# మండుతున్న ఎండలు

>> శ్రీకాకుళం జిల్లాలో 7 మండలాలు, విజయనగరం 11, పార్వతీపురం మన్యం 10, ఏలూరు జిల్లాలో భీమడోలు, ఎన్టీఆర్ జిల్లాలో జి.కొండూరు మండలాల్లో తీవ్ర వడగాలులు, అలాగే 67 మండలాల్లో వడగాలులు ప్రభావం చూపాయని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ రోణంకి కూర్మనాథ్ తెలిపారు. ఇకసోమవారం 12 మండలాల్లో తీవ్ర, 19 మండలాల్లో వడగాలులు వీచేందుకు అవకాశం ఉందన్నారు.

ఇప్పటి వరకు కడప జిల్లాలోని అట్లూరులో అత్యధికంగా 41.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు అయింది. ఆ తర్వాత ప్రకాశం జిల్లాలోని గుంటుపల్లిలో 41.2 డిగ్రీలు, నంద్యాల జిల్లా దొర్నిపాడు, పల్నాడు జిల్లా రావిపాడు 40.9 డిగ్రీలు, నెల్లూరు జిల్లా అయ్యపరెడ్డిపాలెంలో 40.7డిగ్రీలు,, ఏలూరు జిల్లా కామవరపుకోట, చిత్తూరు జిల్లా తవణంపల్లెలో 40.6 డిగ్రీలు, బాపట్ల జిల్లా వల్లపల్లిలో 40.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి. అదే విధంగా రాష్ట్రవ్యాప్తంగా మరో 25 ప్రాంతాల్లోనూ 40డిగ్రీలు, పైగా ఉష్ణోగ్రతలు రికార్డు అయినట్లు రాష్ట్ర విపత్తు నిర్వహణా సంస్థ వెల్లడించింది.

ఇదే సందర్భంలో ఆగ్నేయ మధ్యప్రదేశ్, పరిసర ప్రాంతాలలో విదర్భ మీదుగా తెలంగాణ మధ్య ప్రాంతాల వరకు ఉన్న ఉపరితల ఆవర్తనం నుండి ఒక ద్రోణి సగటు సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తులో కొనసాగుతోంది. కోస్తా ఆంధ్ర ప్రదేశ్, యానాం మధ్య ప్రాంతాలు, దాని పరిసర ప్రాంతాలలో ఉపరితల ఆవర్తనం సగటు సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తులో కొనసాగుతోంది. వీటి ఫలితంగా రాష్ట్రంలో రాగల మూడు రోజుల వరకు వాతావరణ సూచనలు ఎలా ఉన్నాయంటే .. ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్ - యానాంలలో ఈరోజు తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన ఈదురు గాలులు గంటకు 40-50 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది. సోమవారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన ఈదురు గాలులు గంటకు 30-40 కి.మీ. వేగం తో వీచే అవకాశం ఉంది.

మంగళవారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన ఈదురు గాలులు గంటకు 30-40 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది. దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్‌లలో ఈరోజు తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. సోమవారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండుచోట్ల కురిసే అవకాశముంది. రాయలసీమలో ఈరోజు, రేపు, ఎల్లుండి తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. కోస్తా ఆంధ్రప్రదేశ్, యానాంలో రాగల రెండు రోజుల్లో వేడి, తేమతో కూడిన వాతావరణం ఏర్పడే అవకాశము ఉంది. తరువాత మూడు రోజుల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు స్వల్పంగా తగ్గే అవకాశముంది. రాయలసీమలో రాగల రెండు రోజుల్లో గరిష్ట ఉష్ణోగ్రతలో గణనీయమైన మార్పులేదు. తర్వాతి మూడు రోజుల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు స్వల్పముగా తగ్గే అవకాశముంది.

## వారం - వర్జ్యం

తేది : 14-04-2025, సోమవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, కృష్ణ పక్షం
కృ.పాడ్యమి ఉ.8.25
స్వాతి రా.12.13
వర్జ్యం ఉ.6.30-8.18
దు.ము.12.34-1.24, 2) మ.3.04-3.54
శుభసమయం ; ఉ.9.20-10.15
రాహుకాలం – ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** ఋణపత్తిడులు ఎదురై చికాకులు పెడతాయి. ముఖ్యమైన పనులు నిదానంగా పూర్తి చేస్తారు.

**వృషభం:** బంధువులతో ఏర్పడిన తగాదాలు పరిష్కారించుకుంటారు. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.

**మిథునం:** దూరప్రాంతాల నుండి వచ్చిన సమాచారం కొంత ఊరట చెందుతారు. ఖర్చులు పెరుగుతాయి.

**కర్కాటకం :**అనుకోని అవకాశాలు లభిస్తాయి. వీటిని సద్వినియోగం చేసుకోండి.ప్రయాణాలు. వస్తుసేకరణ.

**సింహం:** కీలక నిర్ణయాలలో నిర్లక్ష్యం తగదు. ఖర్చులు పెరిగినా అధిగమించి ముందుకుసాగుతారు.

**కన్య :** దూర ప్రాంతాల నుండి శుభవార్తలు అందుకుంటారు. ఆకస్మిక ధన, వస్తువులు లాభిస్తాయి. వాహనయోగం.

**తుల :**వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం లభిస్తుంది. కొత్తకార్యక్రమాలు చేపట్టి సకాలంలో పూర్తి చేస్తారు.

**వృశ్చికం:**సన్నిహితులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారించుకుంటారు. ఊహించని సంఘటనలు.

**ధనుస్సు:** వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. ఆరోగ్యంపట్ల మెలుకువ అవసరం.

**మకరం:** విలువైన వస్తువులు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు. వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి.

**కుంభం:** ఆస్తి వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. ప్రయాణాలలో నూతన పరిచయాలు.

**మీనం :** బంధువర్గంతో ఏర్పడిన తగాదాలు పరిష్కారించుకుంటారు. దూరప్రాంతాల నుండి శుభవార్తలు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

14-4Pg3exHMNWJQE.qxd:14-4Pg3exHMNWJQE.qxd 1/1/02 7:52 AM Page 1



# అబద్ధాలతో బురదజల్లితే రాజకీయజీరో అవుతావు

## దైవసంస్థపై ఆరోపణలు చేస్తే ఊరుకోను

### ఎస్వీగోశాల తనిఖీల్లో టిటిడి ఛైర్మన్ నాయుడు





**తిరుమల,ఏప్రిల్ 13ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన హిందూ ధార్మికసంస్థపై, టిటిడి ఎస్వీగోశాలలో గోవుల సహజమరణాలను సొంత రాజకీయాల కోసం కుట్రలు చేస్తే రాజకీయ జీరో అవుతావని మాజీ ఛైర్మన్,వైసిపి నేత భూమన కరుణాకర్‌రెడ్డి తీరుపై టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు మండిపడ్డారు. ప్రతిరోజూ అసత్యఆరోపణలు, పచ్చి అబద్దాలతో దైవసంస్థపై బురదజల్లి రాజకీయ లబ్ధిపొందాలని చూస్తే దేవుడు క్షమించడని అన్నారు. తనపై వ్యక్తిగతంగా ఏమైనా ఉంటే ఆరోపించుకోగానీ దైవసంస్థమీద అసత్యఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోనని హెచ్చరించారు. తిరుపతి ఎస్వీ గోశాలలో వంద గోవులు మరణించాయని మాజీ ఛైర్మన్ కరుణాకర్‌రెడ్డి చేసిన ఆరోపణలపై ఆదివారం మధ్యాహ్నం టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు గోశాలను తనిఖీ చేశారు. టిటిడి బోర్డు సభ్యుడు జి.భానుప్రకాశ్‌రెడ్డి, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, రాష్ట్ర యాదవకార్పొరేషన్ ఛైర్మన్ నరసింహయాదవ్, శాప్స్ ఛైర్మన్ ఎ.రవినాయుడు, టిడిపి మీడియావిభాగం రాష్ట్ర కోఆర్డినేటర్ బి.శ్రీధర్‌వర్మ, నగరపాలకసంస్థ ఉపమేయర్ ఆర్‌సి మునికృష్ణతో నిజనిర్ధారణ కమిటీతో పరిశీలించారు. అక్కడ ఆవులను ,వాటికి అందుతున్న పచ్చిగడ్డి, దాణా, మంచినీరు తదితర వాటిని స్వయంగా గమనించారు. అంతేగాక గడ్డిని ఆవులకు తినిపించారు.ఆవుదూడను చేతిలోకి తీసుకుని రైతుబిడ్డగా నిరూపించారు. తనకు వ్యవసాయం, రైతు కష్టాలు తెలుసునని, గోమాతలను దేవునితో సమానంగా పూజిస్తామని అన్నారు. గోశాల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం లేదని, గోవులకు ఎప్పటికప్పుడు దాణా, అవసరమైన వైద్యసేవలు అందిస్తున్నారన్నారు. ఎక్కడో మృతిచెందిన గోవుల ఫోటోలను,గత పాలనలో గోశాలలో మరణించిన గోవుల ఫోటోలను చూపి అసత్యప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. గతంలో టిటిడి ఛైర్మన్‌గా ఉన్న ఆయన కాలంచెల్లిన మందులు, పురుగులు పడ్డదాణా పంపిణీచేసినట్లు ఆయన పాలనలో విజిలెన్స్ నివేదిక స్పష్టం చేసిందన్నారు. ఈ సందర్భంగా అప్పటి విజిలెన్స్ నివేదికను, అందుకు సంబంధించిన ఫోటోలును మీడియాకు చూపారు. గోశాలలో గోవుల సహజమరణాలను రాజకీయాల కోసం వాడుకునే కుట్రదారుడు భూమన అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయనకు దేవుడంటే భయంలేదని, భక్తిలేక రోజూ ఏదో ఒక అబద్ధం మాట్లాడుతున్నారని, టిటిడి సంస్థపై ఏదైనా నిజాలు చెబితే సరిదిద్దుకుంటామన్నారు. తాను టిటిడి ఛైర్మన్ అయ్యాక ఒక్కరూపాయి కూడా అవినీతి మరకలేకుండా ఛైర్మన్‌గా సేవలందిస్తున్నానని బిఆర్‌నాయుడు తెలిపారు. గతంలో కమీషన్ల ఛైర్మన్‌గా కరుణాకర్‌రెడ్డి అపకీర్తి మూటగట్టుకున్నారని విమర్శించారు. గోవులన్నీ ఆరోగ్యంగానే ఉన్నాయని, వాటికి పౌష్టికాహారమైన దాణా కూడా అందిస్తున్నారని తెలిపారు.

## ఆటోను ఢీకొట్టిన గుర్తుతెలియని వాహనం

# ముగ్గురు దుర్మరణం:11 మందికి తీవ్ర గాయాలు

### సిఎం చంద్రబాబు దిగ్భ్రాంతి





గాయపడిన వారిని పరామర్శిస్తున్న మున్సిపల్ ఛైర్మన్

**హిందూపురం ఏప్రిల్ 13 ప్రభాతవార్త:** శ్రీసత్యసాయిజిల్లా పరిగి పోలీస్ స్టేషన్ పరిధిలోని కొడికొండ శిర జాతీయ రహదారిపై ఆదివారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. గుర్తుతెలియని వాహనం ఆటోను ఢీకొట్టడంతో అందులో ప్రయాణిస్తున్న 14 మందిలో ముగ్గురు మహిళలు అక్కడికక్కడే దుర్మరణం చెందగా 11 మంది తీవ్రంగా గాయపడ్డారు. గుడికి వెళ్లి వస్తున్న పెను ప్రమాదానికి గురైన భక్తులు వివరాలు ఇలా ఉన్నాయి. పెనుకొండ నియోజకవర్గం రొద్దం మండలం దొడగట్ట గ్రామానికి చెందిన 14 మంది అపే ఆటోలో హిందూపురం మండలం కొటిపి గ్రామంలోని శ్రీ చౌడేశ్వరి దేవాలయానికి శనివారం వచ్చి పూజలు, భజనలు నిర్వహించారు. చైత్ర పౌర్ణమి సందర్భంగా అమ్మవారికి మొక్కులు చెల్లించుకునేందుకు వీరంతా ఇక్కడికి వచ్చారు. ఆలయంలోనే రాత్రి నిద్ర చేసి తెల్లవారుజామున దొడగట్ట గ్రామానికి తిరుగు ప్రయాణమయ్యారు. తెల్లవారుజామున 4:30 గంటల సమయంలో పరిగి మండలం ధనాపురం గ్రామం పరిసరాల్లోకి రాగానే ఆటోను గుర్తుతెలియని వాహనం వేగంగా ఢీకొని వెళ్లిపోయింది. అత్యంత వేగంగా వచ్చి వాహనం ఢీకొన్నందున ఆటో నుజ్జునుజు అయి పక్కనే కంపచెట్లలో పడిపోగా అందులో ఉన్న 14 మంది చెల్లా చదురుగా పడిపోయారు. అలివేలమ్మ(40), సాకమ్మ(70), వెంకటలక్ష్మ మ్మ(60)లు ఘటనాస్థలిలోనే దుర్మరణం చెందారు. గాయపడిన 11 మందిలో ఏడుగురు పరిస్థితి విషమంగా ఉండగా నలుగురు స్వల్పంగా గాయపడ్డారు. క్షతగాత్రుల వివరాలు అంజన్ రెడ్డి(53), ప్రమీల(43), పాపమ్మ(65), విజయ్(18), బాబు(34), అభినవ్ (14), అనిల్ కుమార్(12),అంజనమ్మ(60), రూప(19), యశ్వంత్ రెడ్డి(20), సుజాత(45) ఉన్నారు. దుర్ఘటన సమాచారం తెలుసుకున్న పరిసర గ్రామాల ప్రజలు హుటా హుటిన అక్కడికి చేరుకుని క్షతగాత్రులను హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సహాయక చర్యల్లో పోలీసులు పాల్గొన్నారు. పరిగి ఎస్ఐ రంగడు మాట్లాడుతూ హిట్ అండ్ రన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు. ప్రమాదానికి కారణమైన గుర్తుతెలియని వాహనం గుర్తించేందుకు దర్యాప్తు చేపట్టామని వివరించారు. హిందూపురం మున్సిపల్ ఛైర్మన్ డిఇ రమేష్‌కుమార్ పలువురు నాయకులు హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని బాధితులను పరామర్శించారు. మెరుగైన వైద్య సేవలను అందించాలని డాక్టర్లకు సూచించారు. అదే విధంగా ఎంపీ పార్థసారథి, ఆర్.డి.ఓ. ఆనంద్ క్షతగాత్రులను పరామర్శించారు. ఘోర రోడ్డు ప్రమాదం ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.



## కుమారుడు మార్క్‌శంకర్‌తో తిరుమలలో అన్నాలెజినోవా

**తిరుమల,ఏప్రిల్13ప్రభాతవార్తప్రతినిధి:** ఉప ముఖ్య మంత్రి పవన్‌కల్యాణ్ భార్య అన్నాలెజినోవా ఆదివారం రాత్రి కుమారుడు మార్క్ శంకర్‌తో కలసి తిరుమలకువచ్చారు. సిం గపూర్‌లో జరిగిన అగ్నిప్రమాదం బారినుండి సురక్షితంగా బయటపడి కోలుకోవడంతో ఆమె ఆపద మొక్కులవాడికి మొక్కులు తీర్చుకునేందుకు చేరుకున్నారు. గాయత్రి సదన్ విశ్రాంతి భవనం వద్ద డిప్యూటీ ఇఒహరీంధ్రనాథ్ స్వాగతం పలికారు. ఆమె తలనీలాలు సమర్పించుకుని, సోమవారం ఉదయం కుమారుడుతోకలసి శ్రీవారిని దర్శించుకుంటారు. టిటిడిఅధికారులు ఏర్పాట్లు చేశారు.

## బాణసంచా ప్రమాదంపై సిఎం చంద్రబాబు దిగ్భ్రాంతి

### ఘటనపై అనకాపల్లి జిల్లా కలెక్టర్, ఎస్పీ, హోంమంత్రి అనితతో ఫోన్‌లో మాట్లాడిన సిఎం

**విజయవాడ, ఏప్రిల్ 13,ప్రభాతవార్తప్రతినిధి:** అనకాపల్లి జిల్లా, కోటవురట్లలో బాణసంచా తయారీ కేంద్రంలో అగ్నిప్రమాదం చోటుచేసుకుని ఆరుగురు కార్మికులు మృతి చెందడంపై సీఎం చంద్రబాబు నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఘటనపై జిల్లా కలెక్టర్, ఎస్పీ, హోంమంత్రి అనితతో సీఎం ఫోన్‌లో మాట్లాడారు. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. అగ్నిప్రమాద సమయంలో కర్మాగారంలో ఎంతమంది కార్మికులు ఉన్నారని, వారి పరిస్థితి ప్రస్తుతం ఎలా ఉందని సీఎం ఆరా తీశారు. బాధిత కుటుంబాలను ఆదుకుంటామని, ధైర్యంగా ఉండాలని అన్నారు. ఘటనపై విచారణ చేసి తనకు నివేదించాలని ఆదేశించారు. గాయపడిన వారిలో ఇద్దరి పరిస్థితి ఆందోళనకరంగా ఉందని అధికారులు సీఎంకు వివరించారు. అత్యవసరమైన అన్ని రకాల వైద్య సేవలు బాధితులకు అందేలా చూడాలని, బాధితుల ఆరోసి పరిస్థితిని తనకు ఎప్పటికప్పుడు నివేదించాలని సీఎం చంద్రబాబు సూచించారు.

**బాణా సంచా వైద్య ఆరోగ్య శాఖామంత్రి దిగ్భ్రాంతి**

కోటవురట్ల బాణసంచా తయారీ కేంద్రం అగ్నిప్రమాదంలో ఆరుగురు మృతి చెందడంపై వైద్య ఆరోగ్య శాఖామంత్రి దిగ్భ్రాంతివ్యక్తం చేసారు. అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ఘటనపై ఆరా తీసిన మంత్రి సత్యకుమార్ యాదవ్అనకాపల్లి జిల్లా, కోటవురట్లలో బాణసంచా తయారీ కేంద్రంలో అగ్నిప్రమాదం చోటుచేసుకుని ఆరుగురు కార్మికులు మృతి చెందడంపై విచారం వ్యక్తం చేసిర వైద్య ఆరోగ్య శాఖామంత్రి సత్యకుమార్ యాదవ్ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలదించాలని ఆదేశించారు. బాధిత కుటుంబాలను అన్ని విధాలా ఆదుకుం టామన్న మంత్రి గాయ పడిన వారిలో ఆందోళకరంగా ఉన్న ఇద్దరికి యుద్ధ ప్రాతిపదికన చికిత్స అందించాలని ఆదేశించిన మంత్రి అన్ని రకాల అత్యవసర వైద్య సేవలు బాధితులకందేలా చూడాలన్న మంత్రి సత్యకుమార్ యాదవ్బాధితుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలియజేయాలని వైద్యాధికారుల్ని ఆదేశించారు.

## బాణసంచా ప్రమాదంపై జగన్ తీవ్ర దిగ్భ్రాంతి

**విజయవాడ,ఏప్రిల్13,ప్రభాతవార్తప్రతినిధి:** అనకాపల్లి జిల్లాలోని బాణసంచా తయారీ కేంద్రంలో జరిగిన భారీ అగ్ని ప్రమాదంపై వైసిపి అధినేత వైఎస్.జగన్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ ఘటనలో పలువురు మరణించడం, మరికొందరు తీవ్రంగా గాయపడడంపై విచారం వ్యక్తం చేశారు. మరణించినవారి కుటుంబాలకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ ప్రమాదంలో మరణించిన, గాయపడినవారి కుటుంబాలకు తోడుగా నిలవాలని వైసిపి నాయకులకు సూచించారు.

క్షతగాత్రులకు మంచి వైద్యం అందించేలా చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబాలు తిరిగి కోలుకునేలా అన్నిరకాలుగా ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రమాదం జరిగిన ప్రాంతంలో సహాయక చర్యలు చేపట్టాలని పార్టీ శ్రేణులకు వైఎస్ జగన్ ఆదేశాలిచ్చారు.

## ఎంబిబిఎస్ విద్యార్థుల మాల్ ప్రాక్టీస్‌పై విచారణ

**విజయవాడ, ఏప్రిల్ 13 ప్రభాతవార్త ప్రతినిధి:** సిద్దార్థ వైద్య కళాశాలల్లో మళ్ళీ ఎంబీబీఎస్ విద్యార్థుల మాల్ ప్రాక్టీస్ కలకలం రేపింది. ఈ వ్యవహారంపై ఎన్టీఆర్ ఆరోగ్య.వైద్యవిశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ విచారణకు ఆదేశించినట్లు సమాచారం. ఇటీవల జనరల్ మెడిసిన్ పరీక్ష రాస్తూ పట్టుబడ్డ ముగ్గురు విద్యార్థులు పట్టుబడ్డారు. నిన్న కుడా కమ్యూనిటీ మెడిసిన్ పరీక్ష రాస్తూ ఇద్దరు విద్యార్థులు పట్టుబడ్డారు. మాల్ ప్రాక్టీస్ కు పాల్పడిన విద్యార్థులను ఎన్నారై, నిమ్రా కళాశాల విద్యార్థులుగా గుర్తించారు. 160 మంది విద్యార్థులు పరీక్ష రాస్తుండగా ఇద్దరు పట్టుబడ్డారు. ఇటీవల ఘటనతో యునివర్సిటీ స్పెషల్ స్క్వాడ్‌ను రంగంలోకి దించింది. స్క్వాడ్ తనిఖీల్లో స్లిప్పులతో దొరికిపోయారు. ఇద్దరు విద్యార్థులు, విద్యార్థుల జవాబు పత్రాలను గుర్తింపు కార్డులను ఇన్విజిలెటర్లు స్వాధీనం చేసుకున్నారు. జవాబు పత్రాలను మాల్ ప్రాక్టీస్ కమిటీకి అధికారులు పంపించారు. ఈ నెల 21వ తేదీ వరకు పరీక్షలు జరగనున్నాయి. వరుస మాల్ ప్రాక్టీసు ఘటనలతో ప్రభుత్వం సీరియస్ అయ్యింది. ఈ క్రమంలో మెడికల్ పరీక్షల్లో స్క్వాడ్, ప్లైయింగ్ స్క్వాడ్స్ ఏర్పాటు చేసారు. అయితే ఈ వ్యవహారం ఎంబీబీఎస్ పరీక్షల్లో జరగడం రివాజుగా మారింది. ముందుగానే మాట్లాడుకుని విద్యార్థులకు కొన్ని విద్యా సంస్థలు మాల్ ప్రాక్టీస్‌కు ప్రోత్సహిస్తు న్నాయనే అభియోగాలున్నాయి. ఈ వ్యవహారంపై హెల్త్ యూనివర్శిటీ రిజిస్ట్రార్ సీరియసయి విచారణకు ఆదేశించినట్లు సమాచారం.

## గుంటూరులో 11 మంది పోలీస్‌లను సస్పెండ్ చేయడం అరాచకానికి నిదర్శనం: పేర్ని నాని

**విజయవాడ, ఏప్రిల్ 13 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ సీఎం చంద్రబాబు కక్షసాధింపులకు ఇచ్చిన ప్రాధాన్యత,వాస్తవాలను గుర్తించడానికి ఇవ్వరని మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య(నాని) ఆరోపించారు. మచిలీపట్నం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గుంటూరులో 11మంది పోలీస్‌లను సస్పెండ్ చేయడం చేస్తూ కూటమి పాలన అర్థం అవుతోందని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పోలీసులు ఈ చర్యలు గుర్తించాలని ఆయన అన్నారు. చంద్రబాబు ప్రభుత్వంలో అధికారులను వాడుకొని వదిలేయడం సర్వసాధారణమని ఎస్సై, సిఐలు గమనించాలని ఆయన అన్నారు. చంద్రబాబు ఎవరినైనా ఎర వేస్తాడు, ఎవరినైనా బలిచేస్తాడని ఘాటు వ్యాఖ్యలు చేసారు. అధికారి, బంధువు, పోలీస్, కార్యకర్త ఇలా ఎవరైనా చంద్రబాబుకి ఒకటే. కార్యకర్తను మెప్పించడానికి 11 మందికి పనిష్మెంట్ ఇవ్వడం ఏంది? రెడ్ బుక్ చూసో, లోకేష్ మాటలను చూసో చంద్రబాబు మాటలను చూసో ఓవరాక్షన్ చేసేవారు ఉన్నారని ఆయన అన్నారు. దొంగ కేసులు పెట్టడం కొట్టడం తిట్టడం చేస్తున్నారు. జాగ్రత్తగా ఉండండని ఆయన అన్నారు. ఈ తండ్రి కొడుకులను పవన్ కల్యాణ్ ను నమ్ముకుంటే మీకు ఏ గతి పడుతుందో మనకు పోలీస్‌లను చూస్తే అర్థమవుతుందని ఆయన తెలిపారు. మీరు హుందాతనం మర్చిపోయి. రెడ్ బుక్ రచయిత లోకేష్ ను చూసుకొని అడ్రస్ తెలియని పవన్ కల్యాణ్ చూసుకొని మీరు రెచ్చిపోతే తిప్పలు తప్పవని వార్నింగ్ ఇచ్చారు. కూటమి కార్యక ర్తలు మీరు జెండాలు మోయండి తప్పులేదు. పార్టీకి పనిచేయండి. కానీ మీకు విలువ లేదు, దిక్కులేదని అన్నారు. ఎమ్మెల్యేలు దోచుకునే పనిలో వారు ఉన్నారని అలాగే పవన్ కల్యాణ్ కూడా దోచుకునే పనిలో వారు ఉన్నారని పేర్ని నాని ఘాటు వ్యాఖ్యలు చేసారు.

## రేపటి నుంచి ముత్యాలమ్మ జాతర



**శ్రీకాళహస్తి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంలో శక్తి నిలయాలుగా బాసిల్లుతున్న ఆలయాల్లో ఒకటైన ముత్యాలమ్మ ఆలయంలో సాంప్రదాయపద్దతుల్లో జాతర ఉత్సవం ఆదివారం రాత్రి చాటింపుతో జాతర ప్రారంభం అయ్యింది. ఈనెల 15వ తేదీన మంగళవారం ఉ.8గం.నుంచి 9గం.వరకు గెరిగ ఉత్సం, మైలముగ్గు, సాయంత్రం శేషపాన్పుముగ్గు, 16న ఉదయం 9గం.లకు పోతురాజు ముగ్గు, మద్యాహ్నం 12గంటలకు అన్నదానం, సాయంత్రం 3గం.లకు రేణుకాదేవి ముగ్గు, రాత్రి మహాకుంభం, 17న ఉదయం 8గంటలకు ముత్యాలమ్మ ముగ్గు, గంగపెట్టె ఊరేగింపు, రాత్రి 8గం.లకు అమ్మవారి గ్రామోత్సవం నిర్వహించనున్నారు.

**మైలు ముగ్గులో అమ్మవారి దర్శనం ప్రత్యేకం:** ముత్యాలమ్మ ఆలయంలో మంగళవారం మధ్యాహ్నం అమ్మవారి విశ్వరూప దర్శనాన్ని మైలు ముగ్గుగా తీర్చిదిద్దనున్నారు. ఈ మైలుముగ్గుకు విశేష పూజలను సాంప్రదాయపద్దతుల్లో నిర్వహించుటకు సన్నాహాలు చేపట్టనున్నారు. అమ్మవారి జాతరను పురస్కరించుకొని స్థానిక మహిళలు అధిక సంఖ్యలో తరలి వచ్చి ఆలయ ఆవరణంలో పొంగళ్ళు పెట్టి సాంప్రదాయపద్ధతుల్లో మొక్కులు చెల్లించుకోవడంతో పాటు ఆలయం ఆవరణలో విచ్చేసిన భక్తులకు అంబళ్ళు పంపిణికి ఏర్పాట్లు చేస్తున్నారు. పట్టణ నలుమూలల నుండి భక్తజనాలు తరలి వచ్చి అమ్మవారి దివ్య దర్శనాన్ని దర్శించుకొని పూజలు జరిపించుకొనుటకు సన్నాహాలు చేపట్టారు.

# తిరుమల సమాచారం



## భూమనకు మంచి బుద్ధిని ప్రసాదించుస్వామి

### అవాస్తవాలు ప్రచారంచేస్తే మూల్యం చెల్లించుకోకతప్పదు

### అలిపిరిలో టిడిపి నేతలు గోపూజలు

**తిరుమల,ఏప్రిల్ 13ప్రభాతవార్తప్రతినిధి:** దేవుడితో రాజకీయాలు చేస్తున్న గత ఛైర్మన్ కరుణాకర్‌రెడ్డికి మంచి బుద్ధిని ప్రసాదించాలని, అవాస్తవాలు ప్రచారంచేస్తున్న ఆయన తగిన మూల్యం చెల్లించుకోకతప్పదని టిడిపి నాయకులు హెచ్చరించారు. ఎస్వీగోశాలలో గోవులు మరణించాయని అసత్య ప్రచారంచేసిన ఆయనకు "కరుణ" లేదని, దేవునితో కూడా రాజకీయాలు చేస్తున్నాడని ఆరోపించారు. గోశాలలో ఆవులు మరణించాయనే ఆరోపణలపై తిరుపతి టిడిపి నాయకులు రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం, బుల్లెట్‌రమణ, మధుబాబు, రఫీ, ఐఎస్ ఖాజా, లక్ష్మీ, ప్రమోద్‌తో కలసి అలిపిరి పాదాలమండపం వద్దవున్న గోశాలలో గోవులకు పూజలు చేసి నమస్కరించారు. ఆయనకు కరుణామయుడు పూనినట్లు టిటిడిపై అసత్యఆరోపణలు చేసి పాపం మూటగట్టుకున్నాడన్నారు. ఆయనకు మంచి బుద్ధిని ప్రసాదించాలని వేడుకున్నారు.

## శ్రీవారి సేవలో మీనాక్షిచౌదరి



**తిరుమల,ఏప్రిల్ 13ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని సినీనటి మీనాక్షిచౌదరి అనుచరులతో కలసి దర్శించుకున్నారు. ఆదివారం ఉదయం ఆలయంలోనికి చేరుకుని స్వామివారి ఆశీస్సులందుకున్నారు. ఆలయ అధికారులు దర్శనానంతరం శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయం వెలుపలకు వచ్చిన మీనాక్షిచౌదరిని అభిమానులు చుట్టుముట్టి సెల్ఫీలకోసం ఎగబడ్డారు. ఇటీవల ఆమె సంక్రాంతికి వస్తున్నాం చిత్రంతో ప్రసిద్ధికెక్కింది. రానున్న రోజుల్లో పలు క్రేజీ ప్రాజెక్టులు ఎదురుచూస్తున్నాయని అన్నారు.

## శ్రీవారి ఆశీస్సులతో అందరికీ శుభాలు కలగాలి





**తిరుమల,ఏప్రిల్ 13ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వ రస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ శుభాలు కల గాలని వేడుకున్నట్లు ప్రముఖులు తెలిపారు. ఆదివారం ఉదయం తెలంగాణ రాష్ట్ర హైకోర్టు తాత్కాలిక సిజె జస్టీస్ సుజోయ్‌పాల్, మహారాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టీస్ దుప్పల వెంకటరమణ, గజరాత్ జస్టీస్ మానవేంద్రరాయ్ వేర్వేరుగా తిరుమలకు వచ్చారు. ఉదయం ప్రోటోకాల్ విఐపి బ్రేక్ దర్శనంలో ఇష్టదైవమ్ వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులుస్వామివారితీర్థప్రసాదాలు అందజేశారు.

## భూమనపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి

### కూటమి నేతలు టిటిడి ఛైర్మన్ నాయుడుకు విజ్ఞప్తి



**తిరుమల,ఏప్రిల్ 13ప్రభాతవార్తప్రతినిధి:** ఎంతో పవిత్రమైన ఎస్వీ గోశాలపై తప్పుడు ఆరోపణలు చేసిన, టిటిడి ప్రతిష్టను దిగజార్చేలా ఫోటో మార్ఫింగ్‌తో అబద్ధపు వ్యాఖ్యలు గుప్పించిన మాజీ ఛైర్మన్ కరుణాకర్‌రెడ్డిపై కేసు నమోదు చేయాలని టిడిపి,జనసేన,బిజెపి కూటమి నేతలు కోరారు. ఈమేరకు ఆయనపై క్రిమినల్ కేసుతో బాటు విచారణ చేయించి అరెస్టుచేయాలని విజ్ఞప్తి చేశారు. ఆదివారం గోశాలను తనిఖీ చేసిన టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడుకు కూటమి నేతలు పులివర్తినాని, భానుప్రకాశ్‌రెడ్డి, నరసింహయాదవ్, శ్రీధర్‌వర్మ, రవినాయుడు, ఆర్‌సి మునికృష్ణ ఈ మేరకు ఛైర్మన్‌కు వినతిపత్రం అందజేశారు. తప్పుడు నివేదికలు ఇచ్చిన, ఫోటోలు మార్ఫింగ్ చేసి దుష్ప్రచారం చేయడం దారుణమని,దీనిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## గోవుల మృతిపై సుప్రీంకోర్టుకు సుబ్రమణ్యస్వామి

### పిల్ దాఖిలుకు కసరత్తు

**తిరుమల,ఏప్రిల్ 13ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మిక సంస్థ టిటిడిలో ఎంతో పవిత్రంగా నిర్వహిస్తున్న ఎస్వీ గోశాలలో వందల గోవులు మృతి చెందాయని, ఈ ఘటనను గోప్యంగా ఉంచారని వైసిపి నేత,మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి ఆరోపణలపై నిజానిజాలు కోసం సీనియర్‌న్యాయవాది, మాజీ ఎంపి సుబ్రమణ్యస్వామి సంచలన నిర్ణయం ప్రకటించాడు. గోశాలలో గోవులు ఎన్ని ఎలా మరణించాయనే వాస్తవం తెలియాలని, దీనిపై ఇప్పటికే కూటమి టిడిపి, బిజెపి, వైసిపి మధ్య ఆరోపణలు, ప్రత్యారోపణల పర్వం నేపథ్యంలో సుబ్రమణ్యస్వామి సుప్రీంకోర్టుకు వెళ్ళనున్నారు. గోవుల మృతి విషయం మాజీ ఛైర్మన్ కరుణాకర్‌రెడ్డిద్వారా తెలిసిందని, దీనిపై మరింత సమాచారం సేకరిస్తున్నానని సామాజిక మాధ్యంలో ప్రకటించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 48ప్రకారం గోసంరక్షణ ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. పూర్తిసమాచారంతో త్వరలోనే పిల్ దాఖలు చేస్తానని పేర్కొన్నారు.

## గరిమెళ్ళ బాలకృష్ణప్రసాద్ స్వామిసేవకుడే

### భక్తులందరికీ మంచికలగాలి

### మాజీ సిఎస్ ఎల్‌వి సుబ్రమణ్యం



**తిరుమల,ఏప్రిల్ 13ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఆస్థానవిద్వాంసుడు గరిమెళ్ల బాలకృష్ణప్రసాద్ ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి అన్నమయ్య కీర్తనలను స్వరపరిచిన భక్తుడని, ఆయన లేని లోటు ఊహించుకోలేనిదని మాజీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎల్‌వి సుబ్రమణ్యం అన్నారు. ఆధ్యాత్మికభావంతో టిటిడిలో వెయ్యికిపైగా అన్నమాచార్య సంకీర్తనలకు స్వరకల్పనచేసిన ఘనత ఆయనదేనన్నారు. అన్నమయ్య రచనలను వేల సంఖ్యలో గానం చేసి బాలకృష్ణప్రసాద్ ప్రసిద్దులయ్యారని అన్నారు. తిరుమలలో భక్తులకు సౌకర్యాలు మెరుగయ్యాయని, అన్నప్రసాదాలు, లడ్డూప్రసాదాల నాణ్యత ఎంతో మెరుగుపడ్డాయని భక్తులు ఆనందం వ్యక్తం చేయడం సంతోషంగా ఉందన్నారు. టిటిడి అధికారులు మరింతగా భక్తుల సేవలో తరించాలని ఆయన సూచించారు. ఆదివారం ఉదయం విఐపి బ్రేక్‌లో ఆయన ఆలయంలోనికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

14-4Pg6exHMNWJQE.qxd:14-4Pg6exHMNWJQE.qxd 1/1/02 8:38 AM Page 1





అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న మంత్రి దుర్గేష్

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం: మంత్రి దుర్గేష్

**విజయవాడ ఏప్రిల్13,ప్రభాతవార్తప్రతినిధి:** భారతరత్న డా. భీమ్‌రావు అంబేద్కర్ 135వ జయంతిని మంత్రి కందుల దుర్గేష్ నివాళులు అర్పించారు. భారత రాజ్యాంగాన్ని రూపొందించడంలో అంబేద్కర్ గారు కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగాన్ని రచించి ప్రజల అవసరాలు, హక్కులను తెలిపిన మహానుభావుడిగా అభివర్ణించారు. భారతదేశంలో అణగారిన కులాల సమానత్వం, సామాజిక న్యాయం కోసం తన జీవితాంతం పోరాడిన గొప్ప వ్యక్తి ప్రకటనలో పేర్కొన్నారు. అంటరానితనంపై ఎక్కుపెట్టిన ఆయుధం, దురహంకారంపై గొంతెత్తిన స్వరం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని వివరించారు. న్యాయశాఖ మంత్రిగా సామాజిక, ఆర్థిక సమస్యలను పరిష్కరించడానికి వివిధ చట్టాలు, సంస్కరణలు రూపొందించడంలో అంబేద్కర్ పాత్ర మరువలేనిది అన్నారు. న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, సామాజిక సంస్కర్తగా నవభారత వికాసానికి బాటలు వేసిన దార్శనికుడు, సర్వస మానత్వానికి కృషిచేసిన కారణజన్ముడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన పోరాటాలు అనన్య సామాన్యమని తెలిపారు. భారతదేశ సమాజానికి అంబేద్కర్ చేసిన సేవలను గౌరవించి ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్దాం అని ఈ సందర్భంగా మంత్రి ప్రజానీకానికి సూచించారు.



సభలో మాట్లాడుతున్న పీఠాధిపతులు సర్టిఫికెట్లు అందిస్తున్న దృశ్యం

## ఆశల మాయలో జీవితం నరకప్రాయం

### సర్వాత్మానందగిరి స్వామి

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 13 ప్రభాతవార్త:** జీవుడు ఆశల మాయలో చిక్కుకొని తన బంగారు మయమైన జీవితాన్ని నరక ప్రాయం చేసుకుంటున్నారని ఈ మాయ నుంచి బయటపడాలంటే గురుబోధనల ఆచరణ ఎంతో అవసరమని సర్వాత్మానందగిరి స్వామి అన్నారు. ఇక్కడి శుక బ్రహ్మాశ్రమంలో జరుగుతున్న గీతామకరంద రచయిత,ఆశ్రమ వ్యవస్థాపకుల 112వ జన్మదిన సందర్భంగాను ఆశ్రమ 75వ వార్షికోత్సవం సందర్భంగా సాధువుల సమ్మేళనం ఏర్పాటు చేసారు. ఆదివారం ఆశ్రమంలోని వేదికపై పలువురు పీఠాధిపతులు హాజరై మానవుడు ఎదుర్కొంటున్న సమస్యలకు మూలం స్వార్థం, ఇహలోక మోజుకు సంబందించి భక్తుల్ని చైతన్యవంతుల్ని చేసారు. ఈ సభకు ఆశ్రమ నిర్వాహకులు విద్యా స్వరూపానందగిరి స్వామి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పలువురు పీఠాధిపతులు ఆధ్యాత్మిక ప్రవచనాలతో ఆకట్టుకున్నారు.


**మనలోని బ్రహ్మను గుర్తించాలి:** ఈ సభలో ఆశ్రమ నిర్వాహకులు విద్యాస్వరూపానందగిరి స్వామి మాట్లాడుతూ మనిషిలో తమలో నిగూఢంగా దాగిని బ్రహ్మను గుర్తించలేకపోతున్నారన్నారు. కర్మ బుద్ధి అనుసారం జీవుడు నడచుకుంటాడని భగవంతుని ఆశీస్సులు లభించాలంటే కఠోర సాధన ఎంతో అవసరం అన్నారు.మనం చేసే మంచిపనులే మనల్ని కాపాడుతాయని మానవ జన్మ అత్యుత్తమైనదనే విషయం విస్మరిస్తున్నామని వివరించారు.

మనస్సును ఆదుపులో పెట్టు కున్నవాడు ప్రశాంత జీవితం గడుపుతాడన్నారు. ఈ సభలో పలు ఆశ్రమాలకు సంబంధించి పీఠాధిపతులు స్వస్వరూపానందగిరి స్వామి, విష్ణుసేవానందగిరి స్వామి శ్రీహరి తీర్థ స్వామి, శివానందగిరి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## కష్టాల కొలిమిలో మెరిసిన జాహ్నవి



**విడపనకల్లు,ఏప్రిల్ 13 ప్రభాతవార్త :** శ్రమను నమ్ము కున్న వారు ఎప్పుడూ జయిస్తారు అన్న నానుడి సాక్షాత్కారమైన కథ ఇది. గడేకల్లు గ్రామానికీ చెందిన జెట్టి జాహ్నవి ద్వితీయ సంవత్సరం ఇంటర్మీడియెట్ (ఎంపీసీ)లో అత్యుత్తమంగా 990 మార్కులు సాధించి, తన ప్రతి భను నిరూపించుకుంది. బతుకు తెరువు కోసం బొంబాయికి వలస వెళ్లిన తల్లిదండ్రులు శ్రీనివా సులు, లీలావతి దంపతులు కుమార్తె విద్యా భ్యాసానికి ఎంతో కష్టపడుతున్నారు. వీరికి జాహ్నవితో పాటు ఒక కుమారుడు ఉన్నారు. కుటుంబ ఆర్థిక పరిస్థితులు అంతంత మాత్రంగా ఉన్నప్పటికీ, తమ పిల్లల విద్యకు ఎటువంటి రాజీ పడకుండా వారిని ఉన్నత చదువులు చదివించాలనే తపనతో వారు బొంబాయిలో కష్టపడి పని చేస్తున్నారు. వారి కష్టానికి ప్రతి ఫలంగా జాహ్నవి ఈ అద్భుతమైన విజయాన్ని సొంతం చేసుకుంది. అతి సామాన్య కుటుంబానికి చెందిన జాహ్నవి, తల్లిదండ్రులు దూరంగా ఉన్న ప్పటికీ, వారి త్యాగాలను గుర్తు చేసుకుంటూ చదువులో అసాధారణమైన ప్రతిభ కనబరిచింది. ఆమె సాధించిన మార్కులు ప్రతి గ్రామీణ విద్యార్థికి ప్రేరణగా నిలుస్తున్నాయి. ఈ సందర్భంగా జాహ్నవి మాట్లాడుతూ నా తల్లిదండ్రులే నాకు ఆదర్శం. వారి కష్టాలే నాకు బలం. వారి కలలను నెరవేర్చే దిశగా నేనుముందుకెళ్తాను అంటూ భావోద్వేగానికి లోనయ్యింది.జాహ్నవి భవిష్యత్తులో ఇంజనీరింగ్ చదవాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఆమె తన కలలను సాకారం చేసుకో వడానికి మరింత కష్టపడతానని ధీమా వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా జాహ్నవికి కుటుంబసభ్యులు, కళాశాల యాజమాన్యం, స్నేహితులు శుభాకాంక్షలు తెలిపారు.



## నదీవిహారంతో కటాక్షించిన స్వామివార్లు

**ఇంద్రకీలాద్రి, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** దుర్గమ్మవారి ఆలయంలో ఈనెల 8 నుండి జరుగుతున్న చైత్రమాస బ్రహోత్సవాలలో భాగంగా ఆదివారం ఉదయం 9 గంటలకు పూర్ణాహుతి నిర్వహించి స్వస్తి పలికారు. అనంతరం శ్రీ స్వామి అమ్మవార్ల పవిత్ర మూర్తులకు వసంతోత్సవం జరిపారు. తదుపరి ధాన్యకోట్నోత్సవం నిర్వహించారు. సాయంత్రం 4 గంటలకు పవిత్ర కృష్ణానదిలో శ్రీ సా వ్వామి అమ్మవార్లకు నదీవిహారం జరపించారు. వేదపండితులు వేదనాదాలు, మంగళవాయిద్యాల నడుమ శ్రీ స్వామి అమ్మవార్లను ఊరేగింపుగా పవిత్ర కృష్ణానదికి తీసుకెళ్ళి అక్కడ అవభథోత్సవం జరిపిన తరువాత తిరిగి శ్రీమల్లేశ్వర స్వామివార్ల మండపానికి తీసుకొచ్చి అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించి ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. మూకబలి, ధ్వజావరోహణం జరిగాయి. కార్యక్రమంలో ఆలయ స్థానాచార్య వి.శివప్రసాద్, దేవస్థానం కార్యనిర్వహక ఇంజనీర్ వైకుంఠరావు, పిఆర్‌ఓ గంగాధర్, ఆలయాధికారులు నరసింహారాజు, చందు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**అద్భుతంగా నృత్యనీరాజనం:** దుర్గమ్మవారి ఆలయంలో ఆదివారం హైదరాబాద్‌కు చెందిన శ్రీ నటరాజ నృత్యనికేతన్ నాట్యాచార్యులు దుర్గాభవాని నేతృత్వంలో శిష్యబృందం అద్భుతంగా నృత్యనీరాజనాలర్పించారు. 18 మంది కళాకారుల బృందం నృత్యనీరాజనాలర్పించి భక్తుల మన్ననలందుకున్నారు. అనంతరం వారికి దుర్గమ్మవారి దర్శనం ఏర్పాటు చేసిన అధికారులు, ప్రసాదం, చిత్రపటం అందించారు.

# హిందువుల మనోభావాలతో భూమన ఆటలు: మంత్రి సవిత

**విజయవాడ.ఏప్రిల్13.ప్రభాతవార్తప్రతినిధి:** కోట్లాది మంది హిందువుల మనోభావాలతో వైకాంగ్రెస్ నాయకుడు భూమన కరుణాకర రెడ్డి ఆటలాడుకుంటున్నారని, మత విద్వేషాలు రెచ్చగొట్టేలా కుట్రలు పన్నుతున్నారని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత,జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత మండిపడ్డారు. ప్రజల ఛీత్కారానికి గురైనా బుద్ధి రాలేదని, అధికారం కోసం ఎన్ని అడ్డదారులైనా తొక్కడానికి వెనుకాడడం లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ మేరకు ఆదివారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. టీటీడీ గోశాలలో వంద గోవులు మరణించాయంటూ తప్పుడు ప్రచారం చేయడంపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. హిందువుల ప్రత్యక్ష దైవం తిరుమల తిరుపతి వెంకన్నపై గతంలో భూమన కరుణాకరెడ్డి అవాకులు చవాకులు పేలారన్నారు. అదో నల్లరాయి...దాని మీదకు చెప్పు విసిరితే ఏమవుతుందంటూ కోట్లాది మంది హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా చేసిన వ్యాఖ్యలు ఎవరూ మరిచిపోరన్నారు. అటువంటి దిగజారుడు వ్యక్తి నేడు టీటీడీ గోశాలలో గోవులు మరణించాయంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు.



ఎక్కడో మృతిచెందిన పశువుల మృతదేహాల ఫొటోలను చూపిస్తూ తిరుమలలో చనిపోయాయంటూ తప్పుడు ప్రచారం చేయడం సరికాదన్నారు. హిందువుల దైవాన్ని కించపరిచిన భూమన వ్యాఖ్యలను, వైసీపీ నాయకులను ప్రజలెవరూ నమ్మ పరిస్థితిలో లేరన్నారు. తిరుమల తిరుపతిలో అన్యమత ప్రచారానికి వెన్నుదన్నుగా భూమన నిలిచిన విషయం ప్రజలకు తెలుసన్నారు. నాస్తికుడిని అని స్వయంగా ప్రకటించికున్న కరుణాకరెడ్డి టీటీడీ చైర్మన్‌గా పనిచేసిన సమయంలో ప్లాస్మా టీవీల కుంభకోణం, తాళిబొట్ల కుంభకోణం, టిక్కెట్లు అమ్ముకోవడం, డాలర్లు అమ్ముకోవడం వంటి దుశ్చర్యలకు భూమన పాల్పడ్డారని మంత్రి సవిత ఆరోపించారు. తెలుగు ప్రజల కుల దైవంతో రాజకీయాలు చేయడం మానుకోవాలని, లేకుంటే సరైన గుణపాఠం నేర్పుతామని ఆ ప్రకటనలో భూమనకు మంత్రి సవిత హెచ్చరించారు.

**త్రిఫ్ట్ ఫండ్ బకాయిలు విడుదల చేయాలి**

తెలుగుదేశం కూటమి ప్రభుత్వం 2024- 25 బడ్జెట్లో చేనేతకు త్రిఫ్ట్ ఫండ్ కింద కేటాయించిన రూ.5 కోట్లను వెంటనే విడుదల చేయాలని ఎపి చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.బాలకృష్ణ కోరారు. గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం కుంచనపల్లిలోని జయభేరి అపార్ట్‌మెంట్‌లో రాష్ట్ర చేనేత జౌళి శాఖ మంత్రి సవితను ఆదివారం సంఘం నాయకులు కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ గత నిధులను విడుదల చేయకపోగా 202526 బడ్జెట్లోనూ రూ.5 కోట్లు కేటాయించినట్లు శాసన మండలిలో మంత్రి చెప్పారని గుర్తు చేశారు. చేనేతకు రాష్ట్ర ప్రభుత్వం రూ.2 వేల కోట్లు విడుదల చేయాలన్నారు. చేనేత సహకార సంఘాలకు చెల్లించాల్సిన యారన్, పావలా వడ్డీ రిబేటు కింద ఇవ్వాల్సిన రూ.156 కోట్లు ప్రభుత్వం చెల్లించాలని కోరారు. నాబార్డ్‌కు వడ్డీలు కట్టలేక సహకార సంఘాలు దివాళా తీస్తున్నాయన్నారు. చేనేతలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలు మార్గదర్శకాలను విడుదల చేయాలని, 30 శాతం రిబేటును ఏడాది మొత్తం కొనసాగించాలని, మగ్గం వేస్తున్న ప్రతి చేనేత కార్మికుడికి నేతన్న నేస్తం ఇవ్వాలని, సొంత స్థలం ఉన్న కార్మికులకు ఇళ్ల నిర్మాణానికి రూ.6 లక్షలు ఇవ్వాలని కోరారు. ప్రయివేట్ సెక్టార్‌లో చేనేత కార్మికులకు త్రిఫ్ట్ అమలు జరపాలని, పట్టు, జరీ నూలు ధరలను 2021 నాటి ధరలకు తగ్గించాలని, చేనేతకు కేటాయించిన 11 రకాల రిజర్వేషన్లు కచ్చితంగా అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. చేనేత కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని, సహకార సంఘాలకు క్యాష్ క్రెడిట్ రద్దు చేయాలని కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.శివదుర్గారావు, కార్యదర్శి డి.రామారావు, కె.వెంకటేశ్వరరావు ఉన్నారు.

# జయప్రద ఫౌండేషన్ సేవలు విస్తృతపర్చాలి

### నేత్ర వైద్యశిబిరానికి అనూహ్య స్పందన




జయప్రద ఫౌండేషన్ మెగా నేత్ర వైద్యశిబిర ప్రారంభోత్సవంలో ఫౌండేషన్ లోగో ఆవిష్కరిస్తున్న వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, నిర్వాహకులు తొండెపు దశరథజనార్ధన్, విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్, ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్, ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర.

**జగ్గయ్యపేట, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** ఎన్‌టి రామారావు అందించిన స్ఫూర్తితో ఆవిర్భవించిన జయప్రద ఫౌండేషన్ సేవాసంస్థ రాష్ట్రవ్యాప్తంగా చేస్తున్న సామాజిక సేవాకార్యక్రమాలు మరింతగా విస్తృతపర్చాలని పలువురు నేతలు ఆకాంక్షించారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణ శివారులోని పివిఆర్ ఫంక్షన్‌హాలులో ఆదివారం సాయంత్రం మాజీఎంఎల్సి, జయప్రద ఫౌండేషన్ చైర్మన్ తొండెపు దశరథజనార్ధన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత మెగా కంటి వైద్య శిబిర ప్రారంభోత్సవంలో వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్, ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్, ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, శంకర్ నేత్ర చికిత్సాలయ ఎండి డాక్టర్ స్వాతి, రోటరీక్లబ్ ఆఫ్ అమరావతి చెన్నుపాటి వినయ్, జయప్రద ఫౌండేషన్ ఉపాధ్యక్షురాలు గౌతమి సరోజ, ఆపరేటివ్ ఆఫీసర్ చాముండేశ్వరి పాల్గొన్నారు. జయప్రద ఫౌండేషన్ చైర్మన్ దశరథజనార్ధన్ మాట్లాడుతూ తాను తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యునిగా, పొలిటికల్ సెక్రటరీగా నిత్యం పది గంటల పైబడి పనిచేస్తున్న పరిస్థితుల్లో తన కుమారుడు, కుమార్తె కలిసి ప్రజలకు సేవ చేసేందుకు ఒక ఫౌండేషన్‌ను ఏర్పాటు చేయాలనే సంకల్పంతో తన సతీమణి పేరుతో స్థాపించిన ఈ సంస్థ వితరణశీలుల సహకారంతో అసంఖ్యాక సేవా కార్య క్రమాలను నిర్వర్తించుకోవటం తనకు ఎంతో సంతృప్తిని కలిగించిందన్నారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ క్రమశిక్షణ కలిగివున్న జనార్ధన్ ఏ కార్యక్రమం చేపట్టినా దాన్ని పూర్తిస్థాయిలో విజయవంతం చేస్తారన్నారు. విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ జనార్ధన్ ఒక రాజకీయ నాయకుడిగానే కాకుండా ఒక ఉద్యోగిలా నిరంతరం పార్టీకి సేవ చేస్తున్నారన్నారు. ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్, ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర కూడా ప్రసంగిస్తూ పేదలకు, ఆర్తులకు, విద్యార్థినీ-విద్యార్థులకు అవసరమైన విషయాలను గుర్తించి వారికి ప్రయోజనం కలిగించే విధంగా ఈట్రస్టు పనిచేస్తుండటం ప్రశంసనీయమని అభినందించారు. కాగా కార్యక్రమాల్లో జయప్రద ఫౌండేషన్ ఉపాధ్యక్షురాలు గౌతమి సరోజ, ఆపరేటివ్ ఆఫీసర్ చాముం డేశ్వరి, టిడిపి నేతలు కట్టా వెంకటనరసింహారావు, వైవిఎస్ రెడ్డి, పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# బోయకొండ రోప్ వేకు గ్రీన్ సిగ్నల్

### రాష్ట్రంలోని మరో ఐదు ప్రాంతాల్లో ..





**పుంగనూరు, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పలు పుణ్యక్షేత్రాలలో రోప్ వే ఏర్పాటుకు కేంద్ర పర్యాటక శాఖ నుంచి అనుమతులు మంజూరయ్యాయి. ప్రధానంగా చిత్తూరు జిల్లాలోని పుంగనూరు సమీపంలో శ్రీ బోయకొండ గంగమ్మ ఆలయానికి వెళ్లేందుకు 0.68 కిలోమీటర్ల ఎత్తు వరకు రోప్ వే నిర్మించనున్నారు.ఆంధ్రప్రదేశ్‌లో ఐదు చోట్ల రోప్‌వే ప్రాజెక్టుల నిర్మాణానికి కసరత్తు జరుగుతోంది. ఏపీలో రోప్‌వే ప్రాజెక్టుల నిర్మాణంలో భాగంగా సమగ్ర ప్రాజెక్టు నివేదిక తయారీలో కన్సల్టెన్సీ సర్వీసుల కోసం టెండర్లు ఆహ్వానిస్తున్నారు.ఈ మేరకు నేషనల్ హైవేస్ ఏపీలోని ఐదు ప్రాంతాల్లో రోప్‌వే ప్రాజెక్టుల నిర్మాణానికి గానూ డీపీఆర్ తయారీకి టెండర్లు ఆహ్వానిస్తున్నారు. ఈ ఐదులో చిత్తూరు జిల్లాలోని బోయకొండ గంగమ్మ ఆలయం, కర్నూలు అహోబిలం దేవస్థానం, పల్నాడు జిల్లాలోని కోటప్పకొండ, విజయవాడలోని భవానీ ద్వీపం, తూర్పు గోదావరి జిల్లా కోరుకొండలోని లక్ష్మి నరసింహ స్వామి దేవాలయం ఉన్నాయి. చిత్తూరు జిల్లాలోని బోయకొండ గంగమ్మ ఆలయం వద్ద దిగువ ఆలయం నుంచి హిల్ టాప్ వరకూ 0.68 కిలోమీటర్ల మేర రోప్‌వే నిర్మాణానికి కసరత్తు ప్రారంభం కానుంది.అలాగే అహోబిలం దేవస్థానం వద్దఎగువ అహోబిలం నుంచి జ్వాల నరసింహస్వామి ఆలయం వరకూ 1.28 కిలోమీటర్లు.కోటప్పకొండ వద్ద కొండ దిగువ నుంచి ఎగువకు, పాత దేవాలయం వరకూ 1.23 కిలోమీటర్ల మేరకు రోప్‌వే నిర్మించాలని ప్రతిపాదనలు ఉన్నాయి. అలాగే విజయవాడలో కృష్ణా నది మీదుగా బెర్మ్ పార్క్ నుంచి భవానీ ఐలాండ్ వరకూ 0.85 కిలోమీటర్ల మేరకు రోప్‌వే నిర్మించాలని ప్రణాళికలు రచిస్తున్నారు. కోరుకొండ లక్ష్మీనరసింహస్వామి ఆలయం వద్ద ఆలయం ముందు నుంచి శిఖరాగ్రం వరకు 0.25 కిలోమీటర్లు రోప్‌వే ఏర్పాటు చేయాలనే ఆలోచనలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఈ ఐదు ప్రాజెక్టులకు సంబంధించిన డీపీఆర్ తయారీలో కన్సల్టెన్సీ సేవల కోసం నేషనల్ హైవేస్ లాజిస్టిక్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ టెండర్లను ఆహ్వానిస్తున్నారు. మరోవైపు ఏపీలోని 25 పర్యాటక ప్రాంతాల్లో రోప్‌వేల నిర్మాణం కోసం ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ (ఏపీటీడీసీ) ప్రణాళికలు రచిస్తున్న సంగతి తెలిసిందే. రాష్ట్రంలోని పర్యాటకులతో పాటుగా వివిధ రాష్ట్రాల నుంచి సందర్శకులను ఆకర్షించాలనే ఉద్దేశంతో ఏపీటీడీసీ ఈ ఆలోచనలు చేస్తోంది. ముఖ్యంగా ప్రముఖ దేవాలయాల వద్ద రోప్ వేలు ఏర్పాటు చేసే ఆలోచనలో ఏపీటీడీసీ ఉంది. చిత్తూరు జిల్లాలోని ప్రముఖ శక్తి క్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ బోయకొండ గంగమ్మ దేవాలయం కు వెళ్లడానికి రోప్ వే త్వరలో అందుబాటులోకి రాబోతుండ డంతో అమ్మవారి భక్తులు ఆనందోత్సాహాలు వ్యక్తం చేస్తున్నారు.

**ముఖ్యమంత్రికి ధన్యవాదాలు: ఎస్ కే రమణారెడ్డి**

ప్రముఖ శక్తిక్షేత్రం బోయ కొండ గంగమ్మ ఆలయానికి రోప్‌వే ఏర్పాటుకు ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టడం ఎంతో ఆనందదాయకమైన విషయమని బోయకొండ గంగమ్మ ఆలయ కమిటీ మాజీ చైర్మన్ ఎస్ కే రమణారెడ్డి వర్షం వ్యక్తం చేశారు. రోప్ వే ఏర్పాటు చేయడం వల్ల మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు.

# మైలేజీ కోసం మాజీ ఎంపి గోరంట్ల దురుసు ప్రవర్తన?

**అనంతపురం, ఏప్రిల్ 13, ప్రభాతవార్త బ్యూరో:** ఉమ్మడి అనంతపురం జిల్లాలో వైసిపి తరపున ఫైర్ బ్రాండ్‌గా గుర్తింపు ఉన్న హిందూపురం మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ విషయం రాష్ట్రంలో చర్చనీయాంశంగా మారింది. తాజాగా ఐటీడీపీ కార్యకర్త చేబ్రోలు కిరణ్ సోషల్ మీడియాలో వైసిపి అధినేత సతీమణి వైయస్ భారతి పై సోషల్ మీడియాలో చేసిన కామెంట్లపై రాష్ట్రంలో కూటం ప్రభుత్వం తీవ్రంగా స్పందించి చేబ్రోలు కిరణ్ ను పార్టీ నుంచి సస్పెండ్ చేయడంతో పాటు కటకటాలోకి నెట్టింది. మహిళల పట్ల అసభ్యంగా వ్యవహరిస్తే ఎవరి పైన అయినా కఠిన చర్యలు తీసుకుంటామని ఒక హెచ్చరిక చేసే విధంగా చంద్రబాబు సర్కార్ చర్యలు తీసుకుంది. ఈ నేపథ్యంలో చేబ్రోలు కిరణ్ అరెస్ట్ చేసి తీసుకొని వెళ్లే సమయంలో వైసిపి నాయకుడు, హిందూపురం మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ వ్యవహరించిన తీరు వివాదాస్పతమైంది. గోరంట్ల మాధవ్ గతంలో ఒక పోలీస్ అధికారిని భావించి పలు సందర్భాల్లో పోలీసులు సున్నితంగా వ్యవహరించి చేబ్రోలు కిరణ్ ను తీసుకెళ్లే సమయంలో తమకు అడ్డు రావద్దని చెప్పిన దృశ్యాలు, గోరంట్ల మాధవ్ అడ్డుకున్న దృశ్యాలు సోషల్ మీడియాలో చర్చనీ అంశం అయ్యాయి. ఈ సంఘటన నేపథ్యంలో గోరంట్ల మాధవ్ పై కేసు నమోదు చేయడం, ఆ తర్వాత అరెస్ట్ చేయడం, కోర్టుకు హాజరు పరచడం, రాజమండ్రి జైలుకు శుక్రవారం తరలించిన విషయం తెలిసిందే. ఈ పరిస్థితుల్లో మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ ఎందుకు చేబ్రోలు పై దాడి విషయంలో ఎక్కువ హడావిడి చేశారు? నిజంగా తమ నేత పై ఆరోపణ చేసినందుకేనా? లేక పార్టీ పార్టీ ముఖ్యుల వద్ద క్రెడిట్ కొట్టేందుకే అన్నది ప్రశ్నాత్మకంగా ఉంది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో రాప్తాడు నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి,మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ మధ్య ఆధిపత్య పోరు ఉంది. రాప్తాడు నియోజకవర్గంలో పట్టు కోసం ఆ రెండు వర్గాలు పోటీ పడుతున్నాయి. రాప్తాడు నియోజకవర్గం లోని రామగిరి ఎంపీపీ ఎన్నికల సమయంలో టిడిపి, వైసిపి వర్గాల మధ్య గొడవలు, వైసీపీ ఎంపీటీసీలను పోలీసులు బెదిరిస్తున్నారని ఆరోపణలు వచ్చినప్పుడు పెనుగొండ పట్టణం, ఇతర ప్రాంతాల్లో మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి పోలీసులపై దూసుకెల్లడం, ఇతర సమయాల్లో తనదైన శైలిలో వ్యవహరించి వైసిపి కార్యకర్తల్లో మైలేజీ సంపాదించినట్లు అభిప్రాయం ఉంది.

ఇందులో భాగంగా తాను కూడా హీరోగా వ్యవహరించి పార్టీ నేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి వద్ద పేరు తెచ్చుకునేందుకు చేబ్రోలు కిరణ్ పై పోలీసుల సమక్షంలో దాడి చేసేందుకు మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ యత్నించి ఉంటాడని అభిప్రాయం ఉంది. అయితే ఈ వ్యవహారం ఎంతోమంది పోలీసులకు, పోలీసు అధికారుల మెడకు చుట్టుకోవడం గమనిం చదగ్గ విషయం.. చేబ్రోలు కిరణ్ కదలికల పైన గోరంట్ల మాధవ్ కు పోలీసుల సమాచారం ఇచ్చారని, హాస్పటల్లో, ఇతర ప్రాంతాల్లో గోరంట్ల మాధవ్ ఫోన్ మాట్లాడుతుంటే పోలీసు అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించాలని, ఈ వ్యవహారంలో పలు సందర్భాల్లో పోలీసు అధికారులు సరైన రీతిలో స్పందించలేదని రాష్ట్ర ప్రభుత్వం భావించి 11 మంది పోలీసులు, అధికారులపై చర్యలు తీసుకోవడం ఆ టాపిక్ గా మారింది. గోరంట్ల మాధవ్ ఎఫెక్ట్ ఎంతోమంది పోలీస్ అధికారులపై పడడం తెలుగు రాష్ట్రాల్లో చర్చిని అంశంగా మారింది. గోరంట్ల మాధవ్ వ్యవహారంలో పోలీసు అధికారుల సీరియస్....పోలీస్ సిబ్బందిపై దాడికి పాల్పడిన కేసులో నిందితుడు, వైఎస్సార్సీపీ మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్‌ను గుంటూరు కోర్టులో హాజరుపర్చే సమయంలో పోలీసులు వ్యవహరించిన తీరుపై ఉన్నతాధికారులు సీరియస్ అయ్యారు. దీనిపై విచారణకు గుంటూరు సౌత్ డీఎస్పీ భానోదయను నియమించారు.

మాధవ్‌ను జీజీహెచ్‌లో వైద్య పరీక్షలకు తీసుకెళ్లినప్పుడు అక్కడ ఆయన ఫోన్‌లో మాట్లాడినా బందోబస్తు సిబ్బంది అడ్డు చెప్పలేదు. మీడియా ముందు ప్రవేశపెట్టే ముందు ముసుగు వేసుకోవటానికి నిరాకరించి, తనకే ముసుగు వేస్తారా అంటూ పోలీసులపై కన్నెర చేశారు. కోర్టు వద్ద పోలీస్ వాహనంలోంచి దిగి నేరుగా న్యాయ స్థానంలోకి వెళ్లిపోయారు. ఇవన్నీ పోలీసుల వైఫల్యమేనని ఉన్నతాధికారులు ప్రాథమికంగా నిర్ధారించుకున్నారు. ఈ క్రమంలో ఆ రోజు బందోబస్తు విధుల్లో ఉన్న సీఐ, ఎస్సైలు, సిబ్బంది నుంచి డీఎస్పీ భానోదయ వాంగ్మూలాలు నమోదు చేశారు. కస్టడీలో ఉన్న వ్యక్తికి మరో వైఎస్సార్సీపీ నాయకుడు ఫోన్ తీసుకొచ్చి ఇచ్చినా అక్కడున్న పోలీసులు పట్టించుకోకపోవడానికి కారణాలేంటి? ఎందుకు నిర్లక్ష్యంగా ఉన్నారో ఆరా తీశారు.

## జగన్ నెవర్ ఎగైన్.. ఇదే నా నినాదం: ఎబివి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 13ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్మోహన్ రెడ్డి ప్రజావ్యతిరేక విధానాలు వల్ల అనేక వ్యవస్థలు, ఎంతో మంది తీవ్రంగా నష్టపోయారని అందుకే ఇకపై జగన్ నెవర్ ఎగైన్ అన్నదే తన నినాదంతో ప్రజల్లోకి వెళ్లనున్నట్లు ఏపీ మాజీ ఇంటిలిజెన్స్ ఛీఫ్ ఏబీ వెంకటేశ్వరరావు అన్నారు.అమలాపురం ప్రెస్ క్లబ్‌లో ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈసందర్భంగా ఆయన పలు ఆసక్తికరమైన అంశాలు ప్రస్తావించారు.




జగన్ మళ్లీ వస్తే రాష్ట్ర అధోగతి పాలవుతుందన్నారు. త్వరలోనే తాను రాజకీయాల్లోకి వస్తున్నట్లు వెంకటేశ్వరరావు ప్రకటించారు. తన జీవితంలో కాళ్లు, చేతులు ఆడినంత వరకు సమాజంకోసం పనిచేస్తానని తన రిటైర్మెంట్ పంక్షన్‌లో చెప్పానని, అదే కొనసాగిస్తానన్నారు. రాజకీయాల్లోకి రావడం వెనుక ప్రజల మెరుగైన భవిష్యత్తు కోసం ప్రయత్నిస్తానన్నారు. గత అయిదేళ్లపాలనలో జగన్ పార్టీ విధ్వంసం సృష్టించిందని వెంకటేశ్వరరావు అన్నారు. జగన్ ఒక మోనాస్టార్ అంటూ అక్రమాలు చేసే వారికి ఆయన పెద్దపీట వేశారని తెలిపారు.

జనుపల్లి శ్రీనివాసరావు అలియాస్ కోడికత్తి శ్రీను జగన్ వీరాభిమాని అని, అయితే ఆయన కోసం బలి అయిన మొదటి వ్యక్తి కోడికత్తి శ్రీను అని అన్నారు. జగన్ అధికారంలో వచ్చేందుకు సాను భూతికోసమే ఆయనపై దాడికి పాల్పడినట్లు శ్రీను విచారణలో తెలిపాడని, అయితే అయిదు సంవత్సరాలు జెలులో పెట్టించి అతని జీవితాన్ని నాశనం చేశాడని, కోడికత్తి శ్రీనుకు న్యాయస్థానంలో కూడా అన్యాయం జరుగుతోందన్నారు. కోడికత్తి శ్రీనుకు తన వంతు సహకారాన్ని అందిస్తానన్నారు. విజయ సాయిరెడ్డి సహకారంతో రూ.25కోట్లుతో మొదలు అయిన సండూర్ పవర్ ప్రాజెక్టు నెడు రూ.759 కోట్లకు చేరిందని, ఆతరువాత సాక్షి ఛానెల్, భారతి సిమెంట్స్ ఇంకా అనేక అక్రమ కంపెనీలకు పెట్టుబడులు ఇప్పటికే బయటపడ్డాయని, మరిన్ని అక్రమాలు బట్టబయలవుతాయన్నారు. కోకల్లులుగా ఉన్న జగన్ కేసులపై పోరాడతాన న్నారు.జగన్ తనకు వ్యక్తిగతంగా నష్టం చేశాడు. ఆ అకౌంట్ క్లోజ్ అయ్యింది. జగన్‌పై పోరాడే విషయంలో వ్యక్తిగతమైనది ఏమీ లేదని, జగన్ సమాజానికి చేసిన కీడుపై మాత్రమే పోరాటం చేస్తానన్నారు.

## చదివింది ఆంగ్ల మాధ్యమంలో

### అన్ని సబ్జెక్ట్‌ల్లో 99శాతం, ఇంగ్లీషులో 5 మార్కులు!

**విజయవాడ,ఏప్రిల్13,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడకు చెందిన ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదివే దండే రాజేశ్వరి ఫలితాలు ఆశ్చర్యకరంగా వచ్చాయి. సెకండ్ ఇయర్ ఫలితాల్లో ఆమెకు 530 మార్కులకు 431 మార్కులొచ్చాయి. వాస్తవంగా మిగతా అన్ని పేపర్లలో 99.06శాతం మార్కులు వచ్చాయి. కానీ ఇంగ్లీష్‌లో మాత్రం 100కు కేవలం ఐదు మా ర్కులే వచ్చాయి. దీంతో ఆ విద్యార్థిని ఫలితాలు అందరినీ ఆశ్చర్యానికి గురిచేశాయి.పోనీ ఆ అమ్మాయి ఇంగ్లీషు రాదమోననుకుంటే ఆమె ఇంగ్లీషు మాధ్యమంలో ఇంటర్ చదివింది. పరీక్ష పత్రం దిద్దడం, లేదంటే మార్కులు వేయడంలో పొరపాటు జరిగి ఉండొచ్చని విద్యావేత్తలు చెబుతున్నారు. ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ఫిజిక్స్, కెమిస్ట్రీ 60కు 60చొప్పున వచ్చాయి. సంస్కృతం వందకు 98, మ్యాథ్స్ 2ఏ పరీక్షలో 75కి 73, మ్యాథ్స్ 2బిలో 75కి 75 మార్కులొచ్చాయి. ప్రాక్టికల్స్ 60కి 60 వచ్చాయి. కేవలం ఇంగ్లీష్‌లో మాత్రమే ఐదు మార్కులు రావడం కచ్చితంగా పొరపాటు జరగడం వల్లనేనని అంతా భావిస్తున్నారు.అయితే రీకౌంటింగ్ ప్రక్రియతో నిమిత్తం లేకుండా ఇంటర్‌బోర్డు తక్షణం స్పందించి ఈ వ్యవహారంపై ప్రకటన చేయాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

14-4Pg5.qxd:14-4Pg5.qxd 1/1/02 7:55 AM Page 1



# కాలుష్య కాసారాలుగా భారత్‌నగరాలు

## వర్షపాతం సైతం ఆమ్లభరితంచేస్తున్న వాయుకాలుష్యం



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 13:** వాయు కాలుష్యం దేశంలోని అనేక నగరాల్లో వర్షపాతాన్ని మరింత ఆమ్లంగా మారుస్తున్నట్లు తేలింది. దేశంలోని పలు నగరాల్లో వాయు కాలుష్యంపై భారత వాతావరణ సంస్థ (ఐఎండీ), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ట్రాపికల్ మెటీరియాలజీ(ఐఐటీఎం) కలిసి కీలక విశ్లేషణ చేశాయి. విశాఖపట్నం, అలహాబాద్, మోహన్ బారి (అసోం) వంటి నగరాల్లో వాయుకాలుష్యం వర్షపాతాన్ని మరింత ఆమ్లంగా మారుస్తుందని విశ్లేషణలో తేలింది. థార్ ఎడారి నుంచి వచ్చే దుమ్ము జోధ్‌పుర్, పుణె, శ్రీనగర్‌లో వర్షపాతాన్ని మరింత క్షారంగా మారుస్తున్నట్లు అధ్యయనంలో తేలింది. దేశంలోని పది నగరాల్లో నమోదయ్యే వర్షపాతం తాలుక ఆమ్లత్వం, క్షారత్వాన్ని కొలిచే పీహెచ్ విలువలను ఐఎండీ క్లైమెట్ మోనోగ్రాఫ్‌గా తెలిపింది. వాతావరణ పరిస్థితులు, స్థానిక ఉద్గారాలు వర్షపాతాన్ని ప్రభావితం చేస్తాయని చెప్పిన ఐఎండి ఆమ్ల, క్షార వర్షం రెండూ విషపూరిత ప్రభావాలను కలిగిస్తాయని పేర్కొంది. 'ఆమ్ల, క్షార వర్షాలు జలచరాలు, వృక్షజాల జీవితంపై ప్రభావితం చేస్తాయి. చమురు శుద్ధి కర్మాగారం, విద్యుత్ ప్లాంట్, ఎరువుల కర్మాగారం వల్ల విశాఖపట్నంలో కురిసే వర్షాల్లో ఆమ్లత్వం ఉంటుంది. మోహన్ బారిలో అక్కడి నేల ఆమ్ల స్వభావాన్ని కలిగి ఉంది. థార్ ఎడారి నుంచి వచ్చే దుమ్ము వల్ల జోధ్ పుర్, శ్రీనగర్‌లోని వర్షపు నీరు ఆమ్ల స్వభావంతో ఉంటుంది. తద్వారా ఈ నగరాల్లో వర్షాల పీహెచ్ విలువ పెరుగుతుంది. వర్షాకాలం కంటే ఎండాకాలంలో వర్షపాతం కొంచెం ఎక్కువ ఆమ్లం స్వభావంతో ఉంటుంది. అయితే దేశంలోని పది నగరాల్లో వర్షపాతం కాలక్రమేణా మరింత ఆమ్లంగా మారింది." అని పరిశోధనలో తేలింది. ఐఎండీ అనాలసిస్ ప్రకారం 1987-2021 వరకు 10 గ్లోబల్ అట్మాస్ఫియర్ వాచ్ స్టేషన్లలో నిర్వహించిన పరిశోధనలో చాలా ప్రదేశాల్లో కాలక్రమేణా వర్షపు పీహెచ్ విలువ తగ్గుతోంది. ఈ ధోరణి వర్షపు నీరు మరింత ఆమ్లంగా మారుతున్నట్లు సూచిస్తుంది. ముఖ్యంగా అధిక వాయు కాలుష్యం ఉన్న పారిశ్రామిక, పట్టణ ప్రాంతాల్లో ఈ మార్పు కన్పిస్తోంది. వైజాగ్, మోహన్ బారి, అలహాబాద్ వంటి గ్లోబల్ అట్మాస్ఫియర్ వాచ్ స్టేషన్లు ఎక్కువ ఆమ్ల సగటు పీహెచ్ విలువలను నమోదు చేస్తున్నాయి. జోధ్ పుర్, శ్రీనగర్ ఎక్కువ ఆల్కాలీన్ విలువలను కలిగి ఉన్నాయి. ఇది వాతావరణ పరిస్థితులలో వైవిధ్యాన్ని, వర్షపు నీటిని ప్రభావితం చేసే విలువలను సూచిస్తుంది అని అనాలసిస్‌లో తేలింది.



# యుఎస్ సందర్శన ఓ హక్కు కాదు

## వీసా విధానంపై విదేశాంగమంత్రి మార్కో రుబియో

**వాషింగ్టన్, ఏప్రిల్ 13:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వీసా నిబంధనలను మరింత కఠినంగా మార్చిన సంగతి తెలిసిందే. చిన్నచిన్న తప్పులను ఎత్తి చూపుతూ అక్కడి ప్రభుత్వం వీసాలను రద్దు చేస్తోంది. దీంతో ఎన్నో ఆశలతో చదువుకునేందుకు విదేశాల నుంచి అక్కడికి వెళ్లిన విద్యార్థుల్లో ఆందోళన మొదలైంది. ఈ నేపథ్యంలోనే అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో స్పందించారు. వీసా విధానంపై తన వైఖరిని తెలియజేశారు. 'అమెరికా భద్రత విషయంలో ట్రంప్ విధానం సరైనదే. మా దేశాన్ని సందర్శించడం ఒక హక్కు మాత్రం కాదు. మా చట్టాలు, విలువలను గౌరవించే వారికి మాత్రమే ఇది ప్రత్యేక సౌకర్యం. విదేశాంగమంత్రిగా ఈ విషయాన్ని నేనెప్పటికీ పాటిస్తూనే ఉంటా. అమెరికా చట్టప్రకారం ఉగ్రవాద సంస్థలు, తీవ్రవాదాన్ని ప్రోత్సహిం చడం, మద్యం తాగి వాహనాలు నడపడం, చట్టవిరుద్ధంగా ప్రవర్తించడం, అమెరికన్ల రక్షణకు భంగం కలిగించినా వారి వీసాలను రద్దు చేసేందుకు హక్కు ఉంది. అమెరికా జాతీయ భద్రతను కాపాడడంతోపాటు చట్టబద్ధంగా మా దేశాన్ని సందర్శించే వారిని రక్షిస్తాం. ఎవరైనా హాని కలిగించాలని భావిస్తే కఠిన చర్యలు తీసుకునేందుకు వెనుకాడము' అని రుబియో 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. కాగా భారత్ సహా విదేశీ విద్యార్థుల వీసాలు రద్దు అవుతున్న ఘటనలు పెరుగుతున్నాయని పలు అమెరికా కళాశాలలు పేర్కొన్నాయి. వారిలో చాలామందికి క్యాంపస్‌లలో జరుగుతోన్న పాలస్తీనా అనుకూల ఆందోళనలతో ఎలాంటి సంబంధం లేకపోయినప్పటికీ గతంలో ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించారనే కారణం చూపించి వీసాలను రద్దు చేసినట్లు ఇటీవల మీడియా కథనాలు వెల్లడించాయి. గతంలో చేసిన తప్పులను ఎత్తి చూపి వీసాలను అక్కడి ప్రభుత్వ యంత్రాంగం రద్దు చేస్తోంది. తక్షణమే దేశం విడిచి వెళ్లిపోవాలని ఆదేశిస్తోంది. దీంతో విద్యార్థుల్లో ఆందోళనలు మొదలవుతున్న నేపథ్యంలో స్పందించిన మార్కో రుబియో వీసా విధానంపై తమ వైఖరిని వెల్లడించారు.

# ట్రంప్ కేబినెట్ మీట్‌లో మస్క్ 'టాప్‌సీక్రెట్' నోట్?




**వాషింగ్టన్, ఏప్రిల్ 13:** అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఏర్పాటు చేసిన డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియన్సీకి ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ సారిథిగా వ్యవహరిస్తున్నారన్నది తెలిసిందే. ఇటీవలే ట్రంప్ క్యాబినెట్ సమావేశం నిర్వహించగా అందులో పాల్గొన్న మస్క్ షాకింగ్ నోట్ రాశారు. ముఖ్యంగా టాప్ సీక్రెట్ అని తన నోట్ ప్యాడ్‌పై రాసి పెట్టుకున్నారు. ఇది కాస్తా మీడియా కంట్లో పడగా క్లిక్ మనిపించారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. అయితే అలా ఎందుకు రాశారని మస్క్‌ను అడగ్గా.. షాకింగ్ రిప్లై ఇచ్చారు. అగ్రరాజ్యం అధ్యక్షుడిగా ట్రంప్ రెండోసారి పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రభుత్వ వ్యయాలను తగ్గించేందుకు పెద్ద ఎత్తున చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగానే డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియన్సీ (డోజ్)ని ఏర్పాటు చేసి ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌ను అధినేతగా ప్రకటిం చారు. అయితే ఈశాఖ ఇచ్చిన సలహాలతో అమెరికాలోని అనేక మంది ఫెడరల్, ఇతర ప్రభుత్వ ఉద్యోగులను తొలగించారు. ఇలా పెద్ద మొత్తంలో వ్యయాన్ని తగ్గించగల్గారు. దీంతో తమ ఉద్యోగాలు పోవడానికి మస్క్ కారణం అంటూ అనేక మంది ఆయనపై విమర్శలు గుప్పించారు. ఆయనకు సంబంధించిన టెస్లా కంపెనీలపై దాడులకు తెగబడ్డారు. టెస్లాను బహిష్కరించాలని కోరుతూనే మరోవైపు ఆ కార్లను తగులబెట్టారు. ఇంత వ్యతిరేకతగా వస్తుండగా ఆయన్ను ట్రంప్ పదవి లోంచి తొలగించ బోతున్నారంటూ పెద్ద ఎత్తున వార్తలు వచ్చాయి. అయితే అవి నిజమేనని తెలుస్తోంది. ముఖ్యంగా మస్క్ పదవీ కాలం వచ్చే నెలతోనే ముగియబోతున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా తాజాగా డొనాల్డ్ ట్రంప్ క్యాబినెట్ సమావేశం నిర్వహించారు. అయితే ఆ మీటిం గ్‌కు వెళ్లిన మస్క్ మీడియా కళ్లన్నీ తనవైపుకు తిప్పుకున్నారు. అధికారులు అంతా చర్చిస్తుండగా మస్క్ మాత్రం తన వద్ద ఉన్న నోట్ ప్యాడ్ పై టాప్ సీక్రెట్ అని రాసి పెట్టారు. దాన్ని గుర్తించిన మీడియా ప్రతినిధులు ఫొటోలు తీయగా ప్రస్తుతం అవి నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఇది చూసిన ప్రతీ ఒక్కరూ.. దానికి అర్థం ఏంటని అడుగుతున్నారు. మరి కొందరు అయితే కావాలనే మస్క్ ఇలా రాసిపెట్టారని, ఎప్పుడూ మీడియాను ఆడుకోవడం ఆయనకు ఇష్టం అంటూ కామెంట్లు చేస్తున్నారు. అయితే తాజాగా మస్క్ దీనిపై స్పందించారు. దీన్ని రీపోస్ట్ చేస్తూ.. నవ్వుతున్న ఎమోజీని పెట్టారు. అసలు ఆయన అలా ఎందుకు పెట్టారు, టాప్ సీక్రెట్ అని రాయడానికి కారణం ఏంటా అని అనేక మంది ఆలోచిస్తున్నారు.

# నేషనల్ హెరాల్డ్ ఆస్తుల జప్తునకు ఇడి నోటీసులు




**న్యూఢిల్లీ, ఏప్రిల్ 13:** కాంగ్రెస్‌కు సంబంధించిన నేషనల్ హెరాల్డ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) నోటీసులు జారీ చేసింది. ఢిల్లీ, ముంబయి, లఖ్‌నవూలో ఉన్న రూ. 661కోట్ల విలువైన స్థలాలను స్వాధీనం చేసుకుంటున్నట్లు రిజిస్ట్రార్లకు నోటీసులు పంపింది. ఈ మేరకు ఢిల్లీలోని హెరాల్డ్ హౌజ్, ముంబయిలోని బాంద్రా, లఖ్‌నవూలోని బిశ్వేశర్ నాథ్ రోడ్‌లోని మూడు ప్రాంతాలకు శుక్రవారం నోటీసులు జారీ చేసినట్లు ఈడీ పేర్కొంది. మనీ లాండరింగ్ నిరోధక చట్టం 2002 రూల్ 5(1), సెక్షన్ 8 ప్రకారం జారీ చేసినట్లు వివరించింది. కాగా, 2023లోనే ఈ స్థలాలను ఈడీ అటాచ్ చేసుకుంది. అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ సంబంధిచిన ఈ కేసులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ నిందితులుగా ఉన్నారు. కాంగ్రెస్‌కు చెందిన నేషనల్ హెరాల్డ్ పత్రిక, అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (తిరిలి) సంస్థలో మనీ లాండరింగ్ జరిగినట్లు ఈడీ గుర్తించింది. కాంగ్రెస్ నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీకి సంబంధించిన యంగ్ ఇండియన్ ప్రైవేట్ కంపెనీ తిరిలి సంస్థకు చెందిన రూ. 2000 విలువైన స్థలాలను కేవలం రూ. 50 లక్షలకే దక్కించుకున్నట్లు తేలింది. నేషనల్ హెరాల్డ్ బకాయి ఉన్న రూ. 90.25 కోట్లను వసూలు చేసుకునే హక్కును పొందేందుకు యంగ్ ఇండియన్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా నేరపూరితమైన కుట్ర పన్నారని బీజేపీ నేత సుబ్రహ్మణ్యస్వామి గతంలో ఆరోపించారు. ఇందులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ప్రధాన షేర్ హోల్డర్లుగా ఉన్నారు. వీరిద్దరికి 38శాతం వాటా ఉంది.

# వక్ఫ్ బిల్లుపై ఆగని నిరసనలు: బెంగాల్‌లో ముగ్గురు మృతి, 150 మంది అరెస్టు



**కోల్‌కతా, ఏప్రిల్ 13:** వక్ఫ్ బిల్లుకు పార్లమెంటు, రాష్ట్రపతి ఆమోదం పొంది చట్టంగా మారినప్పటికీ దానిపై ఇంకా వివాదాలు కొనసాగుతూనే ఉన్నాయి. మరీ ముఖ్యంగా పశ్చిమ బెంగాల్‌లో వక్ఫ్ బిల్లు విధ్వంసం సృష్టిస్తుంది. వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా రెండు రోజుల క్రితం అనగా శుక్రవారం నాడు పశ్చిమబెంగాల్.. ముర్షీదాబాద్, మాల్డా, హుగ్లీ, దక్షిణ 24 పరగణా జిల్లాల్లో పెద్ద ఎత్తున ఆందోళనలు జరుగుతున్నాయి. ముర్షీదాబాద్ ప్రాంతంలో ఇప్పటికీ ఆందోళనలు కొనసాగుతూనే ఉన్నాయి. ఈ క్రమంలో జిల్లాలో హింసాత్మక ఘటనలు చోటు చేసుకున్నాయి. పరిస్థితి ఆందోళనకరంగా మారడంతో కేంద్ర బలగాలు రంగంలోకి దిగాయి. విధ్వంసకర ప్రాంతాల్లో పారామిలిటరీ బలగాలు మోహరించేలా హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. అయితే కేంద్ర బలగాల రాకను రాష్ట్ర ప్రభుత్వం తప్పు పట్టగా హైకోర్టు మాత్రం స్వాగతించింది. పశ్చిమ బెంగాల్లోని పలు జిల్లాల్లో జరుగుతున్న విధ్వంసం గురించి నివేదికలు అందాయి. వాటిని చూశాక కూడా కళ్లు మూసుకుని ఉండలేమని వ్యాఖ్యానించింది. ఇక ఇప్పటి వరకు జరిగిన అల్లర్లలో ముగ్గురు చనిపోయారని.. సుమారు 150 మందిని అరెస్ట్ చేసినట్లు పోలీసులు వెల్లడించారు. ప్రస్తుతం సుతి, ధులియాన్, సంసెర్ గంజ, జంగీపూర్ ప్రాం తాలలో పరిస్థితి ప్రశాంతంగా ఉందని పోలీసులు తెలిపారు.
నిరసనలపై బెంగాల్ ప్రతిపక్ష నాయకుడు సువేందు అధికారి మాట్లాడుతూ.. రాష్ట్రంలో హిందువులు "సురక్షితంగా లేరని" ఆరోపించారు. ముఖ్యమంత్రి మమతా బెనర్జీ శాంతి భద్రతల కోసం విజ్ఞప్తి చేస్తూనే.. కొన్ని రాజకీయ పార్టీలు" "రాజకీయ లాభ్ధి కోసం మతాన్ని దుర్వినియోగం చేయడానికి ప్రయత్నిస్తున్నాయని" ఆరోపణలు చేయడం ఆమె వక్రబుద్ధికి నిదర్శనం అంటూ విమర్శించారు. ఇక మృతి చెందిన వారిలో ఇద్దరు తండ్రీకొడుకులు ఉండగా వారిని హార్‌గోబింద్ దాస్, చందన్ దాస్‌గా గుర్తించారు. కొందరు దుండగులు వీరిని నరికి చంపినట్లు పోలీసులు తెలిపారు. మరోక నిరసన కారుడు బుల్లెట్ గాయాలతో మరణించిట్లు పోలీసులు వెల్లడించారు. ఇక ముర్షీదాబాద్ ప్రాంతంలో 300 మంది బీఎస్ఎఫ్ సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. హైకోర్టు అత్యంత సున్నిత ప్రాంతాల్లో పారామిలిటరీ బలగాలను మోహరించేలా ఆదేశాలు జారీ చేసింది.

# ఆఫ్ఘన్ శరణార్థులను తిప్పిపంపిస్తున్న పాకిస్థాన్



**ఇస్లామాబాద్, ఏప్రిల్ 13:** తమదేశంలో అక్రమంగా నివసిస్తున్న ఆఫ్ఘన్‌దేశస్తులపై పాకిస్థాన్ బహిష్కరణ వేటు వేస్తోంది. 2023 సెప్టెంబరులో తొలిసారి ఈప్రక్రియ ప్రారంభించినప్పటినుంచి ఇప్పటివరకూ దాదాపు 8.60 లక్షల మందికి పైగా ఆఫ్ఘన్ శరణార్థులు పాకిస్థాన్‌ను వీడినట్లు తెలుస్తోంది. వీరిలో సుమారు ఐదు లక్షలమంది ఖైబర్ ఫఖ్తూంఖ్వాలోని రెండు సరిహద్దుక్రాసింగ్‌లద్వారా స్వదేశానికి తరలివెళ్లినట్లు పాకిస్థాన్ విదేశాంగశాఖ వెల్లడించింది. దేశంలో అక్రమంగా నివసిస్తున్న ఆఫ్ఘన్ శరణార్థులను దశలవారీగా వారి స్వదేశానికి తిరిగి పంపించేయాలని పాకిస్థాన్ నిర్ణయించింది. ఇందులో భాగంగా 2023లో మొదటిదశ ప్రారంభించింది. సరైన ధృవపత్రాలు లేకుండా అక్రమంగా ఉంటున్నవారిని మాత్రమే తొలిదశలో తిరిగి పంపినట్లు పాక్ హోంమంత్రి తలాల్ చౌదరి ప్రకటించారు. అంతర్జాతీయ వలసల సంస్థ (ఐఎంవో) వివరాలను ప్రస్తావించిన పాక్ 2023 సెప్టెంబ 15నుంచి ఈ ఏడాది ఏప్రిల్ వరకూ ఉన్న లెక్కలను పరిశీలిస్తే మొత్తం 8,61,763 మంది ఆఫ్ఘన్ దేశస్తులు పాకిస్థాన్‌ను వీడి తమ స్వదేశం వెళ్లిపోయినట్లు తేలింది. ఆఫ్ఘన్ సిటిజన్ కార్డు ఉన్నవారంతా మార్చి 31నాటికి తమ దేశం విడిచి వెళ్లాలని లేదంటే వారిపై బహిష్కరణ వేటు తప్పదని జనవరిలో పాకిస్థాన్ హెచ్చరించింది. తాజాగా వారిని బహిష్కరించే చర్యలను ఏప్రిల్ ఒకటినుంచి ప్రారంభించింది. దీనికింద ఇప్పటి వరకూ 16 వేలమందికిపైగా ఆఫ్ఘన్ సిటిజన్ కార్డుదారులు పాకిస్థాన్ వీడివెళ్లారు. వారిలో తొమ్మిదివేలమందికిపైగా స్వచ్ఛందంగానే వెళ్లపోగా ఆరువేలమందిపై పాకిస్థాన్ బహి ష్కరణ వేటువేసింది.

# కొత్తచట్టం వచ్చాక దర్గా వక్ఫ్ భూమిపై దర్యాప్తు



**సంభాల్, (యుపి), ఏప్రిల్ 13:** దేశంలో వక్ఫ్ భూముల ప్రాముఖ్యత వేరే చెప్పనక్కరలేదు. ప్రస్తుతం ఈ భూములపై చాలా సమస్యలు వెలుగు చూస్తున్నాయి. ఈ క్రమంలోనే సంభాల్ జిల్లాలోని చందౌసి వద్ద ఉన్న ఒక దర్గా వక్ఫ్ భూమి ఆక్రమణపై దర్యాప్తు కొనసాగుతోంది. ఇటీవల సంభాల్ జిల్లాలోని జానెటా గ్రామ పంచాయతీ వద్ద ఉన్న దాదా మోజ్మియా షా దర్గా, వక్ఫ్ భూమిని అక్రమ ఆక్రమణ జరిగినట్టు ఆరోపణలు వచ్చాయి. ఈ భూమిపై షాహిద్ మియాన్ అనే వ్యక్తి అనధికారంగా ప్రవేశించి, అక్కడ వైద్య క్లినిక్ నిర్వహిస్తున్నాడని ఫిర్యాదుదారు జావేద్ తెలిపారు. 2019 నుంచి ఈ భూమి "ముతవల్లి" లేకుండా ఖాళీగా ఉందని, అక్కడ జరిగే వార్షిక ఉర్స్ పండుగ నుంచి ఆదాయం పొందుతున్నారనే విషయాలు వెల్లడయ్యాయి. సంభాల్ జిల్లా తహసీల్దార్ ధీరేంద్ర ప్రతాప్ సింగ్ ఈ అంశంపై వివరణ ఇచ్చారు. రెవెన్యూ రికార్డుల ప్రకారం, ఈ భూమి వక్ఫ్ భూమిగా నమోదు కాలేదని ఆయన పేర్కొన్నారు. అక్కడి నుంచి జరిగే ఆర్థిక లావాదేవీలు ఇప్పుడు దర్యాప్తు దృష్టిలో ఉంటాయని తెలిపారు. అదేవిధంగా, ఈ భూమి వక్ఫ్ భూమిగా ఎందుకు క్లెయిమ్ చేయబడిందనేది కీలక ప్రశ్నగా మారింది. ఏప్రిల్ 3, 2019 నుంచి వక్ఫ్ చట్టం అమలులోకి వచ్చింది. అందులో కీలకమైన మార్పులు చోటు చేసుకున్నాయి. వక్ఫ్ భూముల అక్రమ ఆక్రమణ, అన్యాయ వాడకంపై కఠిన చర్యలు తీసుకోవడం అనేది ఈ చట్టం లక్ష్యం. ఈ చట్టం అమలులోకి వచ్చిన తరువాత, వక్ఫ్ భూములపై వచ్చే ప్రతి ఫిర్యాదు తీసుకుని, సంబంధిత పత్రాలను పరిశీలించి, సమగ్ర దర్యాప్తు చేపట్టడం ప్రారంభమైంది. ఫిర్యాదు చేసిన జావేద్ ప్రకారం, వక్ఫ్ భూమిపై అక్రమంగా వైద్య క్లినిక్ నిర్వహించబడుతున్నప్పుడు, అది అనేక ప్రశ్నలను వెలుగులోకి తెస్తుంది. ఈ విషయంపై దర్యాప్తు కొనసాగుతున్నప్పుడు, షాహిద్ మియాన్ దగ్గర నుంచి అవసరమైన పత్రాలు సమర్పించాలని అధికారులు కోరారు. ఈ పత్రాలను పరిశీలించడంతో తరువాతి చర్యలు తీసుకోవాలని అధికారులు తెలిపారు. ఈ విషయం దర్యాప్తు సమయంలో మరింత క్లారిటీ ఇచ్చేందుకు, భూమి గత లావాదేవీలు, అక్కడ జరిగే ఆర్థిక కార్యకలాపాలు వంటి అంశాలపై కసరత్తు చేయనున్నారు. వక్ఫ్ భూములపై జరిగిన అక్రమ ఆక్రమణలు, సమాజంలో తీవ్ర దుష్ప్రభావాలను కలిగిస్తాయి. ఇది ముస్లిం సమాజానికి సంబంధించిన ఆస్తి కేవలం ఆర్థిక ప్రయోజనాల కోసం కాకుండా, సామాజిక సేవల కోసం కూడా ఉపయోగపడాలి. కానీ, ఈ ఆక్రమణల వల్ల, నిజమైన వారికి ఈ భూములు అందుబాటులోకి రావడం లేదు.
ఈ క్రమంలో వక్ఫ్ భూముల విషయంలో సమాజంలో అవగాహన పెంచడం కూడా చాలా ముఖ్యం. ఎందుకంటే అనేకచోట్ల కూడా ఇలాంటి సంఘటనలు జరిగే అవకాశం ఉంది.

# తజకిస్థాన్‌లో భూకంపం: రిక్టర్‌స్కేలుపై 6.4గా నమోదు




**దుషాన్‌బే(తజకిస్తాన్), ఏప్రిల్ 13:** తజికిస్థాన్‌లో భారీ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేల్‌పై దీని తీవ్రత 6.4గా నమోదైంది. ఉదయం 9.54 గంటలకు ఇది సంభవించింది. భూకంప కేంద్రం 10 కిలోమీటర్ల లోతులో ఉన్నట్లు గుర్తించారు. మయన్మార్‌లో మరోసారి భూకంపం సంభవించింది. అమెరికా జియోలాజికల్ సర్వే ప్రకారం, ఆదివారం ఉదయం మయన్మార్‌లోని చిన్న నగరమైన మెయిక్టిలా సమీపంలో 5.5 తీవ్రతతో భూకంపం సంభవించింది. వాస్తవానికి గత నెలలో సంభవించిన భూకంపం ధాటికి దెబ్బతిన్న మాండలే, రాజధాని నగరం నేపిడా మధ్య తాజా భూకంప కేంద్రం ఉన్నట్లు సమాచారం. మార్చి 28న మయన్మార్‌లో 7.7 తీవ్రతతో సంభవించిన భూకంపం భారీ ఎత్తున ప్రాణ, ఆస్తి నష్టం కలిగించింది. భూకంపం ధాటికి మయన్మార్‌లో 3,649 మందికి పైగా మృతి చెందగా, 5,018 మంది గాయపడ్డారని మయన్మార్ సైనిక ప్రభుత్వ ప్రతినిధి మేజర్ జనరల్ జా మిన్ తున్ తెలిపారు. తీవ్ర భూకంపంతో అతలాకుతలమైన మయన్మార్‌లో సహాయక చర్యలు ఇంకా కొనసాగుతున్నాయి. ముఖ్యంగా మాండలే, నేపిడాలో రెస్క్యూ సిబ్బంది ముమ్మరంగా శోధిస్తున్నారు. సహాయక చర్యల కోసం ఇప్పటికే "ఆపరేషన్ బ్రహ్మను" ప్రారంభించిన భారత్, తాజాగా రెస్క్యూ ఆపరేషన్ కోసం నాలుగు కాళ్లుండే రోబోటిక్స్ మ్యూల్స్‌ను, నానో డ్రోన్లను పంపింది. వీటి సాయంతో శిథిలాల కింద వెతుకుతున్నారు. సిబ్బంది వెళ్లలేని చోటుకి వీటిని పంపి గాలిస్తున్నారు. భారత్ ఇప్పటికే ఆపరేషన్ బ్రహ్మలో భాగంగా 31 టన్నుల సామగ్రిని సీ17 గ్లోబ్‌మాస్టర్ విమానంలో మయన్మార్‌కు పంపింది. మాండలేలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన భారత ఆర్మీ ఆసుపత్రికి అవసరమైన సామగ్రిని కూడా అందజేసింది. భారత సైన్యానికి చెందిన ఫీల్డ్ ఆసుపత్రి భూకంప క్షతగాత్రులకు వైద్య సేవలను అందిస్తోంది. భారత నౌకాదళానికి చెందిన "ఐఎన్ఎస్ ఘరియాల్" వందల టన్నుల ఆహారాన్ని తిలావా ఓడరేవుకు చేర్చింది. మరోవైపు క్వాడ్ దేశాలైన భారత్, ఆస్ట్రేలియా, అమెరికా, జపాన్‌లు మయన్మార్‌ను ఆదుకునేందుకు ఇటీవల 20 మిలియన్ డాలర్ల మానవతా సాయాన్ని ప్రకటించాయి.

# ఉక్రెయిన్‌లోని భారత్ మందుల కంపెనీపై రష్యాదాడులు



**కీవ్, ఏప్రిల్ 13:** ఉక్రెయిన్ రాజధాని కీవ్‌లోని భారతదేశానికి చెందిన ఓ ఔషధ కంపెనీ గోదాముపై రష్యా దాడి చేసింది. కుసుమ్ అనే కంపెనీకి చెందిన గోదాముపై శనివారం ఈ దాడి జరిగిందని ఢిల్లీలోని ఉక్రెయిన్ రాయబార కార్యాలయం పేర్కొంది. రష్యా కావాలనే ఇండియన్ కంపెనీలను లక్ష్యంగా చేసుకుంటోందని ఆరోపించింది. ప్రధానంగా పిల్లలు, వృద్ధుల కోసం ఔషధాలు నిల్వ చేసిన గోదాములపై రష్యా ఇలా దాడులు చేస్తోందని విమర్శించింది. భారత్‌కు తాము మిత్రులము అని చెప్పుకుంటున్న రష్యా, కావాలనే ఇలా దాడులు చేయడం ఎంత వరకు సబబని ప్రశ్నించింది. అంతకుముందు ఉక్రెయిన్‌లోని బ్రిటన్ రాయబారి మార్టిన్ హారిస్ కూడా రష్యా చేసిన దాడిని ధ్రువీకరించారు. రష్యా డ్రోన్ల దాడిలో ఫార్మా కంపెనీ గోదాము పూర్తిగా ధ్వంసమైందని తెలిపారు. మరోవైపు ఉక్రెయిన్‌తో సహా 29 దేశాల్లో తమ కార్యకలాపాలు కొనసాగుతున్నాయని కుసుమ్ హెల్త్‌కేర్ వెబ్‌సైట్‌లో ఉంది. గత కొన్ని రోజులుగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఉక్రెయిన్, రష్యాలు కాల్పులు విరమణ చేయాలని ఒత్తిడి తెస్తూనే ఉన్నారు. అయినప్పటికీ రష్యా, ఉక్రెయిన్‌లోని అనేక లక్షిత ప్రాంతాలపై దాడులు చేస్తూనే ఉంది. కాల్పుల విరమణపై చర్చించడానికి అమెరికా రాయబారి స్టీవ్ విట్‌కాఫ్ సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ను కలిశారు. అమెరికా ప్రతిపాదించిన తాత్కాలిక కాల్పుల విరమణను రష్యా నిరాకరించి నేటికి సరిగ్గా నెల రోజులు అయ్యింది. దీనితో రష్యా చేస్తున్న దాడులే శాంతికి ఏకైక అడ్డంకి అని ఉక్రెయిన్ విదేశాంగ మంత్రి ఆంద్రీ సిబిహా ఆరోపించారు. జెడ్డాలో అమెరికా మధ్యవర్తిత్వం వహించిన శాంతి చర్చలను సిబిహా ప్రస్తావిస్తూ, కాల్పుల విరమణకు ఉక్రెయిన్ అంగీకరించింది. కానీ రష్యా మాత్రం దీనికి నిరాకరించింది. బదులుగా షరతులు, డిమాండ్లను మా ముందు ఉంచిందని అన్నారు. ఈ మార్చి 11 నుంచి ఏప్రిల్ 11 వరకు రష్యా, ఉక్రెయిన్‌పై ఏకంగా 70 రకాల క్షిపణులను, 2,200 కంటే ఎక్కువ షాహెద్ డ్రోన్‌లను, 6,000 కంటే ఎక్కువ గైడెడ్ వైమానిక బాంబులను ప్రయోగించిందని సిబిహా అన్నారు.

# రాజ్యాంగేతర శక్తిగా ఢిల్లీ సిఎం భర్త మనీష్ గుప్తా

## మాజీ సీఎం అతిశి సోషల్‌మీడియా ఫొటో వైరల్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 13:** దేశరాజధాని ఢిల్లీ రాజకీయాలు ప్రస్తుతం మళ్లీ చర్చనీయాంశంగా మారాయి. ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖగుప్తా భర్త మనీష్ గుప్తాపై ఆరోపణలు చేసిన ప్రతిపక్ష నేత మాజీ సీఎం అతిషి సోషల్ మీడియాలో ఒక ఫోటోని షేర్ చేశారు. అందులో, ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్, ఢిల్లీ జల్‌బోర్డు, పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ , ఢిల్లీ అర్బన్ షెల్టర్ ఇంప్రూవ్‌మెంట్ బోర్డు అధికారులతో సమావేశం నిర్వహిస్తున్న వ్యక్తి రేఖ గుప్తా భర్త మనీష్ గుప్తా అని అతిషి పేర్కొన్నారు. మనీష్ గుప్తా ప్రభుత్వ అధికారులు సమావేశంలో పాల్గొన్నట్లు కనిపిస్తున్నారు. ఈ క్రమంలో అతిషి తన పోస్టులో ఇలా పేర్కొన్నారు. ఒక మహిళ గ్రామంలో సర్పంచ్‌గా ఎన్నికైనప్పటి తర్వాత, ప్రభుత్వ పనులన్నీ ఆమె భర్తే చూసుకుంటారని ఇది వరకు చూశాం. కానీ ఇప్పుడు ఢిల్లీకి ఒక మహిళ ముఖ్యమంత్రి కావడం, ప్రభుత్వ పనులన్నీ ఆమె భర్తే చూసుకోవడం ఇదే మొదటిసారి అని ఆమె పేర్కొన్నారు. ఇలాంటి ఆరోపణలకు ఢిల్లీ బీజేపీ స్పందించింది. బీజేపీ నేత వీరేంద్ర సచ్‌దేవా మాట్లాడుతూ అతిషి స్వయంగా ఒక మహిళ అయినప్పటికీ, మహిళా నాయకురాలిని అవమానించడం ఆశ్చర్యంగా ఉందన్నారు. అయితే రేఖ గుప్తా భర్త మనీష్ గుప్తా ఢిల్లీకి చెందిన వ్యాపారవేత్త. రేఖ గుప్తా ఎన్నికల సంఘానికి సమర్పించిన అఫిడవిట్ ప్రకారం, వృత్తిరీత్యా వ్యాపారవేత్త అయిన మనీష్‌గుప్తా సంస్థ పేరు నికుంజ్ ఎంటర్‌ప్రైజెస్. మనీష్ గుప్తా కోటక్ లైఫ్ ఇన్సూరెన్స్‌లో ఏజెన్సీ అసోసియేట్ కూడా. ఈ సంవత్సరం ప్రారంభంలో ఢిల్లీ ముఖ్యమంత్రి అయిన తర్వాత, రేఖ గుప్తా తన విజయానికి తన భర్తే కారణమని చెప్పుకొచ్చారు. ఈ వివాదం మరింత పెరుగుతుందా లేదా అనేది చూడాలి మరి.

## నర్సీపట్నం మున్సిపాలిటీలో అభివృద్ధి పనుల శంకుస్థాపన

**విశాఖపట్నం, ఏప్రిల్ 13 , ప్రభాతవార్త**

అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఆదివారం నర్సీపట్నం మున్సిపాలిటీ 18, 19, 20 వార్డులో 7వ రోజు సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణ పనులకు టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్, స్పీకర్ సతీమణి కౌన్సిలర్ చింతకాయల పద్మావతి, కౌన్సిలర్ చింతకాయల రాజేష్ ల తో కలిసి శంకుస్థాపనలు చేశారు. ఈ వార్డుల్లో పర్యటిస్తున్న విజయ్, పద్మావతి, రాజేష్ లకు ఆయా వార్డుల ప్రజలు హారతులతో బ్రహ్మరథం పట్టి. పూలవర్షం కురిపించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా చింతకాయల విజయ్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో గత ఆరు రోజులుగా అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు కార్యక్రమాలు చేయడం జరుగుతుందన్నారు. ఎనిమిది నెలల కాలంలో మున్సిపాలిటీకి రూ. 20కోట్లు తీసుకువచ్చిన సత్తా గల నాయకుడు స్పీకర్ అయ్యన్నపాత్రుడు అని చెప్పారు. ఈ వార్డుల్లోని గ్రామాలు చాలా తక్కువ ఆదాయం గల గ్రామాలని, అలాంటి గ్రామాలను తీసుకువచ్చి ఆ రోజుల్లో మున్సిపాలిటీలో కలపడం జరిగిందన్నారు. ముందు చూపు ఉండి ఉంటే అంతా బాగుండేదన్నారు. కానీ గడిచిన ఐదు సంవత్సరాల్లో ఎక్కడా కూడా ఒక్క రూపాయి తీసుకువచ్చి ఈ గ్రామాలను అభివృద్ధి చేయాలనే ఆలోచన లేదన్నారు. కానీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆధ్వర్యంలో ఆదివారం బలిఘట్టంలో మూడు వార్డులకు గాను రూ.95 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడం జరిగిందన్నారు. ఈ గ్రామాలన్ని టీడీపీకి అండగా ఉండి వెన్నుముకలా నిలిచారని, అలాంటి గ్రామాల రుణాలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తమపై నమ్మకంతో ఓటు వేసి గెలిపించిన ఆ గ్రామాల్లో మట్టి రోడ్డు లేకుండా సిమెంట్ రోడ్లు వేసి మౌలిక సదుపాయాలు కల్పించాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు తెలియజేశారన్నారు. ఈ మేరకు ఈ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు స్పష్టం చేశారు. స్థానిక యువకులు ఇక్కడ బస్టాప్ కావాలని అడగటం జరిగిందని, ఈ విషయాన్ని స్పీకర్ అయ్యన్నపాత్రుడు దృష్టికి తీసుకువెళతామని చెప్పారు. నర్సీపట్నం మున్సిపాలిటీని అభివృద్ధి బాటలో పెట్టడమే కాకుండా యువకులకు ఉపాధి కల్పనకు స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆలోచన చేస్తున్నారన్నారు. నర్సీపట్నంలో ఇండస్ట్రీ తీసుకువచ్చే ఆలోచన ఉందన్నారు. సంక్షేమంతో పాటు అభివృద్దే ధ్యేయమన్నారు. రానున్న రోజుల్లో నర్సీపట్నంను అన్ని విధిలా అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మూడు వార్డుల తెలుగుదేశం పార్టీ నాయకులు వార్డు ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శోభాయమానంగా వినోదోత్సవం





(7వ పేజీ నుంచి తరువాయి)

తీసుకువస్తేనే ఆలయంలోకి ప్రవేశమని అమ్మవారు చెప్పడంతో. స్వామి వారు మహారాజ అలంకరణలో తన పరివారంతో కలసి ఉంగరం వెతకడానికి బయల్దేరుతారు. ఇందులో భాగంగా ఆలయ కార్యనిర్వహణాధికారి కె. సుబ్బారావు మరియు పలువురు భక్తులను ఆలయ అలంకారి సీతారామచార్యులు తీసుకువచ్చి ఆలయ స్థానాచార్య ముందు నిలబెడతారు ఆలయ స్థానాచార్యులు టి.పి.రాజగోపాల్ విచారించారు. అయితే ఉంగరం సంగతి తమకు తెలియదని తాము దొంగతనం చేయలేదని, స్వామివారి దర్శనం కోసం వచ్చాం భక్తులు కన్నీళ్లు పెట్టుకున్నారు పలువురు భక్తులు కంగారుపడ్డారు. ఇది కళ్యాణోత్సవంలో భాగమని భక్తులకు స్థానాచార్యులు వివరించారు ఇలా పలవురు భక్తులను విచారించిన అనంతరం చివరకు అమ్మవారి ఉంగరం స్వామి వారి వస్త్రాల్లోనే దొరికింది. దీంతో స్వామి ఆ ఉంగరంతో ఆలయంలోకి ప్రవేశించారు. శాస్త్రోక్తంగా ఆర్చకపరివారం వినోదోత్సవానికి . ఆలయ ప్రధాన ఆర్చకులు గోడవర్తి శ్రీనివాసాచార్యులు, పురోహితులు ఆలంకర్ కరి సీతారామాచార్యులు, రాజీవ్ కుమార్ తదితరులంతా కార్యక్రమాన్ని వైభవంగా జరిపించారు. ఆలయ ఈవో కె. సుబ్బారావు, స్వామి వారి వినోదోత్సవం తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని చెప్పారు. ఉంగరం కోసం ఆలయ ఉద్యోగుల్ని భక్తుల్ని విచారించారు. సింహాద్రినాధుడు అత్యంత మహిమాన్వితుడని అమ్మవారి ఉంగరం దొంగలించే ధైర్యం తమకు లేదని కేవలం తాము సేవకులమని మాత్రమే వీరు చెప్పుకొచ్చారు.

## అంబేద్కర్ స్మృతివనాలను శుభ్రం చేసిన బిజెపి నాయకులు



**పద్మనాభం, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:**

మండలంలో పాండ్రంగి,పద్మనాభం గ్రామాలలో ఉన్న అంబేద్కర్ స్మృతి వనాలను మండల బిజెపి అధ్యక్షురాలు నాగమణి ఆధ్వర్యంలో ఆదివారం శుభ్రం చేసారు. ఈ నెల 14 వ తేదీన జరగనున్న అంబేద్కర్ జయంతి కార్యక్రమాలకు సిద్ధం చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు కృష్ణారావు, సోమేశ్వరరావు, వెంకట్రావు,పాల్గొన్నారు.

## అంతర్జాతీయ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు బివిఎస్ లింగేశ్వరరావుకి సన్మానం

**విశాఖపట్నం, ఏప్రిల్ 13 ప్రభాతవార్త**

ప్రతిష్టాత్మకంగా ఆంధ్రప్రదేశ్‌లో గాయత్రి విద్యాసంస్థల ఆధ్వర్యంలో అంతర్జాతీయ బ్యాట్మెంటన్ క్రీడాకారుడు బివిఎస్ లింగేశ్వరరావు కి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. గాయత్రి విద్యాసంస్థల డైరెక్టర్ దిట్టకవి గిరిధర్ , పాలకవర్గ సభ్యులు గణపతి రావు, , క్రీడా అధికారి కిషోర్ ఈ కార్యక్రమంలో అత్యధిక పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ విద్యా కౌన్సిల్ మాజీ సభ్యులు జి ఎ నారాయణరావు పాల్గొన్నారు

### అల్లుడు పదవి అడ్డుపెట్టుకొని

## మామ.. అధిక వసూలు

ప్రజలను పిండి పీడించి, అక్రమ వాసులకు పాల్పడుతున్నారు, రాజకీయ అండదండలు మాకు ఉన్నాయి, మమ్మల్ని ఎవరు ఏమి చేయలేరని, బహిరంగంగానే మామ చెప్పడం, వారి యొక్క నియంత్రణ పొగడలు ఇట్టే అర్థమవుతుంది, ఎప్పటికైనా ఇంటిలిజెన్స్ వర్గాలు నివేదికలు తీసుకొని వీరి ఆగడాలు అడ్డుకట్ట వెయ్యకపోతే, కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని రాజకీయ విశ్లేషకులు, ప్రజా సంఘాలు, ప్రజలు వాపోతున్నారు, ఇలాంటి అధిక వడ్డీలు వసూలు చేస్తున్న రాజకీయం ముసుగులో ఉన్న వ్యక్తులపై చర్యలు తీసుకోకపోతే సామాన్య ప్రజల ఆత్మహత్యలు ప్రభుత్వమే సూత్రధారి అవుతుందని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా మామ అల్లుళ్ళపై ఇంటిలిజెంట్ అధికారుల నివేదికలు తెచ్చుకొని ప్రజల యొక్క హక్కులు కాపాడాలని ప్రజా సంఘాల కోరుచున్నాయి. లేదంటే ప్రజా ఉద్యమానికి ప్రజలు ప్రజా సంఘాల సిద్ధమైనట్లు బాగోట. ఇప్పటికైనా ప్రభుత్వ పెద్దలు జోక్యం చేసుకొని ఇలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## శ్రీ తలుపులమ్మ తల్లి నూతన ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్

**ఎలమంచిలి, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:**

మండలంలోని షేకిళ్ళ పాలెం గ్రామంలో ఆదివారం శ్రీ తలుపులమ్మ అమ్మవారి నూతన ఆలయ ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు, ఆలయ కమిటీ వారు ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ కు అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు. మాజీ తెలుగుదేశం పార్టీ ఎంపీ సీనియర్ నాయకులు పప్పల చలపతిరావు, అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో సంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు ఇందులో భాగంగా కోలాటం భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది.అనంతరం ఆలయ ప్రాంగణంలో భారీ అన్న సమరాధనా కార్యక్రమాన్ని నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల నుండి భారీ సంఖ్యలో భక్తుల పాల్గొని అమ్మవారి దర్శనం అనంతరం అన్న సమరాధనా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎండాకాలం తీవ్రంగా దృశ్య భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, షేకిళ్ళపాలెం తెలుగుదేశం నాయకులు వరాహాలు, సత్తిబాబు,పోతిరెడ్డి పాలెం సర్పంచ్ సన్యాసినాయుడు, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు గొర్ల నానాజీ, ఆలయ కమిటీ సభ్యులు భారీగా భక్తులు పాల్గొన్నారు.

### బాణసంచా పరిశ్రమలో పేలుడు ఘటనపై

# సమగ్ర విచారణ



పరిహారంగా అందించనున్నట్లు హోంమంత్రి అనిత ప్రకటించారు. ఈ ఘటనపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కూడా స్పందించినట్లు హోంమంత్రి స్పష్టం చేశారు. ప్రమాద బాధితులకు కేంద్రం మరణించిన ఒక్కొక్కరికీ రూ.2 లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించినట్లు స్పష్టం చేశారు. ఇది రాష్ట్ర ప్రభుత్వ సాయానికి అదనమన్నారు. కోటవురట్ల మండల కేంద్రానికి మూడు కిలోమీటర్ల దూరంలో ఈ ప్రమాదం జరిగిందన్నారు. ప్రమాదానికి గల కారణం బాణాసంచా తయారు చేస్తున్నప్పుడు మంటలు చెలరేగడంతో పెద్దయెత్తున పేలుడు జరిగినట్లు ప్రాథమికంగా అంచనాకు వచ్చినట్లు తెలిపారు. అగ్నిప్రమాదం ఘటన గురించి తెలుసుకున్న హోంమంత్రి అనిత హుటాహుటిన అక్కడికి వెళ్లి ఘటనా స్థలాన్ని అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ సహా అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, ఎస్పీ తుహిన్ సిన్హాతో కలిసి హోంమంత్రి పరిశీలించారు. అగ్నిప్రమాదంపై స్థానికులు, అధికారులతో హోంమంత్రి స్వయంగా మాట్లాడారు. ప్రమాదం జరిగిన వెంటనే అధికారులు సహాయక చర్యలు చేపట్టారన్నారు. చోడవరం,రావికమతం,నక్కపల్లి అగ్నిమాపక సిబ్బంది తక్షణం వచ్చి ఎగసిపడే మంటలను అదుపులోకి తెచ్చారన్నారు. అగ్నిప్రమాదంపై సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రి లోకేశ్ ఫోన్ చేసి ఆరా తీశారని హోంమంత్రి అనిత వెల్లడించారు. ఈ ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ జరుగుతుందని చెప్పారు. బాధ్యులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. గతంలో ఇలాంటి ఘటనలు జరిగితే రాష్ట్ర ప్రభుత్వం రూ.5లక్షలు చొప్పున పరిహారం ఇచ్చేదని.. సీఎం చంద్రబాబు మానవతా దృక్పథంతో ఇచ్చిన ఆదేశాలతో రూ.15 లక్షల పరిహారం ప్రకటిస్తున్నట్లు హోంమంత్రి అనిత తెలిపారు. బాధితుల వైద్య ఖర్చులను పూర్తిగా ప్రభుత్వమే భరిస్తుందని హోంమంత్రి హామీ ఇచ్చారు. ఏడుగురు తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని హోంమంత్రి తెలిపారు. వీరిలో మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిపారు. స్థానికులు, అధికారులు క్షతగాత్రులను ఘటన జరిగిన వెనువెంటనే సహాయక చర్యల్లో పాల్గొని ఆసుపత్రులకు తరలించినట్లు తెలిపారు. నర్సీపట్నం, విశాఖలోని కేజీహెచ్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వారిని హోంమంత్రి అనిత అనకాపల్లి ఎంపీ సీఎం రమేశ్ తో కలిసి పరామర్శించారు. విశాఖ పరవాడ జవహర్‌లాల్‌నెహ్రూ ఫార్మాసిటీతో పాటు అచ్యుతాపురం సెజ్‌లోని ఫార్మా సంస్థల్లో చోటుచేసుకుంటున్న వరుస భారీ ప్రమాదాల నేపథ్యంలో అనకాపల్లి జిల్లాలో బర్న్ ఆస్పత్రిని ఏర్పాటు చేస్తామని హోంమంత్రి అనిత వెల్లడించారు. మండే గుణం కలిగిన ఫార్మా, రసాయన కంపెనీల్లో భద్రత ఎంత ముఖ్యమో కార్మికుల క్షేమం కూడా అంతే ముఖ్యమన్నారు. కేజీహెచ్ సిఎస్ ఆర్ బ్లాక్, ప్లాస్టిక్ సర్జరీ విభాగాల్లో చికిత్స పొందుతున్న బాధితులను హోంమంత్రి అనిత పరామర్శించారు. దుఃఖంలో ఉన్న బాధిత కుటుంబ సభ్యులకు ఆమె ధైర్యం చెప్పారు. ఐదుగురు క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించే విషయంలో వైద్యులు ప్రాధాన్యత తీసుకోవాలన్నారు. ప్రమాదంలో గాయపడిన ఒక్కొక్కరినీ పలకరించి వారి ఆరోగ్య పరిస్థితిపై హోంమంత్రి అడిగి తెలుసుకున్నారు.అనకాపల్లి, అచ్యుతాపురం సెజ్ వంటి పారిశ్రామిక ప్రాంతాలున్న నేపథ్యంలో జిల్లాలో త్వరలో బర్నల్ ఆసుపత్రి ఏర్పాటుకు కృషి చేస్తామని హోంమంత్రి వెల్లడించారు. ప్రభుత్వం అండగా ఉంది..త్వరలోనే క్షేమంగా బయటకి వస్తారని వారికి ధైర్యం చెప్పారు. ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని బాధిత కుటుంబ సభ్యులను హోంమంత్రి ఓదార్చారు. తన సొంత నియోజకవర్గమైన పాయకరావుపేటలో భాగమైన కోటవురట్లలో జరిగిన ప్రమాదంపై పీఎం, సీఎం, డిప్యూటీ సీఎం, ఐటీ మంత్రి లోకేశ్ వెంటనే స్పందించి ఎక్స్‌గ్రేషియా ప్రకటించడం పట్ల హోంమంత్రి అనిత ఎక్స్ వేదికగా స్పందించి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఇంటర్ ఫలితాల్లో రోలుగుంట జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ.

### ఆంధ్రాలో ప్రథమ స్థానం సెకండ్ ఇయర్ విద్యార్థిని.

**రోలుగుంట ప్రభాత వార్త, ఏప్రిల్ - 12**









అనకాపల్లి జిల్లా మండల కేంద్రమైన రోలుగుంట జూనియర్ కళాశాల ఇంటర్మీడియట్ ఫస్టియర్ సెకండియర్ విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు . ఫస్ట్ ఇయర్ 143 విద్యార్థులు పరీక్షలు రాయగా 90 మంది ఉత్తీర్ణత సాధించి 63% సాధించగా ఫస్ట్ ఇయర్ ఎం.పీ.సీ నుంచి ఎం .మేధా శ్రీ 97.6 మార్కులు సాధించి ప్రథమస్థానంలో నిలిచింది. . అలాగే సెకండ్ ఇయర్ 158 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 121 మంది ఉత్తీర్ణత సాధించి 77 % సాధించగా ఎం .గౌతమి ఎం.పీ.సీ నుంచి 98.6 మార్కులు సాధించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచింది. అలాగే గత సంవత్సరం కూడా ద్వితీయ స్థానాల్లో రోలుగుంట జూనియర్ కళాశాల ప్రతిభను చాటుకుందని రోలుగుంట జూనియర్ కళాశాల అధ్యాపకులు ఎం అప్పలరాజు ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## అనకాపల్లిలో ఘోర ప్రమాదం....

(7వ పేజీ నుంచి తరువాయి)



మధ్యాహ్నం ఒక్కసారిగా పెద్ద శబ్దం రావడంతో గ్రామస్తులు ఉలిక్కిపడ్డారు. స్థానికులు పరుగున వెళ్ళి చూసేసరికి బాణా సంచా తయారీ కేంద్రం తునా తునకలై క్షతగాత్రుల రోదనలతో భయానకంగా ఉంది. విషయం తెలుసుకున్న పోలీసు, అగ్నిమాపక సిబ్బంది సహాయ చర్యలు చేపట్టారు. వారికి స్థానికులు సహకారం అందించారు. క్షతగాత్రులను హుటాహుటిన కోరవురట్ల పీహెచ్ సీకీ, నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించారు. అసలు ప్రమాదం ఏ విధంగా జరిగిందని ఎవరూ చెప్పలేకపోతున్నారు. విషయం తెలుసుకున్న హోం మంత్రి వంగలపూడి అనిత సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. అలాగే ఆసుపత్రికి వెళ్లి క్షతగాత్రులను పరామర్శించి ధైర్యం చెప్పారు. మరణించిన మృతుల కుటుంబాలకు ముఖ్యమంత్రి ఆదేశాల ప్రకారం 15 లక్షల రూపాయల ఎక్సిగ్రేషియా ప్రకటించడం జరిగిందని, క్షతగాత్రులను మెరుగైన వైద్య నిమిత్తం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రి కి మరియు విశాఖపట్నం కె. జి. హెచ్. తరలించడం జరిగిందని వారి పూర్తి వైద్య ఖర్చులను ప్రభుత్వం భరిస్తుందని ఆమె తెలిపారు. ప్రమాద సంఘటన ప్రదేశాన్ని ఎంపీ సీఎం రమేష్, జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, జాయింట్ కలెక్టర్ ఎమ్. జాహ్నవి, సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ తుహిన్ సిన్హా సందర్శించారు. దురదృష్టకర సంఘటన పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారని, సహాయక చర్యలపై ఆరా తీశారని, మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

## అనకాపల్లి విషాదంపై ప్రధాని దిగ్భ్రాంతి

(7వ పేజీ నుంచి తరువాయి)

ఘటన దురదృష్టమని, బాధితులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అండగా ఉంటాయని తెలిపారు. కేంద్రం తరపున మృతి చెందిన కుటుంబాలకు 2 లక్షలు, గాయపడిన కుటుంబాలకు 50 వేల రూపాయలు చొప్పున అందచేస్తామని హామీ ఇచ్చారు. కాగా మృతుల కుటుంబాలకు 15 లక్షల రూపాయలు సాయం అందిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

## అనకాపల్లి జిల్లాలో భారీ పేలుడు ఘటనపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు తీవ్ర దిగ్భ్రాంతి

(7వ పేజీ నుంచి తరువాయి)

అందించేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని నర్సీపట్నం ఆర్డీవో రమణకు స్పీకర్ ఆదేశాలు జారీ చేశారు. అలాగే, నర్సీపట్నం ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్‌ను అలర్ట్ చేసి, అవసరమైన బెడ్లు సిద్ధంగా ఉంచాలని, అవసరమైన మెడికల్ సిబ్బంది, మందులు, వెంటిలేటర్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గాయపడిన ప్రతి ఒక్కరి పరిస్థితిని నిరంతరం సమీక్షిస్తూ, కుటుంబ సభ్యులకు అవసరమైన సహాయం అందించాలంటూ అధికారులను స్పీకర్ ఆదేశించారు.ఈ ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని స్పీకర్ అయ్యన్నపాత్రుడు వ్యక్తం చేశారు .

## ద్రిగ్భాంతిని వ్యక్తం చేసిన కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి

**అనకాపల్లి, ఏప్రిల్ 13, ప్రభాత వార్త :**



అనకాపల్లి జిల్లా కైలాసపట్నం బాణాసంచా తయారీ కేంద్రంలో జరిగిన ప్రమాద ఘటన బాధాకరమని, ఎనిమిది మంది కార్మికులు మృతి పట్ల కార్మిక శాఖ మంత్రి వాసం శెట్టి సుభాష్ దిగ్భ్రాంతి వ్యక్తం చేసారు. పరిశ్రమలో ఉన్న కార్మికుల వివరాలపై ఆయన ఆరా తీసారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సదుపాయాలు అందేలా చర్యలకు ఆదేశించారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపి, బాధితులకు ప్రభుత్వ పరంగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

## క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు

### ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

**అనకాపల్లి, ఏప్రిల్ 13, ప్రభాత వార్త :**



కోటవురట్ల బాణసంచా తయారీ కేంద్రం అగ్ని ప్రమాదంలో ఆరుగురు మృతి చెందడంపై వైద్య ఆరోగ్య శాఖామంత్రి సత్యకుమార్ యాదవ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ఘటనపై ఆరా తీసారు. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలదించాలని ఆదేశించారు. బాధిత కుటుంబాలను అన్ని విధాలా ఆదుకుంటామన్న మంత్రి హామీ ఇచ్చారు. గాయపడిన వారిలో ఆందోళనకరంగా ఉన్న ఇద్దరికి యుద్ధ ప్రాతిపదికన చికిత్స అందించాలని, అన్ని రకాల అత్యవసర వైద్య సేవలు బాధితులకందేలా చూడాలని ఆదేశించారు. అలాగే బాధితుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలియజేయాలని వైద్యాధికారుల్ని కోరారు.

## బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

**వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు**

**అనకాపల్లి, ఏప్రిల్ 13, ప్రభాత వార్త :**



అనకాపల్లి జిల్లాలో బాణాసంచా తయారీ కేంద్రంలో జరిగిన ప్రమాద ఘటనపై రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి అచ్చెన్నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాద ఘటనపై అనకాపల్లి జిల్లా అధికారులతో మాట్లాడారు.మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది. సహాయక చర్యలు మరింత వేగవంతం చేసేందుకు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## పేలుడుపై పూర్తి స్థాయి దర్యాప్తు జరపండి

### జిల్లా ఇన్చార్జి మంత్రి కొల్లు రవీంద్ర



**అనకాపల్లి, ఏప్రిల్ 13, ప్రభాత వార్త :**

కోటవురట్ల బాణసంచా తయారీ కేంద్రంలో అగ్ని ప్రమాదంపై ఇంఛార్జి మంత్రి కొల్లు రవీంద్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో కార్మికుల మరణం పట్ల విచారం వ్యక్తం చేశారు. ప్రమాదం గురించి తెలిసి అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు.- క్షత గాత్రులకు మెరుగైన వైద్య సదుపాయం కల్పించాలని, - ప్రమాద స్థలంలో సహాయక చర్యలు వేగవంతం చేయాలని సూచించారు. మృతులు మరింతగా పెరిగే అవకాశం ఉందనడంపై ఆందోళన వ్యక్తం చేశారు. పేలుడుపై సమగ్ర దర్యాప్తు జరుపుతామని అన్నారు.





## నర్సీపట్నం మున్సిపాలిటీలో
# అభివృద్ధి పనుల శంకుస్థాపన



వివరాలు 6లో..

## బాణసంచా పరిశ్రమలో పేలుడు ఘటనపై
# సమగ్ర విచారణ

- హోంమంత్రి వంగలపూడి అనిత
- 8 మంది కార్మికులు మృతి చెందడం బాధాకరం కి
- 2026 వరకు బాణసంచా తయారీ కేంద్రానికి లైసెన్స్
- క్షతగాత్రులు, బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది
- అనకాపల్లి జిల్లాలో బర్న్ ఆసుపత్రి ఏర్పాటు చేస్తాం
- చోడవరం,రావికమతం,నక్కపల్లి అగ్నిమాపక సిబ్బంది తక్షణ స్పందన
- ఘటనపై ఎప్పటికప్పుడు సీఎం చంద్రబాబు, లోకేష్, పవన్ ఆరా
- కూటమి ప్రభుత్వం రూ.15 లక్షలు, కేంద్రం రూ.2 లక్షల ఎక్స్‌గ్రేషియా
- నర్సీపట్నం, కేజీహెచ్ ఆస్పత్రుల్లో క్షతగాత్రులకు హెూంమంత్రి పరామర్శ
- పీఎం,సీఎం, డిప్యూటీ సీఎం, ఐటీ మంత్రి లోకేశ్ స్పందనకు కృతజ్ఞతలు





**విశాఖపట్నం,ఏప్రిల్, 13 ప్రభాతవార్త**

అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలం కైలాసపట్నంలోని బాణాసంచా పరిశ్రమలో పేలుడు ఘటనపై సమగ్ర విచారణ జరుపుతామని హెూంమంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. ప్రమాద ఘటనలో ఎనిమిది మంది మృతి చెందడం తీవ్ర విషాదకరమని ఆమె పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం పరిహారం ప్రకటించినట్లు సంఘటన స్థలాన్ని పరిశీలించిన అనంతరం హెూంమంత్రి అనిత మీడియాతో స్పష్టం చేశారు. అగ్నిప్రమాదంలో మరణించిన ఒక్కొక్కరికీ రూ. 15లక్షలు చొప్పున ఆయా కుటుంబాలకు

తరువాయి 6లో..

# అనకాపల్లిలో.. ఘోర ప్రమాదం..





- బాణసంచా తయారీ కేంద్రంలో పేలుడు
- 8 మంది మృతి, 8 మందికి గాయాలు

**అనకాపల్లి, ఏప్రిల్ 13, ప్రభాత వార్త :**

బాణసంచా కేంద్రంలో జరిగిన అగ్ని ప్రమాద ఘటనలో 8 మంది చక్రవడంతోపాటు మరో 8 మంది తీవ్రంగా గాయపడిన సంఘటనతో తీవ్ర విషాదం నింపింది. కోటివురట్ల మండలం కైలాసపట్నం గ్రామంలో ఆదివారం

6 లో





## అనకాపల్లి విషాదంపై ప్రధాని దిగ్భ్రాంతి

**అనకాపల్లి, ఏప్రిల్ 13, ప్రభాత వార్త :**

అనకాపల్లి జిల్లాలో జరిగిన బాణాసంచా పేలుడు ఘటనలో 8 మంది మృతి చెందడం పట్ల ప్రధాని మోడీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. జరిగిన




..మిగతా 6లో

## అనకాపల్లి జిల్లాలో పేలుడు ఘనటపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు తీవ్ర దిగ్భ్రాంతి

**విశాఖపట్నం, ఏప్రిల్ 13 ప్రభాతవార్త**

భారీ పేలుడు ఘటనపై స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ విషాద సంఘటనలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం



..మిగతా 6లో

## శ్రీ తలుపులమ్మ తల్లి నూతన ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్



వివరాలు 6లో..

## దశపల్లా హోటల్‌లో సమావేశమైన కూటమి ప్రజా ప్రతినిధులు

**విశాఖపట్నం, ఏప్రిల్ 13 ప్రభాతవార్త**

మేయర్ పై అవిశ్వాస తీర్మానం పెట్టిన నేపథ్యంలో దశపల్లా ఎగ్జిక్యూటివ్ కోర్టు హెూటల్ లో కూటమి ప్రజాప్రతినిధులు ఆదివారం సమావేశమయ్యారు. మేయర్ ఎన్నిక నేపథ్యంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ , విశాఖ ఎం పి ఎం. భరత్ , ఎమ్మెల్యే లు వెలగపూడి రామకృష్ణ బాబు , విష్ణు కుమార్ రాజు , కొణతాల రామకృష్ణ , వంశీ కృష్ణ శ్రీనివాస్ , గంటా శ్రీనివాసరావ, గణబాబు , పంచకర్ల రమేష్ బాబు , ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి , వీఎంఆర్డీఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ , ఎన్ టి ఆర్ వైద్య సేవ చైర్మన్ సుధాకర్ , విశాఖ జిల్లా టీడీపీ అధ్యక్షుడు, ఏపీ కార్పొరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ గండి బాబ్జీ , జీవీఎంసీ టీడీపీ ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాస్ తదితరులు సమావేశమయ్యారు. జీవీఎంసీ మేయర్ చేజిక్కించు కోవటం కోసం జరిగే ఎన్నిక పై చర్చించారు. ఎం పి, ఎమ్మెల్యే లు తమ అభిప్రాయాలను తెలియజేశారు. జీవీఎంసీ మేయర్ సాధించేందుకు అవసరమైన బలం ఉన్నందున అవిశ్వాసం నెగ్గేందుకు ఎన్నిక జరిగే రోజు తీసుకోవాల్సిన అంశాలపై చర్చించారు.



## అల్లుడు పదవి అడ్డుపెట్టుకొని
# మామ.. అధిక వసూలు



**అగనంపూడి ప్రభాత వార్త.**

రాష్ట్ర ప్రభుత్వ ఏ పేద వాడి దగ్గర కూడా అధిక వడ్డీ ఓసీలు చేస్తే మాత్రం సహించేది లేదని చెబుతున్న కొంతమంది మాత్రం అధిక వడ్డీలు వసూలు చేస్తున్నారు. వివరాల్లోకెళ్తే అగనంపూడి కి చెందిన ఒక వ్యక్తి తన అల్లుడు అనకాపల్లిలో ఒక కార్పొరేషన్ చైర్మన్, ఇది అతనకు ఒక వరంగా మిగిలింది. అల్లుడు కూడా చీటీల వ్యాపారం, ఫైనాన్స్ చేస్తుంటాడు, గతంలో ఆయన పేరు కూడా కాల్ మనీ లో పేరు బహిరంగంగానే వినిపించింది, గత ఎమ్మెల్యే ఆయనకు అన్ని విధాలుగా సహకరించారని పేరు ఉంది. నేడు మరల అధికారం ఉండడంతో అల్లుడు మామ రెచ్చిపోతున్నారు. సామాన్యులను భయపెట్టి అధిక శాతంలో వడ్డీలను గుంజుకుంటున్నారు. నిబంధనల ప్రకారం చీటీల, వడ్డీ వ్యాపారం చేయాలంటే ప్రభుత్వ లైసెన్స్ ఉండాలి, వీరికి ఎటువంటి లైసెన్సులు లేవు. మధ్యతరగ

తరువాయి 6లో..

# శోభాయమానంగా వినోదోత్సవం

- స్వామివారి ఉంగరము దొంగిలించబడింది
- దొంగ ఎవరు !
- ఆలయ ఈవో ను భక్తులను, ఉద్యోగులను విచారించిన ఆలయస్థానాచార్యులు
- భక్తులు మాకు తెలియదంటూ భయంతో కన్నీళ్లు
- చివరకు స్వామి వారివస్త్రాల్లో దొరికిన ఉంగరం





**సింహాచలం ప్రభాత వార్త...**

సింహగిరిపై సింహాద్రినాధుడి కళ్యాణ మహెూత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి . ఇందులో భాగంగా ఆదివారం స్వామి వారి వినోదోత్సవం(ఉంగరపు సేవ) అత్యంత వైభవంగా జరిపించారు. పురాణహితిహాస కధనాల ప్రకారం తన ఉంగరం ఉంగరం సేవ ఆలయ చరిత్రలో విశేష ప్రాచుర్యం పొందింది. ఉత్సవాల్లో భాగంగా స్వామి అమ్మవార్లు తమ వివాహనికి సంబంధించి ముచ్చటించుకుంటారు. అయితే ఆ సమయంలో అమ్మవారి ఉంగరం మాయమైనట్టు గుర్తిస్తారు.

తరువాయి 6లో..



## అంతర్జాతీయ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు బివిఎస్ లింగేశ్వరరావుకి సన్మానం

6 లో



# వక్ఫ్ బిల్లు రద్దు చేయాలంటూ శాంతియుత ర్యాలీ..




విశాఖపట్నం ఏప్రిల్ 13.ప్రభాతవార్త

ఇటీవల పార్లమెంట్ లో అమోదించబడిన వక్ఫ్ బిల్లు దేశ వ్యాప్తంగా ఆందోళనకు దారితీసింది. భారత దేశంలో అనేక ప్రాంతాల్లో ప్రజలు వీధుల్లోకి వచ్చి తమ అసంతృప్తిని వ్యక్త పరుస్తున్నారు. ప్రభుత్వం ఈ బిల్లును వెనక్కు తీసుకోవాలంటూ డిమాండ్ చేస్తున్నారు. దేశ వ్యాప్తంగా కొనసాగుతున్న ఈ ఉద్యమానికి సాంఘిభావంగా ఆదివారం విశాఖపట్నం లోని డాబాగార్డెన్స్ అంబేద్కర్ విగ్రహం కూడలి నుంచి జీవీఎంసీ గాంధీ విగ్రహం వరకు వక్ఫ్ బిల్లు రద్దు చెయాలంటూ ముస్లిం లంతా పెద్ద ఎత్తున శాంతియుత ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు ముస్లిం మత పెద్దలు, నాయకులు మాట్లాడుతు ఇటీవల పార్లమెంట్ లో ఆమోదం తెలిపిన వక్ఫ్ సవరణ బిల్లులో లోపాలున్నాయన్నారు. ఈ మేరకు వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా శాంతియుత ర్యాలీ చేపట్టామన్నారు. దేశం లో అనేక రాస్ట్రాలు కుడా ఈ బిల్లును వ్యతిరేకస్తున్నట్టు వారు పేర్కొన్నారు రాష్ట్రం లో ఈ బిల్లు అమలు చేయవద్దంటు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ ర్యాలీ లో సుప్రీం కోర్ట్ ఆఫ్ ఇండియా అడ్వకెట్ ఎం జి ఎం ఖాన్, ముస్లిం పెద్దలు డా జహీర్ అహమ్మద్, ఐ హెచ్ ఫరూకి, రహమతుల్లా బేగ్, ఎస్ కే మునీర్,ఆల్ మాస్క్ అధ్యక్షులు హాజీ అహమదుల్ల ఖాన్, దేవరకొండ మార్కండెయులు (మొహమ్మద్ ఇబ్రహీం), కో ఆప్షన్ మెంబర్ షరీఫ్, ఎస్ కే మునీర్, మగబుల్,హాజీ మీర్ అబ్బాస్ హుసేన్,విశాఖలోని ఆయా మసీదుల నుండి మసీదు కమిటీ పెద్దలు, ముస్లిం లు పాల్గొన్నారు.

## కరుణాకర్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలపై దర్యాప్తు చేపట్టాలి

### ప్రభుత్వ విప్ గణబాబు

గోపాలపట్నం, ఏప్రిల్ 13, ప్రభాతవార్త



హిందువుల మనోభావాలు దెబ్బ తినే విధంగా వైకాపా నాయకుడు భూమన కరుణాకర్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలపై దర్యాప్తు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ పి గణబాబు సూచించారు. ఆదివారం పశ్చిమ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక ప్రజలను పక్కదారి పట్టించేందుకు వైకాపా నాయకులు యాతన పడిపోతున్నారని ఎద్దేవా చేశారు. కలియుగ ప్రత్యక్ష దైవంగా పేర్కొనబడిన శ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రతిష్టను, హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా టిటిడి మాజీ చైర్మన్ కరుణాకర్ రెడ్డి గోవుల మృతి పై అర్థం పర్థం లేని ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. దీని వెనుక ఆయన బంధువై అవినీతికి పాల్పడ్డ హరనాథరెడ్డిని విధుల నుండి బహిష్కరించడమే కారణమన్నారు. ప్రస్తుతం టీటీడీ గోశాలలో ఉన్న సుమారు 2600 గోవులను జియో ట్యాగ్ ద్వారా ఎప్పటికప్పుడు పరిరక్షిస్తున్న విషయాన్ని గుర్తించకుండా, 260 మంది సిబ్బంది బాధ్యతాయుతమైన విధులను అపహస్యం చేసేలా కరుణాకర్ రెడ్డి ఆరోపణలు చేయడం దిగజారుడుతనానికి నిదర్శనం అన్నారు. గతంలో కూడా వైకాపా నాయకులు పింక్ డైమండ్ మాయమైపోయిందంటూ గగ్గోలు పెట్టారని గణబాబు ఆక్షేపించారు. తప్పుడు చిత్రాలతో ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు వైకాపా నాయకులు నానా యాతన పడుతున్నారని, అయితే ప్రజలు వారు అనుకునేంత వెర్రి వారు కాదన్న విషయాన్ని గత ఎన్నికల ఫలితాలు చూసైనా వైకాపా నాయకులు బుద్ధి తెచ్చుకోకపోవడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. గోమాతలను దైవంగా కొలిచే హిందువుల మనోభావాలను కించపరిచే విధంగా కరుణాకర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై దర్యాప్తు చేపట్టి అవసరమైతే క్రిమినల్ కేసులు బనాయించాలని ఆయన పేర్కొన్నారు.

## గోపాలపట్నంను క్రీడా కేంద్రంగా తీర్చిదిద్దుతాం

### ప్రభుత్వ విప్ గణబాబు



గోపాలపట్నం, ఏప్రిల్ 13, ప్రభాతవార్త

స్థానిక జిల్లా పరిషత్ క్రీడా మైదానాన్ని సకల సదుపాయాలతో తీర్చిదిద్ది గోపాలపట్నం క్రీడలకు ప్రధాన కేంద్రంగా తీర్చిదిద్దుతామని ప్రభుత్వ విప్, పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు అన్నారు. ఇక్కడ జిల్లా పరిషత్ ఇండోర్ స్టేడియంలో ఆదివారం జరిగిన షటిల్ బ్యాడ్మింటన్ పోటీలను ఆయన ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాలలోనే ప్రతిభగల క్రీడాకారులు పుట్టుకొస్తారని, వారిని గుర్తించి ఉత్తమ శిక్షణను అందిస్తే అంతర్జాతీయ క్రీడాకారులుగా ఎదుగుతారని ఆయన అన్నారు. ఈ మేరకు అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. సుమారు రెండు కోట్ల రూపాయలతో క్రీడా ప్రాంగణాన్ని అన్ని క్రీడలకు అనుకూలంగా ఉండేలా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు ఎన్ సత్తిరాజు, డి రమేష్ నాయుడు, రాజా తదితరులు పాల్గొన్నారు

## జర్నలిజంలో అపూర్వ నిబద్ధతకు గౌరవం

## ఎమ్మెస్సార్ ప్రసాద్‌కు "ఉగాది పురస్కారం"

### సుప్రీంకోర్టు 48వ మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్వి రమణ చేతుల మీదుగా అవార్డు స్వీకరణ

విశాఖపట్నం, ప్రభాతవార్త ఏప్రిల్ 13



తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం (ఆంధ్రప్రదేశ్) ఆధ్వర్యంలో ప్రతీ ఏడాది ప్రముఖ జర్నలిస్టులకు ప్రదానం చేసే "ఉగాది పురస్కారాలు" ఈ సంవత్సరం అత్యంత వైభవంగా జరిగాయి. 2024-25 సంవత్సరానికి జర్నలిజం విభాగంలో విడిజిటల్ న్యూస్ బ్యూరో చీఫ్, సీనియర్ జర్నలిస్టు ఎమ్మెస్సార్ ప్రసాద్ ఈ అవార్డు అందుకున్నారు. విజయవాడ తుమ్మలపల్లి వారి కళాక్షేత్రంలో తెలుగు జర్నలిస్ట్ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మేడవరపు రంగనాయకులు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం లో భారతదేశ సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు 48వ మాజీ న్యాయమూర్తి ఎన్వి రమణ, ముఖ్య అతిథిగా,ప్రముఖ సినీ నిర్మాత, ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ కంచర్ల అచ్యుతరావు విశిష్ట అతిధిగా హాజరై ఎమ్మెస్సార్ ప్రసాద్ ను ఉగాది పురస్కారం తో సత్కరించారు.ఎమ్మెస్సార్ ప్రసాద్ జర్నలిజం పట్ల చూపిన అసాధారణ నిబద్ధత, పాత్రికేయుడిగా చేసిన సమర్పిత సేవలు, వృత్తి ధర్మాన్ని నిలబెట్టే విధంగా చూపిన దృఢత్వం ఆయనను ఈ అవార్డుకు అర్హుడిగా నిలిపాయి. సామాజిక స్పృహతో కూడిన కథనాలు, ప్రజల్లో చైతన్యాన్ని పెంపొందించే విశేష కృషి ఎప్పుడూ ఆయనకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చాయి. ఈ ప్రత్యేకతలే ఈ ప్రతిష్టాత్మక పురస్కారం ఆయనను వరించడానికి కారణమయ్యాయి.ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి ఎంపికైన ప్రతిభావంతులందరికీ ఈ ఉత్సవ వేదికపై పురస్కారాలు అందించటం జరిగింది. జర్నలిజంలో నిబద్ధతకు, సమర్పణకు ఇది ఒక గొప్ప గుర్తింపుగా నిలిచింది. ఈ సందర్భంగా ఎమ్మెస్సార్ మాట్లాడుతూ అతిరథ మహారధుల చేతుల మీదుగా అవార్డు స్వీకరించడం అదృష్టం గా భావిస్తున్నానన్నారు. నిర్వాహకులు రంగనాయకులకి, ఇతర అతిరధులకు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెస్సార్ ప్రసాద్ ను పలు జర్నలిస్ట్ సంఘాల ప్రతినిధులు, జర్నలిస్ట్ లు అభినందించారు.

# ఈస్టర్ పండుగకు "వాల్త్ ం సిమెట్రీ" సిద్ధం

జగదాంబ ఏప్రిల్ 13 ప్రభాతవార్త



క్రైస్తవులు అత్యంత భక్తి శ్రద్దలతో నిర్వహించే ఈస్టర్ పండుగను ఈ నెల 20వ తేదీ ఆదివారం ఉదయం తెల్లవారుజామున 5గంటల నుండి ఘనంగా నిర్వహించనున్నట్లు వాల్త్ ర్ సిమెట్రి అధ్యక్షులు జార్జ్ చీడి తెలిపారు.శనివారం అయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ సెమెట్రి లోని ఉన్న డెబ్రీస్ 30 నుంచి 40 టన్నుల వరకు లారీల ద్వారా బయటకి తరలించినట్టు చెప్పారు. క్రైస్తవులు వారి ఆత్మీయుల సమాధుల వద్ద ప్రార్ధనలు నిర్వహించుకోడానికి సమాధులను అలకరించడానికి వీలుగా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. 20వ తేదీ ఉదయం 5గంటల నుండి బి జెడ్ లూథరన్ చర్చి క్వాయిర్ క్రైస్తవ భక్తి గీతాలను ఆలపిస్తారని తెలిపారు. తమ పీతరులను కోల్పోయిన వారి సమాధుల వద్ద వివిధ సంఘాల పాస్టర్లు ప్రార్ధనలు చేస్తారని పేర్కొన్నారు.అంతే కాకుండా సమాధుల వద్దకు విచ్చేసే భక్తుల సౌకర్యార్థం మంచి నీటి సదుపాయం, సిమెట్రి గోడలపై బైబిల్ వాక్యాలను రంగులతో తీర్చిదిద్దినట్టు తెలిపారు. అంతేకాకుండా ఈస్టర్ పండుగ రోజున సిమెట్రిని విద్యుత్ దీపాలతో అలకరించనున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో సిమెట్రి కార్యదర్శి జి. మాత్యూ పీటర్, కోశాధికారి జార్జ్ పులెట్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌కి నిజమైన వారసుడు- ప్రధాని మోదీయే

### మాజీ ఎంపి జీవీఎల్ నరసింహారావు



గాజువాక,ఏప్రిల్13,ప్రభాతవార్త:

భారత రాజ్యాంగ నిర్మాత,భారత రత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కి నిజమైన వారసుడు భరతమాత ముద్దు బిడ్డ,భారత ప్రధాని మోదీయే అని బిజెపి మాజీ ఎం జి వి ఎల్ నరసింహారావు అన్నారు. గాజువాక తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పార్క్ లో గాజువాక బీజేపీ శ్రేణుల ఆధ్వర్యంలో ఆదివారం స్వచ్ఛతా కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా బిజేపి మాజీ ఎంపి జీవీఎల్ నరసింహారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు ఏప్రిల్ 14న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి పురస్కరించుకుని ఒక రోజు ముందు ఏప్రిల్ 13 సాయంత్రం దేశ వ్యాప్తంగా ఆయన విగ్రహాలను శుభ్రపరిచి ,ముగ్గులు వేసి,దీపాలు వెలిగించాలని పిలుపునిచ్చారని తెలిపారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పని చేస్తున్న ఏకైక ప్రధాని నరేంద్ర మోదీ అని కొనియాడారు. గాజువాక నియోజకవర్గం బీజేపీ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్.సి ఎస్.టి సంఘం గాజువాక అధ్యక్షులు కొల్లి దేముడు ,సిరసపల్లి నూకరాజు,నాయకులు బాటా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎలయన్స్ డిస్ట్రిక్ట్ 105 గవర్నర్ గా అట్లూరి ఉషారాణి.

జగదాంబ ఏప్రిల్ 13 ప్రభాతవార్త




అసోసియేషన్ ఆఫ్ ఎలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ విశాఖపట్నం డిస్ట్రిక్ట్ - 105 కి గవర్నర్ గా అట్లూరి ఉషారాణి ఎన్నికైయ్యారు. ఆదివారం డాబాగార్డెన్స్ లో గల అల్లూరి విజ్ఞాన కేంద్రంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఆమె 2025 - 26 సంవత్సరానికి గాను విశాఖ జిల్లా స్థాయిలో పలు శాఖలు నిర్వహించే సేవా కార్యక్రమాల్లో గవర్నర్ హోదాలో ఎలయన్స్ సేవా సంస్థల అభ్యున్నతికి కృషి చేస్తారన్నారు. సభ్యులంతా తనపై ఉంచిన నమ్మకానికి తగినట్టుగా నిస్వార్థమైన సేవతో శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ప్రమాణస్వీకార మహోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎలయన్స్ అంతర్జాతీయ స్థాయి అధ్యక్షులు రాజ్ కుమార్ సక్సేనా సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి సభ్యుడు సేవా భావంతో పనిచేస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహించి ఎలయన్స్ ఉన్నతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు . ఎలయన్స్ వ్యవస్థాపకులు, పూర్వ అంతర్జాతీయ స్థాయి అధ్యక్షులు బి తిరుపతి రాజు ఎన్నికల అధికారిగా వ్యవహరించారు . ఈ కార్యక్రమంలో విడిజి 1 మహేశ్వరరావు , విడిజి 2 సిహెచ్ కాశీవిశ్వనాథ్ , డిస్ట్రిక్ట్ క్యాబినెట్ కార్యదర్శి కె శ్రీనివాస్ , డిస్ట్రిక్ట్ క్యాబినెట్ కోశాధికారి సిహెచ్ చందన , డిస్ట్రిక్ట్ పిఆర్ ఓ జె అనురాధ విశాఖ నగరానికి చెందిన వివిధ ఎలయన్స్ శాఖల సభ్యులు తదితరులు పాల్గొన్నారు . 2024-25 సంవత్సరంలో సేవా కార్యక్రమాలు నిర్వహించిన వివిధ శాఖల కార్యవర్గ సభ్యులకు అవార్డులను అందజేశారు .

## అంబేద్కర్ ఆశయ సాధనకు అంతా కృషి చేయాలి

గాజువాక,ఏప్రిల్ 13,ప్రభాతవార్త:



అంబేద్కర్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని, ఆయన బాటలో దేశ సేవకు, అట్టడుగు వర్గాల అభ్యున్నతికి అంకితం అవ్వాలని 61వ వార్డు తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు మజ్జి సోమేష్ అన్నారు. మల్కాపురం ప్రకాష్ నగర్ లోని విఘ్నేశ్వర వెంకట సాయి దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగిస్తూ- అంబేద్కర్ ప్రపంచ మేధావి అని , ఆయన జన్మదినాన్ని విజ్ఞాన దినోత్సవం గా జరుపుకుంటున్నారని ఆయన అన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో దివ్యాంగులు జీవితంలో విజయాలు సాధించాలని కోరారు. తొలుత అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలను వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పేదలకు చీరలు,టి షర్ట్స్ ను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు సింగిపిల్లి శ్రీనివాసరావు, జాతీయ సేవా పథకం జిల్లా నోడల్ అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి,బిజెపి అధ్యక్షులు పంచకర్ల అప్పలరాజు, జాతీయ సేవా పథకం సీనియర్ ప్రోగ్రామ్ అధికారి వై.అనసూయదేవి, దివ్యాంగుల సంఘ సభ్యులు కుమార్, రవి ,వరహాలు, రాంబాబు, వెంకట్రావు,పెద్ద సంఖ్యలో దివ్యాంగులు వారి కుటుంబ సభ్యులు హాజరయ్యారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆనందపురం, ఏప్రిల్13, ప్రభాతవార్త:

ఆనందపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1996 నుంచి 2000 వరకూ పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా వారు చదువుకున్న రోజుల్లో పాత జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటూ, గడిచిన కాలాన్ని జ్ఞాపకాలను కాసేపు తోటి విద్యార్థిని, విద్యార్థులతో ముచ్చటించుకున్నారు. అప్పటి ప్రధానోపాధ్యాయులు సన్యాసిరావు, ఉపాధ్యాయులుప్రసాదావు, శుభాకర్ తో పాటు 15 మంది ఉపాధ్యాయులు, సుమారు వందమంది విద్యార్థులు పాల్గొన్నారు. ఎప్పుడు ఇలా ఆనందంగా ఉండి ఒకరికి ఒకరు సాయపడాలని ప్రతిజ్ఞ చేసుకున్నారు. అనంతరం బరువెక్కిన హృదయాలతో తిరిగి పయాన మయ్యారు. పూర్వ విద్యార్థులు కోరాడ వెంకటేశ్, శినగం రామారావు, మేడిశెట్టి రాంజీ, సియాద్రి అప్పలరాజు, కిలాని అప్పలరాజు, మీసాల రాజు, పిన్నింటి సన్యాసిరావు, నిమ్మల అప్పలరాజు, బంటుబిల్లి అప్పలరాజు ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు.

# సనాతన హిందూ ధర్మాన్ని పరిరక్షించే బాధ్యత మన అందరిదీ

### మాజీ ఎంపి జీవీఎల్



గాజువాక,ఏప్రిల్13,ప్రభాతవార్త:

లంకా మైదానంలో హిందూ ధర్మ పరివార్ ఆధ్వర్యంలో ఆదివారం మేలుకో హిందూ మేలుకో అనే నినాదంతో హిందూ మహాసభ జరిగింది. ముఖ్య అతిధిగా బిజేపి మాజీ ఎంపి జీవీఎల్ నరసింహారావు, ఆంధ్ర రాష్ట్ర సాధు పరిషత్ అధ్యక్షులు శ్రీ శ్రీనివాసానందసరస్వతి , బాలా త్రిపురేంద్ర స్వామీజీ,యోగారాజు, రాందాస్ గురూజీ,మాజీ ఎంఎల్సి పివిఎన్ మాధవ్,బిజేపి నాయకులు కరణంరెడ్డి నరసింగరావు తదితరులు పాల్గొని మాట్లాడారు. మొదట జ్యోతి ప్రజ్వలనం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సనాతన హిందూ ధర్మాన్ని కాపాడే బాధ్యత మన అందరిపై ఉందని అన్నారు. హిందూ ధర్మం యొక్క విశిష్టతను తెలియజేస్తూ స్వామీజీలు ప్రవచనాలు చెప్పారు. మన పూజా విధానంలో కూడా సర్వే జనా సుకునో భవంతు అని అంటామని దాని అర్థం ప్రపంచంలో వున్న ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటామని అన్నారు. ఇటీవల ప్రయాగలో జరిగిన మహా కుంభమేళా ద్వారా హిందువుల ఐక్యతను ప్రపంచానికి చాటి చెప్పామని, సరికొత్త చరిత్ర సృష్టించామని అన్నారు. మహిళల, పిల్లల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అనంతరం భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేసారు. నిర్వాహకులు నాగబాబుశర్మ,కృష్ణారెడ్డి,సంతోష్ ,జగన్నాథం మాట్లాడుతూ కార్యక్రమానికి సహకరించిన ధాతలకు , హాజరైన ముఖ్య అతిథులకు , వేలాదిగా తరలివచ్చిన భక్తులకు ధన్యవాదాలు తెలిపారు. హిందూ ఆలయాల పరిరక్షణకు,అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో నాయకులు బాటా శ్రీను, కృష్ణంరాజు, గూటూరు శంకరరావు, బొండా యల్లాజీరావు,మారిశెట్టి వెంకటరమణ,కాథా బాలకృష్ణ,అశోక్,నాగేశ్వరరావు, బొత్స దిలీప్ , ఆకుల అప్పలసూరి తదితరులు పాల్గొన్నారు.

## గందవరం గ్రామ దేవత పైడితల్లిమ్మ ఉత్సవానికి ఏర్పాట్లు పూర్తి




పద్మనాభం ,ఏప్రిల్ 13, ప్రభాతవార్త

: మండలంలో గందవరం గ్రామంలో పచ్చని పంటపొలాలలో కొలువుదీరిన పైడితల్లిమ్మ అమ్మవారి ఉత్సవాలు ఈనెల 14,15 వతేదీలలో జరగనున్నట్లు గ్రామ సర్పంచ్ మురళీరాజు చెప్పారు. ఈ ఉత్సవానికి అవసరమైన ఏర్పాట్లును పూర్తి చేసినట్లు ఆయన అన్నారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆలయానికి రంగులు వేసి ఆకర్షణీయంగా సిద్ధం చేసారు.అలాగే గ్రామంలో మంచినీటి కొరత లేకుండా చేసారన్నారు. అలాగే గ్రామంలో పారిశుధ్య పనులను చేపట్టారన్నారు. ఈ ఉత్సవంలో భక్తులు అగ్నిగుండం తొక్కడం ప్రత్యేకతని పెద్దలు చెప్పారు.

## యువత క్రీడారంగానికి ప్రాధాన్యత ఇవ్వాలి...!

### టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు



భీమునిపట్నం ఏప్రిల్ 13 ప్రభాతవార్త



షాడో షాటోకాన్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో కరాటే నేర్చుకుంటున్న విద్యార్థులకు బెల్ట్ గ్రేడింగ్ కార్యక్రమంను చీఫ్ కోచ్ వెంకట రమణ యాదవ్ పర్యవేక్షణలో ఆదివారం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా. నూకరాజు హాజరయ్యారు. స్థానిక ఆదర్శ ప్రాథమికోన్నత పాఠశాల మైదానంలో జరిగిన ఈ కార్యక్రమంను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ స్పోర్ట్స్ కోటాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక అవకాశాలు కల్పిస్తున్నాయని, యువత మంచిగా ఆలోచన చేసి అడుగులు వేస్తే జీవితం బంగారుబాట అవుతుందని ఆయన అన్నారు. షాడో షాటోకాన్ కరాటే చీఫ్ వెంకటరమణ యాదవ్ చాలా పట్టుదల ఉన్న వ్యక్తని, తను ఏ లక్ష్య సాధన కోసం ఈ కరాటే అసోసియేషన్ ఏర్పాటు చేశారో అందులో పూర్తి విజయాన్ని సాధించారని, అయినప్పటికీ ఇంకా అలుపెరగని సూర్యుడిలా విద్యార్థుల మంచి భవిష్యత్తు కోసం అహర్నిశలు కష్టపడి పనిచేస్తున్నారని చెప్పారు. విద్యార్థులు కూడా తమ గురువు రమణ యొక్క సేవలు సద్వినియోగం చేసుకోవాలని, ఉన్నతమైన భవిష్యత్తు ను తాను ఆకాంక్షిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో 50 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొనగా అందులో 15 మందికి ఎల్లో బెల్టులు, 15 మందికి ఆరెంజ్ బెల్టులు, 20 మందికి గ్రీన్ బెల్టులు, 5 మందికి సీనియర్ బ్రౌన్ బెల్టులు, ఇద్దరికి పర్పల్ బెల్టులు, మరో ఇద్దరికి బ్లూ బెల్టులు, ఒక్కరు బ్లాక్ బెల్టు సాధించారు. వీరికి ముఖ్య అతిధులు గంటా నూకరాజు, కె. నగరప్పాలెం సంపత్ స్కూల్ ప్రిన్సిపాల్ జి. కోటేశ్వరరావు చేతులమీదుగా బెల్టులు, ప్రశంసా పత్రాలు ప్రధానం చేశారు. అనంతరం కోచ్ వెంకటరమణ యాదవ్ కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొక్కిరి.అప్పన్న, విద్యార్థిని, విద్యార్థులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## మా మాట నిలబెట్టుకున్నాం

### అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి చిత్రం ఆద్యంతం సినిమా హాల్లో నవ్వులు పుయిస్తుంది.. హీరో ప్రదీప్ మాచిరాజు



విశాఖపట్నం, ఏప్రిల్ 13 ప్రభాస్ భర్త

యాంకర్ ప్రదీప్ మాచిరాజు ప్రధాన పాత్రలో నటించిన సరికొత్త చిత్రం 'అక్కడ అమ్మాయి.. ఇక్కడ అబ్బాయి' దీపిక పిల్లి కథానాయిక. దర్శకద్వయం నితిన్-భరత్ దీనిని రూపొందించారు. శుక్రవారం ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. తాజాగా ఈ సినిమా సక్సెస్ టూర్ నగరంలో జరిగింది. అనంతరం దశపల్ల హొటల్లో జరిగిన మీడియా సమావేశంలో పాల్గొన్న ప్రదీప్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తమ చిత్రానికి సపోర్ట్ చేసిన మహేష్ బాబు, రాంచరణ్ కి ధన్యవాదాలు చెప్పారు.ఈరోజు మాకెంతో సంతోషంగా ఉంది. ఏప్రిల్ 11వ తేదీని మా జీవితాల్లో మర్చిపోలేం. మా చిత్రాన్ని ప్రేక్షకులు ఆదరించిన రోజు అది. సినిమా ఆద్యంతం ప్రేక్షకులు నవ్వుకుంటారని మేము మాటిచ్చాం. ఆ మాట నిలబెట్టుకున్న రోజు అది. మాకెంతో సపోర్ట్ నిలిచిన డిస్ట్రిబ్యూటర్స్ కి ధన్యవాదాలు అన్నారు.. ప్రేక్షకుల ఒరిజినల్ రియాక్షన్స్ చూడాలనే ఉద్దేశంతో థియేటర్లలో దాక్కొని సినిమా చూశాం. వాళ్లు ఎంతగానో నవ్వుతుంటే మాకెంతో సంతోషంగా అనిపించింది. ఇలాంటి క్లీన్ కామెడీ ఎంటర్టైనర్ చూసి చాలా రోజులు అయిందని వారు అంటున్నారు. ఇలాంటి కథను రాసి.. అందులో మమ్మల్ని భాగం చేసిన దర్శకులు నితిన్, భరత్ కి ధన్యవాదాలు. అలాగే ఈ సినిమా కోసం శ్రమించిన ప్రతి ఒక్కరికీ థాంక్యూ" అని ప్రదీప్ తెలిపారు. నటుడు నాని త్వరలో ఈ సినిమా చూడనున్నారని ఆయన చెప్పారు. ప్రేక్షకుల నుంచి వస్తోన్న స్పందన చూసి నాని తనకు ఫోన్ చేశారని తెలిపారు. సినిమా విజయం పట్ల కంగ్రాట్స్. చెప్పారన్నారు.అనంతరం కమెడియన్ జబర్దస్త్ గెటప్ శ్రీను మాట్లాడుతూ మంచి క్యారెక్టర్ ఇచ్చి ప్రేక్షకులను ఆద్యంతం నవ్వించే అవకాశం కల్పించినందుకు దర్శకులకు ధన్యవాదాలు తెలిపారు సినిమా మొత్తం నాతో పాటు వెన్నెల కిషోర్ సత్య బ్రహ్మానందం గారి లాంటి సీనియర్ యాక్టర్స్ తో మేము చేసిన సీన్స్ కడుపుబ్బ నవ్వించడం తమకిఆనందాన్ని కలిగిస్తుంది అన్నారు..అనంతరం హీరోయిన్ దీపిక మాట్లాడుతూ.. ప్రేక్షకులు ఇంతగా ఈ చిత్రాన్ని ఆదరించడం సంతోషంగా ఉందన్నారు.. దర్శకులు నితిన్-భరత్ మాట్లాడుతూ మేమున్ ఏది నమ్మి నిర్మించమో అది ఈ రోజు సక్సెస్ ద్వారా సంతోషంగా ఉందన్నారు

## అమృతపురం రేమా బ్లెస్సింగ్ చర్చిలో ఘనంగా మట్టల ఆదివారం



**సబ్బవరం ఏప్రిల్ 13 ప్రభాత వార్త :**
సబ్బవరం మండలం అమృతపురం గ్రామంలో రేమా బ్లెస్సింగ్ చర్చిలో పాస్టర్ వి. కృపారావు ఆధ్వర్యంలో మట్టలఆదివారంనిర్వహించారు. మట్టల ఆదివారం కార్యక్రమం రేమా బ్లెస్సింగ్ చర్చిలోప్రత్యేకప్రార్థనలు,ప్రత్యేక గీతాలతో ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.రెవ. వి.కుమారిప్రసంగిస్తూ యెరూషలేము ప్రజలు యేసుక్రీస్తుని తమ వీదుల్లోఎలా ఘనంగా ఊరిగించారో, ఎవరికీ లేని గొప్ప ఘనత గాడిదకి దక్కిందని వివరించారు.ప్రభు సంస్కార భోజనం తర్వాత అమృతపురం పురవీదుల్లో మట్టలతోర్యాలీనిర్వహించారు.ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు గోటివాడ సామ్రాట్ కుమార్,నవీన్,రమణమ్మ,శారా, అబ్రాహాము, మణి, ఎస్తేర్, సునీత, రజని,లక్ష్మి, దయమణి,డానీ, కుశాంత్, ప్రవల్లిక,ప్రశాంతి, జ్యోతిర్మయి పాల్గొన్నారు.

## భక్తులతో పోటెత్తిన అమ్మవారి ఆలయం

**అనకాపల్లి, ఏప్రిల్ 13, ప్రభాత వార్త :**



ఉత్తరాంధ్ర ఇలివేలుపు అనకాపల్లిలో గవరపాలెం లోవెలిసిన శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానం ఆదివారం భక్తులతో పోటెత్తింది. ఆలయంలో క్యూ లైన్లు దాటి రోడ్డు మీద భక్తులు ఎండను సైతం లెక్క చేయకుండా దర్శనం కోసం వేచి ఉన్నారు. దేవస్థానం ఆవరణతో పాటు పరిసర ప్రాంతాల్లో భక్తులు వంటలు వండుకొని అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. దేవస్థానం ఆధ్వర్యంలో క్యూ లైన్ లో భక్తులకు త్రాగునీరు , పిల్లలకు పాలు, పంపిణీ చేశారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నామని ఉత్సవ కమిటీ చైర్మన్ పీలా నాగ శ్రీను (గొల్ల బాబు), పండగ ప్రత్యేక అధికారిని కే శోభారాణి, ఆలయ సహాయ కమిషనర్ వెంపల రాంబాబు, ఆలయ మాజీ చైర్మన్ బిఎస్ ఎం కే జోగి నాయుడు, ఆలయ ధర్మకర్తలు సూరే సతీష్, దాడి రవికుమార్, పొలిమేర ఆనంద్, మారిశెట్టి శంకర్రావు, కాంద్రేగుల రాజారావు,మజ్జి శ్రీనివాసరావు, కొడుకుల శ్రీకాంత్,వడ్డాది మంగ,కోనేటి సూర్యలక్ష్మి ఎర్రవరపు లక్ష్మి , కోటమి నాయకులు,భక్తులు తదిరులు పాల్గొన్నారు.

## తెలికుల సంక్షేమం కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

**అనకాపల్లి, ఏప్రిల్ 13, ప్రభాత వార్త :**



అఖిలగాండ్ల తెలికుల సంక్షేమం కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని సంఘం అధ్యక్షులు గండేపల్లి వెంకట్రావు డిమాండ్ చేశారు. అనకాపల్లి జిల్లా సర్వసభ సమావేశం పూల్ బాగ్ రోడ్డు వద్ద అధ్యక్షునివాసంలో ఆదివారం జరిగింది. ఈ సమావేశానికి జిల్లాలోని అన్ని మండలాల్లో గల తెలికుల కులస్తులు హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా జిల్లా శాఖని బలోపేతం చేయడం కోసం జిల్లాలోని అన్ని మండలాలలో గల తెలికుల కులస్తులను సమీకరించి వారిలో సమర్థులైన వారిని ఎంపిక చేసి జిల్లా శాఖ లోకి తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. అదేవిధంగా ఈ జిల్లాలో దాదాపు 20,000 మంది తెలికుల కులస్తులు ఉన్నారని రాష్ట్రవ్యాప్తంగా 15 లక్షల మంది ఉన్నారని తెలిపారు. బీసీ కులాలలో అత్యంత వెనుకబాటుతనంతో మగ్గిపోతున్న ఈ కులస్తులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అఖిల గాండ్ల తెలుగుల సంక్షేమ సంఘానికి ప్రత్యేకమైన తెలికల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. గతంలో కూడా ఈ విషయమై తాము ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశామని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మిగిలిన అన్ని కుల సంఘాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేయడమే కాక వాటికి చైర్మన్లు, డైరెక్టర్ పదవులు ఇచ్చారని తమకు కూడా అదే విధంగా కార్పొరేషన్ కేటాయించి, అందుకు తగిన నిధులు కూడా ఇస్తే నిరుద్యోగులుగా, ఉపాధి లేమితో వున్న తమ కులస్తుల వలసలు ఆగి స్థానికంగానే ఉపాధి పొందే అవకాశం ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా తెలికల కులస్తులు యావన్మంది ఎలక్షన్లలో ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఇతోధికంగా తోడ్పడ్డారని అన్నారు. అనకాపల్లి జిల్లా స్థాయిలో తమ కులస్తులకు ఒక కళ్యాణ మండపానికి అవసరమైన స్థలము, నిధులు కేటాయించాలని కోరారు. ఈ సమావేశంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్మనాపల్లి సన్యాసిరావు, జనరల్ సెక్రెటరీ కొమ్మనాపల్లి వాసుదేవరావు, క్యాషియర్ రాజపూడి కోటేశ్వరావు, గౌరవ అధ్యక్షులు ఇంజరపు జ్ఞానేశ్వర రావు, పాల్గొన్నారు.

## ఇతర పార్టీల నుండి 100 మంది సభ్యులు తెలుగుదేశం పార్టీలో చేరిక




**వి.మాడుగుల, ఏప్రిల్ 13, ప్రభాతవార్త :**
ఇతర పార్టీల నుండి 100 మంది సభ్యులు తెలుగుదేశం పార్టీలో చేరినట్లు తెలుగుదేశం పార్టీ వర్గం తెలిపింది. ఆదివారం స్థానిక మాడుగుల లో తెలుగుదేశం పార్టీ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాడుగుల శాసనసభ్యుడు బండారు సత్యనారాయణమూర్తి పాల్గొన్నారు. ఆయన సమక్షంలో ఇతర పార్టీల నుండి సుమారు 100 మంది నాయకులు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరినట్లు మండల తెలుగుదేశం అధ్యక్షుడు అద్దిపల్లి జగ్గారావు తెలిపారు. తెలుగుదేశం పార్టీ లోనికి మాడుగుల కు చెందిన కర్రీ సీతారాం, చల్లా రామస్వామి, జో న్నపల్లి జగదీష్ ,పాము వెంకటకృష్ణారావు( పాల సొసైటీ అధ్యక్షుడు ) మరియు ఎంకోటపాడు శంకరం పంచాయతీల నుండి ఇతర పార్టీల నుండి సుమారు 100 మంది నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు మాజీ ఎంపీపీ పుప్పాల అప్పలరాజు, క్లస్టర్ ఇంచార్జ్ పుప్పాల రమేష్, మాడుగుల టౌన్ ప్రెసిడెంట్ రంజిత్ వర్మ, మండల తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు తదితరుల పాల్గొన్నారు.

## అద్భుత ప్రతిభ.!




**(నక్కపల్లి, ప్రభాతవార్త )**
రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా సూక్ష్మ కళాకారుడు మండలంలోని చిన్న దొడ్డిగల్లు కు చెందిన దార్ల రవి ఏప్రిల్ 14 పురస్కరించుకొని ఒకటి అంకె రూపంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దాని పక్కనే నాలుగు అంకెను చెక్కపై చెక్కి తన ప్రతిభను చాటుకున్నాడు. ఇది తయారు చేయడానికి నాలుగు గంటలు పట్టిందని దార్ల రవి తెలిపారు.

## సత్తా చాటిన పేద ఇంటి బిడ్డలు..!



**(నక్కపల్లి ,ప్రభాతవార్త)**
ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో పేద ఇంటి బిడ్డలు వారి సత్తాను చాటారు. మండలంలోని మత్స్యకార గ్రామానికి చెందిన ప్రసన్న, రాజేష్ ,జగదీష్, మణికంఠ, శ్రీను, సింహాచలం తో పాటు చిన్న తీనర్ల గ్రామానికి చెందిన గరికిన పుష్ప, ప్రదీప్ లు ఎంపీసీ విభాగంలో 461 ,428 మార్కులు సాధించి సత్తా చాటారు. వీరు ఎస్ .రాయవరం మండలం గాయత్రి కళాశాల, పాయకరావుపేట మండలం శ్రీ ప్రకాష్ కళాశాలలో చదువుతున్నారు. ఉత్తమ ఫలితాలు సాధించడం పట్ల గ్రామానికి చెందిన అరుణ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ప్రతినిధులు అభినందించారు.

## రాష్ట్రస్థాయి టాపర్‌గా నిలిచిన విద్యార్థిని శ్రీజకి సత్కారం





**(నక్కపల్లి, ప్రభాతవార్త)**
,నక్కపల్లి మండలం లోని , జానకయ్య పేట గ్రామానికి చెందిన "కురందాసు శ్రీజ" ఇంటర్మీడియట్ పరీక్షల్లో రాష్ట్ర స్థాయి లో అత్యధికం గా 992/1000 మార్కులు సాధించి ఉత్తరాంధ్ర జోన్ టాపర్ గా నిలిచిన సందర్భంగా మాజీ జడ్పిటిసి కురం దాసు నూకరాజు ఘనంగా సత్కరించారు. తండ్రి నాగేశ్వరరావు జెసిబి డ్రైవర్ గా పనిచేసి కుమార్తెను చదివిస్తున్నారు. చదువు మీద పట్టుదల తో కృషి గా చదివి అత్యధిక మార్కులు సాధించిన శ్రీజ ప్రతిభ పట్ల ఆమె తల్లి దండ్రులు కురందాసు నాగేశ్వర రావు, లక్ష్మి సంతోషం లను కూడా అభినందించారు. రాష్ట్ర స్థాయి లో అత్యధిక మార్కులు సాధించిన కురందాసు శ్రీజ ప్రతిభ పట్ల జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు కురందాసు నూకరాజు మాట్లాడుతూ గ్రామానికి రాష్ట్రస్థాయిలో గుర్తింపు తెచ్చినందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు , టిడిపి సీనియర్ నాయకులు అల్లు నరసింహమూర్తి తో పాటు గ్రామ సర్పంచ్ కె.సింహాచలం, జానకయ్య పేట గ్రామ ప్రజలు , యువకులు శ్రీజ ను అభినందించారు.

## ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షల్లో తెగడ కేజీబీవీ విద్యార్థి ఘనత

**కసింకోట, ఏప్రిల్ 13, ప్రభాతవార్తబీ**



మండలంలోని తేగాడ కేజీబీవీ పాఠశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని బైపీసీ గ్రూపులో కే. రాజులమ్మ అనే విద్యార్థిని అత్యుత్తమ ఫలితాన్ని సాధించింది. ఇటీవల విడుదలైన ఫలితాల్లో 983 మార్కులు సాధించి రాష్ట్రంలోని అన్ని కేజీబీవీ పాఠశాలలో మొదటి స్థానం సాధించిందని కేజీబీవీ పాఠశాల ఎస్ఓ చంద్రకళ తెలిపారు. విద్యార్థినే రాజులమ్మ సన్ షైన్ స్టార్స్ అవార్డుకు ఎంపిక చేయబడిందని, ఈనెల 15వ తేదీన విజయవాడలోని రాష్ట్ర విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ చేతుల మీదుగా అవార్డు అందుకోనుందని చంద్రకళ తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో బైపిసి గ్రూపులో రాష్ట్రంలో ఉన్న అన్ని కేజీబీవీ పాఠశాలలో కంటే కసింకోట మండలంలో గల తేగాడ కేజీబీవీ విద్యార్థిని కే. రాజులమ్మ అత్యుత్తమ ఫలితాన్ని సాధించడంతో అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణ, జిల్లా విద్యాశాఖ అధికారి గిడ్డి అప్పారావు నాయుడు విద్యార్థిని ఏ రాజులమ్మను అభినందించారు. అలాగే పాఠశాల ఎస్ ఓ చంద్రకళను, ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు.

## ప్రశాంతంగా గురుకుల పాఠశాల ప్రవేశపు పరీక్షలు.!



**(నక్కపల్లి ,ప్రభాతవార్త)**



నక్కపల్లి అంబేద్కర్ గురుకుల కళాశాలలో ఆదివారం ఐదో తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు సంబంధించి ప్రిన్సిపల్ సువర్ణ కుమారి ఆధ్వర్యంలో నిర్వహించిన అర్హత పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. 2025 విద్యా సంవత్సరానికి ప్రవేశాలకు సంబంధించి అంబేద్కర్ గురుకుల కళాశాల కేంద్రంగా ఈ పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలను ఉప తాసిల్దార్ నారాయణరావు పరిశీలించారు. ఐదో తరగతి ప్రవేశానికి 130 మంది దరఖాస్తు చేసుకున్న గా 103 మంది హాజరయ్యారు. ఇంటర్మీడియట్ కి సంబంధించి 168 మంది దరఖాస్తు చేసుకున్నారు. వారిలో 131 మంది అర్హత పరీక్షకు హాజరైనట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

## గూడుపమ్మను దర్శించుకున్న గెడ్డం బుజ్జి



**నక్కపల్లి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త**
మండలంలోని రేబాక గూడుపమ్మతల్లి క్షేత్రాన్ని ఆదివారం జనసేన పార్టీ నాయకులు గెడ్డం బుజ్జి దర్శించుకున్నారు. ఆలయంలో వున్న అమ్మవారికి గెడ్డం బుజ్జి పూజలు చేశారు. ఎన్నో విశిష్టతలతో నిర్మాణమైన ఈ అమ్మవారి ఆలయం భవిష్యత్లో మరింత ఖ్యాతి పొందు తుందని గెడ్డం బుజ్జి అభిప్రాయపడ్డారు. ఆలయ ధర్మకర్త గొట్టుముక్కల శ్రీహరిరాజు అమ్మవారి శేష వస్త్రాన్ని, చిత్రపటాన్ని బుజ్జికి అందజేశారు. ఆదివారం అనేక ప్రాంతాల నుంచి భక్తులు రేబాక వచ్చా రు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకూ ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ఆలయాన్ని దర్శించుక న్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## నూటికి 90% పూర్తయిన పశుగణన నమోదు



**రోలుగుంట ప్రభాత వార్త ఏప్రిల్ 13.**
అనకాపల్లి జిల్లా రోలుగుంట మండలంలో గల పాడిపంట రైతులు సంఖ్య సుమారు 13700 రైతులు ఉన్నారని వీరిలో 12111 మందికి పశుగణన నమోదు 90% పూర్తయిందని అన్నారు. అలాగే మిగిలిన వారు మి మి గ్రామ సచివాలయంలో వెటర్నరీ అసిస్టెంట్ వద్ద నమోదు చేసుకోవాలని పశువర్ధక శాఖ అధికారి డాక్టర్ నూకేశ్వరరావు తెలియజేశారు. మరి ముఖ్యంగా ఈ జాతీయ పశుగణన సర్వేలో నమోదైన పాడిపంట రైతులకు వార్షిక ఆదాయం రూపకల్పన చేయటం జరుగుతుందని ఈ వార్షిక ఆదాయం ప్రకారమే ప్రభుత్వం స్కీములు వర్తిస్తాయి కాబట్టి మిగిలిన వారందరూ తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని డాక్టర్ నూకేశ్వరరావు పాడిపంట రైతులను కోరారు.

## ట్రాఫిక్ సిబ్బందికి కళ్లద్దాలు, క్యాంపులు పంపిణీ



**అగనంపూడి ప్రభాత వార్త.**
దువ్వాడ ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికు వోల్వో సతీష్ సాకారంతో ఏ డి సి పి, సౌత్ ట్రాఫిక్ సిఐ వెంకటరావు చేతుల మీదుగా కళ్లద్దాలు,క్యాపులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ డి సి పి ఆదేశాల ప్రకారం సిబ్బందికి ఎండాకాలంలో ఇబ్బందులు లేకుండా సతీష్ గారు అందజేసిన సిబ్బందికి అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు. సిబ్బంది ఎండలు లెక్కచేయకుండా విధులు నిర్వహించడం, వారికి అన్ని విధాలుగా సహకరించాలని ఉద్దేశంతో దాతల సహకారంతో ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నామని ఆయన అన్నారు. సిబ్బందికి అన్ని విధాలుగా సహకారాలు ఇచ్చేందుకు తన వంతు సహకారం ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దాత సతీషు సిబ్బంది పాల్గొన్నారు.

## గొలుగొండ శ్మశాన వాటిక భూమి పూజ



**గొలుగొండ ఏప్రిల్ 13 ప్రభాతవార్త**
మండల కేంద్రం గోల్కొండ గ్రామానికి మంజూరైన స్మశాన వాటిక నిర్మాణానికి ఆదివారం భూమి పూజ నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు అడిగర్ల అప్పలనాయుడు పనులను ప్రారంభించారు. స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గ్రామానికి స్మశాన వాటిక నిర్మాణానికి నిధులు మంజూరు చేశారన్నారు. గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడమే అయ్యన్న లక్ష్యంగా పనిచేస్తున్నారని అన్నారు ఈ పనులు ప్రారంభోత్సవంలో రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పుల్లేటికుర్తి రమేష్ గ్రామ సర్పంచ్ కసిపిల్లిఅప్పారావు,మాజీ సర్పంచులు పారేపల్లి నాగేశ్వరావు, కొమరోలు చిట్టి బాబు మాజీ ఎంపీపీ గారు కె. లక్ష్మీనారాయణ, బీసీ సాధికార కమిటీ జిల్లా అధ్యక్షులు గండేపల్లి రాము,ఎక్స్ వైస్ సర్పంచ్ రాయపురెడ్డి రాము, ఎక్స్ ఎంపీటీసీ గండెం ఈశ్వరరావు, గ్రామ పార్టీ సెక్రెటరీ పోతన లావరాజు, కస్తూరిబాయ్ పాఠశాల చైర్మన్ కె.పట్టాలు, మండల పార్టీ సీనియర్ నాయకులు రాయపురెడ్డి జమీల్ , గాది శ్రీను, చిట్ల శివ, కాల లవ రాజు అన్ని పార్టీల నాయకులను ఈ కార్యక్రమానికి కూటమి నాయకులు ఆహ్వానించారు. గ్రామంలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు..

## విగ్రహ పునఃప్రతిష్ఠ పనుల పర్యవేక్షణ



**నర్సీపట్నం,ఏప్రిల్ 13,ప్రభాతవార్త:**
నర్సీపట్నం అయ్యప్ప స్వామి ఆలయంలో మే 6, 7, 8 తేదీలలో విగ్రహ పునఃప్రతిష్ఠ మహోత్సవంను ఘనంగా నిర్వహించనున్నారు. ఈ మేరకు ఆదివారం కౌన్సిలర్లు చింతకాయల పద్మావతి, చింతకాయల రాజేష్లు ఆలయాన్ని సందర్శించి, నిర్వహణ పనులను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులతో సమావేశమై పునఃప్రతిష్ట కార్యక్రమానికి సంబంధించిన దిశానిర్దేశాలను అందించారు. భక్తుల సౌకర్యార్థం అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని, మూడు రోజుల పాటు జరిగే కార్యక్రమాలను సుదీర్ఘంగా, సంప్రదాయబద్ధంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గన్నారు.

### కొత్త ఎల్లవరంలో

## చెరువుగట్టు రహదారిగా ఆధునీకరణ



**గొలుగొండ ఏప్రిల్ 13, ప్రభాతవార్త**
మండలంలో కొత్త ఎల్లవరం గ్రామపంచాయతీ ఆనుకుని ఉన్న దొర చెరువు గట్టును మరో రహదారిగా ఆధునికరిస్తున్నట్లు సర్పంచ్ బాబు తెలిపారు. ప్రస్తుతం ఇదే చెరువుకనుకొని తారు రోడ్డు ఉన్నప్పటికీ గ్రామానికి చెరువును ఆధునీకరించాలని ఉద్దేశంతో గట్టు ఆధునికరణ పనులు చేపట్టామన్నారు. స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సర్వతో గడిచిన తొమ్మిది నెలల్లో 60 లక్షల రూపాయలు అభివృద్ధి పనులకు మంజూరు పనులు కూడా పూర్తి చేశామన్నారు. ప్రస్తుతం మరికొన్ని పనులు జరుగుతున్నాయని సర్పంచ్ అన్నారు. వీటితో పాటే చెరువును కూడా ఆధునికరించాలని ఉద్దేశంతో ఉపాధ్యాయులు చేపట్టగా...చెరువుకు ఇరువైపులా రోడ్డు ఉంటే పంచాయతీ అవసరాలకు అనుగుణంగా ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ గట్టుకు ఆనుకొని ఉన్న రైతులతో మాట్లాడి గట్టును ఆధునికరిస్తున్నామని తెలియజేశారు. ఇటువైపు కూడా రోడ్డు ఉంటే ప్రజలు రాకపోకలకు అనువుగా ఉండటమే కాకుండా చెరువు మరింత ఆధునికరించేందుకు అవకాశం కూడా ఉంటుందన్నారు. ఈ గట్టు వెంట కూర్చునే విధంగా బెంచీలు కూడా ఏర్పాటు చేస్తామని అన్నారు. అలాగే రోడ్డుగా తయారుచేసి గ్రావెల్ రోడ్డు ఇంకా మారుస్తామన్నారు. ఉపాధి హామీ పథకంలో మట్టి పనులు చేపట్టామన్నారు.

## బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద దీపాలంకరణ



**( నక్కపల్లి, ప్రభాతవార్త**
)కేంద్ర ప్రభుత్వం ఆదేశాల అనుసరించి బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో నక్కపల్లి పట్టణంలో జాతీయ రహదారి ఆనుకొని ఉన్న రాజ్యాంగ నిర్మాత బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద దీపాలంకరణ చేశారు. అనంతరం ఘనంగా నివాళులు అర్పించారు. బిఆర్ అంబేద్కర్ జన్మదినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని మండల శాఖ అధ్యక్షులు పోలినాటి నానాజీ, జిల్లా బిజెపి నాయకులు కోసూరి శ్రీనివాసరావు, రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పాకలపాటి రవి వర్మ ల సారథ్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా విగ్రహాన్ని శుభ్రం చేసి దీపాలు వెలిగించారు. ఈ కార్యక్రమంలో అప్పలరాజు తదితరులు ఉన్నారు.

## బాగా చదువుకుంటేనే యువతకు ఉపాధి అవకాశాలు

### చింతూరు సీఐ తెల్లం దుర్గా ప్రసాద్



మోతుగూడెం ప్రభాతవార్త ఏప్రిల్:13

మోతుగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న దబ్బగూడెం గ్రామం లో ఆదివారం నాడు చింతూరు సీఐ దుర్గా ప్రసాద్ ఢొంకరాయి ఎస్సై శివకుమార్ మోతుగూడెం పీస్ సిబ్బంది పర్యటించి గ్రామస్తుల తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చింతూరు సీఐ మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో యువత ఆర్థిక సమస్యలు వల్ల మధ్యలోనే చదువుని ఆపేస్తున్నారని గిరిజన విద్యార్థులు కోసం ప్రభుత్వాలు హాస్టళ్లను ప్రభుత్వ పాఠశాలలను కళాశాలలను ఏర్పాటు చేసి ఎటువంటి ఖర్చు లేకుండా చదివిస్తుందని చెప్పారు. గిరిజన విద్యార్థులకు రిజర్వేషన్ కూడా ఉంది కాబట్టి ప్రభుత్వ కొలువులను కూడా అందిపుచ్చుకోవచ్చని అన్నారు. జల్సాల కోసం కష్టపడకుండా వచ్చే డబ్బు కోసం గంజాయి వంటి చెడు మార్గాల వైపు వెళ్లకూడదని, గంజాయి కేసులో ఇరుక్కుంటే ప్రభుత్వ పథకాలు కూడా వచ్చే పరిస్థితి ఉండదని గంజాయి వల్ల సంపాదించే ఆస్తులు కూడా ప్రభుత్వం జప్తు చేస్తుందని అన్నారు. గ్రామాల్లోకి అన్యులు వస్తే పోలీసులకు రహస్యంగా సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడంతో పాటు వారికి తగిన నగదు బహుమతి ఇస్తామని తెలిపారు.

## పెట్రోల్ బంక్ ఎంప్లాయిస్ సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

### యూనియన్ గౌరవ అధ్యక్షులు సత్యంనాయుడు



పాడేరు,ఏప్రిల్13,(ప్రభాతవార్త):

అల్లూరి సీతారామరాజు జిల్లా పెట్రోల్ బంక్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటియుసి అనుబంధం) ప్రథమ మహా సభ పాడేరు ఎన్జీఓ సంఘం భవనంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ మహా సభ కు యూనియన్ గౌరవ అధ్యక్షులు సత్యంనాయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో జీ.సి.సి మరియు ఐటీడీఏ పెట్రోల్ బంక్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. జీ.సి.సి మరియు ఐ.టి.డి.ఏ పెట్రోల్ బంక్ లో పనిచేస్తున్న ఉద్యోగులకు కనీస వేతనం ఇంప్లిమెంటేషన్ చేయడం లేదని అలాగే వేతనాలతో కూడిన నాలుగు రోజులు సెలవు దినాలు ఇవ్వడం లేదన్నారు.పనిచేస్తున్న ఎంప్లాయిలు ఎవరికి కూడా యాజమాన్యం నుండి గుర్తింపు కార్డులు మంజూరు చేయలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జీ.సి.సి పెట్రోల్ బంక్ లో పనిచేసిన సిబ్బందికి థర్డ్ పార్టీ అయినా శ్రీ మోదమాంబ మ్యాన్ పవర్ ఏజెన్సీ యాజమాన్యం కార్మికుల కష్టాన్ని దోచుకోవడం జరుగుతుందని ఆయన ఆరోపించారు.నేటి వరకు కూడా పి.ఎఫ్. ఖాతాలు తెరిపించకపోవడం మరియు వీరికి ఈ.ఎస్.ఐ కార్డులు మంజూరు చేయలేదని మండిపడ్డారు. తక్షణమే, గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని,పి.ఎఫ్. ఖాతాలు తెరిపించి నేటి వరకు వీళ్ళు పనిచేసినటువంటి జీతాలకు సంబంధించిన తగిన పి.ఎఫ్ డబ్బులు తక్షణమే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.వేతనాలు తో కూడిన సెలవు దినాలు యొక్క జీతాలను మోదమాంబ మ్యాన్ పవర్ ఏజెన్సీ, జీ.సి.సి.యాజమాన్యం కుమ్మక్కై కార్మికుల శ్రమను దోచుకోవడం జరిగిందన్నారు. నేటి వరకు కూడా నాలుగు రోజుల సెలవు దినాలు ఇవ్వకుండా జీ.సి.సి పెట్రోల్ బంక్ నిర్వాహకులు ఉన్నారని విమర్శించారు. మాన్ పవర్ ఏజెన్సీ ని తొలగించి జీ.సి.సి. ఉద్యోగులుగా పరిగణించాలని డిమాండ్ చేశారు. సేఫ్టీ ప్రకారం కాకుండా జీతాలు కేటాయించడం కాకుండా క్రమం తగిన వేతనం గా ఇవ్వాలని అన్నారు. అలాగే ఏడాదికి రెండు జతలు యూనిఫామ్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.ఐటీడీఏ పెట్రోల్ బంక్ లో పనిచేస్తున్న సిబ్బంది 12 గంటలపాటు విధులు నిర్వహిస్తున్నారని, అలా కాకుండా 8 గంటల మాత్రమే విధులు నిర్వహించేలా చూడాలని డిమాండ్ చేశారు. పే స్లిప్ రూపంలో జీతాలు బ్యాంక్ ఖాతాలలోనే జమ చేయాలని వారు కోరారు.తదితర అంశాలపై త్వరలోనే లేబర్ కమిషనర్ మరియు ఉన్నత అధికారుల వద్దకు ఈ అంశాలపై ప్రస్తావించబోతున్నామని ఆయన తెలిపారు. భవిష్యత్తు పోరాటానికి రూపకల్పన ఈ మహా సభలో నిర్ణయించటం జరిగిందని అన్నారు.అల్లూరి సీతారామరాజు జిల్లా పెట్రోల్ బంక్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటియుసి అనుబంధం) వర్కింగ్ ప్రెసిడెంట్ అమర్, ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ జల్లి రాజబాబు లు పాల్గొన్నారు.అంతంతరం నూతన కమిటీ ను ఎన్నుకోవటం జరిగిందని అన్నారు. యూనియన్ అధ్యక్షులు శివశంకర్,కార్యదర్శి సోమేశ్వరరావు,సహాయ కార్యదర్శులు మోహన్,రామ కిరీటి,ఉపాధ్యక్షులు గా మత్స్య రాజు, గంగులు,కోశాధికారిగా శ్రీకాంత్ లను 11 మంది కమిటీ సభ్యులతో యూనియన్ నాయకులు ఎన్నుకోవటం జరిగింది.

## జడ్డంగిలో డ్రెయినేజీ పూడికతీత పనులు



రాజవొమ్మంగి, ఏప్రిల్ 13, ప్రభాత వార్త

జడ్డంగి గ్రామంలో వీధి రోడ్లు కు ఇరుప్రక్కల ఉన్న డ్రైనేజీల్లో పూడిక తీత పనులు ఆదివారం జరుగుతున్నాయి. నిత్యావసరాలకు వచ్చే చెత్త ను సేకరించడానికి గ్రీన్ అంబాసిడర్లు వస్తారని సర్పంచ్ కొంగర మురళీ కృష్ణ అన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లను ఎవ్వరూ వాడవద్దని సూచించారు. చెత్తను ఎవరూ డ్రైనేజీల్లో వేయవద్దని సర్పంచ్ ప్రజలకు తెలియజేస్తున్నారు.

# 14 తేదీ నుండి గ్రామసభలు..

### ఎంపిడిఓ ఎల్. యాదగిరేశ్వరరావు

రాజవొమ్మంగి, ఏప్రిల్ 13, ప్రభాత వార్త



ఈనెల 14 తేదీ నుండి 16 తేదీ వరకూ మండలంలో గల అన్ని పంచాయితీల్లో గ్రామసభలను నిర్వహించడం జరుగుతుందని ఎంపిడిఓ. లోకుల యాదగిరేశ్వరరావు తెలిపారు. 14 తేదీన చికిలింత, వంచంగి, వాతంగి పంచాయితీలు, 15 తేదీన అమి నాబాద్, రాజవొమ్మంగి, తం టికొండ, 16 తేదీన బడదనాంపల్లి, చెరుకుంపాలెం, దూసరపాము, జడ్డంగి, గడుఓకుర్తి, కింద్ర, కిర్రాబు, లబ్బర్తి, లాగరాయి, లోదొడ్డి, మారేడుబాక, శరభవరం, కొండపల్లి పంచాయితీ కేంద్రాల్లో జరిగే గ్రామసభలకు అందరూ పాల్గొనాలని ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు కోరుతున్నారు.

## బాణసంచా పేలుడు ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన జెడ్పీ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర

ముంచంగిపుట్టు ఏప్రిల్ 13 (ప్రభాతవార్త):



అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలం కైలాసపట్నంలో బాణాసంచా పేలుడు ఘటన దురదృష్టకరమని ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జల్లిపల్లి .సుభద్ర పేర్కొన్నారు. ఈ ఘటనలో ఎనిమిది మంది మృతి చెందిన విషయం తెలిసిందే. ఇంకా మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని సమాచారం. ఈ ప్రమాదంలో గాయపడ్డ వారికి మెరుగైన వైద్యం అందించాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం వెంటనే స్పందించి క్షతగాత్రులను ఆదుకునేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మృతుల కుటుంబాలకు కోటి రూపాయలు చొప్పున నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ప్రమాదంలో గాయపడ్డ క్షతగాత్రులకు ప్రమాద తీవ్రతను బట్టి పది నుంచి రూ.25 లక్షలు అందించాలని కోరారు.



# బోసిపోయిన చాపరాయి

డుంబ్రిగుడ, రూరల్, ఏప్రిల్ 13ప్రభాత వార్త :

ప్రముఖ పర్యాటక కేంద్రమైన చాపరాయి జలపాతం వద్ద పర్యటకులు లేకపోవడంతో బోసిపోయింది. ఆదివారం మైదాన ప్రాంతం నుంచి పర్యటకులు రాకపోవడంతో పర్యటక కేంద్రాలు అంజోడ సిల్క్ ఫారం, చాపరాయి జనలు లేక బోసిపోయింది.

### చింతపల్లి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖలో

# ఇద్దరు ఎస్ఐల నియామకం

### సిఐ జె.కూర్మారావు

చింతపల్లి ఏప్రిల్ 13 ప్రభాతవార్త.



ఇటీవల ప్రోభిషన్ అండ్ ఎక్సైజ్ శాఖలో జరిగిన బదిలీల్లో భాగంగా ఎన్. రాంబాబు, వై. చైతన్య లు చింతపల్లి ఎక్సైజ్ స్టేషన్లో నూతన ఎస్సైలుగా బాధ్యతలు స్వీకరించాలని ఎక్సైజ్ సీ.ఐ. జే.కూర్మారావ్ తెలిపారు. ఎన్. రాంబాబు ఎలమంచిలి లో హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తూ పదోన్నతి పై చింతపల్లి ఎస్సైగా వచ్చారన్నారు. అలాగే వై. చైతన్య పాడేరు లో జూనియర్ ఎస్సైగా పనిచేస్తూ పదోన్నతి పై ఎస్సైగా చింతపల్లి వచ్చారన్నారు. ఈ క్రమంలో ఇద్దరు ఎస్సైలుగా బాధ్యతలు స్వీకరించారన్నారు. ఎస్సైలుగా బాధ్యతలు స్వీకరించిన రాంబాబు, చైతన్య లు మాట్లాడుతూ నాటు సారా రహిత ఎక్సైజ్ స్టేషన్గా చింతపల్లిని తీర్చిదిద్దుతామన్నారు . దీనికి ప్రజలందరూ సహకరించాలని వారు కోరారు. కానిస్టేబుల్ జి .చంద్రరావు, రవితేజ పాల్గొన్నారు.

# చింతపల్లిలో కుండపోత వర్షం

### సాయంత్రం 5 గంటల నుండి7 ఏడు గంటల వరకు ఏకధాటిగా పడిన వాన .



చింతపల్లి ఏప్రిల్ 13 ప్రభాతవార్త.

చింతపల్లి మండల కేంద్రంలో ఆదివారం సాయంత్రం ఐదు గంటల నుండి కుండపోత వర్షం కురిసింది. ఏకధాటిగా రెండు గంటలు కురిసిన భారీ వర్షానికి రహదారులన్నీ జలమయమయ్యాయి. మురుగు కాలువల్లో నీరు పొంగి ప్రవహించింది. రోజంతా ఎండ కాస్తున్నప్పటికీ, రెండు రోజులుగా మండలంలో వర్షాలు పడుతూనే ఉన్నాయి. వాతావరణం చల్లబడడంతో మండల ప్రజలు ఉక్కపోత నుండి ఉపశమనం పొందారు. సుమారు రెండు గంటల వరకు చింతపల్లిలో కుండపోత వర్షం కురిసింది. ద్విచక్ర వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. ఈనెల 24 నుండి జరిగే శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ జాతరను పురస్కరించుకొని జరుగుతున్న ఏర్పాట్లకు ఈ వర్షాల వల్ల అంతరాయం ఏర్పడుతుందని గ్రామస్తులు వాపోతున్నారు.

### పాత పాడేరులో ఘనంగా గిరిజన మహిళలు

# ఇటుకలు పండుగ సంబరాలు

### బడ్డు నార పోటీల్లో అక్కచెల్లమ్మలు విజయం



పాడేరు,ఏప్రిల్13,ప్రభాతవార్త:



ప్రతి ఏడాది గిరిజన సంప్రదాయ పద్ధతిలో పూర్వకాలం నుంచి వస్తున్న ఇటుకలు పండగను అల్లూరి జిల్లా పాతపాడేరు గ్రామంలో రెండు రోజుల పాటు అత్యంత వైభవంగా గ్రామస్తులు నిర్వహించుకున్నారు. ముందురోజు పురుషులు ఇటుకలు పండుగ సందర్భంగా బడ్డు నారను లాగి అన్నదమ్ములు, బావామరుద్దుల్లు ఎంజాయ్ చేసారు. రెండవ రోజు ఆదివారం గ్రామంలో మహిళలు ఇటుకలు పండుగ సంబరాలను నిర్వహించారు. ఇందులో భాగంగా సాయంత్రం గిరిజన మహిళలంతా థింసా నృత్యాలు చేస్తూ పాతపాడేరు చావడి వద్దకు చెరుకున్నారు. అక్కడ ఏర్పాటు చేసిన బడ్డు నారకు గిరిజన సంప్రదాయ ప్రకారం పసుపు కుంకుమ లు పూసి పూలు కట్టి కొబ్బరి కాయలు కొట్టి గ్రామ మహిళా పెద్దలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతం అక్కాచెల్లెళ్ళు ఒకవైపు వదినా మరదళ్ళు ఒక వైపు ఉండి బడ్డు నారను లాగారు. ఈ సమయంలో ఒకరు ఒకవైపు,మరొకరు ఇంకో వైపు బడ్డు నారాను లాగుతూ కేరింతలు కొడుతూ ఇటుకలు పండుగను సందడిగా జరుపుకున్నారు.ఈ పోటీల్లో అక్కచెల్లెళ్ళు బడ్డు నారనూ వారి వైపు లాగి గెలుపొందారు.దీంతో పూర్వీకుల విశ్వాసం ప్రకారం గ్రామంలో ఈ ఏడాది పంటలు బాగా పండుతాయని నమ్మకం.వదినా మరదళ్ళు గెలిస్తే ఈ ఏడాది అడవుల్లో వేటకు వెళ్లి పురుషులు వేటల్లో విజయం సాధించి జంతువులను కొడతారనే నమ్మకం.పూర్వకాలం నుంచి పాత పాడేరు గ్రామంలో ప్రతి ఏటా ఇటుకలు పండగను గిరిజనులు మహిళలు,పురుషులు,చిన్నా పెద్దా తేడాలేకుండా ఎంతో ఉత్సహంగా జరుపుకుంటూ వస్తున్నారు.ఈ ఏడాది కూడా అటుకుల పండగను ఘనంగా గ్రామస్తులు జరుపుకున్నారు.

## పశువులను వదిలేస్తే గోశాలకు తరలిస్తాం..

### రోడ్డు ప్రమాదాలు నివారణకు చర్యలు..

### సిఐ సన్యాసినాయుడు

రాజవొమ్మంగి, ఏప్రిల్ 13, ప్రభాత వార్త



జాతీయరహదారిపై ఇటీవల పశువులు అడ్డురావడం వలన దూసరపాము జంక్షన్ సమీపంలో మూడు రోజులు వ్యవదిలో జరిగిన రెండు ప్రమాదాల్లో ఐదుగురుకి తీవ్రగాయాలుతో వైద్యసేవలు పొందిన విషయంపై సి. ఐ. సన్యాసినాయుడు స్పందించారు. పశువులను వదిలివేస్తే గోశాలకు తరలించడం జరుగుతుందని అన్నారు. రాత్రులు సమయాల్లో జాతీయ రహదారి ప్రాంతంలో చీకటి ఉండటంతో పశువులు రోడ్లపై అడ్డంగా ఉండటంతో ప్రమాదాలు జరుగుతున్నట్లు సి. ఐ వెల్లడించారు.

## ఆన్‌లైన్ అప్పులు చేసి మోసపోవద్దు.. ఎస్ఐ చిన్నబాబు

రాజవొమ్మంగి, ఏప్రిల్ 13, ప్రభాత వార్త



ఆన్ లైన్ అప్పులు చేసి మోసపోవద్దని వద్దని జడ్డంగి ఎస్. ఐ చిన్నబాబు సూచించారు.

ఆదివారం జడ్డంగి పంచాయితీ చైతన్య నగర్ లో ప్రజలు మేలు కొరకు పోలీస్ అనే కార్యక్రమంలో భాగంగా ఎస్. ఐ చిన్నబాబు మాట్లాడుతూ గంజాయి సాగు, రవాణా, అమ్మడం, ప్రోత్సాహించడం నేరమని చట్ట పరిధిలో నేరానికి విధించే శిక్షను అవగాహన కల్పించారు. సారా, బెల్ట్ షాపులు సమాచారం ఉంటే నేరుగా ఫోన్ చేసి తెలుపవచ్చునని అన్నారు. ఆధార్, ఫోన్ నెంబర్ వివరాలను అత్యవసర మయితేనే ఇవ్వాలన్నారు. యువత చెడు మార్గాల వైపు వెళ్ళారాదన్నారు. ఈకార్యక్రమంలో ఎస్. ఐ. చిన్నబాబు, ఏ. ఎస్. ఐ సురేష్, హెూం గార్డు సింహాచలం, సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

### శిస్టికరణ సభ్యులందరి అభివృద్ధీ

# ఎల్లవేళలా కృషి చేస్తా..

### రాష్ట్రశిష్టికరణ సంఘ అధ్యక్షులు అక్కుమాయింతి నాగేశ్వరరావు



పాడేరు,ఏప్రిల్13,ప్రభాతవార్త:

అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృష్టికర్త సంక్షేమ సంఘం సమావేశం స్థానిక కాఫీ హౌస్ లో ఆదివారం ఆ సంఘం నిర్వాహకులు విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రకరణ సంఘ అధ్యక్షులు అక్కుమాయింతి నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో శిస్టికరణ సంఘ సభ్యులందరికీ కూడా అభివృద్ధి మార్గంలో తీసుకురాడానికి తాను ఎల్లవేళలా కృషి చేస్తానని ఎవరి సమస్యలైనా ఉన్నట్లయితే తనకు ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వాలని లేదా నా వాట్సాప్ ద్వారా పంపించాలని ఆయన పిలుపు నిచ్చారు.సభ్యులకు ఎవరికైనా ఆరోగ్యశ్రీ కార్డులు అందకపోయినా లేకపోతే ప్రభుత్వం యొక్క సంక్షేమ పథకాలు అందకపోయినా వెంటనే తెలియజేయాలని అయన కోరారు వెనుకబడిన విద్యార్థులకు తగిన పారితోషకాలు అలాగే ముఖ్యమైన విద్యాసంబంధమైన విషయాలు అందజేయడానికి తాను ఎల్లవేళలా మీ ముందు ఉంటాననీ అయన హామీ ఇచ్చారు.ప్రతి ఒక్కరికి కుల పరంగా ఏం కావాలన్నా తాను ప్రభుత్వముతో చర్చించి వెంటనే నిర్ణయాలు తీసుకోవడానికి తగిన ప్రాథమిక ఇస్తానని అయన అన్నారు.రాష్ట్ర కార్యదర్శి మానాపురం సాయి గౌరీ శంకర్ ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ మన కులం యొక్క ప్రాముఖ్యత ప్రాముఖ్యత విశేషాలను అందరికీ తెలియజేసి పాడేరులో ఏర్పాటు చేయడం ఎంతో ఆనందదాయకంగా ఉందన్నారు. రాష్ట్ర కోశాధికారి సభ్యులైనటువంటి బెహరా రాధా కుమారి తన వంతు స్వయంగా ప్రతి సభ్యునికి ఆర్థిక ఆర్థిక నిధిని ఏర్పాటు చేసే విధంగా వ్యక్తి సంక్షేమానికి ఇతను ఎల్లవేళలా పాటుపడతానని అన్నారు. కార్యక్రమానికి రాష్ట్రములోని ఉన్నటువంటి 26 జిల్లాల ప్రతినిధులు గా అందరు కూడా పాల్గొన్నారు. అలాగే పాడేరు పరిసర ప్రాంతాల్లో ఉన్నటువంటి గిరిజన ప్రాంతంలో ఉన్నటువంటి సృష్టికర్త సభ్యులందరూ విడిగా హాజరయ్యారు.

### మండలంలోని చర్చిలలో ఘనంగా

# మట్టల ఆదివారం వేడుకలు



ఏప్రిల్ 13 ప్రభాతవార్త.

మండలంలోని క్రైస్తవ చర్చిలలో మట్టల ఆదివారాన్ని క్రైస్తవ సహెూదరి సహెూదరులు ఘనంగా నిర్వహించుకున్నారు. గుడ్ ఫ్రైడే కు ముందుగా వచ్చిన ఆదివారాన్ని బట్టల ఆదివారంగా ఘనంగా పిల్లలతో కలిసి జరుపుతారు. గుడ్ ఫ్రైడే తర్వాత వచ్చిన ఆదివారాన్ని ఈస్టర్ సండేగా సందడిని చేసుకుంటారు. చిన్నపిల్లలు ఈత కొమ్మలు, ఖర్జూర కొమ్ములకు పూలతో అలంకరించి , ప్రభువు పేరిట వచ్చువాడు స్తుతింపబడును గాక, సర్వోర్నతమైన స్థలములు ఆయనకు మహిమ కలుగును గాక అని ఏసుప్రభుని కీర్తించారు. మ ట్టల ఆదివారం కార్యక్రమాన్ని ఏసుక్రీస్తు ప్రార్ధన మందిరం దేగల పాలెం పాస్టర్ జాన్ పీటర్ఆధ్వర్యంలో, సాడిపేటలో పాస్టర్ కాలేబు ఆధ్వర్యంలో, ఎల్. ఈ. ఎఫ్. పాస్టర్ క్రిస్టఫర్ ఆధ్వర్యంలో, యెహెూవా శమ్మ పాస్టర్ బెనర్జీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వన రాజు, గేమ్మెల రంగారావు, నాగేశ్వరరావు, అప్పారావు, స్థానిక సంఘ సభ్యులు చిన్నారులు పాల్గొన్నారు.

# పాడేరు ఘాట్‌లో బొలోరా పికప్ వాహనం

### బ్రేకులు ఫెయిల్,18 మందికి కూలీలకు తీవ్రగాయాలు:

### అనకాపల్లి, వడ్డాది మాడుగుల ఆస్పత్రికి క్షతగాత్రులు తరలింపు



పాడేరు,ఏప్రిల్13ప్రభాతవార్త:

ఒరిస్సా రాష్ట్రం కోరాపుట్ జిల్లా,బొడ్డువలస,సంతమామిడి, బొడ్డుగుడ, కొదవలస, గ్రామాలకి చెందిన వ్యవసాయ కూలిపనులు నిమిత్తం తెలంగాణలో కూలీ పనులు నిమిత్తం బొలోరా పికప్ వాహనంలో శనివారం అర్ధరాత్రి రెండు గంటల సమయంలో పాడేరు ఘాట్ మీదుగా వెళుతుండగా బోలార వాహనం బ్రేకులు ఫెయిల్ కావడంతో యేసుప్రభు మలుపు ఘాట్ లోయలోకి దూసుకు పోయింది. ఈ ప్రమాదంలో వాహనం లో ప్రయాణం చేస్తున్న 18 మందికి తీవ్ర గాయాలు పాలయ్యారు. ప్రమాద సంఘటన సమాచారం అందుకుని సంఘటనా ప్రదేశానికి 108 అంబులెన్స్ చేరుకుని కొంతమంది క్షత గాత్రులను అనకాపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి,స్వల్పంగా గాయపడిన వారిని వడ్డాది మాడుగుల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి అత్యవసర వైద్య పరీక్షలు అందిస్తున్నారు.

## పోలీసుల ఆధ్వర్యంలో దుస్తుల పంపిణీ



చింతూరు ఏప్రిల్ 13 ప్రభాతవార్త.

చింతూరు మండలం వీరాపురం గ్రామములో చింతూరు పోలీసుల ఆధ్వర్యంలో గ్రామస్తులకు దుస్తులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా చింతూరు ఎస్ ఐ రమేష్ మాట్లాడుతూ యు వత చెడు వేసనాలకు దూరంగా ఉండాలని, అసంఘిక కార్యకలాపలకు దూరంగా ఉండాలని, ఏ సమస్య వచ్చినా పోలీస్ వారిని సంప్రదించాలని కోరారు. వికలాంగులకు మరియు చిన్నపిల్లకు గ్రామస్థులకు దుస్తులు పంపిణి చేయడం జ రిగింది.

## అనారోగ్యంతో ఎంఎల్‌హెచ్‌పి గసాడి రమ్యశ్రీ మృతి.



చింతపల్లి ఏప్రిల్ 13 ప్రభాతవార్త.

మండలంలోని లోతుగడ్డ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి గన్నవరం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్(వెల్ నేస్ సెంటర్)లో ఎం ఎల్ హెచ్ పి గా పనిచేస్తున్న గసాడి రమ్యశ్రీ (25) అనారోగ్యంతో మృతి చెందారు. ఎమ్మెల్ హెచ్ పి రమ్యశ్రీ శనివారం అస్వస్థకు గురైంది. దీంతో కుటుంబ సభ్యులు నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తీసుకొని వెళ్లారు వైద్యులు ప్రాథమిక పరీక్షలు నిర్వహించి ఆమె ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని కేజీహెచ్ తరలించారు. ఆదివారం మధ్యాహ్నం ఆమె చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతదేహాన్ని కుటుంబ సభ్యులు ఆమె నివాస గృహం లోతుగడ్డ జంక్షన్ కి తీసుకొచ్చారు. సోమవారం ఆమె మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతురాలు స్వగ్రామం కొమ్మంగి ఆమె తండ్రి శ్రీధర్ చిన్నతనంలోనే మృతి చెందారు. ఆమెకు తల్లి సోదరుడు ఉన్నారు. ఆమెకు వివాహం కాలేదు. ఎం ఎల్.హెచ్.పి మృతి పై పీహెచ్సీ వైద్యాధికారి శివప్రసాద్, వైద్య సిబ్బంది , పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు యువగిరి, సీనియర్ నాయకులు పసుపరి సామ్యూల్, ఏపీ సిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుడుముల వెంకటరమణ సంతాపం వ్యక్తం చేశారు.

## ఇంటర్ వోకేషనల్ ఫలితాల్లో
## టాపర్లుగా 23 మంది విద్యార్థులు

పాడేరు,ఏప్రిల్13,ప్రభాతవార్త:

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో,కేజీబివి కళాశాలల్లో ఇంటర్మీడియెట్ వోకేషనల్ పరీక్షల్లో 23 మంది విద్యార్థినీ విద్యార్దులు టాపర్లుగా నిలిచారు. దీంతో టాపర్లుగా నిలిచిన విద్యార్దులను పలువురు అభినందించారు.

## పాడేరు బీజేపీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌కి దీపారాధన



పాడేరు,ఏప్రిల్13,ప్రభాతవార్త:

డా,,బి ఆర్ అంబేద్కర్‌కి బీజేపీ ప్రభుత్వంలో భారత రత్న పార్లమెంట్ లో ఆయన చిత్రపటాన్ని ఏర్పాటు చేసింది బీజేపీ అని అట్టడుగు పేదలకు ఆదుకోవడంమే బీజేపీ ద్యేయం అని బీజేపీ జిల్లా అధ్యక్షురాలు మఠం శాంతకుమారి అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా, రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు, విగ్రహ పరిసరాలు శుభ్రం చేసి, అంబేద్కర్ విగ్రహాన్ని, నీళ్లతో కడిగి,విగ్రహం ముందు దీపాలు వెలిగించి, నీరాజనాలు పలకటం జరిగింది.ఏ ఎస్ ఆర్ జిల్లా ఇంచార్జ్ డా,,బి ఆర్ అంబేద్కర్ శ్రీ మాన్ కమిటీ సభ్యులు రవికుమార్ పెనుమాక మండల ఇంచార్జ్ పాపిడీ రాజు ఆధ్వర్యంలో లో జరిగిన కార్యక్రమం ముఖ్య అతిథిగా జిల్లా బీజేపీ అధ్యక్షు రాలు మఠం శాంతకుమారి పాల్గొని డా,, బి ఆర్ అంబేద్కర్ సెంటర్ లో దీపాలు వెలిగించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత కు న్ భారత ప్రభుత్వం నరేంద్ర మోడీ ప్రధాని గా ఉండి దేశానికి డా,,బి ఆర్ అంబేద్కర్ ఆశయాలు ను అమలు చేస్తున్నారు అని ఆమె అన్నారు, పేదలకు ఉచితంగా గరీబ్ కళ్యాణ్ యోజన ద్వారా ప్రతీ ఒక్కరూ కు ఐదు కేజి ల బియ్యం ఉచితంగా ఇవ్వడం, త్రాగునీరు,గృహ నిర్మాణం వంటివి అమలు చేస్తున్నారు అని ఆమె తెలిపారు, డా,బి ఆర్ అంబేద్కర్ కి బీజేపీ ప్రభుత్వం లో దేశ రాజధాని ఢిల్లీ పార్లమెంట్ లో అంబేద్కర్ చిత్రాన్ని ఏర్పాటు చెందింది బీజేపీ ప్రభుత్వం లోనే ఆమె అన్నారు,ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షుడు రాజారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి సల్లా రామకృష్ణ, కుడుముల వెంకట రమణ, గోపాల పాత్రుడు, లకే భాస్కర్, తంగుల సత్యవతి,కార్యకర్తలు తదితరులు హాజరయ్యారు.

## వైభవంగా విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



మాకవరపాలెం ఏప్రిల్ 13 ప్రభాతవార్త :

గిడుతూరు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 1984-85లో చదువుకున్న విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం వైభవంగా నిర్వహించారు. పూర్వ విద్యార్థులు కలుసుకుకొని ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకున్నారు. ఆనాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక, సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అప్పటి ఉపాధ్యాయులను సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా విశ్రాంత ప్రధానోపాధ్యాయులు తదితరులు మాట్లాడుతూ, అంతంత మాత్రమే సదుపాయాలు ఉన్న నాటి రోజుల్లో చదువుకున్న విద్యార్థులు నేడు ఉన్నత స్థాయిలో ఉండడం తమకు గర్వకారణంగా ఉందన్నారు. 40 ఏళ్ళ తరువాత కూడా తమను గుర్తుంచుకుని సత్కరించడం ఎంతో సంతోషం కలిగిస్తుందన్నారు.ఈకార్యక్రమంలో అన్ని విధాలుగా సహాయ సహకారాలు కుంచా వెంకట రమణమూర్తి , జల్లూరు దేవాడ చిన్నమ్మ నాయుడు (నర్సీపట్నం విఆర్వో సంఘం)మాకిరెడ్డి వెంకటరమణ వెలగ మల్లేశ్వరరావు, వుండా సత్యనారాయణ, గంగిరెడ్ల వెంకట తదితరులు పాల్గొన్నారు.

# చింతపండుతో..చింత..!

## పాడేరు డివిజన్‌లో లభ్యం.. ఇక్కడ కొరత



రాజవొమ్మంగి, ఏప్రిల్ 13, ప్రభాత వార్త

ఒకప్పుడు పుష్కలంగా తక్కువ ధరకే లభించే చింతపండు నేడు ఎక్కువ ధరకు సహజంగా చింతపండు దొరకని పరిస్థితి రాజవొమ్మంగి మండలంలో ఏర్పడింది. చింతపండు సమస్య చింతగా మారింది. గిరిజన ప్రాంతంలో చింతపండుకు ఒకప్పుడు మంచి గిరాకీ ఉండేది. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో గల పట్టణ ప్రాంతాలు నుండి వచ్చి ఇక్కడ చింతపండును కొనుగోలు చేసి తీసుకొని వెళ్లడం జరిగేది. గిరిజన సహకార సంస్థ కూడా చింతపండు ను కొనుగోలు చేసి కూల్ స్టోరేజ్ గోడౌన్ల లో భద్రపర్చడం జరిగేది. చింత చెట్టు వయస్సు పెరగడం, ముఖ్యంగా కోతులు బెడదతో కాపు పూర్తిగా లేకుండా పోయింది. ఇప్పుడు కాకినాడ జిల్లా గోకవరం ప్రాంతాలు నుండి వచ్చే వ్యాపారులు వద్ద చింతపండు ను కొనుగోలు చేసి గృహిణులు భద్రపర్చుకొంటున్నారు. గిరిజన ప్రాంతంలో లభించే చింతపండు రుచి, నిల్వకు బాగుంటుంది. చింత, సీతాఫలాలు పంటలు పూర్తిగా అంతరించి పోతున్నాయి. చింత, సీతాఫల వనాలు పెంపుదలకు ఉపాధి హామీ పథకం ద్వారా ఐటిడిఏ ప్రత్యేక శ్రద్ధ చూపాలని పలువురు కోరుతున్నారు. పాడేరు డివిజన్ లో పాడేరు, చింతపల్లి, పెదవలస ప్రాంతాల్లో నిర్వహించే వారపు సంతల్లో చింతపండు కొనుగోలు చేసే వారు లేక ఇబ్బందులు అంటూ పత్రికల్లో కదనాలు వస్తున్నాయి.

**వన్ దన్ వికాస కేంద్రాలు ద్వారా.**

చింతపండు విక్రయం చేస్తే ఆదాయంతో బాటు చింతపండు కొరత తీరుతుంది. ఇక్కడ కిలో రూ. 80 లు ధరతో పిక్కతో ఉన్న పండు దొరకడం లేదు. పాడేరు డివిజన్ లో రూ. 50 లు ధర లోపు ఉంటుంది. ప్రతీ కుటుంబం ఇంటిలో జనాభాను బట్టీ ఏడాదికి 10 నుండి 20 కిలోలు చింతపండును నిత్యవసరాలకు వినియోగిస్తుంటారు. రంపచోడవరం నియోజకవర్గం లో 2 లక్షల 63 వేల 323 మంది ఓటర్లు ఉన్నారు. సుమారు 60 వేల కుటుంబాలు ఉంటాయి. ఏడాదికి ఒక్కో కుటుంభం 10 కిలోలు చింతపండు వంతున 6 లక్షలు కి లోలు చింతపండు అవసరం. 3 లక్షలు కిలోలు కొనుగోలు చేసినా ఇంకా 3 లక్షలు కిలోలు చింతపండు వ్యాపారం చేసే అవకాశం పుష్క లంగా ఉంది..



## అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా
## జీవీఎంసీ మహిళా కార్మికులకు చీరలు పంపిణీ...



భీమునిపట్నం ఏప్రిల్ 13 ప్రభాతవార్త :

భీమునిపట్నం 2వ వార్డు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాలనీలో 134 అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఉత్తరాంధ్ర దళిత నాయకులు భాగం గోపాలరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన భీమునిపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. తిరుమలరావు, టిడిపి నాయకులు కొప్పల. రమేష్ , 1వ వార్డు జనసేన అధ్యక్షురాలు పరిమి. భువనేశ్వరి ప్రముఖ అంబేద్కర్ వాదులు గోడి.నాగేశ్వరరావు, గోడి. సుజాత, కుమారి, బుద్ధిష్ట్,కొత్తపల్లి. వెంకటరమణ, న్యాయవాది ఎం. రఘురాం రెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా.నూకరాజు వైసిపి నాయకులు చిల్ల కరుణాకర్ రెడ్డి, అల్లిపిల్లి. నరసింగరావు, వాసుపల్లి. కొండబాబు, కొప్పల.కృష్ణ , బిఎస్ పి నాయకురాలు కనకమాలక్ష్మి తదితరులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో ముందుగా ప్రముఖ అంబేద్కర్ వాది గోడి.నాగేశ్వరరావు బుద్ధ వందనం చేశారు.అనంతరం ముఖ్య అతిథిగా విచ్చేసిన భీమిలి సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. తిరుమల రావు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే ఈ దేశానికి శరణ్యమని, ఆయన రాసిన రాజ్యాంగం ద్వారా చట్టాలు ప్రతిష్టంగా అమలు జరుగుతున్నాయని, అంబేద్కర్ అనే శబ్దమే భావితరాలకు దిక్సూచి అని, నవయుగ వైతాళికుడు, ప్రపంచ మేధావి, నిమ్న జాతిలో పుట్టినప్పటికీ అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశానికి కులాలకు అతీతంగా మతాలకతీతంగా రాజ్యాంగాన్ని రచించిన గొప్ప మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఆయన కొనియాడారు. అనంతరం టిడిపి నాయకులు కొప్పల. రమేష్ మాట్లాడుతూ అంబేద్కర్ అందరివాడు అని, ఆయనను స్మరించుకోవడం మన అదృష్టమని అలాంటి అదృష్టాన్ని నేను ఇప్పటికే మూడు చోట్ల ఆయన విగ్రహాలను పెట్టించానని, ఇంకా ఎక్కడైనా విగ్రహాలు ప్రతిష్టించాలి అని అనుకుంటే దానికి నా వంతుగా విగ్రహాలు పెట్టడానికి నేను సిద్ధంగా ఉన్నానని ఆయన అన్నారు. 1వ వార్డు జనసేన అధ్యక్షురాలు పరిమి భువనేశ్వరి మాట్లాడుతూ అంబేద్కర్ 134 జయంతి వేడుకలలో పాల్గొనడం నా అదృష్టంగా భావిస్తున్నానని ఆమె అన్నారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబాసాహెబ్ అంబేద్కర్ అని, మానవాళి మనుగడ ఉన్నంతవరకు అంబేద్కర్ చిరస్మరణీయుడని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మూడో వార్డు వైసిపి అధ్యక్షులు అల్లిపిల్లి. నర్సింగరావు, భీమిలి నూకాలమ్మ చైర్మన్ వాసుపల్లి.కొండబాబు, ఎరుకొండ. వెంకటేశ్వరరావు, పెద్దాడ.కనకమాలక్ష్మి తదితరులు ప్రసంగించారు. చివరగా దాతలు గోడి.నాగేశ్వరరావు, పరిమి. భువనేశ్వరి, కొప్పల.రమేష్ ల సహాయంతో అంబేద్కర్ జయంతి సందర్భంగా వంద చీరలను జీవీఎంసీ మహిళా కార్మికులకు మరియు దళిత మహిళలకు భీమిలి సిఐ తిరుమలరావు చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సియ్యాద్రి.రాంబాబు పాటల బృందం, కృష్ణ కాలేజ్ సీనియర్ అసిస్టెంట్ జి. అప్పారావు పారుపల్లి. నర్సింగరావు, బసవ కృష్ణమూర్తి, పొట్నూరి.రాసారావు తీన్ మూర్తి, బోని. ప్రసాద్, ఉప్పాడ. ప్రసాద్, ఉప్పాడ.సీతారాం, ఎడ్ల. రమేష్ కుమార్, ఉప్పాడ.శ్రీను, మామిడి. శివ, తాళ్లవలస సర్పంచ్ బోని.సన్నీ బాబు తదితరులు పాల్గొన్నారు.





## పాడేరు ఘాట్లో లోయలోకి దూసుకుపోయిన వాహనం
## ప్రమాదంలో 18 మంది గాయాలు

**మాడుగుల అగ్నిమాపక సిబ్బంది సహాయక చర్యలు - 7 గురుని మెరుగైన వైద్యం కోసం అనకాపల్లి తరలింపు**






వి.మాడుగుల,ఏప్రిల్ 13, ప్రభాతవార్త :

పాడేరు ఘాట్లో అదుపుతప్పి లోయలోకి దూసుకుపోయిన ప్రమాదంలో 18 మందికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులు అందించిన వివరాల మేరకు ఆదివారం ఒరిస్సా కోరాపుట్టు జిల్లా కొత్తవలస, సిద్దల మామిడి,బొడ్డు గూడ, రాళ్లగెడ్డ గ్రామాలకు చెందిన 18 మంది కూలీలు తెలంగాణ రాష్ట్రంలో కూలీ పనులు చేసుకునేందుకు ఈనెల 12వ తేదీ మధ్యాహ్నం వలస బయలుదేరారు తెల్లవారుజామున సుమారు రెండు గంటల సమయంలో పాడేరు ఘాటి దిగువకు కోనాలమ్మ పనుకు సమీపముల బొలెరో (ఏపీ 39యుఎల్ 0327 )వాహనం బ్రేకులు ఫెయిల్ అవ్వడంతో అదుపుతప్పి లోయ లోనికి దూసుకుపోయిందని తెలిపారు.దీంతో గాయాలు పాలైన వారంతా పెద్దగా కేకలు వేస్తూ ఉండడంతో అటుగా వస్తున్న ద్విచక్ర వాహనదారులు విషయాన్ని గమనించి లోయలోకి దూసుకుపోయిన బొలెరో వాహనం గూర్చి ఏం చేసేదిలేక మాడుగుల అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించారు. దీంతో అగ్నిమాపక అధికారి వి. రాజేశ్వరరావు డిడింగ్ ఫైర్ మాన్ ఎస్ భోగేశ్వరరావ్,పి ఎస్ ఎస్ వర్మ, వరహాల రావు, మూర్తి సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని లోయలో పడి ఉన్న బొలోరా వ్యాన్లో గాయాలతో పడి ఉన్న క్షతగాత్రులను ఒడ్డుకు తీసుకుని వచ్చి అగ్నిమాపక వాహనంలోకి ఎక్కించి మాడుగల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాధితులకు వైద్యుడు సంతోష్ కుమార్ ప్రథమ చికిత్స అందించిన అనంతరం పరిస్థితి విషమంగా ఉన్న మామిడి అప్పారావు, గుంట కాయేస్,డిప్ప తిరుపతి,కొర్ర రామ్ ,గుంత లైకోన్, అబినాయక్, కొంతల్, గుంట జంబో, ఈ ఏడుగురు బాధితులను అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించారు. మిగిలిన గెమ్మెల శ్రీదేవి,సునీత, కొర్ర షుగంది, రాధా, షణ్ముఖుడు, రంజిత్, మనోజ్, పింగల్, లైమతి, లైక్ కొన్ మూర్తి ఈ 11 మందికి స్వల్ప గాయాలు కావడంతో మాడుగుల ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అయితే గాయాల పాలైన వారంతా ఒరిస్సా నుంచి తెలంగాణ రాష్ట్రంలో వివిధ కూలి పనులు చేసుకునేందుకు వలస బయలుదేరి వెళుతుండగా ఈ ప్రమాదం జరిగిందని తెలిపారు. పాడేరు పరిధిలో జరిగిన ప్రమాదం కావున వివరాలు పాడేరు పోలీస్ స్టేషన్ కి అందించామని మాడుగుల ఎస్సై తెలిపారు.





# విశ్వబ్రాహ్మణులు ఆర్ధిక పరిపుష్టి సాధనకు సంఘం కృషి

## జాయింట్ ఏక్షన్ కమిటి కన్వీనర్ కోసూరు రాంబాబు



విజయనగరం, ఏప్రిల్ 13 ప్రభాతవార్త ప్రతినిధి

విశ్వబ్రాహ్మణుల సంక్షేమానికి అన్ని విధాలుగా కృషి చేస్తున్నట్లు జిల్లా విశ్వబ్రాహ్మణ జాయింట్ ఏక్షన్ కమిటి కన్వీనర్ కోసూరు రాంబాబు అన్నారు. నగరంలోని కళ్యాణ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మండపం ఆవరణలో ఆదివారం జరిగిన అసోసియేషన్ సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణులు ఐక్యంగా ఉంటే సంక్షేమ ఫలాల సాధనకు అవకాశం ఉంటుందని అన్నారు. వెనుక బడిన విశ్వబ్రాహ్మణ కులస్తులను ఆర్ధికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ద చూపాల్సి ఉందని అన్నారు. విశ్వబ్రాహ్మణులు ఆర్ధిక పరిపుష్టి సాధించేలా సంక్షేమ సంఘం కృషి చేస్తుందని ఆయన వెల్లడించారు. కుల వృత్తిని నమ్ముకుని జీవనం సాగిస్తున్న వారికి ప్రభుత్వం శత శాతం సబ్సిడీతో రుణాలు, పరికరాలు మంజూరు చేయాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా లక్షల్లో ఉన్న విశ్వబ్రాహ్మణుల కోసం కార్పొరేషన్ ఏర్పాటుచేయడంతో పాటు నిధిని కేటాయించాలని ఆయన సూచించారు. విశ్వబ్రాహ్మణులకు చట్టసభల్లో కూడా అవకాశం కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని అన్నారు. విశ్వబ్రాహ్మణుల వివాహ పరిచయ వేదికను ఏర్పాటుచేయడం శుభపరిణామమని అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. కోసూరు రాంబాబుతో పాటు సంఘం నాయకులు కాకినాడ ఉమామహేశ్వరరావు, అప్పలభక్తుల నరసింహరాజు, శంభాన లక్ష్మణరావు, ఆవుపాటి నాగభూషణరావు, అండలూరి మోహనరావు, వరప్రసాద్, కెల్ల సోమశేఖర్, వెదురుపర్తి గీతా సత్య ఉమాపతి, కుప్పిలి శోభన్‌బాబు, ఎన్వి బాబా, పి. బాలబ్రహ్మయ్య, సుందరరావు, కోసూరు కొండబాబు. కె.ఉమామహేష్, తోలేటి సంతోష్, నాగమల్ల శ్రీనివాస్, పట్నాల నాగరాజు, పక్కి గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ మొదటి సంవత్సరం 461 మార్కులు సాధించిన గొర్లె ప్రవల్లిక



పాచిపెంట, ఏప్రిల్ 13, ప్రభాతవార్త

మండలంలో విశ్వనాధపురం గ్రామానికి చెందిన గొర్లె ప్రవల్లిక ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో 470 మార్కులు గాను, 461 మార్కులు సాధించి గ్రామానికి మంచి గుర్తింపు తెచ్చిన ప్రవల్లిక్కు గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు. ఈమె నిరుపేద కుటుంబంలో జన్మించారు. ఈమె తండ్రి ఉమామహేశ్వర రావు వ్యాన్ డ్రైవర్ తల్లి మీనాకుమారి కుట్టు మిషన్ ద్వారా లేడీస్ టైలర్‌గా జీవనం సాగిస్తున్నారు. ఈ అమ్మాయి విజయనగరం శ్రీ గాయత్రి కాలేజీలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం. ఎంపీసీ 461 మార్కులు సాధించింది. ఈ అమ్మాయి కి 10వ తరగతిలో కూడా 600 మార్కులకు 565 మార్కు సాధించిది. 10వ తరగతిలో ఎక్కువ మార్కులు సాధించడంతో శ్రీ గాయత్రి కాలేజీ యాజమాన్యం ఫ్రీ సీట్ కోటాలో ఇంటర్మీడియట్‌లో చేరారు.

# కూటమి ప్రభుత్వానిధి అధికార దాహమే- హామీలు గాలికి వదిలేసింది

గుర్ల, ఏప్రిల్ 13, ప్రభాతవార్త



అమలు కాని హామీలు ఇచ్చి అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వాన్ని నమ్మి ఓటేసిన రాష్ట్ర ప్రజలు మోసపోయారని వైసిపి మండల పార్టీ అధ్యక్షులు పొట్నూరు సన్యాసినాయుడు విమర్శించారు. ఆదివారం ఆ పార్టీ అధ్యక్షులుగా ఆదివారం బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో ఆయన పాలవలస గ్రామంలో తన నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన హామీ ఏ ఒక్కటి అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిన అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు నమ్మి మోసపోయారని విమర్శించారు. అధికారంలోకి వచ్చి 11 నెలలు అయినా అన్ని రంగాల్లో అభివృద్ధి కుంటుపడిందని అన్నారు. అధికార దాహమే తప్ప హామీలు నెరవేర్చకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. మండలంలో 284 పింఛన్లు పెండింగ్ లో ఉన్నాయని నేటి వరకు కొత్త పింఛన్లు ఒక్కటీ ఇచ్చిన పాపాన పోలేదన్నారు. నిరుద్యోగ భృతి, తల్లికి వందనం, రైతు భరోసా తదితర పథకాలన్నీ ఇస్తామని చెప్పి మాటలకే పరిమితం చేశారన్నారు. నాలుగు నెలలుగా ఉపాధి కూలీలకు బిల్లులు చెల్లించలేదన్నారు. 11నెలలకే 1,20,000వేల కోట్లు అప్పులు చేసిన కుటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాల్లో ఏ ఒక్కటి కూడా అమలు చేసినిన పాపాన పోలేదని ఎద్దేవా చేశారు. ప్రజలకు న్యాయం జరిగే వరకు ప్రభుత్వంపై పోరాటం చేస్తామని హెచ్చరించారు. వైసిపి మండల పార్టీ అధ్యక్షుడిగా తనను ఇచ్చిన అవకాశాన్ని పార్టీని అన్ని విధాల ముందుకు తీసుకెళ్ళడానికి కృషి చేస్తానని తెలిపారు. కార్యకర్తలకు కష్టకాలంలో అండగా ఉంటూ ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి న్యాయ పోరాటం చేస్తామని అన్నారు. పార్టీ అధికారం లేకపోయినా కార్యకర్తలను అధైర్య పడవద్దని కార్యకర్తలంతా ఒకే మాట మీద ఉండి.

# ఘనంగా మట్టల ఆదివారం కార్యక్రమం ర్యాలీ



కురుపాం, ఏప్రిల్ 13, ప్రభాతవార్త

కురుపాం గుడ్ సమారిటన్ లూధరన్ చర్చి పాస్టర్ రెవరెండ్ డి.రాజు ఆధ్వర్యంలో ఘనంగా మట్టల ఆదివారం కార్యక్రమం జరిగింది. మట్టల ఆదివారం సందర్భంగా సండే స్కూల్ పిల్లలు, యవ్వనస్తులు, స్త్రీలు, ఈత రేమ్మలు పట్టుకొని మెయిన్ రోడ్ ప్యాలస్ రోడ్, వైరు చర్ల కాలనీ వరకు మట్టల ఆదివారం యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ యేసుక్రీస్తు పాటలు పాడుతూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు డి.రాజరత్నం, డి.ప్రదీప్, డి.జాన్, కే.సుందర్ సుదర్శన్, ఈశ్వరరావు మజ్జి బాబు పాల్గొన్నారు.

# నాటు సారా నిర్మూలనకు ఐదుదశలలో చర్యలు : ఎక్సైజ్ సీఐ జనార్ధన్ రావు


గజపతినగరం, ఏప్రిల్ 13, ప్రభాతవార్త



ప్రభుత్వం నాటు సారాయి నిర్మూలన కోసం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన నవోదయం 2.0లో భాగంగా ఐదు దశలలో చర్యలు చేపట్ట నున్నట్లు స్థానిక ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జె.జనా ర్ధన్ రావు తెలిపారు. ఆయన విలేకరులతో మాట్లా డుతూ ఇందుకోసం ముందుగా మండల స్థాయి లో కమిటీలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. శుక్రవారం మెంటాడ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రెడ్డి సన్యాసినాయుడు ఆధ్వర్యంలో ఎంపీడీవో ఏ.భానుమూర్తి, తహశీల్దార్ కోరాడ శ్రీనివాస రావు, సబ్ ఇన్స్పెక్టర్ కె.సీతారామ్‌లతో కలిసి మండల స్థాయి కమిటీని ఏర్పాటు చేసి కో-ఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించమన్నారు. ఈ కమిటీ ఆధ్వర్యంలో ఐదు దశల్లో నాటు సారాయి నిర్మూలనకు చర్యలు చేపట్టనున్నా మన్నారు. మొదటి దశలో ఒక నెల కాల పరిమితి వరకు ప్రిపరేటరీ స్టేజ్ ఉంటుందని, ఈ స్టేజ్‌లో నాటు సారా ప్రభావిత గ్రామాలలో అవగాహన సదస్సులు నిర్వహిచుట, పాత నేరస్థులను బైండ్ ఓవర్ చేయుట, పరారీలో ఉన్న నేస్తులను అరెస్ట్ చేయటం వంటి కార్యక్రమాలు చేపడతామన్నారు.

# పశువులశాల, మూడు గడ్డి కుప్పలు దగ్ధం

దత్తిరాజేరు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త



దత్తిరాజేరు మండల పరిధిలోగల పప్పల లింగాల వలస గ్రామంలో గండి సింహాచలం. పశువులశాల గడ్డికుప్ప గండి కృష్ణ కడేల ఏసుబాబుకు చెందిన గడ్డి కుప్పలు ఆదివారం ఉదయం కాలి బూడిద అయ్యాయి విషయం తెలుసుకున్న స్థానికులు హటావోటేనా సంఘటనా స్థలానికి చేరుకొని బాడంగి అగ్నిమాపక కేంద్రానికి ఫోన్ చేసి సమాచారం తెలపగా వెంటనే అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరి మంటలను ఆర్పీ వేశారన్నారు. పశువులు సాలో పశు వులుమేతకు తోలడంతో ఎటువంటి ప్రమాదం జరగలేదని స్థానికులు తెలిపారు.

# వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ పొలిటికల్ అడ్వజరీ కమిటీ సభ్యునిగా బెల్లాన



చీపురుపల్లి, ఏప్రిల్ 13, ప్రభాతవార్త

రాష్ట్ర వైఎస్ఆర్ కగ్రెస్ పార్టీ పొలిటికల్ అడ్వైజర్ కమిటీ సభ్యునిగా విజయనగరం జిల్లా మాజీ పార్లమెంటు సభ్యులు బెల్లాన్ చంద్రశేఖర్ నియమితులయ్యారు. ఆదివారం బెల్లం నివాసంలో మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బెల్లాన్ని చంద్రశేఖర్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తూ పుష్పగుచ్చాలు అందజేసి సన్మానించారు. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి బెల్లాన చంద్రశేఖర్‌కు ఇంతటి బాధ్యతలను అప్పజెప్పడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ పార్టీ జిల్లా కార్యదర్శి ఇప్పిలి అనంతం, వైఎస్సార్ పార్టీ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాస నాయుడు, టౌన్ ప్రెసిడెంట్ పతివాడరాజారావు, అలజంగి సర్పంచ్ రఘుమండ త్రినాధ్, ఎంపిటీసీలు కోరుకొండ దాలయ్య, గిరిడి రామదాసు, స్కూల్ చైర్మన్ గవిడి సురేష్, కర్రోతు ప్రసాద్, వార్డ్ మెంబర్స్, తమ్మిన శేఖర్, బూరాడ మహేష్, తలచిట్ల రాము, జెమిని అప్పారావు, ప్రభాత్ కుమార్, పాండ్రంకి వాసుదేవ రావు, మంగళగిరి యగ్నేష్, నాగచైతన్య, వెంకీ, ధన్నాన సత్యం, పార్టీ నాయకులు, ఎంపిటీసీలు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# డా.నగేష్ రెడ్డికి సేవాశ్రీ పురస్కారం

పారపురం, ఏప్రిల్13, ప్రభాతవార్త



ఈ పురస్కారం సమాజం పట్ల తన బాధ్యతను సమాజానికి ఏదో చేయాలనే తన సంకల్పాన్ని పెంచిందని అన్నారు. ఆదివారం సూర్యపేటలో సాహితి లహరి, మంచిపల్లి సేవా సంస్థ పార్వతీపురం వారు ఆధ్వర్యంలో మంచిపల్లి సత్యవతి స్మారక జాతీయ బాల సాహిత్య పురస్కార ప్రధానోత్సవం కార్య క్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ ఎ.శ్యామ్ ప్రసాద్ పాల్గొన్నారు. ప్రముఖ రంగాల్లో సేవలందించే ప్రముఖులకు పురస్కారాలు అందించారు. కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఉత్తమ నేత్ర వైద్య సేవలు అందిస్తున్న నేత్ర వైద్య అధికారి డా,నగేష్ రెడ్డికి సేవాశ్రీ పురస్కారంతో ఘనంగా సన్మానిం చారు. ఈయనకు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, ఎస్‌టి కమీషన్ చైర్మన్ డా.శంకరరావు చేతుల మీదుగా దుశ్శాలువతో సత్కరించి జ్ఞాపికను అందచేశారు. నగేష్ రెడ్డి చేస్తున్న సేవలకు గతంలో కూడా జాతీయ, రాష్ట్ర ప్రభుత్వం, స్వచ్ఛంధ సంస్థలు అనేక పురస్కారాలు, సన్మానాలు అందచేశారు. నగేష్ రెడ్డి మాట్లాడుతూ ఇటువంటి పురస్కారాలతో నాపై ఎంతో బాధ్యత పెంచి ప్రజలకు మరింత నేత్ర వైద్య సేవలు అందించే బాధ్యత పెరుగుతుందని అన్నారు.

# టీటీడీపై భూమన వ్యాఖ్యలు అహేతుకం

## పార్టీ కార్యదర్శి మల్లిక్ నాయుడు

చీపురుపల్లి, ఏప్రిల్ 13, ప్రభాతవార్త



టీటీడీ పై తప్పుడు ప్రచారం చేస్తూ మత విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నాలు భూమాన మానుకోవాలిని ఆ పార్టీ కార్యదర్శి కిమిడి రామ మల్లిక్ నాయుడు అన్నారు ఆదివారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ)పై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత భూమన కరుణాకర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు హిందూ భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయని ఆయన అన్నారు. టిటిడిలో గోవుల మృతిపై భూమన చేసిన వ్యాఖ్యలు పూర్తిగా అహేతుకమని, ప్రజలను దారితప్పించేలా ఉన్నాయన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాదిమంది ప్రజల మనోభావాలు దెబ్బతీసేలా టీటీడీపై భూమన కరుణాకర్ రెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారని మత విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. గతంలో వెంకటేశ్వర స్వామి గురించి వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన వ్యక్తిని గత ప్రభుత్వం టీటీడీ చైర్మన్‌గా నియమించడం దురదృష్ట కరమని తెలిపారు. ఇప్పుడు కూడా "ఏదో జరుగుతుందంటూ" కల్పిత కథనాలతో మీడియా ముందుకు రావడం బాధాకరమని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనలో తిరుమల తిరుపతి దేవస్థానం అభివృద్ధి చెందిందని, ప్రస్తుతం టీటీడీ పాలకమండలి నేతృత్వంలో తిరుమలలో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు రౌతు కామ నాయుడు దన్నాన రామచంద్రుడు, గవిడి నాగరాజు పైల బలరాం, సురేష్, నాలుగు మండలాల ఎన్డీయే కూటమి ముఖ్యనాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా ఏడుకోవేళ్ళు విగ్రహాల ప్రతిష్ట



గుర్ల, ఏప్రిల్ 13, ప్రభాతవార్త

వేదమంత్రోచ్చారణాల మధ్య ఏడుకోవేళ్ళు విగ్రహాల ప్రతిష్టాపన ఆదివారం చింతలపేట గ్రామంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్త సంచాన వెంకట్రావు దంపతులు యాగశాలలో తెల్లవారుజాము నుండి యాగాన్ని నిర్వహించారు. విగ్రహాల ప్రతిష్ట మహోత్సవం లో వేల మంది భక్తులు పాల్గొని పూజలు అందుకున్నారు. గత మూడు రోజులుగా ఆలయంలో వేదమంత్రాలు నడుమ వేద పండితులతో పూజలు నిర్వహించారు. శ్రీఅరుణాచలేశ్వరుడు, బెల్లం వినాయకుడు, మహా విష్ణుమూర్తి మూర్తులను ప్రధాన ఆలయం లో ప్రతిష్టించారు, ఆలయం ముందు చండి కాళీమాత, మణికంఠ, శిరిడి సాయిబాబా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి విగ్రహాలను ప్రతిష్టించారు. ప్రతిష్ట మహోత్సవానికి గ్రామమంతా తండోపతండాలుగా తరలివచ్చి పూజలు జరిపించుకున్నారు. అంతేకాకుండా ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు చుట్టుపక్క గ్రామాల నుండి భక్తులు తరలివచ్చారు. ఇలాంటి మహోత్తరమైన కార్యక్రమాన్ని నిర్వహించడం ఇదే మొదటిసారి కావడంతో కన్నులు పండుగగా మూడు రోజులు పూజా కార్యక్రమాలు జరిగాయి. ప్రతిరోజు సాయంత్రం ఉత్సవ మూర్తులతో ఊరేగింపు కార్యక్రమం జరిపించారు. వచ్చిన భక్తులకు అన్నప్రసాద వితరణ ఆలయ ధర్మకర్త కమిటీ సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమానికి గ్రామపెద్దలు కార్యకర్తలు పాల్గొని పూజలు అందుకున్నారు.

# సర్కార్ వారి కొత్త పింఛన్లు ఎప్పుడిస్తారు బాబు...!

సాలూరు, ఏప్రిల్ 13, ప్రభాతవార్త



టీడీపీ కూటమి సర్కార్ ఏర్పాటు చేసిన తర్వాత కొత్త పింఛన్లు వస్తాయని ఎంతో ఆశగా ఉన్న లబ్ధిదారులు ప్రభుత్వం నాన్చివేత వైఖిరిచూసి విసుగు చెందుతున్నారు. గత ఏడాది అక్టోబర్ నెలలో కొత్త పింఛన్లకు దరఖాస్తులు ఆహ్వాని స్తామని ప్రభుత్వ పెద్దలు ప్రకటించారు కాని అది ఫేక్ న్యూస్ అవ్వడంతో ఆ తీపికబురు కొత్త పెన్షన్ దారులకు ఇప్పుడు చేదువార్తగా మిగిపోయింది. కానీ ఇప్పటికీ వారు ఆశచావక సచివాలయాలకు వెళ్లి కొత్త పింఛన్ల దరఖాస్తులు ఎప్పుడు తీసుకుంటారని అడుగుతూనే ఉన్నారు. ప్రభుత్వం నుంచి మాకు ఎటువంటి ఇన్ఫర్మేషన్ లేదని సచివాలయ సిబ్బంది చెప్పడంతో ఉసూరుమంటున్నారు. ఈ మధ్యన సాలూరు మండలం కూర్మరాజు పేటకు చెందిన వంజరపు. అన్నపూర్ణ అనే వృద్ధురాలు తనకు కొత్త పెన్షన్ వస్తే తనకష్టాలు తీరుతాయని ఎంతగానో ఎదురుచూసి మృతి చెందింది. ఇలా రాష్ట్రంలో ఎంతోమంది ఒంటరి మహిళలు కొత్త పింఛన్ల ప్రకటన గురించి చాలామంది చర్చించుకుంటున్నారు. ఇదిలా ఉంచితే 60 ఏళ్లు దాటిన కొత్త పింఛన్ దారులు పరిస్థితే ఇలా ఉంటే 50 ఏళ్ల దాటిన వారు ఎలక్షన్‌లో ఇచ్చిన హామీపై డౌటుగా ఉన్నారు సర్కార్ వారి కొత్త పెన్షన్ ఉత్తర్వుల కోసం అర్హులంతా ఎంతోఆశతో ఆత్రుతగా ఎదురు చూస్తున్న వారికి జవాబు లేని ప్రశ్నగా మిగిలిపోయిందని కొందరు అభిప్రాయపడుతున్నారు.

# మజ్జిగ చలివేంద్రం ప్రారంభం

చీపురుపల్లి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

చీపురుపల్లి గ్రామం నందు వేంచేసియున్న శ్రీ కనక మహాలక్ష్మి దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రం ఆదివారం ప్రారంభించారు. శ్రీశ్రీశ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయం నందు భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన మజ్జిక చలివేంద్రాన్ని మాజీ ఎమ్మెల్యే గద్దె బాబురావు ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు తదితరులు ప్రారంభించారు. ఈ సందర్భంగా గద్దె మాట్లాడుతూ ప్రతి ఆదివారం మజ్జిగ చలివేంద్రం, ప్రతి రోజు మంచి నీటి చలివేంద్రం నిర్వహించనున్నామన్నారు. ఆలయమునకు వచ్చే భక్తులతో పాటు శ్రీకాకుళం లావేరు రోడ్డు నందు నిరంతరము ప్రయాణిస్తున్న పాదచారులు ద్విచక్ర వాహనదారులు ఇతర ప్రయాణికులు ఈ చలివేంద్రాలను సద్వినియోగపర్చుకొని దాహర్తి తీర్చుకొని తీవ్రమైన ఎండల ప్రభావం వలన వాడ దెబ్బకు గురికాకుండా నుండి ఉపశమనం పొందాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గవిడి నాగరాజు ఆలయ ఈవో బి.శ్రీనివాస్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years

# టీటీడీ గో మరణాలపై భూమన కరుణాకరరెడ్డి అసత్య ప్రచారం

## మత విద్వేషాలు రెచ్చగొట్టే కుట్ర - ఎమ్మెల్యే అదితి గజపతి రాజు



విజయనగరం, ఏప్రిల్ 13, ప్రభాతవార్త ప్రతినిధి

విశ్వ వ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా టీటీడీపై భూమన కరుణాకరరెడ్డి తప్పుడు, అసత్య ప్రచారం చేస్తూ, మత విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని విజయనగరం శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు విమర్శించారు. "అదో నల్లరాయి.. దాని మీదకు చెప్పు విసిరితే ఏమవుతుందంటూ" గతంలో వేంకటేశ్వర స్వామిపై విమర్శలు చేసిన కరుణాకరరెడ్డి మరోసారి టీటీడీపై దుష్ప్రచారానికి తెరలేపారని, అలజడులు సృష్టించి, ప్రశాంతతకు భంగం కలిగించేందుకు టీటీడీపై రోజుకో తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. గోశాలలో ఆవులు చనిపోయాయంటూ కరుణాకరరెడ్డి చేసిన ఆరోపణలు పూర్తి అవాస్తవమని స్పష్టం చేశారు. ఆయన చూపించిన ఫోటోలు కూడా నిజమైనవి కావని ఆమె పేర్కొన్నారు. వైకాపా పాలనలో సింహాచలంలో ఆవులకు కనీసం ఆహారం కూడా పెట్టకుండా క్రూరంగా చనిపోయేలా చేసారని ఈ సందర్భంగా గుర్తు చేసారు. తిరుమల కొండపై గతంలో అన్యమత ప్రచారాన్ని ప్రోత్సహించి టీటీడీ ప్రతిష్టను తగ్గించాలని కరుణాకరరెడ్డి చూసారని అన్నారు. మత విద్వేషాలు రెచ్చగొడుతున్నందున, టీటీడీ ప్రతిష్టకు భంగం కలిగించేలా అసత్య ఆరోపణలు చేస్తున్న భూమన కరుణాకరరెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.

# ఘనంగా మంత్రి కొండపల్లి పుట్టినరోజు వేడుకలు






విజయనగరం, ఏప్రిల్ 13, ప్రభాతవార్త ప్రతినిధి

మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పుట్టినరోజు వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. విజయనగరంలో ఆయన ముందుగా అంధులతో కలిసి అల్పాహారం చేశారు. అనంతరం పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో మట్టల ఆదివారం ర్యాలీ

గరివిడి, ఏప్రిల్ 13, ప్రభాతవార్త




స్థానిక ఆంధ్రా బాప్టిస్ట్ చర్చి ప్రాంగణంలో ఆదివారం మట్టల ఆదివారం ర్యాలీని భక్తి శ్రద్ధలతో క్రైస్తవ సోదరులు నిర్వహించారు. గుడ్ ఫ్రైడేకి ముందు వచ్చే ఆదివారాన్ని మట్టల ఆదివారం క్రైస్తవులు నిర్వహించుకునే సాంప్రదాయం కొనసాగుతోంది. అందులో భాగంగా స్థానిక ఆంధ్రా బాప్టిస్ట్ చర్చ్‌లో ఈత మట్టల కొమ్మలనుపూలతో అందంగా అలంకరించి పుర వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. క్రీస్తుప్రేమను స్ఫూర్తిగా తీసుకుని మతసామరస్యంతో అందరూ సోదర భావంతో మెలగాలని చర్చ్ ఫాస్టర్ దాసుబాబు అన్నారు. చర్చ్ ప్రతినిధులు వై.ప్రసాద్, కె.కిరణ్ కుమార్, గాంధీ, సునీల్, నతానీల్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు. చిన్నారుల వేష ధారణ ఆకట్టుకుంది.

# అక్రమ పిడిఎస్ బియ్యం రవాణాకు అడ్డే లేదా?

మక్కువ, ఏప్రిల్ 13, ప్రభాతవార్త

మండలంలోని పిడిఎస్ బియ్యం అక్రమంగా రవాణా కొనసాగుతున్నప్ప టికీ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడంపై పలు విమర్శలకు దారితీస్తున్నాయి. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రభుత్వం పేదలకు నాణ్యమైన బియ్యాన్ని ప్రజలకు అందిస్తుంది. అయితే కొంతమంది అక్రమ దారులతో అధికారులు చేతులు కలిపి ప్రజా పంపిణీ వ్యవస్థ సక్రమంగా అందాల్సినవి అందకుండా దొడ్డి దారిన తరలిస్తున్నారు అన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. మక్కువ మండల కేంద్రంలో, నంద, మార్కొండ పుట్టి, కవిరిపల్లి, అణసభద్ర, చెముడు తదితర గ్రామాల నుండి అక్రమంగా పిడిఎస్ బియ్యం తరలిపోతున్నాయి అన్న ఆరోపణలు దండిగా ఉన్నాయి. ఒకవైపు నంద మీదుగా కోటియా గ్రామాల గుండా ఒడిస్సా తరలిపోతున్నాయని, మండలంలో అక్రమ టోకు వ్యాపారం ద్వారా కిలో బియ్యానికి రూ.20 నుండి 25 రూపాయల వరకు కొంటున్నారని పిడిఎస్ రైస్ అక్రమంగా తరులుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపణలు ఉన్నాయి. అక్రమ వ్యాపారులు స్థాయిని బట్టి వివిధ శాఖల అధికారులకు దండిగా చేతులు తడుపుతున్నారని అందువలనే మూడు పువ్వులు ఆరు ఆరుకాయలుగా కొనసాగుతుంది అన్న విమర్శలు వినపడుతున్నాయి. ఇప్పటికైనా విజిలెన్స్, పోలీసు, రెవెన్యూ శాఖ దృష్టి సారించినట్లయితే అక్రమ బియ్యం రవాణాను కట్టడి చేసేలా కృషి చేయాలని పలువురు కోరుతున్నారు.

## రణస్థలంలో ఘనంగా విగ్రహాల ప్రతిష్ఠ కార్యక్రమం



రణస్థలం, ఏప్రిల్ 13,ప్రభాతవార్త

మండలంలోని రణస్థలం గ్రామంలో ఉమా రామలింగేశ్వర స్వామి శివాలయంలో ఆదివారం సుబ్రహ్మణ్యసామి, చండీశ్వరుడు, నాగదేవతలు, కాలభైరవుడు దేవతుల విగ్రహాల ప్రతిష్ఠ కార్యక్ర మం ఘనంగా జరిగింది. ఈ ప్రతిష్ట పూజ కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

**సుబ్రహ్మణ్యస్వామి విగ్రహం వితరణ**

ఉమారామలింగేశ్వర స్వామి శివాలయానికి రణస్థలం ఎంపీటీసీ ప్రతినిధి మజ్జి రమేష్ సుబ్రహ్మణ్య స్వామి విగ్రహాన్ని వితరణగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రణస్థలం గ్రామంలో శివాలయం నిర్మించడం మా గ్రామ చేసుకున్న అదృష్టమని అలాగే సుబ్రహ్మణ్య స్వామి విగ్రహాన్ని వితరణగా అందించే భాగ్యం తనకు కలగడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.

## నింభాషిని అమ్మవారి ఆలయ పునఃప్రతిష్ట

కంచిలి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త



కంచిలి మండలం జె.నారాయణపురం గ్రామంలో శ్రీనింభాషిని అమ్మవారు ఆలయ పునఃప్రతిష్ట కార్యక్రమం సందర్భంగా గ్రామంలో వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో బుడ్డెపు కామేష్‌రెడ్డి, గ్రామపెద్దలు, మహిళలు, యువత పాల్గొన్నారు.

**అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ**

నింభాషిని అమ్మవారి ఆలయ పునఃప్రతిష్ట కార్యక్రమానికి హాజరైన శాసనమండలి సభ్యులు నర్తు రామారావు, గ్రామ ఉత్సవ కమిటీ ఎమ్మెల్సీని స్వాగతం పలుకుతూ అమ్మవారి దర్శనాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులుతో పాటు కంచిలి జెడ్పీటీసీ ప్రతినిధి ఇప్పిలి కృష్ణారావు, బతకల మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది పురస్కారం పొందిన వరప్రసాద్‌కు సన్మానం



*కవిటి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త*

కవిటి మండలం కుసుంపురం గ్రామానికి చెందిన కళాకారులు బొంతలకోటి వరప్రసాద్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఉగాది పురస్కారం పొందిన సందర్భంగా ఆయనకు ఇచ్ఛాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జ్, రాష్ట్ర యాదవ కార్పోరేషన్ డైరెక్టర్ దాసరి రాజు చేతుల మీదుగా సన్మాన కార్యక్రమం నిర్వహించి ప్రశంసాపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇచ్ఛాపురం నియోజకవర్గ నాలుగు మండలాల జనసేన పార్టీ నాయకులు, కుసుంపురం గ్రామపెద్దలు, కూటమి నాయకులు, సంఘ సభ్యులు యువత, మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

## అంబాడలో ఘనంగా వార్షికోత్సవం వేడుకలు

రేగిడి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త



మండలంలోని అంబాడ గ్రామంలో వెలసియున్న శ్రీ శివసాయి 19వ వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు బి.నరసింహమూర్తి శర్మ ఆధ్వర్యంలో ఆర్.ప్రసాద్ శర్మల బ్రహ్మత్వంలో ఆలయ ధర్మకర్త వీరాచారి అనురాధ దంపతుల పర్యవేక్షణలో పూజలు నిర్వహించారు. ముందుగా విఘ్నేశ్వరపూతో ప్రారంభించి పుణ్యాహవచనం, మండప పరిషత్, వాస్తు యోగిని, క్షేత్రపాలన, నవగ్రహ సర్వతోభద్ర మండల మండపా ఆవాహనాలు శాస్త్రోక్తంగా దంపతులచే పూజలు చేశారు. అలాగే విశేష హోమాలు చేపట్టారు. ఈ వార్షికోత్సవ కార్యక్రమంలో భాగంగా సాయంత్రం శివపార్వతులకు ఊరేగింపు కార్యక్రమం చేపట్టారు. శివపార్వతుల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అన్న సమారాధన కార్యక్రమం చేపట్టారు. ఆలయ కమిటీ నిర్వాహకులు రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. పలు గ్రామాల నుంచి భక్తులు పూజలు చేశారు.

## ఇంటర్‌లో ఉత్తమ ఫలితాలు సాధించిన వసప కేజీబీవీ విద్యార్థినిలు




కొత్తూరు, ఏప్రిల్ 13 ప్రభాతవార్త

2024-25 విద్యా సంవత్సరంనకు సంబంధించి శనివారం విడుదలైన ఇంటర్ ఫలితాల్లో కొత్తూరు మండలం వంశధార నదీతీర గ్రామం వసపలో గల కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయ (కెజిబివి) విద్యార్థినిలు ఉత్తమ ఫలితాలు సాధించారు. ఈ ఏడాది ఇంటర్ మొదటి సంవత్సరంలో టి.సాయిప్రియ (414), పి.లీలావతి (414) మార్కులు సాధించినట్లు కెజిబివి ప్రిన్సిపాల్ పల్ల రాధిక వెల్లడించారు. అలాగే ఇంటర్ ద్వితీయ సంవత్సరం శతశాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ఇంటర్ రెండో సంవత్సరంలో పి.మానస (929) అత్యధిక మార్కులు సాధించగా 922 మార్కులతో బి.హేమలత రెండో స్థానంలో నిలిచిందని ప్రిన్సిపాల్ రాధిక మరో ప్రకటనలో పేర్కొన్నారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో శతశాతం మార్కులు సాధించినందుకు విద్యార్థినిలందరినీ ప్రిన్సిపాల్ రాధిక అభినందించారు.

## తారురోడ్డుకు శంకుస్థాపన

సంతకవిటి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త



మండలంలో మాజీ మంత్రి, రాజాం ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్, రాష్ట్ర తూర్పు కాపు కార్పోరేషన్ మాజీ చైర్మన్ కొల్ల అప్పల నాయుడుతో కలిసి ఆదివారం మొగిలివలస సమీపంలో గల బిళ్లని గ్రామ పంచాయతీ పరిధిలో తారురోడ్డుకు శంకుస్థాపన చేశారు. గత 40 ఏళ్లుగా రోడ్డు సౌకర్యం లేని ఈ రహదారికి కూటమి ప్రభుత్వం వచ్చిన అనతికాలంలోనే ఒక కోటి 90లక్షలతో రాజాం నుంచి ఇజ్జిపేటకు తారురోడ్డు మంజూరు చేయడం పట్ల ఎమ్మెల్యేకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో అన్ని గ్రామాలకు రోడ్లు, కాలువలు, మంచినీటి సమస్యలు, మౌళిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. ఇప్పటికే వంద కోట్ల రూపాయలతో నియోజకవర్గంలో రోడ్లు, కాలువలు, మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో ఆర్థిక లోటును అధిగమించి రాష్ట్ర అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు గట్టి భాను నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు వల్లూరు గణేష్, నియోజకవర్గ నాయకులు, మండల నాయకులు పాల్గొన్నారు.

## గోవుల మరణాలపై తప్పుడు ప్రచారం మానుకోవాలి



సీతంపేట, ఏప్రిల్ 13 ప్రభాతవార్త

తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గోశాలలో గోవుల మరణాలపై టీటీడీ మాజీ చైర్మన్ కరుణాకరరెడ్డి చేసిన తప్పుడు ప్రచారాన్ని మానుకోవాలని పాలకొండ టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పడాల భూదేవి స్పష్టం చేశారు. సీతంపేట క్యాంపు కార్యాలయంలో ఆదివారం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ గోశాలలో పాడి పశువులు అనారోగ్య కారణంగా చనిపోతే వాటిపై తప్పుడు ప్రచారం చేయడం తగదన్నారు. టీటీడీ బోర్డు చైర్మన్ కీలక ఉద్యోగ బాధ్యతల్లో అన్య మతానికి చెందిన వారిని పెట్టిన ఘనత గత ప్రభుత్వానిదే అని ఆరోపించారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎం.మోహనరావు, మాజీ ఎంపీటీసీ జయలక్ష్మి, సవర కుంపి తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఫ్యాన్లు విడుదల

టెక్కలి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త

ఎలక్ట్రికల్ సొల్యూషన్స్‌లో అగ్రగామిగా ఉన్న పాలిక్యాబ్ ఇండియా, దాని సూపర్ ఆర్‌ఓఐ శ్రేణిని విడుదల చేయడం ద్వారా ఫ్యాన్ కేటగిరీలో తమ కార్యకలాపాలను మరింతగా విస్తరించింది. ఫ్యాన్ కేటగిరీ కోసం పెట్టిన పెట్టుబడిపై రాబడి (ఆర్‌ఓఐ)ని పునర్నిర్వచించడం లక్ష్యంగా పెట్టుకుందని పాలిక్యాబ్ ఇండియా బిజినెస్ ఆఫీసర్ ఇష్విందర్ ఖురానా తెలిపారు. పాలిక్యాబ్ యొక్క సూపర్ ఆర్‌ఓఐ ఫ్యాన్స్ శ్రేణి, బిఎల్‌డిసి సాంకేతికతను కలిగి ఉన్నాయని చెప్పారు. అవి మీకు 50శాతం శక్తి, విద్యుత్‌ను ఆదా చేయడంలో సహాయపడటమే కాకుండా ఎంపిక చేసిన బిఎల్‌డిసి మోడల్‌లు 25 శాతం అధిక గాలిని కూడా అందిస్తాయన్నారు.

## అధునాతన వడపోత వ్యవస్థ

గార, ఏప్రిల్ 13 ప్రభాతవార్త

భారతదేశంలో అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ అయిన సామ్‌సంగ్, ఈ నెల జరిగిన వెల్‌కమ్ టు బెస్పోక్ ఏఐ గ్లోబల్ ఈవెంట్‌లో ఆవిష్కరించబడిన ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన కార్డ్‌లెస్ స్టిక్ వాక్యూమ్ క్లీనర్‌ను ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు నేడు వెల్లడించింది. మెరుగుపర్చబడిన ఏఐ క్లీనింగ్ మోడ్ 2.0, అధునాతన 'హెప' వడపోత వ్యవస్థను కలిగి ఉన్న ఈ తాజా ఆవిష్కరణ, స్మార్ట్ హోమ్ క్లీనింగ్ ఉపకరణాలలో సామ్‌సంగ్ నాయకత్వంపై నిర్మించబడింది.

## దొంగతనాల జాగ్రత్త కోసం ప్రచారం



కంచిలి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త

కంచిలి మండలంలో దొంగతనాలు జరగవచ్చని గృహస్తులు జాగ్రత్త పాటించాలని కంచిలి పోలీసులు ప్రచారం చేపట్టారు. ఆదివారం ఆటోలో ప్రచారం చేస్తూ ఇతర ప్రాంతాల నుంచి దొంగతనాల కోసం దొంగలు గ్రామాల్లో తిరుగు తారని ప్రజలందరూ రాత్రి వేళ బయట పడు కోకుండా ఇంట్లో తాళాలు వేసి పడుకోవాలని, ఎక్కడికైనా ప్రయాణాలు ఉంటే జాగ్రత్తలు పాటించి పోలీసులకు తెలియజేయాలని అన్నారు.

## పలాస-కాశీబుగ్గ జంట పట్టణాలకు త్రాగునీరు

### మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు

నందిగాం, ఏప్రిల్ 13 ప్రభాతవార్త



ఉద్దానం మంచినీటి ప్రాజెక్టు నుంచి పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘంనకు వాటర్ సప్లయ్ కొరకు అక్కుపల్లి జంక్షన్ నుంచి స్థానిక ఆర్‌డబ్ల్యుఎస్ ఆఫీసు వద్ద గల ఓవర్‌హెడ్ ట్యాంకుల వరకు నిర్మితమవుతున్న పైప్‌లైన్ పనులపై ఎమ్మెల్యే గౌతు శిరీషతో కమిషనర్ నడిపేన రామారావు చర్చించారు. ఈ పనులను సాధ్యమైనంత తొందరగా అనగా 10 రోజుల్లో పూర్తి చేసి జంట పట్టణాల ప్రజలకు త్రాగునీరు అందించాలని గౌతు శిరీష ఈ సందర్భంగా కోరారు. మరియు పురపాలక సంఘంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై కమిషనర్ రామారావు స్థానిక శాసనసభ్యులకు వివరించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న పైప్‌లైన్ పనులను వేగవంతం చేసి అనుకున్న సమయానికంటే ముందుగానే పనులు పూర్తి చేయుటకు కృషి చేస్తున్నామని శాసనసభ్యులకు నివేదించారు.

## ఉద్దానం ప్రాంతానికి వన్నె తెచ్చిన సత్యవరప్రసాద్



కవిటి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త

ఉద్దానం ప్రాంతానికి, కుసుంపురం మాతృమూర్తి యువజన సంఘంనకు డాక్టర్ బొంతలకోటి సత్యవరప్రసాద్ వన్నె తెచ్చారని యువజన సంఘం సలహాదారుడు సింధుల మోహనరావు అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఉగాది పురస్కారం అందుకోవడం గ్రామంలో ఆనందం వెల్లివిరిసిందని కొనియాడారు. ఈ సందర్భంగా యువజన సంఘం సత్యవరప్రసాద్‌కు శాలువ కప్పి మెమెంటో అందజేసి ఘనంగా సత్కరించారు. సంఘంలో గౌరవ సభ్యులుగా ప్రసాద్ ఉండడం సంఘానికే గర్వకారణమని సభ్యులు అన్నారు. ఈ కార్యక్రమాల్లో సంఘ నాయకులు, పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## తిరుమలరావుకు మంచిపల్లి సాహితీలవారి సత్కారం

కొత్తూరు, ఏప్రి 13 ప్రభాతవార్త



జాతీయ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత, కొత్తూరు మండలం పాతపొన్నుటూరు ఎంపీయుపి పాఠశాలలో సాంఘిక శాస్త్రోపాధ్యాయుని గా పని చేస్తున్న కుదమ తిరుమలరావు మరో సన్మానం స్వీకరించారు. కవి సమ్మేళనానికి ఎంపికైన తన స్వీయ గీతాలను ఆలపించి ఈ ఘన సన్మానం జరిగింది. జిల్లా కేంద్రం పార్వతీపురంలో గల సూర్యపీఠం సమావేశ మందిరంలో సాహితీలహరి, మంచిపల్లి సేవా సంస్థలు సంయుక్తంగా నిర్వహించిన మంచిపల్లి సత్యవతి స్మారక పురస్కారాల వేదికపై నిర్వహించిన కవి సమ్మేళనంలో భారత సామ్రాజ్యాలపై తిరుమలరావు స్వీయ గీతాన్ని ఆలపించి అందరి అభినందనలు పొందారు. ఢిల్లీలో ఎర్రకోటను శుభమల్లే కట్టీ భరతావని కంచుకోటగా జెండా నిలబెట్టి అంటూ, మతసహనం పాటించిన సామ్రాజ్య విస్తరణకు కృషి చేసిన అక్బర్ అంటూ ఆలపించి సభను రంజింపజేశారు. తిరుమలరావును సాహితీ లహరి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మంచిపల్లి శ్రీరాములు, గుర్రం జాషువా పురస్కార గ్రహీత గంటేడ గౌరునాయుడు, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీతలు నారంశెట్టి ఉమామహేశ్వరరావు, బెలగాం భీమేశ్వరరావు, బ్రహ్మశ్రీ వేమకోటి నరహరి శాస్త్రి, హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ సాహితీవేత్తలు ఆకెళ్ల వెంకటలక్ష్మి, డాక్టర్ అమరావది నీరజ, గుంటూరుకు చెందిన ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ దార్ల బుజ్జిబాబు, పార్వతీపురానికి చెందిన ప్రముఖ సాహితీవేత్తలు బెహరా ఉమామహేశ్వరరావు, కిలపర్తి దాలినాయుడు, మహ్మద్ రఫీ ఈవేమన తదితరులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఎస్టీ కమిషన్ చైర్మన్ మాజీ ఎంపీ డివిజి శంకరరావు, పక్కి రవీంద్రనాథ్, పల్ల పరిశినాయుడు, బోగెల ఉమామహేశ్వరరావు, ఉమాకవి, డాక్టర్ మట్నూరు ఉపేంద్ర శర్మ, చింతా అప్పలనాయుడు, మీసాల చినగౌరునాయుడు, బివి పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## దోనుబాయి పోలీసుల ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్



సీతంపేట, ఏప్రిల్ 13 ప్రభాతవార్త

దోనుబాయి పోలీసుల ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్ ఆదివారం పాలకొండ డిఎస్పీ రాంబాబు ప్రారంభించారు. పార్వతీపురం, శ్రీకాకుళం జిల్లాల పరిధిలో ఉన్న వాలీబాల్ క్రీడాకారులు ఈ టోర్న మెంట్‌లో ఉత్సాహంగా పాల్గొన్నారు. మూడు రోజుల పాటు నిర్వహించే ఈ టోర్నమెంట్‌లో పాల్గొన్న క్రీడాకారులు పోటీతత్వంతో వాలీబాల్ ఆడి గెలుపొందాలని డిఎస్పీ స్పష్టం చేశారు. ఈ పోటీలకు 45 వరకు టీమ్‌లు పాల్గొన్నారు. పాలకొండ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ చంద్రమౌళి, ధోనుభాయి, సీతంపేట ఎస్పైలు మస్తాన్, అమ్మన్నరావు పాల్గొన్నారు.

## మేధా సమ్మాన్ పరీక్షలో అపోటా సేవలు ఎనలేనివి

కవిటి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త



మండలం సహలాలపుట్టుగ గ్రామంలో గల పాఠశాలలో ప్రతి ఏటా నిర్వహిస్తున్న మేధా సమ్మాన్ పరీక్షల పట్ల అపోటా చేపడుతున్న చర్యలు ఎనలేనివని, ఇది ఎందరో విద్యార్థుల ప్రతిభను వెలికి తీయడానికి దోహదపడుతుందని జిల్లా మైనార్టీ సంఘం అధ్యక్షులు సత్యనారాయణ పాడి అన్నారు. ఆదివారం సహలాలపుట్టుగ పాఠశాలలో అపోటా ఆధ్వర్యంలో మేధా సమ్మాన్ పరీక్షలు ఎంఈఓ ధనుంజయ మజ్జి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ఒరియా విద్యార్థులకు ఇటువంటి పరీక్షలు ఎంతో దోహదపడుతుందని, భవిష్యత్తులో ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడడానికి దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అపోటా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బృందావన్ దొలై, ఎంఈఓ ధనుంజయ మజ్జి, అపోటా సభ్యులు ఎస్.గోపాలకృష్ణ, పురందర సవర, మండల అధ్యక్షులు కేశవపురియ, మనోజ్‌కుమార్ మహారాణా విజయం సాధించిన విద్యార్థులు వై.హరికృష్ణ, ఆర్.ధనుంజయ, వి.బసంతిలతో పాటు పలువురు విద్యార్థులకు మెమెంటో, నగదు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రామహరిపాడి, హెచ్ఎం ప్రసన్న లిమ్మాయి, ప్రమోద్‌కుమార్ పాడి, త్రిలోచనా పొల్లాయి, ఎస్.గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ టాపర్ల ఇంటికి వెళ్లి అభినందించిన ప్రిన్సిపాల్ రవికుమార్





*కొత్తూరు, ఏప్రిల్ 13 ప్రభాతవార్త*

ఈ ఏడాది జరిగిన ఇంటర్ పరీక్ష ఫలితాల్లో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన పలువురు బాలికలు ఉత్తమ ఫలితాలు సాధించిన విషయం అందరికీ తెల్సిందే. ఈ మేరకు ఆదివారం జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బండారు రవికుమార్ కొంత మంది కాలేజీ అధ్యాపకులతో కలిసి నేరుగా అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థుల ఇంటికి వెళ్లి విద్యార్థులను అభినందిస్తూ మిఠాయిలు పంపిణీ చేశారు. అలాగే విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రత్యేక ధన్యవదాలు తెలియజేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల యాజమాన్య సిబ్బంది కలిసిన వారిలో కరక అక్షయ (963), కొమనాపల్లి సరిత (940), లావేటి స్రవంతి (856), బంటు ఝాన్సీ (773), కొదూరు శ్రీహరి (950), గొర్లి జ్ఞానేశ్వరి (954)లు ఉన్నారు. వీరితో పాటు ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీలో అత్యధిక మార్కులు సాధించిన అగతముడి గీతిక (447)ను కలిసి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించి కళాశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చిపెట్టినందుకు విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే భవిష్యత్తులో మరిన్ని ఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ప్రిన్సిపల్ రవికుమార్ సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రవికుమార్‌తో పాటు అధ్యాపక బృందం ఉన్నారు.

# శ్రీకాకుళం వార్త



## ఆగని మట్టి డాన్లు ఆగడాలు... ఆగని మట్టి అక్రమ తరలింపు

### -చోద్యం చూస్తోన్న అధికారులు..?



ప్రభాతవార్త-ఆముదాలవలస

సరుబుజ్జిలి మండలం పురుషోత్తపురం, పాలవలస గ్రామాల మధ్య ఉన్న అవధానుల చెరువు నుంచి మట్టి తవ్వకాలు అక్రమంగా గత రెండు నెలల నుంచి జరుగుతున్నాయని సమీప గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. శ్రీకాకుళం మండలం గూడెం గ్రామానికి చెందిన ఒక వ్యక్తి, జలుమూరు మండలం చల్లపేటకు చెందిన ఒక వ్యక్తి ఈ మట్టి దందాను నడుపుతున్నట్లు చెబుతున్నారు. చెరువులో మట్టి తవ్వకాలు చేపట్టాలంటే ప్రభుత్వం నుంచి అనుమతులు తీసుకుని తగిన పన్నులు చెల్లించి పనులు జరపాలి. అలా కాకుండా పగలు, రాత్రి అనే తేడా లేకుండా ఇష్టారాజ్యంగా జేసీబీలతో తవ్వకాలు చేపట్టి పొలాలను నాశనం చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. మట్టి, గ్రావెల్, కంకర, మెటల్ వంటివి రవాణా చేయాలంటే ప్రస్తుత ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రైవేట్ ఏజెన్సీకి తగిన పన్నులు చెల్లించి రవాణా చేయాలి. అలా కాకుండా ఇష్టారాజ్యంగా రవాణా చేస్తే తగిన అపరాధ రుసుం విధిస్తారు. ఈ నిబంధనలను పట్టించుకోని మట్టి దందాదారులు తనదైన శైలిలో కొత్త దందాకు తెరలేపారు. పాలవలస నుంచి లారీల ద్వారా మట్టిని తరలిస్తున్న క్రమంలో ఆముదాలవలస మండలం మునగవలస జంక్షన్ వద్ద ఒక ఏజెన్సీకి చెందిన సిబ్బంది లారీలు నిలుపుదల చేసి పన్నులు విధించి రశీదులు ఇస్తున్నారు. ఈ పన్ను నుంచి తప్పించుకునేందుకు సదరు వ్యక్తి ఏజన్సీ సిబ్బందికి కొంత మొత్తం అడ్డదారిలో సమర్పించి రాత్రి వేళ మట్టిని యధేచ్ఛగా తరలిస్తున్నారు. రాత్రి సమయాల్లో రెవెన్యూ, పోలీస్‌శాఖలు, రైతుల నుంచి ఎటువంటి ఇబ్బందులు ఉండవని తెలుసుకుని అర్ధరాత్రి తమ దందాను కొనసాగిస్తున్నారు. ఈ అవధానుల చెరువు మట్టిని ఇటు బట్టీల కోసం బాగుండటం వల్ల మంచి డిమాండ్ ఉంది. దీనిని ఆసరాగా తీసుకుని అక్రమ మార్గంలో మట్టిని రాత్రి సమయాల్లో తరలించుకుపోయి అక్కడ వ్యాపారులకు అధిక లాభార్జనకు అమ్ముతున్నారు. ఈ దందా గత రెండు నెలల నుంచి జరుగుతున్నా పట్టించుకునే నాధుడు లేకపోవడంతో రైతుల మండి పడుతున్నారు. ఈ అక్రమ మట్టి దందా వలన ఈ ఆక్రమణదారులు కోట్లాది రూపాయలు ప్రభుత్వ ఖజానాకు రావల్సిన ఆదాయాన్ని గండి కొడుతున్నారు. రాత్రి సమయంలో ప్రతిరోజు రోజుకు సుమారు 60 లారీల్లో మట్టిని శ్రీకాకుళం రూరల్ మండలాలకు, జలుమూరు మండలంకు ఇటుక బట్టీల నిమిత్తం ఈ మట్టిని తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. రాత్రి మయంలో ఈ మట్టి లారీలు శబ్దాల వల్ల పరిసర ప్రాంతాలలో నివశిస్తున్న ప్రజలకు కంటి మీద కునుకు లేకుండా పోయిందని ఆయా ప్రాంతాల ప్రజలు ఆరోపిస్తున్నారు. పగలు తరలిస్తే ఫర్వాలేదు కానీ రాత్రి సమయంలో ఈ మట్టి దందాలు ఏమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ప్రతి ఏడాది గత మూడు సంవత్సరాల నుంచి ఈ అవధానుల చెరువు నుంచి రాత్రుళ్లు మట్టిని తరలించుకుపోతున్నా అడిగే నాధుడే లేడని పలువురు ప్రజలు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా ఇలా చెరువు గర్భాలను రాత్రి సమయంలో కొల్లగొట్టడం వల్ల ప్రకృతి వైపరీత్యాలకు విఘాతం కలుగుతుందని పలువురు నిపుణులు సూచిస్తున్నప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడం దారుణమని ప్రజలు మండిపడుతున్నారు. అలాగే ఈ మట్టి డాన్లు ఆగడాల వల్ల డ్రైవర్లు నిర్లక్ష్యంగా నడపడం వల్ల పలు ప్రమాదాలు జరుగుతున్నాయని పరిసర ప్రాంత ప్రజలు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా ఈ లారీల్లో మట్టి తరలించేటప్పుడు ఎటువంటి నిబంధనలు పాటించకుండా వెళ్లడం వల్ల లారీల్లో మట్టి స్పీడ్‌గా వెళ్లడం వల్ల ఎటువంటి పరదాలు కప్పకపోడంతో వాహనదారుల కళ్లల్లో మట్టి పడిపోయి పలు ఇబ్బందులు పడుతున్నారు. అంతే కాకుండా ఈ మట్టి డాన్లు ఆగడాల వల్ల లారీల్లో మట్టి వెళ్లడం వల్ల పార్వతీశంపేట రోడ్డు, పాలవలస రోడ్లు పూర్తిగా గోతులమయంగా మారాయని పరిసర ప్రాంత ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ రోడ్లును ఆయా మట్టి తరలిస్తున్న కాంట్రాక్టర్లుతో చేయించాలని ప్రయాణీకులతో పాటు పరిసర ప్రాంత ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు. ఇక్కడ మట్టిని ఇతర మండలాలకు తరలించడంపై ఇక్కడ మండల ప్రజలు మండి పడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, అధికారులు, సరుబుజ్జిలి, ఆముదాలవలస మండలాల అధికారులు స్పందించి ఇక్కడ జరుగుతున్న మట్టి దందాను అరికట్టాలని పరిసర ప్రాంత ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## కష్టాల కడలిలో గంగపుత్రులు

### -రేపటి నుంచి చేపల వేట నిషేదం



సంతబొమ్మాళి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త

సంద్రమే వారి ఆస్తి, కలడి కెరటాలే వారి నేస్తాలు, గండాలు సుడిగుండాలలో నిత్యం పయనిస్తూ జీవనోపాధి కోసం వేట సాగిస్తున్న మత్స్యకారులు నేడు కష్టాల కడలిలో కొట్టుమిట్టాడుతున్నారు. జీవనోపాధి కోసం కడలిని నమ్ముకున్న మత్స్య కారులు ఎన్నో కల్లోలాలను ఎదుర్కొంటున్నారు. తుపానులతో సముద్రం అల్లకల్లోలంగా మారినా ఆటుపోట్లును ఎదుర్కొని చేపల వేట కొనసాగించారు. అటువంటి మత్స్యకారులు ఇప్పుడు సముద్రంలో వేటకు వెళ్లే పరిస్థితి లేదు. సముద్రంలో చేపల వేట సాగించే మత్స్యకారుల తెప్పలన్నీ ఒడ్డుకే పరిమితం అయ్యాయి. నేటితో తీరంలో విధించే చేపలవేట నిషేదం అమల్లోకి వచ్చింది. ఏప్రిల్ 15 నుంచి జూన్ 14 వరకు అంటే 61 రోజుల పాటు అన్ని చోట్ల వేట పూర్తిగా నిలిచిపోనుంది. సముద్రంలో చేపలవేట కొనసాగించి కుటుంబాలను నడిపించుకు వచ్చే ప్రతి మత్స్యకారులు ఈ 61 రోజులు ఇంటికే పరిమితం అవుతారు. తంపర, గడ్డ, చెరువులు, కెరటాలు, మొగలలో వేట చేసి ప్రతి మత్స్యకారులను ప్రభుత్వం ఆదుకోవాలని కేవలం మర పడవలు, సంప్రదాయ తెప్పల మీద వేట చేసిన వారికే ప్రభుత్వం ఆదుకోవాలని చూస్తే మిగతావారి పరిస్థితి ఎలా అంటూ తీవ్ర ఆందోళన చెందుతున్నారు. అలాగే కుట్టు పడవలో వేట చేసిన మత్స్యకారులలో ముగ్గురికే భృతి ఇస్తే మిగతా 40 మందికి ఎవరు తిండి పెడతారని ప్రశ్నిస్తున్నారు. మండలంలో భావనపాడు, లింగూడు, మరువాడ, మేఘవరం, లక్కివలస, జగన్నాధపురం, ఉమిలాడ, వడ్డితాండ్ర పంచాయతీలలో సుమారుగా 15వేల మంది మత్స్యకారులు ఉపాధి లేక ఇంటికే ఉండాల్సిన పరిస్థితి. మరోపక్క చేపలు గుడ్లు పెట్టి సంతతిని పెంచుకునే సమయం ఆసన్నం కావడంతో 61 రోజుల పాటు వేటపై నిషేదం విధించారు. వేట నిషేద సమయంలో మత్స్యకారులకు ప్రభుత్వం చెల్లించే సహాయం రేషన్ కార్డు ఉన్న ప్రతి మత్స్యకారుడుకు అందజేయాలని జిల్లా మత్స్యకార నాయకులు కోరుతున్నారు. చేపలు పిల్లలు పెట్టే సమయంలో వేట సాగిస్తే మత్స్య సంపద హరించుకుపోతుందన్న ఉద్దేశ్యంతో రెండు నెలల పాటు నిషేదం విధించింది ప్రభుత్వం. సముద్రంలో చేపలవేట నిషేదం అమల్లో ఉన్న కాలంలో ప్రతి మత్స్యకారులకు ఈ సాయం అందే విధంగా చర్యలు చేపట్టాలని మత్స్యకారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## ఎమ్మెల్యే కూనకు ఘన స్వాగతం

ఆముదాలవలస, ఏప్రిల్ 13 ప్రభాతవార్త



ఎమ్మెల్యే, పీయూసీ చైర్మన్ కూన రవికుమార్‌కు విశాఖపట్నం ఎయిర్‌పోర్టులో ఆముదాలవలసకు చెందిన పలువురు టీడీపీ నాయకులు, జనసైనికులు ఘన స్వాగతం పలికారు. ఆదివారం ఎమ్మెల్యే రవికుమార్ అమెరికా పర్యటన ముగించుకుని ఎయిర్‌పోర్ట్‌కి రాగానే తెలుగుదేశం నాయకులు భారీ ఎత్తున ఘన స్వాగతం పలికారు. రాష్ట్ర కాలింగ కార్పోరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, నారాయణపురం నీటి సంఘ అధ్యక్షులు సనపల ఢిల్లేశ్వరరావు, మండల పార్టీ నాయకుడు నూకరాజు, శ్రీధర్మశాస్త్ర స్టోన్ క్రషర్ మేనేజింగ్ డైరెక్టర్ బాగది రామినాయుడు, జనసేన మండల పార్టీ నాయకులు వీరగొట్టపు బాలమురళి, విశాఖపట్నంకు చెందిన ప్రముఖ బిల్డర్ రోణంకి నారాయణరావు, తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా మట్టల పండుగ

*వీరఘట్టం, ఏప్రిల్ 13 ప్రభాతవార్త*



స్థానిక తెలుగు బాపిస్ట్ చర్చి ఆధ్వర్యంలో ఆదివారం మట్టల పండుగను ఘనంగా జరుపుకున్నారు. స్థానిక చర్చి నుంచి ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు ప్రార్ధనలు నిర్వహిస్తూ అందరూ కలిసికట్టుగా తరలి వెళ్లారు. దావీదు కుమారునికి జయం (హోసన్నా రక్షించు) అంటూ నినాదాలు చేసుకుంటూ భక్తి భావాలతో ముందుకు సాగారు. చర్చి ఫాదర్ శంకర్, చర్చి అధ్యక్షులు కళింగ ప్రేమ భూషణరావు కార్యవర్గం ఆధ్వర్యంలో కన్నుల పండుగగా నిర్వహించారు. దీంతో రహదారులన్నీ క్రైస్తవ భక్తులతో కిటకిటలాడాయి. ఆ ప్రాంతమంతా భక్తి భావాలతో మారుమ్రోగింది.

# ముఖ సౌందర్యాన్ని ఇనుమడింపచేసే పసుపు

ముఖ సౌందర్యాన్ని ఇనుమడింపజేయడంలో పసుపుది కీలక పాత్ర. అందుకే ఫేస్‌ప్యాక్, స్క్రబ్.. వంటివి తయారుచేసే క్రమంలో దీన్ని విరివిగా వాడుతుంటాం. ఇందులోని సుగుణాలు, ఔషధ గుణాలు పలు చర్మ సంబంధిత సమస్యల్ని దూరం చేసి మోముకు మెరుపును అందిస్తాయి. అయితే దీన్ని వాడే క్రమంలో మనం చేసేకొన్ని పొరపాట్లు చర్మ అందాన్ని, ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయంటున్నారు సౌందర్య నిపుణులు. మరి, ఇంతకీ అవేంటో తెలుసుకొని సరిదిద్దుకుందాం రండి.



పసుపు రోజ్‌వాటర్, పాలు, నీళ్లు.. వంటి పదార్థాల్లో కలుపుకొని ముఖానికి పూతలు వేసుకోవడం మనకు అలవాటే? అయితే ఈ క్రమంలో కొంతమంది ఎక్కువ మెరుపు రావాలన్న ఉద్దేశంతో నిర్ణీత సమయం కంటే ఎక్కువ సేపు ఆ ప్యాక్ తొలగించకుండా అలానే ఉండిపోతారు. నిజానికి పసుపు కలిపిన ఫేస్‌ప్యాకన/ స్క్రబ్ ఏదైనా సరే. 20 నిమిషాలకు మించి ఉంచుకోవదనదని చెబుతున్నారు నిపుణులు. ఒకవేళ అంతకంటే ఎక్కువ సమయం పాటు శుభ్రం చేసుకోకుండా ఉండిపోతే.. ముఖంపై పసుపు రంగు మాదిరి మచ్చలు ఏర్పడడంతో పాటు మొటిమలు కూడా వచ్చే ప్రమాదం ఉందట.

**సబ్బు వాడద్దు !** .... సాధారణంగా ముఖం కడుక్కోవాలనుకున్నప్పుడు సబ్బు ఉపయోగించడం మనకు అలవాటే! ఫేస్‌ప్యాక్/స్క్రబ్ వేసుకున్నా. తొలగించుకునే క్రమంలో సబ్బుతో రుద్దుకొని మరీ శుభ్రం చేసుకుంటాం. అయితే పసుపుతో వేసుకున్న ఫేస్‌ప్యాక్/స్క్రబ్.. వంటివి తొలగించుకునే క్రమంలో సబ్బు వాడద్దంటున్నారు నిపుణులు. అయితే మూడు నాలుగ్గంటల తర్వాత మాత్రం గాఢత తక్కువగా ఉండే ఫేస్‌వాష్‌తో ముఖాన్ని శుభ్రం చేసుకోమంటున్నారు. ఈ విషయంలో మీకేమైనా సందేహాలుంటే నిపుణుల సలహాలు తీసుకోవచ్చు. అలాగే ముఖం కడుక్కున్నాక మాయిశ్చరైజర్ రాసుకోవడం మర్చిపోకండి.

**ఈ విషయంలో జాగ్రత్త!...** కళ్ల కింద నల్లటి వలయాలు,క్యారీ బ్యాగుల్ని దూరం చేసుకోవడానికి..కంటి అలసటను తగ్గించడానికి కొంతమంది కొన్ని ఐ ప్యాక్స్ వేసుకుంటారు. అయితే ఇలాంటి వాటిలో పసుపు వాడకపోవడమే మంచిదం టున్నారు నిపుణులు. వీటితో పాటు పసుపు ఉపయోగించి తయారు చేసి ఫేస్‌ప్యాక్స్ ముఖంపై సమానంగా పరచుకునేలా వేసుకోవడం, పూర్తి తొలగి పోయేలా శుభ్రం చేసుకోవడమూ ముఖ్యమే! అలాగే ఈ క్రమంలో వేడినీటి కంటే చల్లటి/ గది ఉష్ణోగ్రత వద్ద నీటినే వాడమంటున్నారు. నిపుణులు.

## అదుపు లేని మనసు!

మానవుని మనసు ఎప్పుడూ నిలకడగా ఉండదు. పరి పరి విధాలుగా పరి భ్రమిస్తూ ఉంటుంది. మనసు లయ తప్పినప్పుడు ఎన్నో అరాచకాలు జరిగిపోతుంటాయి. దీనికి కారణం ఎవరూ అని ప్రశ్నించు కుంటే మనసే అనే సమాధానం వస్తుంది. అందుకే మనసును అదుపులో ఉంచు కోవాలి. ప్రఖ్యాత ఇటలీ తత్వ వేత్త మాకీయవెల్లి మానవుని మనసు ఊసరవెల్లి లాంటిదని అభివర్ణించాడు. రంగులు మార్చే ఊసర వెల్లికి మానవునికి దగ్గర సంబంధం ఉందని చెప్పడం గమనార్హం. ఊసర వెల్లి తనకు హాని జరుగుతుందని భయంతో రంగులు మారిస్తే మానవుడు అలా కాకుండ ఇచ్చిన మాట మీద నిలబడక ఏవో సాకులు చెప్పే వాళ్ళు కోకొల్లలు. మరియు సాయం సంధ్యా సమయంలో ఆకాశం వైపు చూసి బారులుగా వెళుతున్న పక్షుల ను చూసి నేను కూడా పక్షి మాదిరి రూపాంతరం చెందితే బాగుండు అనుకుని ఇంతలో మనసు మారి వేగంగా పొదలలోకి వెళుతున్న జింక పిల్లలా మారిపోతే బాగుండును అనుకుంటాడు. ఆ జింక పై ఏదైనా క్రూరమృగం దాడి చెస్తే అమ్మో అనుకుని మనసును అదుపులో ఉంచుకుంటాడు. అంతవరకు బాగానే ఉన్నా క్రూర మృగంను చూసి నప్పుడు మనిషి మనసు మేల్కొంటుంది. అప్పుడే దైవం గుర్తు వచ్చి తనకు తెలియకుండా వేడుకుంటాడు. మనసు ఆ విధంగా మారుతున్నది తద్వారా ఆధ్యాత్మికతకు లోనైభగవంతుని దర్శిస్తాడు. అదే క్రమంగా అలవడి రోజు దైవ చింతనలో గడుపుతాడు. వ్యక్తికి చంచల మనసుకు అంత తేడా ఉంది. చంచల మనసును



అదుపులో పెట్టుకోకపోతే కొన్ని నేరాలు కూడా జరిగి పోతుంటాయి. అందుకే మనసు ఎప్పుడూ నిబ్బరంగా ఉంచు

## పనులను సమన్వయం చేసుకోవాలి

ఇటు ఇంటి పనైనా, అటు ఆఫీస్ వర్క్ అయినా సమయానికి పూర్తి కావాలంటే ముందుగా ప్రాథమ్యాలను నిర్ణయించుకోవడం ముఖ్యమన్నది తెలిసిందే. ఇందుకోసం ఆ రోజు చేయాల్సిన పనులేంటి? వాటిలో అత్యంత ప్రాధాన్యమున్నవేంటి? ఇలా ఓ జాబితా తయారుచేసుకోవాలి. ఈ సూత్రం ఆఫీస్ పనులకే కాదు..

ఇంటి పనులకూ వర్తిస్తుంది.

విరామం కావాల్సిందే..! నిరంత రాయంగా పని చేసినా తీవ్ర ఒత్తడి ఎదురవుతుంది. తద్వారా ఆపై అటు ఆఫీస్ పని, ఇటు ఇంటి పనిపై దృష్టి పెట్టలేరు. ఫలితంగా దాని ప్రభావం చివరికి వర్క్-లైఫ్ బ్యాలన్స్ పైనే పడుతుంది. కాబట్టి ఏ పనైనా,

ఎంత బిజీగా ఉన్నా నిర్ణీత వ్యవధుల్లో కొద్దిసేపు విరామం తీసుకోవడం మంచిది. దానివల్ల మనసు తిరిగి ఉత్తేజితమవుతుంది. అలాగని కాఫీ/టీలు తెగ తాగేయడం వల్ల ఆరోగ్యానికే నష్టం. కాబట్టి ఈ క్రమంలో పని ప్రదేశాన్ని వదిలికాసేపు నడవడం, మీకు నచ్చిన వారితో ఫోన్లో మాట్లాడడం, ఉన్న చోటే మెడిటేషన్ చేయడం ఆహ్లాదకరంగా ఉంటే మొక్కలు లేదా బొమ్మల్ని చూడడం..వంటివి చేయచ్చు. ఎంతైనా..మనకుకు ఒత్తిడిగా అనిపించినప్పుడు నచ్చిన పని చేస్తే ఆ ఆనందమే వేరుకదా!

ఇలా ఎప్పటికప్పుడు మనసును ప్రశాంతపరచుకుంటే చాలు..

ఏ పనైనా చకచకా పూర్తి చేసేసుకోవచ్చు.

ఆరోగ్యంతో.. ఇటు ఇంటి పని చేయాలంటే శరీరం సహకరించాలి. అటు ఆఫీస్ పనులు పూర్తి చేయాలంటే మనసు ప్రశాంతంగా ఉండాలి. ఈ రెండూ సాధ్యం కావాలంటే ముందు మనం ఆరోగ్యంగా ఉండడం ముఖ్యం. ఇందుకోసం తీసుకునే ఆహారం, చేసే వర్కవుట్స్ కీలకమని చెప్పచ్చు. చాలామంది మహిళలు బిజీ బిజీ అంటూ తమ కోసం కాస్త సమయమైనా కేటాయించుకోలేరు. ఆహారం విషయంలోనూ శ్రద్ధ వహించరు. వేళకు భోజనం చేయరు. తద్వారా ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుంది. కాబట్టి ఎంత బిజీగా ఉన్నా సమయానికి భోజనం చేయడం ముఖ్యం అలాగే రోజూ ఓ అరగంట పాటు వ్యాయామం, ధాన్యం.. వంటివి చేస్తే మనసుకూ ఉల్లాసంగా ఉంటుంది. ఇక కుటుంబంతో కలిసి చేస్తే వారితో మరింత సమయం గడిపిన వారవుతారు. ఇలా సంపూర్ణ ఆరోగ్యం సొంతమైతే వర్క్-లైఫ్ బ్యాలన్స్ చేయడం పెద్ద కష్టమనిపించదు. కావాలంటే ట్రై చేసి చూడండి.

## ఫ్రిజ్‌లో పెట్టే వస్తువుల పట్ల జాగ్రత్త!

చాలా వరకూ స్కిన్ కేర్ ఉత్పత్తులపై ఎండ తగలని, చల్లగా ఉండే ప్రదేశాల్లో ఉంచమనే ఉంటుంది. చర్మానికి చల్లగా వేసే ప్యాక్‌లు ఎంత హాయిగా అనిపిస్తాయో! అలాంటప్పుడు వీటినీ ఫ్రిజ్‌లో పెట్టి వాడుకుంటే..? ఆహార పదార్థాలు త్వరగా పాడవకుండా ఫ్రిజ్‌లో పెడతాం కదా! అది స్కిన్ కేర్ ఉత్పత్తులకూ వర్తిస్తుంది. సహజ, సేంద్రియ ఉత్పత్తుల్లో నిల్వ కారకాలు వాడరు. దీంతో త్వరగా పాడయ్యే అవకాశమెక్కువ. ఇలాంటప్పుడు వాటిని ఫ్రిజ్‌లో పెడితే త్వరగా పాడవ్వవు. కళ్లు ఉబ్బ డం, మంట పుట్టడం లాంటివి జరిగితే చల్లని నీటిలో తడిపి, పిండేసిన వస్త్రాన్ని కళ్లపై ఉంచుతాం. కీర, బంగాళదుంప ముక్కల్ని చల్లగా ఉంచినా త్వరగా ప్రయోజన ఉంటుంది గమనించారా? ముఖం మంటగా ఉంచినప్పుడు, ఏవైనా అలర్జీలు వచ్చినా చల్లగా ఏదైనా ఉంచితే ఎంత హాయిగా ఉంటుంది? అన్నీ ప్రయోజనాలే. ఇంకెందుకు ఆలస్యం.. క్రీములన్నీ ఫ్రిజ్‌లో పెట్టేద్దాం అంటారా? ఆగండాగండి..చల్లదనం చర్మానికి మంచిదే!కానీ అన్నింటికీ ఒకే మంత్రం అంటేఎలా? ఐ క్రీములు అలసిన కళ్లను సేదతీరుస్తాయి. ఉబ్బు,గీతలు వంటివీ తగ్గస్తాయి. వీటిని పెడితే ప్రయోజనమే. జెల్ ఆధారిత, షీట్ మాస్క్‌లుకూడా చల్లగా ఉన్నప్పుడు మరింత ప్రయోజ నాన్ని అందిస్తాయి. పైగా చర్మానికి తాజా లుక్‌ని ఇస్తాయి. వీటినీ పెట్టొచ్చు. ఇక సీరమ్‌లు.. ముఖ్యంగా విటమిన్ సి ఉన్నవి ఆక్సిడేషన్‌కి గురయ్యే అవకాశమెక్కువ.

## టొమాటో పొడి

కొన్నిసార్లు టొమాటోలు ఎక్కువ ధర ఉంటాయి. అంతధర పెట్టి కొనాలంటే కష్టంగానే అనిపిస్తుంది. అలాంటప్పుడు కొన్ని మాత్రమే కొని వాటిని జాగ్రత్తగా వాడుతుంటాము. అటువంటి సందర్భాలలో టమాటా రుచిని పొందాలంటే వాటిని పొడి చేసుకుని నిలువ పెట్టుకుని రసం, చారు, కూరల్లో వాడుకుంటే టమాటో రుచి పొందవచ్చు. అది ఎలాగో చూద్దామా! మరీ పచ్చివి,మిగుల పండినవి కాకుండా దోర టమాటోలను తీసుకోవాలి. వాటిని కడిగి, తడి లేకుండా తుడిచి సన్నటి ముక్కలుగా తరగాలి. పళ్లెంలో శుభ్రమైన వస్త్రం పరిచి దాని మీద టొమాటో ముక్కలను పరవాలి. రాత్రికి ఫ్యాన్ కింద, పగలు ఎండలో ఇలా మూడు రోజులపాటు ఎండబెట్టాలి. బాగా ఎండిపోయాక మెత్తడి పొడి చేసి గాలి చొరబడని సీసాలో భద్రం చేసుకోవాలి. ఇక ఈ పొడిని రసం, చారు, కూర ఎందులోనైనా వేసుకోవచ్చు. ఈసారి టొమాటోలు ఎక్కువగా ఉన్నప్పుడు పాడైపోతాయనే బెంగ లేకుండా ఇలా చేసి చూడండి.



## సి- విటమిన్ పుష్కలంగా ఉండే పండ్లు

శరీరానికి సి-విటమిన్ ఎంతో అవసరం. కణాల అభివృద్ధికి ఎంతో ఉపయోగపడుతుంది. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ముఖ్యంగా తెల్ల రక్తకణాల సంఖ్యను పెంచి.. వ్యాధి నిరోధక శక్తిని పెంపొందించే గుణం సి-విటమిన్‌కు ఉంది. ఇంతకీ ఏయే పండ్లలో సి-విటమిన్ ఎక్కువ దొరుకుతుందో తెల్సుకుందాం. వందగ్రాముల నారింజలో 53 మిల్లీ గ్రాముల సి-విటమిన్ ఉంటుంది. గుప్పెడు నల్లద్రాక్ష తింటే 181 మి.గ్రా సి.విటమిన్ లభ్యమవుతుంది. అంటే నారింజ పండ్లకంటే మూడు రెట్లు ఎక్కువ. కివి పండ్లలో మినరల్స్, ఫైబర్ కంటెంట్ ఎక్కువ. వంద గ్రాముల కివి పండ్లలో 93 మి.గ్రా. విటమిన్-సి దొరుకుతుంది. స్ట్రాబెర్రీస్‌లో అధికంగా ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్స్ ఉంటాయి. కనీసం వందగ్రాముల స్ట్రాబెర్రీలను తింటే 58 గ్రామలు సి- విటమిన్ శరీరానికి అందుతుంది. బరువు తగ్గటానికి, జీర్ణక్రియ ఆరోగ్యానికి ఎంతో ఉపయోగపడే బొప్పాయి.

# తెలుగు రాష్ట్రాలతో సహా 21రాష్ట్రాల్లో వందశాతం పూర్తయిన రైల్వే విద్యుద్దీకరణ

## 2026నాటికి దేశవ్యాప్తంగా వందశాతం పూర్తి

**గుంతకల్లు రైల్వే,ఏప్రిల్ 13,ప్రభాతవార్త:** ఓ పక్క భారత స్వాతంత్ర్య మహాసంగ్రామం ఉధృతంగా సాగుతున్న సమయం. మరోపక్క నాటిపాలకులు తమ స్వప్రయోజనాల కోసమో లేక అభివృద్ధి కోసమో వేసిన బాటలు నేటి తరానికి మార్గదర్శకంగా మారాయి. తొలినాళ్లలో స్టీమ్ ఇంజన్లతో ప్రారంభమైన రైల్వే శకం,క్రమేణా డీజిల్ ఇంజన్లుగా కొనసాగుతూ ప్రస్తుతం విద్యుత్ రైలు ఇంజన్‌ల ప్రస్థానం నడుస్తోంది.

**విద్యుత్ రైలు ఇంజన్‌లకు విద్యుత్ సరఫరా ఎలా అవుతుంది:** ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన విద్యుత్ శాఖల పవర్ గ్రిడ్‌ల నుంచి ఉత్పత్తి అయ్యే 220కేవీ విద్యుత్‌ను రైల్వే శాఖ కొనుగోలు చేసి 132కెవి విద్యుత్‌ను రైల్వే సబ్‌స్టేషన్‌లకు దిగుమతి చేసుకుని ట్రాన్స్‌ఫర్‌ల ద్వారా 25కెవి స్టెప్ డౌన్‌లోడ్‌తో ఓవర్ హెడ్ ఎక్విప్‌మెంట్(ఓహెచ్ఇ)కు రైలు మార్గానికి ఇరువైపులా అవసరం మేరకు 25-30కి.మీలు చొప్పున విద్యుత్ రైలు ఇంజన్‌ల ద్వారా వినియోగిం చుకుంటారు.

**విద్యుత్ రైలు ఇంజన్లు వాటి రకాలు:** విద్యుత్ రైలు ఇంజన్లు ముఖ్యంగా బ్రాడ్ గేజ్ రైలు మార్గంలో వినియోగిస్తారు. వీటిని ట్రాక్షన్ డిసిగా వ్యవహరిస్తారు. వీటిలో గూడ్స్ రైలు సర్వీసులను వినియోగించే ఇంజన్‌లకు డబ్ల్యూడిజిగాను, పాసింజర్ రైలు సర్వీసులకు ఉపయోగించే ఇంజన్‌లకు డబ్ల్యూడిపిగాను,షంటింగ్ నిర్వహణ నిమిత్తం ఉపయోగించే ఇంజిన్‌లకు డబ్ల్యూడిఎస్‌గాను, గూడ్స్,పాసింజర్ రైలు సర్వీసులకు ఉపయోగించే సర్వీసులకు డబ్ల్యూడిఎం(మిక్స్‌డ్)గా పరిగణిస్తారు. వందేళ్ల క్రితం బొంబాయి వీటీ-మద్రాసు ప్రధాన రైలు మార్గంలో ప్రారంభించిన విద్యుత్ రైలు మార్గంలో స్వాతంత్రానికి పూర్వం 1925-47మధ్య 388రూట్ కి.మీలను(ఆర్‌కెఎం) విద్యుధీకరించగా, నేడు ఆంధ్రప్రదేశ్,తెలంగాణ రాష్ట్రాలలో రైల్వే విద్యుదీకరణ, వందశాతం మైలురాయికి చేరుకుంది. వందేళ్ల విద్యుత్ రైలు మార్గం ప్రస్థానంలో రాయలసీమలో అంచెలంచెలుగా పూర్తి అయిన రైల్వే విద్యుదీకరణ వివరాలు ఇలా ఉన్నాయి. 1948-2014 మధ్య 21,413కి.మీలను విద్యుదీకరించగా 2014-19ఐదేళ్లలో 13,647ఆర్‌కేఎంలు 2019-24ఐదేళ్లలో 27,968ఆర్‌కెఎంలను విద్యుదీకరించడం ద్వారా ఈ ఏడాది మార్చి 1నాటికి 64,982ఆర్‌కెఎంలను విద్యుదీకరించారు.

**రాష్ట్రాలవారిగా వందశాతం విద్యుదీకరణ పూర్తి అయిన వివరాలు :** ఆంధ్రప్రదేశ్‌లో 3,841కి.మీ,తెలంగాణలో 1,940కి.మీ, బీహార్-3,855 కి.మీ,చండీఘడ్-16కి.మీ, చత్తీస్‌ఘడ్-1,296 కి.మీ, ఢిల్లీ-183కి.మీ, హర్యానా-1,780కి.మీ,హిమాచల్ ప్రదేశ్-67కి.మీ,జమ్మూకాశ్మీర్-413కి.మీ,జార్ఖండ్-2,577కి.మీ,కేరళ-1,046కి.మీ, మధ్యప్రదేశ్-4,970కి.మీ, మహారాష్ట్ర-5,815 కి.మీ, మేఘాలయ-9కి.మీ, నాగాలాండ్-11కి.మీ, ఒరిస్సా-2,918కి.మీ,పాండిచ్చేరి-21కి.మీ,పంజాబ్-2,288కి.మీ, ఉత్తరప్రదేశ్-8,546కి.మీ,ఉత్తరఖండ్-347కి.మీ,త్రిపుర-271కి.మీలను పూర్తిస్థాయిలో విద్యుదీకరణ వందశాతం మైలు రాయిని అధిగమించింది. అలాగే పశ్చిమ బెంగాల్‌లో 98.64శాతం, రాజస్థాన్- 97.38శాతం, గుజరాత్-97.19శాతం, కర్ణాటక- 96.49శాతం, తమిళనాడు- 93.87శాతం,గోవా-88.17శాతం, అస్సాం-66.27శాతం చొప్పున రైలు మార్గాన్ని విద్యుదీక రించారు. అరుణాచల్ ప్రదేశ్‌లో 12కి.మీ, మణిపూర్-13కి.మీ,మిజోరంలో 2కి.మీల మేర పూర్తి చేయాల్సి ఉంది. వెరసి మొత్తంగా 66,546బ్రాడ్‌గేజ్ రూట్ కిలోమీటర్లకు గాను ఫిబ్రవరి 28వరకు మొత్తంగా 64,982కి.మీ లను(97.64శాతం) విద్యుదీకరించగా



మిగిలిన 1,564కి.మీల రైలు మార్గాన్ని 2026నాటికి దేశవ్యాప్తంగా వందశాతం విద్యుదీకరించనున్నట్లు రైల్వే బోర్డు అధికార వర్గాలు తెలిపాయి.

**రాయలసీమలో రైల్వే విద్యుదీకరణ ప్రస్థానం :** రాయలసీమలో ప్రప్రధమంగా గూడూరు- రేణిగుంట-తిరుపతి(సింగల్ లైన్‌ను) 1984 నవంబరు 11న రేణిగుంట-నందలూరు సింగల్ లైన్ రైలు మార్గాన్ని 2004సెప్టెంబరు 11న, గూడూరు-రేణిగుంట-తిరుపతి డబుల్‌లైన్ మార్గాన్ని 2004డిసెంబరు 15న విద్యుదీక రించారు. తిరుపతి-కాట్పాడి సింగిల్ లైన్‌ను 2007డిసెంబరు 8న, రేణిగుంట-నందలూరు డబుల్ లైన్‌ను 2008జూలై 30న, నందలూరు-కమలాపురం డబ్లింగ్ రైలు మార్గాలను 2010 డిసెంబరు 29న, కమలాపురం-ముద్దనూరు డబ్లింగ్ రైలు మార్గాన్ని 2011డిసెంబరు 31న,ముద్దనూరు-తాడిపత్రి డబ్లింగ్ రైలు మార్గాన్ని 2013 మార్చి 31న, తాడిపత్రి-వేములపాడు డబుల్ లైన్ రైలు మార్గాన్ని 2013జూన్ 30న, వేములపాడు-జక్కలచెరువు డబుల్ లైన్ రైలు మార్గాన్ని 2013 సెప్టెంబరు 8న, జక్కల చెరువు-గుత్తి డబుల్ లైన్ రైలు మార్గాన్ని 2013 నవంబర్ 7న, గుత్తి-గుంతకల్లు డబుల్ లైన్ మార్గాన్ని 2013 డిసెంబరు 5న విద్యుదీకరించారు. గుత్తి-ధర్మవరం సింగిల్ లైన్ రైలు మార్గాన్ని 2015మే 28న, గుంతకల్లు-నంచర్ల డబుల్ లైన్ మార్గాన్ని 2014 ఏప్రిల్ 5న,వాడి-చిక్‌సాగూర్ డబుల్ లైన్ రైలు మార్గాన్ని 2016సెప్టెంబరు 11న, నంచర్ల-ఆదోని డబుల్ లైన్ రైలు మార్గాన్ని 2017 ఫిబ్రవరి 2న,చిక్‌సాగూర్-రాయచూర్ డబుల్ లైన్ మార్గాన్ని 2017 మార్చి 4న,ఆదోని- మంత్రాలయం-రాయచూర్ యార్డ్ డబుల్ లైన్ రైలు మార్గాన్ని 2017 మార్చి 14/15వ తేదీల్లో, రాయచూరు-మంత్రాలయం డబుల్ లైన్ రైలు మార్గాన్ని 2017 ఏప్రిల్ 27న, గుంతకల్లు-డోన్,గుత్తి-పెండేకల్లు సింగిల్ లైన్ రైలు మార్గాలను 2017 జూన్ 24న, డోన్-పాణ్యం సింగిల్ లైన్ రైలు మార్గాన్ని 2017నవంబరు 27న,గుంతకల్లు- గూళ్యపాలెం, ఖాదర్‌పేట్-కల్లూరు సింగిల్ లైన్, గూళ్యపాలెం-ఖాదర్‌పేట్ డబుల్ లైన్ రైలు మార్గాలను 2018నవంబరు 13న, గుంతకల్లు-బళ్లారి డబుల్ లైన్ రైలు మార్గాన్ని 2019 ఫిబ్రవరి 9న, గార్లదిన్నె-కల్లూరు రెండో రైలు మార్గాన్ని 2019 సెప్టెంబరు 25న, గుంతకల్లు-గూళ్యపాలెం(ఎగువ),ఖాదర్‌పేట్- కల్లూరు(అప్‌అండ్ డౌన్), గుంతకల్లు బైపాస్ లైన్ రైలు మార్గాలను 2020 జనవరి 22న,డోన్-పెండేకల్లు రెండో రైలు మార్గాన్ని 2020మార్చి 9న,చిగిచెర్ల-జంగాలపల్లి రెండో రైలు మార్గాన్ని 2020జూన్ 22న,గుత్తి యార్డ్ ఆధునీకరణ పనులు,సిఅండ్‌డబ్ల్యు ప్రత్యా మ్నాయ రైలు మార్గాన్ని 2020జూలై 14న,తాటిచెర్ల-గార్లదిన్నె రైలు మార్గాన్ని 2020నవంబరు 6న, తిరుచానూరు,బొమ్మ సముద్రం రైల్వే స్టేషన్లను అప్ గ్రేడ్ స్టేషన్‌కు రైలు మార్గాన్ని 2020డిసెంబరు 26,31తేదీల్లో, ఎద్దులదొడ్డి-పెండేకల్లు రైలు మార్గాన్ని 2021 జనవరి 8న,నక్కనదొడ్డి యార్డ్ ఆధునీకరణ,ఐఓసి సైడింగ్ రైలు మార్గాలను 2021 జనవరి 30న, ధర్మవరం-కదిరి రైలు మార్గాన్ని 2021మార్చి 14న,చంద్రగిరి రైల్వేస్టేషన్‌లో అదనపు లూప్ లైన్ పనులను 2021మార్చి 26న, తిరుపతి యార్డ్ ఆధునీకరణ పనులను 2021ఏప్రిల్ 8న, విద్యుత్ లోకో షెడ్డులో పిట్/వీల్ లేథ్ పనులను 2021జూన్ 28న, గుత్తి-కల్లూరు రెండో రైలు మార్గం పనులను 2021అక్టోబరు 5న,రాయచూరు లోని యర్మరాస్ థర్మల్ పవర్ స్టేషన్ సైడింగ్ లైన్ రైలు మార్గాన్ని 2021డిసెంబర్ 24న, ప్రసన్నా యపల్లియార్డ్ పనులను 2022 ఫిబ్రవరి 1న, ఎద్దులదొడ్డి-మద్దికెర రైలు మార్గం పనులను 2022 ఫిబ్రవరి 22న, పాకాల-కలికిరి, కదిరి- తుమ్మనంగుట్ట రైలు మార్గాలను 2022మార్చి 16న,ఎర్రగుంట్ల- నంద్యాల రైలు మార్గాన్ని 2022మార్చి 29న, తుమ్మనంగుట్ట- తకలికిరి రైలు మార్గాన్ని 2022 ఆగస్టు 8న, తాటిచెర్ల-జంగాలపల్లి రైలు మార్గాన్ని 2022 ఆగస్టు 18,గుత్తి బైపాస్ రైల్వే లైన్‌ను 2022 నవంబర్ 28న, కృష్ణా యార్డ్ ఆధునీకరణపనులకు 2023 ఫిబ్రవరి 6న, ధర్మవరం- చిగిచెర్ల రెండో లైన్‌ను 2023 ఫిబ్రవరి 22న, తిమ్మనచెర్ల ఎఫ్‌సిఐ సైడింగ్ రైలుమార్గాన్ని 2023మార్చి 16న, బేతంచర్ల-మల్కాపురం రెండో రైలు మార్గాన్ని 2023మార్చి 26న, దాల్మియా సైడింగ్ రైలు మార్గాన్ని 2023 మార్చి 29న, గుంతకల్లు-మద్దికెర రైలు మార్గాన్ని 2023 జూలై 25న, మల్లప్ప గేట్ రోడ్ 1,4లూప్ లైన్లను 2023 ఆగస్టు 8,11తేదీల్లో, గుంతకల్లు యార్డులో స్లిప్ కోచింగ్ సైడింగ్ రైలు మార్గాన్ని 2023 అక్టోబరు 11న, మల్కాపురం-డోన్ రెండో రైలు మార్గాన్ని 2023 నవంబరు 21న, బేతంచెర్ల-బుగ్గానపల్లి రెండో రైలు మార్గాన్ని 2024మార్చి 31న,బుగ్గానపల్లి-పాణ్యం రెండోరైలు మార్గాన్ని 2024డిసెంబరు 25న, తిరుపతి సిఆర్ఎస్ఎస్ రైలు మార్గాన్ని 2025జనవరి 6న విద్యుదీకరించారు. వీటితో పాటు మరికొన్ని చోట్ల సైడింగ్ రైలు మార్గాలను ప్రైవేటు భాగస్వామ్యంతో విద్యుదీకరించారు. మొత్తంగా చూస్తే రాయలసీమలో సింగల్ లైన్ రైలు మార్గాన్ని సైతం వందశాతం విద్యుదీకరించారు. వీటితో పాటు విద్యుత్ రైలు ఇంజన్‌లకు మరమత్తులు నిర్వహించేందుకు ట్రిప్ షెడ్డు,విద్యుత్ లోకో షెడ్డులు, అందుబాటులను గుంతకల్లులో ఏర్పాటు చేశారు.

# విశాఖ-బెంగళూరు మధ్య వేసవి ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే,ఏప్రిల్ 13,ప్రభాతవార్త:** ప్రస్తుత వేసవి సీజన్‌లో ప్రయాణికుల రద్దీని ఉంచుకుని రైల్వే శాఖ విశాఖపట్నం-బెంగళూరు-విశాఖపట్నంల మధ్య ఆదివారం నుంచి మరికొన్ని వేసవి ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. విశాఖపట్నం నుంచి బెంగళూరు వెళ్లే నెంబర్ 08581ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల13నుంచి మే 25వరకు ప్రతి ఆదివారం మధ్యాహ్నం 3.20గంటలకు విశాఖనుంచి బయలుదేరి, సోమవారం మధ్యాహ్నం ఉదయం 12.45గంటలకు బెంగళూరు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో బెంగళూరు నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 08582ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 14నుంచి 26వరకు ప్రతి సోమవారం మధ్యాహ్నం 3.50గంటలకు బెంగళూరు నుంచి బయలుదేరి మంగళవారం మధ్యాహ్నం 1.30గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. మార్గ మధ్యంలో ఈ రైళ్లు దువ్వాడ, అనకాపల్లి,యలమంచిలి,సామర్లకోట,రాజమండ్రి, ఏలూరు,విజయవాడ, ఒంగోలు, నెల్లూరు, గూడూరు,రేణిగుంట,జోలార్‌పేట్,కుప్పం,బంగారుపేట్, క్రిష్ణరాజాపురం స్టేషన్లలో నిలుస్తాయి.



వెస్టన్ లవ్ అనే సినిమాకు క్లాప్ కొడుతున్న మంత్రి కందుల దుర్గేష్

# ఎపిలో చలన చిత్ర పరిశ్రమ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం చర్యలు

## త్వరలోనే కొత్త ఫిల్మ్ పాలసీ: మంత్రి కందుల దుర్గేష్

**విజయవాడ,ఏప్రిల్13,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ప్రత్యేకంగా చలనచిత్ర నిర్మాణాభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని నూతన ఫిల్మ్‌పాలసీని తీసుకు వస్తున్నామని రాష్ట్ర సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేసారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు ఆంధ్రప్రదేశ్‌లో చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధి చెందేందుకు అవసరమైన అన్ని ప్రోత్సాహకాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నారని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఆదివారం విజయవాడ బెంజ్ సర్కిల్ సమీపంలోని శ్రీ శేష సాయి కళ్యాణ వేదికలో వారాహి ఆర్ట్స్ అండ్ శక్తి క్రియేషన్స్ రూపొందించిన వెస్టన్ లవ్ అనే సినిమా పూజ ముహూర్త మహోత్సవానికి తొలి క్లాప్ కొట్టారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి కందులదుర్గేష్ మాట్లాడుతూ సినిమా షూటింగ్‌లకు ఆంధ్రప్రదేశ్ అనువైన ప్రాంతమని పేర్కొన్నారు. ఏపీలో చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధి జరగాలన్నారు. రాష్ట్రంలో స్టూడియోలు ఉన్నప్పటికీ వినియోగంలో లేవని తెలిపారు. రాష్ట్రంలో భారీగా షూటింగ్ లు జరుగుతున్నప్పటికీ మౌలిక సదుపాయాల కొరత ఉందన్నారు. హైదరాబాద్ తరహా స్టూడియోలు, రికార్డింగ్ థియేటర్లు, రీరికార్డింగ్ థియేటర్లు తదితర మౌలిక సదుపాయాలు రాష్టంలో కల్పించాల్సి న అవసరం ఉందన్నారు. చలనచిత్ర పరిశ్రమ రాష్ట్రం అభివృద్ధి చెందితే స్థానికంగా యువతకు, సిబ్బంది కి ఉపాధి లభిస్తుంది అన్నారు.

ఏపీ లో సినిమా పరిశ్రమ అభివృద్ధి చెందడానికి అవసరమైన అంశాలపై చర్చించి నిర్మాతలతో కలిసి కొత్త సినిమా పాలసీని రూపొందిస్తామన్నారు. ఇప్పటికే సంబంధిత పాలసీ కి సంబంధించి రూపకల్పన చేస్తున్నామని త్వరలోనే పాలసీని ప్రకటిస్తామన్నారు.వెస్టన్ లవ్ సినిమా నిర్మాణానికి అవసరమైన సిబ్బందిని బయట ప్రాంతాల నుంచి కాకుండా స్థానికంగా ఉన్న సాంకేతిక నిపుణులు, ఇతర సిబ్బందితో నిర్మించనున్నామని చిత్ర దర్శకులు ఎం ఆర్ కాకర్ల, నిర్మాతలు రావి సౌజన్య,ఎం ఆర్ కాకర్ల లు తెలిపారని మంత్రి అన్నారు. ఈ సందర్భంగా చిత్ర బృందాన్ని మంత్రి కందుల దుర్గేష్ అభినందించారు. సినిమా కథ విన్నానని, వెస్టన్ లవ్ సినిమా యువతకు మంచి సందేశాన్ని ఇచ్చే చిత్రంఅన్నారు. హీరో, హీరోయిన్‌గా నటించిన రావి రామ్‌చరణ్, మాహిలు చూడ డానికి అందంగా ఉన్నారని తెలిపారు. సినిమా తప్పనిసరిగా విజయం సాధించాలని మంత్రి దుర్గేష్ ఆకాంక్షించారు.

14-4-TERA PAGE 8.qxd:14-4-TERA PAGE 8.qxd 1/1/02 7:58 AM Page 1



తెర

# చివరి ఇరవై నిముషాలు ప్రేక్షకుల కళ్లలో నీళ్లు తిరుగుతాయి

## అర్జున్ S/o. వైజయంతి ప్రీరిలీజ్ ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో యంగ్ టైగర్ ఎన్టీఆర్




**నందమూరి కల్యాణ్ రామ్** మోస్ట్ ఎవైటెడ్ మూవీ అర్జున్ S/o. వైజయంతి. ఈ చిత్రంలో విజయ శాంతి పవర్ ఫుల్ పాత్రలో కనిపిస్తున్నారు. ఈ యాక్షన్‌ప్యాక్డ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లో ఈ రెండు పాత్రలు మధ్య డైనమిక్స్ కీలకంగా వుండబోతు న్నాయి. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహించి ఈ చిత్రాన్ని అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్‌లపై అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు నిర్మించారు. ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. 'అర్జున్ S/o. వైజయంతి' టీజర్, సాంగ్స్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమా ఏప్రిల్ 18న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్ రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ మ్యాసీవ్ ప్రీరిలీజ్ ట్రైలర్ లాంచ్ ఈవెంట్ నిర్వహించారు. మ్యాన్ అఫ్ మాసెస్ యంగ్ టైగర్ ఎన్టీఆర్ చీఫ్ గెస్ట్‌గా హాజరైన ఈ వేడుక చాలా గ్రాండ్‌గా జరిగింది.

ప్రీరిలీజ్ ఈవెంట్లో మ్యాన్ ఆఫ్ మాసెస్ యంగ్ టైగర్ ఎన్టీఆర్ మాట్లాడుతూ, చాలామంది గొప్ప సినిమాలు చేసి అద్భుతంగా అలరించారు. కానీ విజయశాంతి సాధించినటువంటి గొప్పతనం ఏ మహిళ సాధించలేదు, కర్తవ్యం, ప్రతిఘటన, మగరాయుడు ఇలా ఎన్నో వైవిధ్యమైనటువంటి పాత్రలు చేశారు. ఈ చిత్రం ఆలోచన కూడా కర్తవ్యంలో ఉన్న పాత్రకు ఒక కొడుకు పుడితే ఎలా ఉంటుందో అనే ఆలోచన నుంచే మొదలయింటుం దని భావిస్తున్నాను. ఈ సినిమా నేను చూశాను. విజయశాంతి లేకపోతే ఈ సినిమా లేదు. ఒక్కొక్కళ్ళు ప్రాణంపెట్టి ఈ సినిమాకు పని చేశారు. సినిమా చూసిన నాకు తెలుసు ఈ సినిమాని వాళ్ళు ఎంత నమ్మారో. 18 తారీఖున మీ అందరి ముందుకు రాబోతుంది ఈ సినిమా. రాసి పెట్టుకోండి. ఆఖరి 20 నిమిషాలు థియేటర్స్‌లో కూర్చున్న ప్రతి ఒక్కరి కళ్ళల్లో నీళ్లు తిరుగుతాయి. అంత అద్భుతంగా మలిచారు. అర్జున్ సన్ ఆఫ్ వైజయంతి కళ్యాణ్ అన్నకెరీర్‌లో ఒక స్పెషల్ మూవీగా నిలిచిపోతుంది. ఈ సినిమాలో సాంకేతిక నిపుణులకు నటీనటులందరికీ నా అభినందనలు. ఏప్రిల్ 18న అర్జున్ సన్ ఆఫ్ వైజయంతి సినిమా రిలీజ్ కాబోతుంది. ఆగస్టు 14న వార్ 2 సినిమా రిలీజ్ కాబోతుంది. ఆ సినిమా కూడా చాలా అద్భుతంగా వచ్చింది. తప్పకుండా మిమ్మల్ని అలరిస్తుంది. అర్జున్ సన్ అఫ్ వైజయంతి చిత్రాన్ని భారీ విజయం దిశగా తీసుకెళ్లాలని మిమ్మల్ని అందరిని కోరుకుంటున్నాను అన్నారు.

హీరో నందమూరి కల్యాణ్ రామ్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ఈ సినిమాకి మూడు ఈవెంట్లు చేశాం. ఆ ఈవెంట్స్‌లో మాట్లాడాను. ఈరోజు నేను మాట్లాడటం కన్నా సక్సెస్ మీట్‌లో మాట్లాడాలని అనుకుంటున్నాను. ఏప్రిల్ 18 సినిమా రిలీజ్ అయిన తర్వాత సక్సెస్ మీట్ లో మాట్లాడుతాను. కానీ ఒక విషయం చెప్పాలనుకుంటున్నాను. మనం చాలా సినిమాలు చూస్తాం. థియేటర్ నుంచి బయటికి వెళ్ళగానే మర్చిపోతాం. కానీ కొన్ని సినిమాలే ఇంటికి వెళ్లక కూడా మనసుని హత్తుకు హత్తుకునే ఉంటాయి. అలాంటి సినిమా మా అర్జున్ సన్ ఆఫ్ వైజయంతి అన్నారు. లేడీ సూపర్ స్టార్ విజయశాంతి మాట్లాడుతూ, ఈ సినిమా అవుట్ అండ్ అవుట్ కమర్షియల్ మూవీ. ఈ సినిమాలో తల్లి కొడుకు పాత్రల మధ్య జరిగే యుద్ధం రేపు సినిమాచూస్తే మీకు అర్థమవుతుంది. ఈ సినిమాకి పాజిటివ్ రిపోర్ట్స్ వస్తూనే ఉన్నాయి. కచ్చితంగా హిట్టు కొట్టబోతున్నామని ఫిక్స్ అయిపోయాం. ప్రతి ఒక్క తల్లికి ప్రతి ఒక్క మహిళకి ఈ సినిమాని మేము డెడికేట్ చేదల్చుకున్నాం. ఈ సినిమా క్లైమాక్స్ చూసి షాక్ అవుతారు. అభిమానులు ఇచ్చే ఉత్సాహం మాలో 100 రెట్లు బలాన్ని ఇస్తుంది. జూనియర్ ఎన్టీఆర్ కళ్యాణ్ రామ్‌ని చూస్తుంటే రామలక్ష్మణుల్లా ఉన్నారు. చూడ ముచ్చటగా ఉన్నారు మీరు ఇలానే సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నాను. కళ్యాణ్ రామ్ సపోర్ట్ వల్ల ఈ సినిమాలో నేను ఇంకా అద్భుతంగా చేయగలిగాను. ఈ సినిమాల్లో పనిచేసిన అందరికీ పేరుపేరునా అభినందనలు తెలియజేసుకుంటున్నాను. ఈ సినిమా ఏప్రిల్ 18న రిలీజ్ అవుతుంది. తప్పకుండా సూపర్ హిట్ చేయాలని కోరుకుంటున్నాను అన్నారు.

ప్రొడ్యూసర్ అశోక్ వర్ధన్ ముప్పా మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఈవెంట్ కి విచ్చేసిన మా తారక్‌కి స్పెషల్ థాంక్స్. అర్జున్ సన్నాఫ్ వైజయంతి సినిమా కోసం కళ్యాణ్ రామ్ రెండేళ్లు కష్టపడ్డారు. కళ్యాణ్, విజయశాంతి వల్లే ఈ సినిమా సాధ్యపడింది. ఈ సినిమాలో పనిచేసిన ప్రతి ఆర్టిస్ట్‌కి టెక్నీషియన్స్‌కి పేరుపేరునా ధన్యవాదాలు. ఏప్రిల్ 18న ఈ సినిమా రిలీజ్ అవుతుంది. తప్పకుండా అందరూ ఈ సినిమాను చూసి మంచి విజయాన్ని ఇవ్వాలని కోరుకుంటున్నాను. సక్సెస్ మీట్‌కి మళ్లీ తారక్ గారిని ఆహ్వానిద్దాం. అందరికీ థాంక్యు అన్నారు.

సోహెల్‌ఖాన్ మాట్లాడుతూ అందరికీ నమస్కారం. నేను ఎన్టీఆర్ బృందావనం సినిమా చూశాను. అప్పట్నుంచి ఆయనకి అభిమానిగా మారిపోయాను. విజయశాంతికి నేను పెద్ద అభిమానిని. ఆమె అందరికీ స్ఫూర్తి. నన్ను ఈ క్యారెక్టర్‌లో బిలీవ్ చేసిన ప్రదీప్‌కిథాంక్యూ. సినిమా బ్యూటిఫుల్ జర్నీ. సినిమా డెఫినెట్‌గా మీ అందరికీ నచ్చుతుంది అన్నారు. హీరోయిన్ సాయి మంజ్రేకర్ మాట్లా డుతూ, అందరికీ నమస్కారం. ఈ సినిమా యూనిట్ అందరికీ థాంక్యూ డైరెక్టర్ ప్రదీప్ అద్భుతంగా ఈ సినిమాని తీశారు. చాలా గ్రేట్ విజన్‌తో సినిమాని రూపొందించారు. విజయశాంతి మా అందరికీ ఇన్స్పిరేషన్. సినిమాలో పనిచేసిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. అందరూ చూసి ఎంజాయ్ చేయాలని కోరుకుంటున్నాను.

యాక్టర్ పృథ్వి మాట్లాడుతూ, ఈ సినిమా ఫస్ట్ డే షూటింగ్ అప్పుడు కళ్యాణ్‌ని ఇది పాన్ ఇండియా రేంజ్‌లో చేద్దాం అని చెప్పాను. అందుకు ఆయన నేను తెలుగువాడిని తెలుగులోనే చేద్దాం అని అన్నారు. థాంక్యూ కల్యాణ్ రామ్ మమ్మల్ని ఎంతగానో ఎంటర్టైన్ చేస్తున్న జూనియర్ ఎన్టీఆర్‌కి థాంక్యూ సోమచ్. ఇది బ్యూటిఫుల్ సినిమా. అందరూ ఏప్రిల్ 18న వచ్చి సినిమా చూడండి. కచ్చితంగా మీ అందరికీ నచ్చుతుంది అన్నారు.

డైరెక్టర్ ప్రదీప్ చిలుకూరి మాట్లాడుతూ,నన్ను ఇన్స్పైర్ చేసిన స్టార్ జూనియర్ ఎన్టీఆర్. ఆయన ఈవెంట్‌కి రావడం చాలా ఆనందంగాఉంది. నందమూరి లెగిసిని కంటిన్యూ చేయడం ఒక బాధ్యత. అలాంటి బాధ్యతని నిర్వర్తిస్తున్న ఇద్దరు హీరోలు మా ముందు ఉన్నారు. సన్నాఫ్ వైజయంతిగా చాలా బాధ్యత గలపాత్రలో ఈ సినిమాలో కల్యాణ్ రామ్ కనిపించబోతున్నారు. ప్రొడ్యూసర్స్ ఎక్కడ వెనకడుగు వేయకుండా ఈ సినిమాను తీశారు. ఈ కథని ఒప్పుకున్న విజయశాంతికి థాంక్యూ. అందుకే ఆమె లేడీస్ సూపర్ స్టార్. మా డైరెక్షన్ డిపార్ట్మెంట్ అందరికీ థాంక్యు. మా టీమ్ అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. అందరికీ థాంక్యు అన్నారు.



## ఏప్రిల్ 18న 'పాడింగ్టన్ ఇన్ పెరూ' ట్రైలర్ రిలీజ్

**పాడింగ్టన్ ఇన్ పెరూ** తాజా ట్రైలర్‌లో అందరికీ ఇష్టమైన ఎలుగుబంటి పెరూ అడవుల గుండా తన గొప్ప సాహసయాత్రకు బయలుదేరినట్లు కనిపిస్తుంది. ఈ ప్రసిద్ధ కుటుంబ వినోదం యొక్క మూడవ భాగం సాహసం, రహస్యాలతో నిండి ఉంది, ప్రేమగల ఎలుగుబంటి అత్త లూసీ, ఎల్ డొరాడోలను వెతుకుతూ ప్రమాదకరమైన అడవులు, అస్థిర నదులు, పురాతన శిథిలాల గుండా ప్రయాణిస్తుంది. పాడింగ్టన్ ఇన్ పెరూకు డౌగల్ విల్సన్ దర్శకత్వం వహించారు, మార్క్ బర్టన్, జాన్ ఫోస్టర్, జేమ్స్ లామోంట్ రాశారు. ఈ చిత్రంలో హ్యూ బోన్నెవిల్లే, ఎమిలీ మోర్టిమర్, జూలీ వాల్టర్స్, జిమ్ బ్రాడ్‌బెంట్, ఇమెల్డా స్టాంటన్ మరియు కార్లా టౌస్ నటించగా, ఒలివియా కోల్మన్, ఆంటోనియో బాండెరాస్ ,బెన్ విన్షా పాడింగ్టన్ గాత్రదానం చేశారు. సోనీ పిక్చర్స్ ఎంటర్టైన్మెంట్ ఇండియా 2025 ఏప్రిల్ 18న భారతీయ సినిమా థియేటర్లలో 'పాడింగ్టన్ ఇన్ పెరూ'ను ప్రత్యేకంగా విడుదల చేస్తుంది.




## 'పోలీస్ వారి హెచ్చరిక్ష ఆడియో లాంచ్!



**అభ్యుదయ దర్శకుడు** బాబ్జీ రూపొందించిన లేటెస్ట్ ఎంటర్‌టైనర్ 'పోలీస్ వారి హెచ్చరిక్ష!. తూలికా తనిష్క్ క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మాత బెల్లి జనార్థన్ ఈ చిత్రాన్ని నిర్మించారు. ఏప్రిల్ 12న అనగా శనివారం నాడు ఈ సినిమా ఆడియో లాంచ్ ఈవెంట్ ని అతిథుల మధ్య ఘనంగా నిర్వహించారు.

ఈ ఈవెంట్‌లో తనికెళ్ల భరణి మాట్లాడుతూ,నేను గతంలో బాబ్జీతో కలిసి పని చేశాను. కానీ ఈ చిత్రంలో ఔట్ డోర్‌లో ఉండటం వల్ల చేయలేకపోయాను. కానీ బాబ్జీతో ఉన్న సాన్నిహిత్యం వల్ల ఈ సినిమా ఆడియోలాంచ్ ఈవెంట్‌కి వచ్చాను. ఈ సినిమా కంటెంట్ గురించి విన్నాను. ఆ కంటెంట్ విన్నాక ఈ సినిమాని కచ్చితంగా సపోర్ట్ చెయ్యాలి అనిపించింది. అంత బాగుంది. ఈ సినిమా కంటెంట్‌పై నాకు నమ్మకం ఉంది. ఈ సినిమాని తప్పకుండా మీరు ఆదరిస్తారని కోరుకుంటున్నాను అని అన్నారు. తమ్మారెడ్డి భరద్వాజ మాట్లాడుతూ, సమాజంలో జరిగే చెడులను ప్రశ్నించే సినిమాలు రావాలి. ఈ సినిమా కూడా అలాంటి కోవకే చెందిన సినిమా. గతంలో ఎన్టీఆర్, సూపర్ స్టార్ కృష్ణ, మోహన్ బాబు లాంటి నటులు ఎర్ర జెండాను పట్టుకొని కమ్యూనిస్ట్ అంశాలతో చక్కటి సందేశాత్మక చిత్రాలు తీశారు. ఆ సినిమాలను జనాలు ఎంతగానో ఆదరించారు. ఇప్పుడు బాబ్జీ అలాంటి ఆశయాలతో ఈసినిమా చేశారు. ఇలాంటి సినిమాని అందిస్తున్నందుకు డైరెక్టర్ బాబ్జికి, నిర్మాత బెల్లి జనార్ధన్‌కి అభినం దనలు అన్నారు.

జయసుధ మాట్లాడుతూ, బాబ్జి సినీ పరిశ్రమలోకి వచ్చినప్పటి నుంచి నాకు బాగా పరిచయం. సినిమా కంటెంట్ చాలా బాగుంది. ఈ సినిమా కచ్చితంగా పెద్ద హిట్ అవుతుందని భావిస్తున్నాను. డైరెక్టర్ బాబ్జీ కి, నిర్మాత బెల్లి జనార్దన్‌కి ఆల్ ది బెస్ట్ అని అన్నారు. ఇక ఆర్ నారాయణ మూర్తి మాట్లాడుతూ, ప్రజానాట్యమండలి వేదిక నుంచి వచ్చిన బాబ్జీ తీసిన ఈ సినిమా గురించి విన్నప్పుడు ఇది సమాజానికి ఉపయోగపడే అద్భుతమైన సినిమా అని అర్థమయ్యింది. ఇలాంటి సినిమాలు ఇంకా ఎన్నో రావాలి. బాబ్జి మంచి సినిమా తీయడం కోసం ఎంత టైం అయినా తీసుకొని ఆ సినిమా బాగా వచ్చే దాకా కష్టపడతారు. ఇప్పుడు ఆయన బిడ్డతో ఇంత మంచి సినిమా తీశారు. బాబ్జికి, నిర్మాత బెల్లి జనార్దన్‌కి ఆల్ ది బెస్ట్ తెలుపుతున్నాను అని అన్నారు.

అజయ్ ఘోష్ మాట్లాడుతూ, ఈ సినిమాలో నేను చాలా గొప్ప పాత్రను పోషించాను. ఇలాంటి సినిమాలు మరిన్ని రావాలి. ఈ సినిమా విడుదల తరువాత మాదర్శకుడు బాబ్జీ సక్సెస్ ఫుల్ దర్శకుడిగా సినీ పరిశ్రమలో తనదైన సంతకం చేసేస్తారు. నాకు అవకాశం ఇచ్చిన మా డైరెక్టర్ బాబ్జీకి, ప్రొడ్యూసర్ జనార్దన్‌కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను .అని అన్నారు. విశిష్ట అతిథులుగా హాజరయిన వివిధ వామ పక్ష పార్టీల నేతలు శాసనసభ సభ్యులు కూనం నేని సాంబశివ రావు, యఎల్ సి సత్యం , సిపిఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాన్ వెస్లీలు మాట్లాడుతూ, వామపక్షాల ఐక్యతను చాటేలా యీ సినిమా ఆడియో ఫంక్షన్‌కు మేము హాజరయ్యాము. ఒక గొప్ప సామాజిక లక్ష్యంతో మా ప్రజా నాట్యమండలి బాబ్జీ రూపొందించిన ఈ సినిమాను జనంలోకి తీసుకెళ్లి దీనిని విజయవంతం చేయాలని, తద్వారా రాబోయే రోజులలో ప్రజలకు ఉపయోగపడే ఇటువంటి చిత్రాలు మరిన్ని రావడానికి రెండు రాష్ట్రాలోని మా పార్టీల, ప్రజా సంఘాల సభ్యులు, అభిమానులు కృషి చేయాలని మేము ఈ వేదిక నుంచి సంయుక్తంగా పిలుపు ఇస్తున్నామని ప్రకటించారు.

## బిజీబిజీగా 'దివి'



**సినిమాల్లో చిన్న చిన్న** పాత్రలు చేసి పాపులర్ అయిన దివి.. ఆతర్వాత విపరీతమైన క్రేజ్ తెచ్చుకుంది. సినిమాల పట్ల ఆసక్తితో 2017లో మోడలింగ్‌తో తన కెరీర్‌ను ప్రారంభించింది. ఈ అమ్మడు. 2018లో "లెట్స్ గ్లో అనే లఘు చిత్రంతో నటనలోకి అడుగుపెట్టింది. 2019లో మహేష్ బాబు నటించిన మహర్షి సినిమాతో తెలుగు సినిమా రంగంలోకి ప్రవేశించి సినిమాల్లో చిన్నచిన్న పాత్రలు చేసి పాపులర్ అయిన దివి ఆతర్వాత విపరీతమైన క్రేజ్ తెచ్చుకుంది. ఆ సినిమాలో మహేష్ బాబు ఫ్రెండ్‌గా చిన్న పాత్రలో మెరిసింది. ఆ తర్వాత ఏ1 ఎక్స్‌ప్రెస్ (2019), క్యాబ్ స్టోరీస్ (2021), గాడ్ ఫాదర్ (2022) వంటి సినిమాల్లో నటించింది. మొన్న ఈ మధ్య దివి నటించిన లంబసింగి (2024) సినిమా హీరోయిన్‌గా ఆమెకు మంచి గుర్తింపు తెచ్చింది. దివి 2020లో బిగ్‌బాస్ తెలుగు సీజన్ 4లో కంటెస్టెంట్‌గా పాల్గొని విశేషమైన గుర్తింపు పొందింది. ఈ షో ఆమెకు బాగా పాపులారిటీ తెచ్చిపెట్టింది. హైదరాబాద్ టైమ్స్ 2020లో ఆమెను టీవీ రంగంలో మోస్ట్ డిజైరబుల్ వుమెన్‌గా ప్రకటించింది. దివి సోషల్ మీడియాలో చురుకుగా ఉంటూ, తన ఫోటో షూట్‌లతో అభిమానులను ఆకర్షిస్తుంది. ప్రస్తుతం ఆమె సినిమాలు, వెబ్ సిరీస్‌లు, ఫ్యాషన్ ఈవెంట్‌లలో సందడి చేస్తూ కెరీర్‌లో ముందుకు సాగుతోంది. తాజాగా దివి షేర్ చేసిన ఫోటోలు కుర్రాళ్లను కవ్విస్తున్నాయి. ఈ ఫొటోల్లో తన అందంతో ఆకట్టుకుంది.

## వైభవంగా జరిగిన 'టీచ్ ఫర్ చేంజ్' కార్యక్రమం



**షో స్టాపర్‌గా** షోకు నూతనో త్సాహం తీసుకువచ్చిన రియా చక్రవర్తి. ఒక మహోన్నత కార్యక్రమం కోసం ఫ్యాషన్ అంటూ గత కొన్నేళ్లుగా నిధుల సేకరణ కార్యక్రమం కోసం వివిధ రంగాలలో నిష్ణాతులైన వ్యక్తులను ఒకే దరికి తీసుకువచ్చి లక్ష్మీ మంచు నిర్వహిస్తోన్న 'టీచ్ ఫర్ చేంజ్' వార్షిక నిధుల సేకరణ 2025 కార్యక్రమం నేడు జరిగింది. మెరుగైన విద్యను ప్రతి ఒక్కరికీ చేరువ చేయాలనే మహోన్నత లక్ష్యంతో కృషి చేస్తోన్న టీచ్ ఫర్ చేంజ్, పేద పిల్లలకు అభ్యాస అవకాశాలను మార్చడంలో ముందంజలో ఉంది. ఈ సంవత్సరం మరింత పెద్ద ప్రభావాన్ని చూపడానికి ఇది సిద్ధమైనది. తమ వార్షిక నిధుల సేకరణ కార్యక్రమం నోవాటెల్ హైదరాబాద్ కన్వెన్షన్ సెంటర్‌లో ఉత్సాహంగా జరిగింది. బాలీవుడ్ నటి రియా చక్రవర్తి షోస్టాపర్‌గా రన్‌వేకు కొత్త సొబగులద్దారు. ఈ సంవత్సరం ఫ్యాషన్ షోకేస్‌లో ప్రఖ్యాత డిజైనర్ స్వాతి వెల్లండి రూపొందించిన అద్భుతమైన కలెక్షన్‌ను ప్రదర్శించారు. ఆభరణం నుండి అద్భుతమైన ఆభరణాలు కూడా ఈ షోలో భాగంగా ప్రదర్శించారు. టీచ్ ఫర్ చేంజ్ వార్షిక నిధుల సేకరణ కార్యక్రమంలో భాగంగా, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను పెంపొందించాలనే లక్ష్యంతో సినిమా, క్రీడలు, ఫ్యాషన్ రంగాలలోని ప్రముఖ వ్యక్తులు రన్‌వేపై నడిచారు.

ఈ కార్యక్రమం గురించి లక్ష్మీ మంచు మాట్లాడుతూ, టీచ్ ఫర్ చేంజ్ వార్షిక నిధుల సేకరణ కార్యక్రమం ఫ్యాషన్ కార్యక్రమం కంటే ఎక్కువ. ఇది విద్య ద్వారా జీవితాలను మార్చడానికి కృషి చేసే ఉద్యమం. రియా చక్రవర్తి, స్వాతి వెల్లండి, ఆభరణంతో పాటుగా పరిశ్రమ భాగస్వాములందరి నుండి లభించిన అద్భుతమైన మద్దతు పట్ల మేము చాలా సంతోషంగా వున్నాము. వారి దాతృత్వం, ఓ మహోన్నత కారణం కోసం చూపుతున్న నిబద్ధత అత్యంత అవసరమైన పిల్లలకు మెరుగైన విద్యా అవకాశాలను అందించాలనే మా లక్ష్యానికి తోడ్పడతాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం పట్ల తన సంతోషం వ్యక్తం చేసిన రియా చక్రవర్తి మాట్లాడుతూ, మెరుగైన భవిష్యత్తుకు విద్య కీలకం. చిన్న పిల్లల జీవితాలపై అర్థవంతమైన ప్రభావాన్ని చూపే కార్యక్రమంలో భాగం కావటం గౌరవంగా భావిస్తున్నాను అని అన్నారు. నోవాటెల్ హైదరాబాద్ కన్వెన్షన్ సెంటర్.హెచ్ఐసిసి జనరల్ మేనేజర్ రూబిన్ చెరియన్ మాట్లాడుతూ, టీచ్ ఫర్ చేంజ్ తో భాగస్వామ్యం చేసుకోవడం సంతోషంగా ఉంది. నోవాటెల్ హైదరాబాద్ కన్వెన్షన్ సెంటర్ వద్ద మేము మన సమాజంలోని ప్రతి ఒక్కరినీ ఉద్ధరించాలని కోరుకుంటున్నాము. మన దేశంలోని పిల్లల ఉజ్వలమైన భవిష్యత్తు కోసం సృజనాత్మకత, కరుణను కలిపే కార్యక్రమం నిర్వహించడం గౌరవంగా భావిస్తున్నాము అని అన్నారు.

లక్ష్మీ మంచు, సైనా నెహ్వాల్, ఈషా రెబ్బా, హెబ్బాపటేల్, శివానీ రాజశేఖర్, శివతి రాజశేఖర్, శివత్మిక రాజశేఖర్, సాన్వి మేఘనా, అవంతికా మిశ్రా, రాశి సింగ్, కవితా తాపార్, సంధ్య రాజూ దక్షా నాగర్కర్, అనసూయ భరద్వజ్, జాస్మిన్ భాసిన్, కేటికా శర్మ, అక్షర గౌడ, పాయల్ రాజ్‌పుత్, వాసుకి, శ్రీమాయి రెడ్డి, ఇషా రావు నాగరం, మనసా వారణాసి, లిలిక్తా యలమాంచాలి, సినీ హీరోలు ప్రియతం, మిష్కత్ వర్మ, సౌరాబ్ ధింగ్రా, అరవింద్ కృష్ణ, కశ్యప్ పరుపల్లి, ఆదిత్ అరుణ్, ప్రిన్స్ సిసిల్, నిఖిల్ విజయేంద్ర సింహా కొదురి, నవ్‌దీప్, శివ కందుకూరి, అఖిల్ సార్తాక్, వరుణ్ సాందూష్, వరుణ్ నోథేన్. ఫ్యాషన్ వాక్ తో అదరగొట్టారు. ప్రముఖ స్పాన్సర్లు, భాగస్వాముల మద్దతుతో, టీచ్ ఫర్ చేంజ్ వార్షిక నిధుల సేకరణ 2025 ఒక మరపురాని రాత్రిగా నిలిచింది.

## 'ఆయనతో నటించడం అదృష్టంగా భావిస్తున్నా..' : సంయుక్త



**హీరోయిన్ సంయుక్త** రీసెంట్‌గా గుంటూరులో సందడి చేసింది. నగరంలోని లక్ష్మీపురంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఓ గోల్డ్ షాక్ ఓపెనింగ్‌కి వెళ్లిన ఆమె.. ప్రారంభోత్సవం అనంతరం మీడియాతో మాట్లాడుతూ 'అఖండ2 సినిమాపై ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసింది. అఖండ2 సినిమాలో హీరోయిన్‌గా నటించడం ఆనందంగా ఉంది. బాలయ్యతో స్క్రీన్ షేర్ చేసుకోవడం నా అదృష్టం అని చెప్పుకొచ్చింది. కాగా 'అఖండ2 సినిమా బ్లాక్ బస్టర్ సక్సెస్ అందుకున్న 'అఖండ2 కు సీక్వెల్‌గా రాబోతున్న విషయం తెలిసిందే. నందమూరి నట సింహం బాలకృష్ణ హీరోగా నటిస్తున్న ఈ చిత్రానికి బోయపాటి శ్రీను దర్శకత్వం వహిస్తున్నాడు. ఇందులో సంయుక్త మీనన్ హీరోయిన్‌గా నటిస్తుంది. బాలయ్య రెండో కూతురు తేజస్విని సమర్పణలో 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపీ ఆచంట సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ సినిమా దసరా కానుకగా సెప్టెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధం అవుతోంది. ఇప్పటికే బాలయ్య బోయపాటి కాంబోలో వచ్చిన అన్ని సినిమాలు బ్లాక్ బస్టర్ హిట్ అయ్యాయి. అలాగే 'అఖండ2 కూడా సూపర్ సక్సెస్ అందుకోవడంతో అఖండ2పై నందమూరి ఫ్యాన్స్‌తో పాటు ప్రేక్షకుల్లో కూడా భారీ అంచనాలు ఉన్నాయి.

## స్టన్నింగ్‌లుక్స్‌లో ప్రణీత



**టాలీవుడ్ హీరోయిన్** ప్రణీత శుభాష్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఎన్నో సినిమాల్లో నటించి మెప్పించింది. తన అందం, అభినయంతో ఆకట్టుకుంది. కానీ, అనుకున్నంత స్టార్ డమ్ అయితే రాలేదు. దీంతో సినిమాల్లో సెకెండ్ హీరోయిన్‌గా నటించసాగింది. అయినప్పటికీ నో యూజ్. ఇక కెరీర్ పీక్స్‌లో ఉన్నప్పుడే పెళ్లి చేసుకుంది. అంతేకాకుండా ఒక పాప, బాబుకు కూడా జన్మనిచ్చింది. ప్రస్తుతం మ్యారీడ్ లైఫ్‌ను ఎంజాయ్ చేస్తుంది. ఇదిలా ఉంటే.. నిత్యం సోషల్ మీడియాలో యాక్టీవ్‌గా ఉంటూ లేటెస్ట్ ఫొటో షూట్స్‌తో అభిమానులకు దగ్గరవుతూ ఉండేది ఈ బ్యూటీ. ఈ క్రమంలో ఈ ముద్దుగుమ్మ పోస్ట్ నెట్టింట వైరల్ అవుతోంది. తాజాగా ప్రణీత తన ఇన్‌స్టాగ్రామ్వేదికగా కొన్ని ఫొటోలు షేర్ చేసింది. అందులో వైట్ కలర్ డ్రెస్ వేసుకుని స్టన్నింగ్ లుక్స్‌తో ఫొటోస్‌కి స్టిల్స్ ఇచ్చింది. దీంతో ఈ పిక్స్ కాస్త నెట్టింట వైరల్‌గా మారాయి.

14-4pg10ff.qxdO/P:14-4pg10ff.qxd 1/1/02 9:00 AM Page 1



## వరల్డ్ బిలియర్డ్స్‌లో పంకజ్‌కు రజతం

**న్యూఢిల్లీ:** వరల్డ్ మ్యాచ్‌ప్లే బిలియర్డ్స్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ దిగ్గజం పంకజ్ అద్వానీ రజత పతకాన్ని కైవసం చేసుకున్నాడు. ఈ టోర్నమెంట్ ఫైనల్లో పంకజ్ హోరాహోరీగా పోరాడి ఓడాడు. ఐర్లాండ్ వేదికగా జరిగిన తుదిపోరులో పంకజ్ 7-8 (100-19, 100-0, 47-100, 52-100, 100-19, 0-100,100-49, 3-100, 100-34, 100-4, 85-100, 100-31, 53-100, 43-100, 28-100) ఫ్రేమ్‌ల తేడాతో ఇంగ్లండ్‌కు చెందిన డేవిడ్ కాసియర్ చేతిలో పరాజయం పాలయ్యాడు. బిలియర్డ్స్, స్నూకర్ క్రీడాంశాల్లో వివిధ విభాగాల్లో కలిపి 28 సార్లు ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచిన పంకజ్ బెస్ట్ ఆఫ్ 15 పోరులో ఆరంభంలో చక్కటి ఆధిపత్యం కనపర్చినా, చివర్ల పుంజుకున్న ఇంగ్లండ్ క్యూయిస్ట్ విజయం సాధించాడు.



## వరల్డ్‌కప్ ఆర్చరీలో జ్యోతి, రిషబ్ జోడీకి పసిడి

**న్యూఢిల్లీ:** ప్రపంచకప్ ఆర్చరీ స్టేజ్-1 టోర్నమెంట్‌లో భారత్ ఖాతలో పసిడి పతకం చేరుకుంది. ఇప్పటికే రెండు పతకాలు ఒక రజతం, ఒక కాంస్య భారత్‌కు రాగా, తజాగా స్వర్ణ పతకం లభించింది. ఈ టోర్నీలో భాగంగా కాపౌండ్ మిక్స్‌డ్ టీమ్ విభాగంలో భారత్ ద్వయం జ్యోతి సురేఖ-రిషబ్ యాదవ్ 153-151 పాయింట్ల తేడాతో చైనీస్ తైపీకి చెందిన హువాంగ్ ఐజు-చెన్ చియో లున్ జంటపై విజయం సాధించింది. తుది పోరులో ఐదో సీడ్‌గా బరిలోకి దిగిన భారత్ జోడీ రెండో సీడ్ చైనీస్ తైపీని వెనక్కి నెడుతూ స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుంది. తొలి రెండు సిరీస్‌లను 37-38, 38-39తో కోల్పోయిన భారత్ ఆర్చర్లు మూడో సెట్‌లో 39-38తో తిరిగి పోటీలోకి వచ్చారు. నాలుగో సిరీస్‌లో 39-36తో సునాయాసంగా నెగ్గి పసిడి పతకం చేజిక్కించుకున్నారు. 2028 లాస్ ఏంజెలిస్ ఒలింపిక్స్‌లో ఆర్చరీ కాంపౌండ్ విభాగాన్ని చేర్చిన అనంతరం ఈ విజయం విశ్వ క్రీడల్లో భారత్ పతక ఆశలను మరింత పెంచింది. ఇక ఈ టోర్నమెంట్‌లో బారత్‌కు ఇది మూడో పతకం కావడం విశేషం. అంతకు ముందు కాంపౌండ్ పురుషుల టీమ్ ఈవెంట్‌లో భారత్ జట్ట కాంస్య పతకాన్ని నెగ్గగా, రికర్వ్ పురుషుల టీమ్ ఈవెంట్‌లో భారత్ జట్టు ఫైనల్‌కు చేరి కనీసం రజత పతకం ఖాయం చేసుకుంది.







## రాయల్ ఛాలెంజర్స్ నాలుగో విక్టరీ

### రాజస్థాన్ రాయల్స్‌పై 9 వికెట్ల తేడాతో గెలుపు

**న్యూఢిల్లీ:** ఐపీఎల్ 18వ సీజన్‌లో సొంతగడ్డపై చతికిలపడుతున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జైపూర్‌లో అదరగొట్టింది. ఆదివారం రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో బెంగళూరు 9 వికెట్ల తేడాతో జయభేరి మోగించింది. 174 పరుగుల ఛేదనలో ఓపెనర్ ఫిలిప్ సాల్ట్ (65) విధ్వంసక అర్ధ శతకంతో మెరిశాడు. సాల్ట్ మెరుపులతో విజయానికి పునాది వేయగా, ఆ తర్వాత విరాట్ కోహ్లీ (62 నాటౌట్) సైతం బౌండరీలతో చెలరేగాడు. సందీప్ శర్మ వేసిన 4వ ఓవర్లో కోహ్లీ గాల్లోకి లేపిన బంతిని అందుకున్న రియాన్ పరాగ్ ఒడిసిపట్టుకోలేక వదిలేశాడు. పవర్ ప్లేలో ఆర్సీబీ వికెట్ కోల్పోకుండా 65 రన్స్ చేసింది. లైఫ్ లభించడంతో రెచ్చిపోయిన సాల్ట్ సందీప్ వేసిన 6వ ఓవర్లో సిక్సర్ బాదాడు. 7వ ఓవర్లో బౌండరీతో అర్ధ శతకం సాధించిన సాల్ట్ ఆ తర్వాత మరింత స్పీడ్ పెంచాడు. అయితే కుమార్ కార్తికేయ బౌలింగ్‌లో పెద్ద షాట్ ఆడి యశస్వీ చేతికి చిక్కాడు. దాంతో, 92 వద్ద బెంగళూరు మొదటి వికెట్ కోల్పోయింది. ఆ తర్వాత ఇంపాక్ట్ ప్లేయర్‌గా వచ్చిన దేవ్‌దత్ పడిక్కల్(40 నాఔటట్) బౌండరీలతో చెలరేగాడు. సందీప్ వేసిన 18వ ఓవర్ మూడో బంతికి ఫోర్ కొట్టిన పడిక్కల్ జట్టుకు 9 వికెట్ల విజయాన్ని అందించాడు. ఫలితంగా ఆర్సీబీ నాలుగో విజయం ఖాతాలో వేసుకుంది. ఈ విక్టరీతో బెంగళూరు జట్టు పాయింట్ల పట్టికలో మూడో స్థానానికి ఎగబాకింది. అంతకు ముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన రాజస్థాన్ రాయల్స్ ఇన్నింగ్స్ నిదానంగా మొదలైంది. పవర్ ప్లేలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేశారు.

దాంతో, రాజస్థాన్ ఓపెనర్లు సంజూ శాంసన్(15), యశస్వీ జైస్వాల్(75 47 బంతుల్లో 10 ఫోర్లు, 2 సిక్సర్లు)లు ధాటిగా ఆడలేకపోయారు. ఓవర్‌కు ఒక బౌండరీ చొప్పున సాధించగా 45 రన్స్ మాత్రమే వచ్చాయి. అయితే శాసన్‌ను కృనాల్ పాండ్యా వెనక్కి పంపాడు. అతడి బౌలింగ్‌లో వికెట్ కీపర్ జితేశ్ శర్మకు క్యాచ్ ఇచ్చి సంజూ ఔటవ్వడంతో తొలి వికెట్ 49 పరుగుల భాగస్వామ్యానికి బ్రేక్ పడింది. ఆ తర్వాత రియాన్ పరాగ్(30) సహకారంతో యశస్వీ దూకుడుగా ఆడాడు. కృనాల్ పాండ్యా బౌలింగ్‌లో సింగిల్ తీసి యశస్వీ అర్ధ శతకం సాధించాడు. రియాన్ పరాగ్(30)తో 55 పరుగుల కీలక భాగస్వామ్యం నిర్మించాడు. వీళ్లిద్దరూ దూకుడుగా ఆడడంతో 13 ఓవర్లకు రాజస్థాన్ వికెట్ నష్టానికి 104 రన్స్ చేసింది. యశ్ దయాల్ బౌలింగ్‌లో పరాగ్ కవర్స్‌లో విరాట్ కోహ్లీకి సులవైన క్యాచ్ ఇచ్చాడు. అర్ద శతకం తర్వాత జోరు పెంచి ఆడుతున్న యశస్వీని హేజిల్‌వుడ్ ఎల్బీగా ఔట్ చేసి రాజస్థాన్ భారీ స్కోర్ ఆశలపై నీళ్లు చల్లాడు. చివర్లో ధ్రువ్ జురెల్(35 నాటౌట్), హెట్‌మైర్(9)లు ధాటిగా ఆడారు. 20వ ఓవర్లో ఆఖరి బంతిని నితీశ్ రానా(4 నాటౌట్) బౌండరీ సాధించడంతో రాజస్థాన్ నిర్ణీత ఓవర్లలో 173 పరుగులకే పరిమితమైంది.

# చెన్నై సూపర్ కింగ్స్ ఔట్!

## ఐపిఎల్‌లో ఏదైనా అద్భుతం జరిగేనేతే ప్లే ఆఫ్ ఛాన్స్



**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025, 18వ సీజను నుండి చెన్నై సూపర్ కింగ్స్ నిష్క్రమించడం దాదాపు తప్పనిసరి కానుంది. ఈ ఐపీఎల్ సీజనులో చెన్నై జట్టు ఇప్పటివరకు చాలా నిరాశ కలిగించింది. ప్రారంభ 6 మ్యాచ్‌లలో 5 ఓటములు చవి చూసింది. ఈ సీజన్‌లో మొదటి మ్యాచ్‌లో గెలిచిన తర్వాత, వరుసగా 5 మ్యాచ్‌లలో ఓడిపోయింది. ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్ వరుసగా ఇన్ని మ్యాచ్‌లలో ఓడిపోవడం ఇదే తొలిసారి. చివరకు సొంత మైదానంలో కూడా జట్టు గెలవలేకపోతోంది. చెపాక్‌లో గత మూడు మ్యాచ్‌లలో ఓడిపోయింది. ఈ నేపథ్యంలో ఈ అవమానకరమైన ప్రదర్శన తర్వాత చెన్నై సూపర్ కింగ్స్ జట్టు ప్లే ఆఫ్ రేసు నుండి నిష్క్రమించిందా? ముంబై ఇండియన్స్ లాంటి అద్భుతం పునరావృతం అవుతుందా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఐపీఎల్ 2025 పాయింట్ల పట్టికలో సూపర్ కింగ్స్ జట్టు ప్రస్తుతం 6 మ్యాచ్‌లలో 1 విజయం, 2 పాయింట్లతో 9వ స్థానంలో ఉంది. దాని నెట్ రన్ రేట్ మైనస్ 1.554గా ఉంది.

అయితే, ఈ పేలవమైన ప్రదర్శన తర్వాత కూడా జట్టు ప్లే ఆఫ్ రేసు నుండి నిష్క్రమిం చలేదు. కానీ, ప్లే ఆఫ్‌కు చేరుకోవడం అనేది చెన్నై జట్టుకు అద్భుతం కంటే తక్కువేమీ కాదు. ఐపీఎల్ లీగ్ దశలో అన్ని జట్లు 14-14 మ్యాచ్‌లు ఆడతాయి, కాబట్టి చెన్నై సూపర్ కింగ్స్‌కు ఇంకా 8 మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయి. ఈ మిగిలిన మ్యాచ్‌లలో జట్టు బాగా ఆడితే, సీజన్‌లో పునరాగమనం చేయవచ్చు. అయితే చెన్నై సూపర్ కింగ్స్‌కు ఈ సీజన్‌లో పునరాగమనం చేయడం అంత సులభం కాదు. ఐపీఎల్ చరిత్రలో ప్రారంభ 6 మ్యాచ్‌లలో 5 మ్యాచ్‌లు ఓడిపోయి ప్లే ఆఫ్‌కు అర్హత సాధించి, టైటిల్ గెలిచిన జట్టు ఒక్కసారి మాత్రమే ఉంది. ఈ అద్భుతం 2015లో ముంబై ఇండియన్స్ జట్టు చేసింది. ఐపీఎల్ 2015లో ముంబై ఇండియన్స్ జట్టు ప్రారంభ 6 మ్యాచ్‌లలో 5 మ్యాచ్‌లు ఓడిపోయింది. ఆ తర్వాత జట్టు పునరాగమనం చేసి తర్వాతి 8 మ్యాచ్‌లలో 7 మ్యాచ్‌లు గెలిచి ప్లే ఆఫ్‌లో స్థానం సంపాదించింది. ఆ తర్వాత క్వాలిఫయర్, ఫైనల్ మ్యాచ్‌లలో చెన్నై జట్టును ఓడించి టైటిల్ గెలిచింది. మళ్లీ ఈ సీజనులో అటువంటి అద్భుతం చెన్నై సూపర్ కింగ్స్‌కు జరిగిన ప్లే ఆఫ్‌కు చేరుకుంటుందా అనేది మిలియన్ డాలర్ల ప్రశ్న అయింది.





## చాంపియన్ సూపర్ జైయింట్స్

**న్యూఢిల్లీ:** ఇండియన్ సూపర్ లీగ్ (ఐఎస్ఎల్)-2024-2025లో మోహన్ బగాన్ సూపర్ జైయింట్స్ ఛాంపియన్‌గా నిలిచింది. ఫైనల్స్‌లో బెంగళూరు ఫుట్‌బాల్ క్లబ్‌తో జరిగిన హోరాహోరీ పోరులో సూపర్ జైయింట్స్ జట్టు 2-1 గోల్స్ తేడాతో విజయం సాధించింది. 2024-25 సీజన్ లీగ్ దశలో అద్వితీయ ఆట తీరుతో పాయింట్ల పట్టికలోఅగ్రస్థానంలో నిలిచి లీగ్‌షీల్డ్ దక్కిం చుకున్న సూపర్ జైయింట్స్ జట్లు ఫైనల్లోనూ అదే జోరు కనపర చింది. తుది పోరులో సూపర్ జైయింట్స్ జట్టు తరపున జాసన్ కమిన్స్ 72వ నిముషంలోను, జేమీ మెక్‌లారెన్ 96వ నిముషం లోనూ చెరో గోల్ చేశారు. మోహన్ బగాన్ జట్టు స్ట్రయికర్ అల్బెర్టో రోడ్రిగ్జ్ 49వ నిముషంలోనే బెంగళూరు గోల్స్ ఖాతా తెరవగా, ద్వితీయార్థంలో చెలరేగిపోయిన సూపర్ జైయింట్స్ జట్టు రెండు గోల్స్‌తో విజయ పతాకాన్ని ఎగురవేసింది. జూపర్ జైయింట్స్ జట్టు 20 షాట్స్ ఆడగా, అందులో ఆరింటిని ప్రత్యర్థి గోల్ పోస్ట్‌పై సంధించగలిగింది.ఇకబెంగళూరు జట్టు 18 షాట్స్‌లో నాలుగింటిని ప్రత్యర్థి గోల్ పోస్ట్‌పైకి కొట్టింది. మ్యాచ్‌లో అత్యధిక శాతం బంతిని తమ నియంత్రణలో ఉంచుకోగలిగిన బెంగళూరుఫినిషింగ్ లోపాలతోగోల్స్ చేయలేకపోయింది. స్టార్ స్ట్రయికర్ సునీల్ ఛెత్రి స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేకపోవడం బెంగుళూరు విజయావకాశాలపై ప్రభావం చూపింది. ఓవరాల్‌గా మ్యాచ్లఓ 62 శాతం బంతిని తమ ఆధీనంలో ఉంచుకున్న బెంగుళూరు జట్టు 512 పాస్‌లు కొట్టగా, 38 శాతం బంతిని నియంత్రించిన మోహన్ బగాన్ జట్టు 318 పాస్‌లు ఇచ్చుకుంది. పాస్‌ల కచ్చితత్వంలోనూ బెంగుళూరు 78 శాతంతో మెరుగైన ప్రదర్శన కనబర్చగా, సూపర్ జైయింట్స్ 65 శాతంతో వెనుకబడింది. ఇక 2022-23 సీజన్‌లోనూ ఈ రెండు జట్ల మధ్యే ఐఎస్ఎల్ ఫైనల్ మ్యాచ్ జరగ్గా అప్పుడు కూడా బెంగుళూరుపై సూపర్ జైయింట్స్ జట్టు గెలుపు సాధించి టైటిల్‌ను దక్కిందించుకుంది.

# పెరుగుతున్న క్రెడిట్ కార్డు బకాయిలు: ఆర్‌బిఐ

**ముంబై, ఏప్రిల్ 13:** గత కొన్ని సంవత్సరాలుగా క్రెడిట్ కార్డ్ వినియోగం గణనీయంగా పెరిగింది. ప్రధానంగా వినియోగదారుల వ్యయం పెరగడం, డిజిటల్ చెల్లింపులకు పెరుగుతున్న ప్రజాదరణ దీనికి కారణం. అయితే, డిసెంబర్ 2024తో ముగిసిన 12 నెలల కాలంలో క్రెడిట్ కార్డ్ విభాగంలో నిరర్థక ఆస్తులు (ఎన్‌పిఎలు) కూడా 28.42 శాతం పెరిగి రూ.6,742 కోట్లకు చేరుకున్నాయని తాజా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) డేటా చెబుతోంది. ఆర్‌బిఐ డేటా ప్రకారం డిసెంబర్ 2023లో రూ.5,250 కోట్ల నుండి ప్రస్తుత స్థాయికి స్థూల ఎన్‌పిఎలు



పెరిగాయి. ఇది దాదాపు రూ.1,500 కోట్ల పెరుగుదల ఉంది. ఇది డిసెంబర్ 2024లో వాణిజ్య బ్యాంకుల క్రెడిట్ కార్డ్ విభాగంలో ఉన్న రూ.2.92 లక్షల కోట్ల స్థూల రుణంలో దాదాపు 2.3 శాతం. ఇది గత సంవత్సరం ఉన్న రూ.2.53 లక్షల కోట్ల క్రెడిట్ కార్డ్ బకాయిలలో 2.06శాతంగా ఉంది. ఆర్థిక సవాళ్లు, దూకుడుగా రుణ విధానాలు, తక్కువ ఆర్థిక అక్షరాస్యత కారణంగా భారతదేశ క్రెడిట్ కార్డ్ రుణం వేగంగా పెరుగుతోంది. ముఖ్యంగా గిగ్ వర్కర్లు, ఎంఎస్ఎంఇలలో క్రమరహిత ఆదాయాలు సమస్యను మరింత తీవ్రతరం చేస్తాయి. ఉదాహరణకు, 2023లో 8 మిలియన్లకు పైగా ఉద్యోగాలు పోయాయి. ఆదాయ అస్థిరత 2024 వరకు కొనసాగింది. ఈ అస్థిరత వల్ల చాలా మంది అవసరమైన ఖర్చుల కోసం క్రెడిట్ కార్డులపై ఆధారపడవలసి వస్తుందని రుణ చెల్లింపు వేదిక అయిన జావో వ్యవస్థాపకుడు కుందన్ షాహి చెప్పారు. బ్యాంకులు దూకుడుగా కార్డులు జారీ చేస్తున్నాయి. 2024లో 102 మిలియన్లకు పైగా కొత్తవి ఉన్నాయి. తరచుగా తక్కువ ఆదాయం ఉన్నవారిని లేదా మొదటి సారి రుణగ్రహీతలను లక్ష్యంగా చేసుకుని బల మైన క్రెడిట్ తనిఖీలు లేకుండానే జారీ చేస్తు న్నాయి. ఈ సులభమైన యాక్సెస్ హఠాత్తుగా ఖర్చు చేయడానికి ఆజ్యం పోస్తుంది. కానీ చాలా మందిని రుణ ఉచ్చులకు గురి చేస్తుందని జావో నుండి షాహి చెబుతున్నారు. ఆర్థిక అక్షరాస్యత లేక పోవడం కూడా పరిస్థితిని మరింత దిగజార్చుతుంది. కొంత మంది వినియోగదారులు క్రెడిట్ కార్డ్ బిల్లు చెల్లింపుల చివరి తేదీలకు కట్టుబడి ఉండటం ప్రాముఖ్యతను అర్థం చేసుకోరు. యువ వినియోగదారులు ముఖ్యంగా అనవసరమైన ఖర్చులకు గురవుతారు. రూపే క్రెడిట్ కార్డులతో యుపిఐని అనుసంధానించడం వల్ల లావాదేవీలు సజావుగా జరిగాయి. అయితే ఖర్చు పర్యవేక్షణ కూడా తగ్గింది" అని షాహి చెప్పారు. ఆర్థిక విద్య, రుణ నిబంధనలను పరిశీలించక పోతే ఈ విభాగంలో హద్దులేని వృద్ధి దీర్ఘ కాలిక పరిణామాలను కలిగిస్తుంది. జోక్యం చేసుకోకపోతే, పెరు గుతున్న డిఫాల్ట్‌లు, ఆర్థిక ఒత్తిడి కారణంగా లోతైన రుణ సంక్షోభం పెరిగే ప్రమాదంఉంది. అయితే, స్కోరును మెరుగుపరచుకోవడానికి మీకు తగినంత సమయం అవసరం. అయితే, పేలవమైన క్రెడిట్ స్కోరుకు కారణమైన కారణాలను మీరు ముందుగా గుర్తించాలి. క్రెడిట్‌కార్డును పొందడంలో, అనుకూలమైన నిబంధనలపై వ్యక్తిగత రుణాన్ని పెంచడంలో క్రెడిట్ స్కోరు ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది.

## ఆరోగ్య బీమాతో ఆర్థిక ధీమా..

**ముంబై, ఏప్రిల్ 13:** సాధారణంగా 20 ఏళ్ల నుంచి 30 ఏళ్ల వయసులో ఆరోగ్య బీమాను తీసుకోవడం ప్రారంభించాలి. చిన్న వయస్సులో ఎక్కువ కవరేజ్ ఎంచుకోవడం వల్ల ఎక్కువ వయస్సులో పెద్దబీమా మొత్తం లభిస్తుంది. రెగ్యులర్ చెకప్‌లు, టీకాలు, వెల్నెస్ బెనిఫిట్లను అందించే ప్లాన్లను తీసుకోవాలి. చాలా సంస్థలు ఎన్సీబీని అందిస్తాయి. అంటే ప్రతి క్లెయిమ్ రహిత సంవత్సరానికి మీ బీమా మొత్తం పెరుగుతూ ఉంటుంది. కాలక్రమేణాఎక్కువ ప్రయోజనాలను పొందటానికి ఇది మంచి మార్గం. 30ఏళ్ల నుంచి 40ఏళ్లలోకి అడుగు పెట్టేసరికీ బాధ్యతలు పెరుగుతాయి. వివాహం, పిల్లలు కారణంగా ఖర్చులు ఎక్కువవుతాయి. ఈ సమయంలో ఆరోగ్య బీమా పాలసీ తీసుకునేటప్పుడు కొన్ని విషయాలను పరిశీలించాలి. వ్యక్తిగత పాలసీలకు బదులుగా భార్య, పిల్లలకు కలిపి ఒకే బీమాను అందించే ఫ్యామిలీ ఫ్లోటర్ ప్లాన్ ఎంచుకోవాలి. ఈ పాలసీలు ఇంకా నిర్ధారణ కాని వ్యాధులకు కూడా కవరేజీ అందిస్తాయి. ప్రినేటల్, ప్రసవానంతర ఖర్చులు, డెలివరీ ఖర్చులు, నవజాత శిశువులకు టీకాలు వేసి పాలసీలను తీసుకోవాలి. క్యాన్సర్, గుండె జబ్బులు, మూత్రపిండాల వైఫల్యం తదితర వాటికి ఒకేసారి చెల్లింపులను అందించే యాడ్ - ఆన్ లను పరిగణించాలి. కీమోథెరపీ, డయాలసిస్ వంటి డేకేర్ చికిత్సలు, ఔట్ పేషెంట్ విభాగం (ఓపీడీ) ఖర్చులను కవర్ చేసే పాలసీని తీసుకోవాలి. కొన్ని పాలసీలు మధ్యంతర కాలంలో, పునరుద్దరణ సమయంలో కొత్త సభ్యులను చేర్చుకునే అవకాశం కల్పిస్తాయి. సాధారణంగా 40 నుంచి 50 ఏళ్లకు మధ్య వయస్సుగా పరిగణిస్తారు. ఈ సమయంలో హైపర్ టెన్సన్, డయాబెటీస్, గుండె వ్యాధులకు గురయ్యే అవకాశం ఉంది. వీటి కవరేజీ పాలసీలను తీసుకోవాలి. దీర్ఘకాలికవ్యాధులకు వైద్యచికిత్సలు ఖరీదుగా ఉంటాయి. కాబట్టి అధికమొత్తం బీమా మొత్తం కలిగిన పాలసీని ఎంపిక చేసుకోవాలి. చాలా బీమా సంస్థలు వార్షిక ఆరోగ్య పరీక్షలు, వెల్నెస్ ప్రోత్సాహకాలను అందిస్తాయి. బీమా సంస్థలు 60 ఏళ్ల పైబడిన వ్యక్తుల కోసం ప్రత్యేక పాలసీలను అందిస్తాయి. వయస్సు సంబంధిత వ్యాధులను కవర్ చేస్తాయి.





## వాణిజ్యం

## స్మార్ట్‌ఫోన్ ఎగుమతుల్లో భారత్ రికార్డు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 13:** భారతదేశంలో గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు 54 శాతం పెరిగాయి. ఈ వృద్ధి వరల్డ్ వాల్యూ చైన్‌లో భారత దేశానికి సంబంధించిన ఏకీకరణను ప్రతిబింబిస్తుందని, అలాగే భారీ ఉపాధి అవకాశాలను సృష్టిస్తోందని కేంద్రమంత్రి వైష్ణవ్ తెలిపారు. భారతీయ ఎంఎస్ఎంఈలు ఇప్పుడు ప్రపంచంలో కీలకంగా మారుతున్నాయని వివరించారు. దేశీయ ఎలక్ట్రానిక్స్ తయారీ పర్యావరణ వ్యవస్థ వేగంగా విస్తరిస్తోందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. భారతదేశ ఎగుమతుల పెరుగుదలకు ప్రధానంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎల్ఐ స్కీమ్ ప్రధానం కారణమని ఆయన పేర్కొన్నారు. పీఎల్ఐ స్కీమ్ వల్ల స్థానిక ఉత్పత్తిని గణనీయంగా పెరిగిందని వివరించారు. ముఖ్యంగా భారతదేశం దిగుమతి చేసుకున్న స్మార్ట్‌ఫోన్‌లపై ఆధారపడటాన్ని తగ్గించడంలో సహాయపడింది. ప్రస్తుతం భారతదేశంలో అమ్ముడవుతున్న స్మార్ట్‌ఫోన్‌లలో దాదాపు 99 శాతం దేశీయంగా తయారవుతున్నాయని తెలిపారు. ఇండియా సెల్యులార్ అండ్ ఎలక్ట్రానిక్స్ అసోసియేషన్ అంచనాలు 2025 ఆర్థిక సంవత్సరంలో స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు 20 బిలియన్ యూఎస్ డాలర్లకు చేరుకుంటాయని అంచనా వేస్తున్నారు. అయితే తుది సంఖ్య ఈ అంచనాను సులభంగా అధిగమించింది. దీన్ని బట్టి ప్రపంచ ఎలక్ట్రానిక్స్ తయారీలో భారతదేశ పాత్రను అర్థం చేసుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. భారతదేశ స్మార్ట్‌ఫోన్ ఎగుమతుల్లో ఆపిల్ అగ్రస్థానంలో ఉంది. మొత్తం షిప్‌మెంట్‌లలో దాదాపు 70శాతం వాటాతో అగ్రగామిగా ఉంది. ముఖ్యంగా తమిళనాడులోని ఫాక్స్‌కాన్ సౌకర్యం ఒక ప్రధాన ఎగుమతి కేంద్రంగా మారింది. భారతదేశం నుంచి ఎగుమతైన ఐఫోన్ షిప్‌మెంట్‌లలో దాదాపు సగం ఎగుమతులు



ఫాక్స్‌కాన్ నుంచే ఎగుమతయ్యాయి. అలాగే ఈ ఎగుమతులు సంవత్సరానికి 40 శాతం వృద్ధిని నమోదు చేస్తుంది. అలాగే టాటా ఎలక్ట్రానిక్స్ కూడా స్మార్ట్‌ఫోన్ రంగంలో తన మార్క్‌ను చూపిస్తుంది. కర్ణాటకలోని విస్ట్రాన్ సౌకర్యంలో దాని వాటా, పెగాట్రాన్ తమిళనాడు యూనిట్‌లో 60 శాతం వాటా భారతదేశంలో ప్రధాన ఐఫోన్ తయారీదారుగా దాని స్థానాన్ని బలోపేతం చేసుకున్నాయి. అలాగే సుంకాల విషయంలో అమెరికా తీసుకున్న నిర్ణయం వలల్ భారతదేశం నుంచి ఐఫోన్‌ల ఎగుమతులు మరింత పెరుగుతాయని నిపుణులు అంచనా వేస్తున్నారు.

## పెట్రోల్ బంకుల్లో పెరుగుతున్న మోసాలు..

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 13:** కారు, బైక్‌లో పెట్రోలు నింపే ముందు, తర్వాత పంపుపై మీటర్ రీడింగ్‌ను గమనించాలి. మీకు కొనుగోలు చేసిన ఇంధన పరిమాణం దానిలో చూపిన అంకెలతో సరిపోయిందో, లేదో చూసుకోండి. డిస్‌ప్లేలో ముందుకు దూకినట్టు అనిపించినా, అస్తవ్యస్తంగా కనిపించినా వేరే పంపు కోసం అడగండి. అక్కడి స్టేషన్ సిబ్బందిని అప్రమత్తం చేయండి. నాణ్యమైన ఇంధనంతో మీ వాహనం మన్నిక, మైలేజీ బాగుంటాయి. తక్కువ నాణ్యత గల ఇంధనాన్ని వాడితే అనేక సమస్యలు వస్తాయి. వాహనం మైలేజీ తగ్గడం, ఇంజిన్ హార్డ్‌గా మారడం, పరుగులో తేడా కనిపిస్తాయి. కాబట్టి నమ్మకమైన పెట్రోలు బంకుకు వెళ్లడం చాలాముఖ్యం. సాధారణంగా పెట్రోలు ధర అన్ని చోట్లా ఒకేలా ఉంటుంది. కానీ చుట్టుపక్కల బంకుల కంటే తక్కువ ధరకు ఇంధనం అందిస్తుంటే అప్రమత్తంగా ఉండాలి. అది మిమ్మల్ని మోసం చేయడానికి చేసే ప్రయత్నం కావచ్చు. కాబట్టి ఎల్లప్పుడూ ధరలను గమనించాలి. మీ వాహనంలో ఇంధనం నింపే సహాయకుడి చర్యలను గమనించాలి. అతడు పంపును తారుమారు చేయకూడదు, సరైన అనుమతి లేకుండా మీటర్‌ను సర్దుబాటు చేయకూడదు. పెట్రోల్ బంకులో సహాయకుడి ప్రవర్తన అనుమానాస్పదంగా ఉంటే అప్రమత్తమవ్వాలి. పెట్రోలు బంకులో ఇంధనం కొట్టించుకున్న తర్వాత రశీదును తీసుకోవడం మర్చిపోవద్దు. కొలతల్లో వ్యత్యాసాలు, సమస్యలు ఉంటే ఫిర్యాదు చేయడానికి రశీదు ఎంతో ఉపయోగపడుతుంది.



## టెక్ రంగంలో మహిళలకు డిమాండ్

**ముంబై, ఏప్రిల్ 13:** భారత్‌లో టెక్, బిజినెస్ రంగాల వృద్ధి కొనసాగుతూనే ఉంది. దీంతో ఈ రంగాల్లో నియామకాలు కూడా ఫుల్ జోష్ లో ఉన్నాయి. తాజాగా టీమ్‌లీజ్ డిజిటల్ విడుదల చేసిన నివేదికలో ఈ రెండు రంగాల్లో మహిళలకు అధిక డిమాండ్ ఉన్న ఉద్యోగాల జాబితాను వెల్లడించింది. అనుభవం, నైపుణ్యానికి పెద్దపేట వేస్తూ అధిక జీతాలతో ఆకర్షణీయమైన కొలువులు ఈ రంగాల్లో మహిళలకు స్వాగతం పలుకుతున్నాయి. ముఖ్యంగా ఫ్రెషర్స్ నుంచి అనుభవజ్ఞులైన నిపుణుల వరకు.. డేటా సైన్స్, ప్రొడక్ట్ మేనేజ్‌మెంట్, క్లౌడ్ ఇంజనీరింగ్, సైబర్ సెక్యూరిటీ వంటి విభాగాల్లో మహిళలకు కెరీర్ అవకాశాలు దండిగా ఉన్నాయి. భారత్ టెక్ రంగంలో ఒక ప్రొడక్ట్‌ను దాని ప్రారంభ దశ నుంచి కస్టమర్ వరకు నడిపించడంలో ప్రొడక్ట్ మేనేజర్ కీలక పాత్ర పోషిస్తారు. వారు కస్టమర్ అవసరాలు, వ్యాపార లక్ష్యాలు రెండింటికీ అనుగుణంగా ఉండేలా ప్రొడక్ట్‌ను పోటీ కంటే ముందుండేలా చేస్తారు. ఈ రంగంలో అడుగుపెట్టే ఫ్రెషర్లకు (0 నుంచి 3 యేళ్లకు) రూ. 22.1లక్షల వార్షిక ఆదాయం లభిస్తుంది. కెరీర్ ప్రారంభంలో ప్రొడక్ట్ మేనేజర్లు, మార్కెట్ రీసెర్చ్, వినియోగదారు అవసరాలను గుర్తించడం, వారి ఆలోచనలకు ప్రాణం పోసేందుకు డెవలప్‌మెంట్ టీంకు మద్దతుతెల్పడం వంటి అంశాలపై దృష్టిసారించవల్సి ఉంటుంది. అనుభవం పెరిగేకొద్దీ వీరి జీతం అంటే 8 యేళ్ల అనుభవం ఉన్న సీనియర్ ప్రొడక్ట్ మేనేజర్లు, డైరెక్టర్లకు రూ.160 లక్షల వరకు వార్షిక ఆదాయం పొందొచ్చు. ముడి డేటానువిలువైన అంతర్దృష్టులుగా మార్చడంలో డేటా సైంటిస్టులు కీలకపాత్ర పోషిస్తారు. కంపెనీలు సమాచారంతో కూడిన నిర్ణయాలు తీసుకోవడానికి డేటాపై ఎక్కువగా ఆధారపడటంతో, ఈ రంగం అత్యంత ప్రతిఫలదాయకమైన కెరీర్ ఆప్షన్‌లలో ఒకటిగా మారింది. డేటా సైన్స్ రంగంలో ఫ్రెషర్లకు రూ.18 లక్షల వరకు వార్షిక వేతనం లభిస్తుంది. ఇందులో కొత్త డేటా సైంటిస్టులు పెద్ద డేటాసెట్‌లను ఎలా నిర్వహించాలో, ప్రాథమిక యంత్ర అభ్యాస పద్ధతులను ఎలా వర్తింపజేయాలో, డేటా ఆధారిత పరిష్కారాలతో వాస్తవ ప్రపంచ సమస్యలను ఎలా పరిష్కరించాలి వంటి వాటిని నేర్చుకుంటారు. అలా 8 యేళ్ల తర్వాత సీనియర్ డేటా సైంటిస్టులకు రూ. 150లక్షల వార్షిక వేతనం లభిస్తుంది. పిఎంఒ (ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ ఆఫీస్) నిపుణులు బడ్జెట్‌ను మించకుండా సకాలంలో ప్రాజెక్టులు పూర్తి చేయడానికి, సంస్థాగత లక్ష్యాలకు అనుగుణంగా ఉండేలా చూసుకోవడంలో కీలక పాత్ర పోషిస్తారు. ప్రాజెక్ట్ ప్రక్రియలను క్రమబద్ధీకరించడంలో, సామర్థ్యాన్ని నిర్ధారించడంలో వీరి నైపుణ్యాలు ఏ వ్యాపారానికైనా కీలకంగా ఉంటాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.